# గొల్లపూడి కాలమ్ 2014

– గొల్లపూడి మారుతీరావు



శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
www.koumudi.net
ప్రచురణ సంఖ్య: 97

# Index


(January 06, 2014) O Gontu.. O Garjana ఓ గొంతు.. ఓ గర్జన ........ 4

(January 13, 2014) Manchi Police Chedda Police మంచిపోలీసు – చెడ్డపోలీసు ........ 6

(January 20,2014) Anjanammaku Nivali అంజనమ్మకు నివాళి ........ 8

(January 27,2014) Sthitaptajnudu స్థితప్రజ్ఞుడు ........ 10

(February 03, 2014) Sattaleni Dinamulu..సత్తలేని దినములు.. ........ 12

(February 10, 2014) 'Repu' Kathalu..రేపు కథలు ........ 14

(February 17, 2014) O Niyamta Akhari rOjulu..ఓ నియంత ఆఖరి రోజులు.. ........ 16

(February 24, 2014) Miriyala Pichikari..మిరియాల పిచికారీ.. ........ 20

(March 03, 2014) Napumsaka Pumsatvam 'నపుంసక ' పుంసత్వం ........ 22

(March 10, 2014) XXX ........ 24

(March 17,2014) Malli Avineetiki Pedda Peeta మళ్ళీ అవినీతికి పెద్దపీట ........ 26

(March 24,2014) Musugullo Nayakulu ముసుగుల్లో నాయకులు ........ 29

( March31, 2014) Devudu Kshaminchu Gaaka! దేవుడు క్షమించు గాక! ........ 32

(April 07, 2014) Nee Banchen, Kalmokkuta నీ బాంచెన్, కాల్మొక్కుతా! ........ 35

(April 14, 2014) Boothu Puranam బూతుపురాణం! ........ 38

(April 21, 2014) Kasi Mamayyalu కాశీ మామయ్యలు! ........ 40

(April 28, 2014) Ennika(la)lu ఎన్నిక(ల)లు! ........ 42

(May 5, 2014) Upasamanam ఉపశమనం! ........ 44





(May 12, 2014) Asalu Kadu Kosaru అసలు కాదు కొసరు! ........ 46

(May 19, 2014) Pradhani Samasya 'ప్రధాని' సమస్య ........ 48

(May 26, 2014) Viluvalaku Kaladsham విలువలకు కాలదోషం ........ 51

(June 2, 2014) Charitra Tappatadugulu చరిత్ర తప్పటడుగులు ........ 53

(June 9, 2014) Tegipoyina Gnaapakaalu తెగిపోయిన జ్నాపకాలు ........ 56

(June 16, 2014) Amma అమ్మ ........ 58

(June 23, 2014) The Beautiful Game ది బ్యూటిఫుల్ గేమ్ ........ 60

(June 30, 2014) Bariteginchina Boothu బరి తెగించిన బూతు ........ 62

(July 07, 2014) Mother Mamatha మదర్ మమతా ........ 64

(July 14, 2014) Hindutva Budget హిందుత్వ బడ్జెట్ ........ 66

July 21, 2014) Peddala Pedda Tappulu పెద్దల పెద్ద తప్పులు ........ 68

(July 28, 2014) KathalU Kalalu కథలూ – కళలూ ........ 70

(August 04, 2014) Abhimanamu AdhikAramu అభిమానము – అధికారము ........ 73

(August 11, 2014) Maataki Teralu మాటకి తెరలు ........ 76

(August 18, 2014) Jaihind జైహింద్ ........ 79

(August 25, 2014) Bharataratna Santarpana 'భారతరత్న' సంతర్పణ ........ 82

(September 01, 2014) Aasleelam – Boothu అశ్లీలం – బూతు ........ 84

(September 08, 2014) Oka Charitraki Thera ఓ చరిత్రకి తెర ........ 86

(September 15, 2014) (Six Years Completion)Mudduki Velam ముద్దుకి వేలం ........ 89

(September 22, 2014) Manchi Matam మంచి – మతం ........ 92

( September 29,2014) Oka Udyamam Astamayam ఒక ఉద్యమం అస్తమయం ........ 94





( October 06,2014) Antarikshamlo Adbhutam అంతరిక్షంలో అద్భుతం ........ 97

( October 13,2014) Vignanam Viswasam విజ్ఞానం – విశ్వాసం ........ 100

( October 20,2014) Hud..Hud..hurray! హుద్..హుద్..హుర్రే..! ........ 103

( October 23,2014) Anusarana Anukarana! అనుసరణ అనుకరణ..!(సాక్షి పత్రికనుంచి) ........ 106

( October 30,2014) Maro Gandhi Giri! మరో గాంధీగిరి..!(సాక్షి పత్రికనుంచి) ........ 110

( November 06,2014) Chattaniki Chakkani Kallu చట్టనికి చక్కని కళ్ళు..!(సాక్షి పత్రికనుంచి) ........ 112

( November 13,2014) Omgina Aakasam ఒంగిన ఆకాశం..!(సాక్షి పత్రికనుంచి) ........ 113

( November 20,2014) Pidikedu Bhayam పిడికెడు భయం..!(సాక్షి పత్రికనుంచి) ........ 114

( November 27,2014) Kappala Takkeda కప్పల తక్కెడ.!(సాక్షి పత్రికనుంచి) ........ 115

( December 04,2014) Repu Theepi రేపుతీపి.!(సాక్షి పత్రికనుంచి) ........ 117

( December 11,2014) Mrutyu Hela మృత్యు హేల.!(సాక్షి పత్రికనుంచి) ........ 118

( December 18,2014) Naadamuni నాదయోగి జ్ఞాపకాలు (సాక్షి పత్రికనుంచి) ........ 119

( December 25,2014) Rahul Navvali రాహుల్ నవ్వాలి (సాక్షి పత్రికనుంచి) ........ 120

# (January 06, 2014) O Gontu.. O Garjana ఓ గొంతు.. ఓ గర్జన

అరవై ఐదు సంవత్సరాలు కుళ్ళి, అహంకారంతో, స్వార్థంతో నేరచరిత్రతో గుండెలు దీసిన ధైర్యంతో చట్టాల్నీ, చట్టసభల్నీ కైవశం చేసుకుని దేశాన్ని దోచుకుతింటున్న పాలక వ్యవస్థలో కేవలం 9 నెలల్లో రూపు దిద్దుకుని --ప్రజల మద్దతుని సాధించి, మైనారిటీ వోటుతో మెజారిటీని నిరూపించుకోవడానికి అసెంబ్లీలో నిలబడిన– ఏనాడూ నిలబడాలని,నిలబడతానని ఊహించని ఓ సాదా సీదా నేలబారు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గొంతు విప్పితే ఎలా ఉంటుంది? ఇలా ఉంటుంది.'మేము పార్టీ రాజకీయాలు నడపడానికి ఇక్కడికి రాలేదు. ఆ పని మాది కాదు. మా జీవితాల్లో మేమెప్పుడూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. చేస్తామని అనుకోలేదు. మేము సాదాసీదా నేలబారు మనుషులం. మాకు స్టేటస్ లేదు, అక్కడ కూర్చున్న 'వందన' ఓ ఇల్లాలు.ఆమె వెనుక కూర్చున్న అఖిలేష్ సివిల్ పరీక్షలు రాయడానికి ఢిల్లీ వచ్చాడు.ఆ వెనుక కూర్చున్న ధర్మేంద్ర సింగ్ కోలీ చెల్లెలు హత్యగావించబడింది. ఈ 28 మంది ఇలా వచ్చిన వారే. వీళ్ళు ఎందుకు ఎన్నికల్లో పోటీ చేయవలసి వచ్చిందో ఆ అసెంబ్లీ ఆలోచించాలి. ఈ దేశంలో నేలబారు పౌరుడికి ఏం కావాలి? కడుపుకి పట్టెడన్నం కావాలి. పిల్లలకి చదువు కావాలి.రోగం వస్తే నయం చేసే వైద్యం కావాలి. ఉండానికి చిన్న ఇల్లు కావాలి. తాగే నీరు కావాలి. కరెంట్ కావాలి. తనూ,తన కుటుంబమూ, పిల్లలూ క్షేమంగా ఉండే వాతావరణం కావాలి. తనకి న్యాయం చేసే వ్యవస్థ కావాలి. ఈ 65 సంవత్సరాలలో ఈ కనీస అవసరాలు ఈ నేలబారు మనిషికి దక్కలేదు. ఎందుకు? ఈ చిన్న సౌకర్యాలు ఎందుకు అందలేదు? నిన్ననే ఢిల్లీలో చలికి తట్టుకోలేక ఇద్దరు చనిపోయారని విన్నాం. ఎందుకిలా జరిగింది? గత 65 సంవత్సరాలుగా ప్రభుత్వం కోట్లాది రూపాయిలు ఖర్చు చేస్తోంది. అయినా ఈ అనర్థాలు జరుగుతున్నాయి. ఆ డబ్బుంతా ఏమయింది? ఆ డబ్బు సజావుగా ఖర్చు అయి ఉంటే ఈ పాటికి నేలబారు మనిషి కనీసపు అవసరాలు తీరేవి. కాని ఆ డబ్బు రాజకీయ వ్యవస్థ చేతుల్లోకి పోతోంది. ఈ దేశంలో రాజకీయ వ్యవస్థ అవినీతిలో కూరుకు పోయింది. రాజకీయాల్లో నేర చరిత్ర స్థిరపడింది. ఇవాళ చదువులెందుకు పాడయాయి? కారణం-- రాజకీయ వ్యవస్తలో అవినీతి, ఆరోగ్యరంగం అధోగతిలో ఉంది. కారణం-- రాజకీయ వ్యవస్థలో అవినీతి. విద్యుచ్ఛక్తి సమస్యలు, నీటి సమస్యలు, రోడ్ల సమస్యలు, రవాణా సమస్యలు. కారణం– రాజకీయ వ్యవస్థలో అవినీతి. ఇవాళ అందరం ఏకమయి ఈ రాజకీయ వ్యవస్థని మార్చాలి.రెండేళ్ళ కిందట నేలబారు మనిషి రోడ్డు మీదకు వచ్చి అవినీతిని ఖండిస్తూ చట్టాన్ని చేయమని కోరాడు.కాని రాజకీయ నాయకులు-- మీకు దమ్ముంటే ఎన్నికల్లో పోటీ చేసి మీరే చట్టాలు చేయండి--అని అన్నారు. నేలబారు మనిషి పేదవాడు, గతిలేని వాడు. ఎలా పోటీ చేస్తాడని అనుకున్నాడు రాజకీయ నాయకుడు. మాకు ధనబలం ఉంది, భుజబలం ఉంది-- ఈ నేలబారు మనిషికి ఎంత ధైర్యం అనుకున్నాడు. అది రాజకీయ నాయకుల పెద్ద పొరపాటు. వాళ్ళు మరిచి పోయిన నిజం ఒకటుంది. నేలబారు మనిషి పొలంలో పని చేస్తాడు. రాజకీయ నాయకుడు కాదు.నేలబారు మనిషి నూలు నేస్తాడు. రాజకీయనాయకుడు కాదు.నేలబారు మనిషి రాళ్ళు మోస్తాడు, రాజకీయ నాయకుడు కాదు.నేలబారు మనిషి టాక్సీ నడుపుతాడు. రాజకీయనాయకుడు కాదు. నేలబారు మనిషి చంద్రమండలానికి వెళ్తాడు.

రాజకీయనాయకుడు కాదు. నేలబారు మనిషి పరిశోధనలు చేస్తాడు. రాజకీయనాయకుడు కాదు. రాజకీయ నాయకులు ఏమీ చేయరని తెలుసుకున్నాక నేలబారు మనిషి ఎన్నికల్లో పోటీకి సిద్ధపడ్డాడు. రాజకీయవాతావరణాన్ని ప్రక్షాళితం చేయడమే నేలబారు మనిషి లక్ష్యం. కానీ, అతని దగ్గర డబ్బులేదు. నల్లధనం తీసుకోలేదు.కానీ, నిజాయితీతో ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నాడు. పోటీ ప్రారంభమయింది. కొన్ని నెలల క్రింద ప్రారంభమైన పార్టీ 28 సీట్లు గెలుస్తుందని ఎవరు కలగన్నారు? రాజకీయనాయకులు నవ్వారు.వెక్కిరించారు. మీ తరం కాదన్నారు.



అయితే, ఒక సామెత ఉంది. మనిషికి ఎవరూ తోడు లేనప్పుడు దేవుడు తోడుగా నిలుస్తాడని. దేవుడు నిజాన్ని సమర్ధిస్తాడు. నిజాయితీని సమర్ధిస్తాడు. డిసెంబర్ నాలుగు, ఎనిమిది తారీఖుల మధ్య ఓ మ్యాజిక్ జరిగింది. నేలబారు మనిషి (ఆమ్ ఆద్మీ) ఎన్నికల్లో గెలిచాడు. ఇప్పుడీ పోరాటం ఈ దేశంలో అవినీతిని నిర్మూలించడం. వ్యవస్థకి చికిత్స చేయడం. మరొక్క విషయం. మన దేశంలో మహానాయకులు రోడ్డు మీద వెళితే కార్ల మీద ఎర్ర దీపాలు వెలుగుతాయి.రోడ్ల మీద ట్రాఫిక్ నిలిచి పోతుంది. ఎందుకంటే, వారి సమయం విలువైనది. వృధా కాకూడదు.-- అంటారు. నేను గత ఆరేడు రోజులుగా రోడ్ల మీద వెళ్తున్నాను. ట్రాఫిక్ దీపాల దగ్గర అందరిలాగే ఆగుతున్నాను. నా సమయం ఏమీ వృధా కాలేదు. ఈ మర్యాద వారి రక్షణకన్నారు. కానీ దేవుడి దీవెన ఉన్నంత కాలం మనిషి బతుకుతాడు.అది లేకపోతే పోతాడు.ఈ విఐపి సంస్కృతికి ముగింపు రాయాలన్నదే మా లక్ష్యం. అవినీతిని నిర్మూలించే చట్టాలు రావాలి. రోడ్డు మీద దీపం పోయిందంటే, కొత్తది వేయడానికి ప్రభుత్వం దగ్గర డబ్బు లేదంటారు.రోడ్లని మాత్రం పదే పదే తవ్విపోస్తుంటారు. రోడ్ల పనిలో డబ్బు జేబుల్లోకి పోతుంది. అదీ కారణం.

నేలబారు మనిషి దీనిని ఆపబోతున్నాడు. చలవ గదుల్లో డబ్బు ఎలా పంచాలో నిర్ణయించే రోజులు పోయాయి. డబ్బు ఎలా ఖర్చు కావాలో నేలబారు మనిషి చెప్తాడు.మనం స్వాతంత్ర్య సమరం చేసింది బ్రిటిష్ వారి స్థానంలో మన నాయకుల్ని కూర్చోబెట్టడానికి కాదు.మన అవసరాలకు వీళ్ళ ఇళ్ళు చుట్టూ తిరగడానికి కాదు. మేం ఢిల్లీని మారుస్తాం. దేశాన్ని మారుస్తాం.

మేం మీ సమర్ధన కోసం ఇక్కడి నిలబడలేదు. మామీద నమ్మకం సడలితే మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేస్తాం.నేనిక్కడ మీ ఓటు కోసం నిలబడలేదు. నా ప్రభుత్వాన్ని నిలుపుకోవనాలన్నది నా లక్ష్యం కాదు, మొదటిసారిగా ఈ దేశంలో ఓ నేలబారు మనిషి పాలనలో నిజాయితీ కావాలని ధైర్యంగా డిమాండ్ చేసి నిలబడ్డాడు. ఈ ప్రయత్నంలో ఈ శాసనసభలో ఎంత మంది ఓ నేలబారు మనిషితో భుజం కలిపి నిలబడతారో తేల్చుకోండి.'ఈ నేలబారు మనిషి గొంతు ఈ సమాజానికి శుభసూచకం. విశాఖపట్నంలో ఓ 60 ఏళ్ళ ఉద్యోగి --అతను తెలుగు వాడు-- అరవింద్ కేజ్రీవాల్‌కి అతనెవరో తెలిసే అవకాశం లేదు. ఉదయాన్నే బ్యాంకుకు వెళ్ళి పదివేల రూపాయిల చెక్కుని పంపాడట-- తాను ఆమ్ ఆద్మీ పార్టీలో చేరుతున్నట్టు తెలియజేస్తూ నాకు ఉదయమే గర్వంగా ఫోన్ చేసి చెప్పాడు.ఈ దేశాన్ని ఈ అవకాశవాదుల నుంచి, ఈ రాబందుల నుంచి కాపాడటానికి ఇంకా వేళ మించి పోలేదని విశ్వాసం, ధైర్యం పుంజుకునే సమయమిది. నేలబారు మనిషి- అతను ఎవరయినా పదవిని చేపట్టి తన జీవితాన్ని తాను నిర్దేశించుకుంటూ తన చుట్టూ ఉన్న సమాజానికి ఉపయోగపడాలన్నదే ప్రజాస్వామ్య ఉద్దేశం. లక్ష్యం. కానీ ఆ పవిత్రమైన లక్ష్యాన్ని డబ్బు, పదవి,జులుం, అవకాశవాదం అటకెక్కించింది. అవినీతి రాజ్యమేలుతున్నప్పుడు-- మామూలు మనిషి ఆ అవినీతిని ఆసరా చేసుకుని తన దినం గడుపుకోవాలని చూస్తాడు. అది అతని నిస్సహాయత. ఆ దయనీయ స్థిలో ఒక్క కేజ్రీవాల్ తటస్థపడితే సమాజగతే మారిపోతుంది.మరిచి పోవద్దు. ఈ దేశ స్వాతంత్ర్యానికి ఓ అర్ధరాత్రి దక్షిణాఫ్రికాలో ఓ మారుమూల స్టేషన్లో ఓ వ్యక్తికి జరిగిన అవమానం మొదటి పునాది రాయి వేసింది. ఆ వ్యక్తి పేరు మహాత్మా గాంధీ.

(**జనవరి** 06,, 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (January 13, 2014) Manchi Police Chedda Police మంచిపోలీసు – చెడ్డపోలీసు

మీరెప్పుడైనా గమనించారో లేదో మంచి పోలీసు – చెడ్డపోలీసు చాలా సరదా అయిన ఆట. రోడ్డు మీద టోపీ లేకుండా వెళ్ళే మోటార్ సైకిల్ మనిషిని ఒక పోలీసు పట్టుకుంటాడు. నెలాఖరు రోజులు. బేరం ప్రారంభమవుతుంది. అలాక్కాక – అవతలి మనిషి ఏ మంత్రిగారి వియ్యంకుడో, ఎమ్మెల్యే గారి బావమరిదో అయితే ఈ పోలీసు ఇరుకులో పడతాడు. అప్పుడేమవుతుంది? మరో పోలీసు రంగంలోకి దూకుతాడు. ఇతను తప్పనిసరిగా మంచి పోలీసు అయివుంటాడు. రాగానే పాసింజరుకి నమస్కారం చేస్తాడు. "అయ్యగారూ బాగున్నారా సార్" అని పలకరిస్తాడు. మోటారు సైకిలు లేటెస్టు మోడల్ కొన్నందుకు అభినందిస్తాడు. ఇప్పుడు చెడ్డ పోలీసు వేపు తిరిగి అలాంటి పెద్దమనిషిని నిలదీసినందుకు కోప్పడతాడు. చెడ్డ పోలీసు తలదించుకుంటాడు. ఇద్దరూ కలిసి పాసింజరుకి సెల్యూట్ చేస్తారు. మోటార్ సైకిలు వెళ్ళిపోతుంది. వీలయితే మంత్రిగారికి తన బదిలీకి ఓ మాట చెప్పమని చిరునవ్వుని రువ్వుతాడు మంచి పోలీసు.

ఇరకాటంలోంచి తప్పుకునే అందమయిన, కాని ఎప్పుడూ కలిసివచ్చే ఆటయిది. రాజకీయాలలోనూ దీనికి లాయకీ ఉంది. ఈ ఆటలో ఆరితేరిన పార్టీ కాంగ్రెస్. ఇలాంటి ఆటలు వారికి వెన్నతో పెట్టిన విద్య. అందుకు 'మంచి పోలీసు ' పాత్ర వారికి సిద్దంగా ఉంటుంది. ఆ మంచి పోలీసు పేరు – రాహుల్ గాంధీ. వారు ఏ రకమైన పదవులకీ ఇష్టపడరు. ఏ అవినీతి కుంభకోణాల మీదా మాట్లాడరు. సాధారణంగా పార్లమెంటు సభలలోనూ కనిపించరు. కానీ అవసరం వచ్చినప్పుడు – ఆఖరి క్షణంలో చెడ్డ పోలీసుని కాపాడే మంచి పోలీసు పాత్రని చాలా హుందాగా నిర్వహిస్తారు. ఆ మధ్య అవినీతిలో కూరుకుపోయిన పార్లమెంటు సభ్యులనీ, అసెంబ్లీ సభ్యులనీ ఎన్నికలలో పోటీ చేసే అర్హతను తొలిగించడాన్ని వ్యతిరేకించే ఆర్డినెన్సును కేంద్ర మంత్రివర్గం – సిఫారసు చేసింది. ప్రతిపక్షాలు ఇది అరాచకమని ఎదురు తిరిగాయి. తన సంతకానికి వచ్చిన ఆర్డినెన్సుపై వివరణలకోసం రాష్ట్ర పతి ప్రణబ్ ముఖర్జీ – దేశీయాంగ మంత్రి సుశీల్ కుమార్ షిండేగారికి, కపిల్ సిబల్ గారికి కబురు పంపారు. పెద్ద దుమారం లేచింది. అప్పుడేం జరిగింది? కాంగ్రెసు సమాచార ప్రతినిధి అజయ్ మాకన్ గారు నిర్వహిస్తున్న పత్రికా సమావేశంలోకి రాహుల్ గాంధీగారు దూసుకు వచ్చి మైకుని అందుకున్నారు. మంత్రి మండలి తీసుకున్న నిర్ణయం 'నాన్సెన్స్' అంటూ ఈ ఆర్డినెన్సుని చించేసి చెత్తబుట్టలో వేయవలసిందేనని వక్కాణించారు. దేశమంతా తెల్లబోయింది. కాంగ్రెసు వర్గాలు అవాక్కయిపోయాయి. రాహుల్ గాంధీగారు బయటికి వచ్చి మన్మోహన్ సింగు గారి మీద తన విమర్శల రాయి పడిందని గుర్తించి, వెంటనే అమెరికాలో పర్యటిస్తున్న మన్మోహన్ గారికి ఫోన్ చేసి వారి పెద్దరికం మీదా, వారి నేతృత్వం మీదా తనకు బోలెడు గౌరవం ఉన్నదని సెలవిచ్చారు. ఇది తుంటి మీద కొట్టి బుగ్గని ముద్దులాడడం లాంటిది.

పైగా అదే సభలో ఈ దేశంలో ఒక్క కాంగ్రెస్సే అవినీతి గురించి ఇంకా మాట్లాడుతోందని రాహుల్ గాంధీగారు బోరవిరిచారు. అయ్యా! తమ పార్టీ గత పదేళ్ళగా పాలనలో ఉంది. ఈ పదేళ్ళలోనూ మీరింకా అవినీతి గురించి 'మాట్లాడే' స్థాయిలోనే ఉన్నారు. చేతల్లో అవినీతికి చర్యలు తీసుకోడానికి వేళమించిపోయిన విషయం తమకు ఇప్పటికి అర్థమయిందని ఈ చర్యతో మాకు అర్థమయింది.

ఆ మధ్య దేశంలో కల్లా అతి గొప్ప కుంభకోణం బయట పడింది. ముంబైలో ఆదర్శ అపార్టుమెంటుల కథ. ఇందులో నలుగురు ముఖ్యమంత్రులు, ఇద్దరు దేశసైన్యాధిపతులు, ఎందరో ఐయ్యేయస్ లూ వాటాలు పంచుకున్నారు. దానిపై విచారణ జరిపిన న్యాయమూర్తి కమిటీ ఇందులో బోలెడు కుంభకోణం ఉన్నదని నిర్ధారణకు వచ్చింది. కానీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి పృధ్వీరాజ్ చౌహాన్ గారు ఆ కమిటీ రిపోర్టుని




తృణీకరించారు. తిరస్కరించారు. మళ్ళీ రాజకీయ పార్టీలన్నీ విమర్శలు గుప్పించాయి. ఈ నేపధ్యంలో మంచి పోలీసు రాహుల్ గాంధీ గళమెత్తారు. కమిటీ రిపోర్టుని మహారాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ పరిశీలించాల్సిందే నన్నారు. అంతే. కొన్ని గంటల్లో ముఖ్యమంత్రి మహాశయులు తన తిరస్కారాన్ని ఉపసంహరించుకున్నారు. పునః పరిశీలన జరిపి – ఆ కుంభకోణంలోంచి ముఖ్య మంత్రుల్ని తప్పించి, ఆఫీసర్లని వాళ్ళ మానాన వాళ్ళని వదిలేశారు.

ఇలాంటిదే మరో ప్రహసనానికి ఈ మధ్యనే నాంది జరిగింది. తెలంగాణా ఏర్పాటుకి సూచనలు ఇవ్వడానికి ఏర్పాటయిన మంత్రి మండలి తనరిపోర్టుని మంత్రివర్గానికి సమర్పించే ముందురోజే ఒక గాలి వార్తని దేశంలోకి వదిలింది కాంగ్రెసు ప్రభుత్వం. మంత్రి మండలి రాయల తెలంగాణాను సిఫారసు చెయ్యబోతోందని. ఎటూ తమ మంచి పోలీసు ఆట ఉండనే ఉన్నదికదా అని పార్టీ ధీమా. అయితే మిన్నువిరిగి మీద పడింది. తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రాలో విమర్శలు వెల్లువెత్తాయి. సర్వే సర్వత్రా ఆ ప్రతిపాదన చెల్లదని తేలింది. కాస్త వ్యవధి ఉంటే – ఆ ఘనత మంచి పోలీసుకి దక్కేదే. కానీ వెంటనే ఆ గాలివార్తని గాలిలోనే వదిలేశారు. చిక్కల్లా ఈ ఆటని పిడుగుకీ బియ్యానికీ ఒకే మంత్రంగా వాడితే బెడిసి కొడుతుంది. కాగా ఈ ఆటని ఆటస్థాయిని దాటిపోయే ఆదర్శ కుంభకోణం, అవినీతి ఆర్డినెన్స్ వంటివాటికి వాడినప్పుడు – అది కాంగ్రెసు గొప్పతనంగా కాక – అతి తెలివితనంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. నెత్తిన పిడుగు పడేవరకూ నిమ్మకు నీరెత్తినట్టు తెరవెనుక ఉండి – తీరా వేళమించిపోయే వేళకి నీతులు పలకడం – ఆ పార్టీ గొప్పతనంగా కాక – అతి తెలివితనంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. నెత్తిన పిడుగు పడేవరకూ నిమ్మకు నీరెత్తినట్టు తెరవెనుక ఉండి – తీరా వేళమించిపోయే వేళకి నీతులు పలకడం – ఆ పార్టీ గొప్పతనంగా కాక – మంచి పోలీసు అనుభవరాహిత్యాన్నీ తెలియజేస్తుంది.

ఎందుకంటే ఈ ఆట మంచి – చెడ్డ పోలీసు స్థాయినుంచి – మంచి – ముదనష్టపు పోలీసు స్థాయికి చేరిపోయింది. అడ్డుపుల్ల వేసే అవినీతి అధ్వాన్న స్థాయికి చేరిపోయింది. ఇంకా వీరభద్ర సింగు కుంభకోణం, అగస్తా హెలికాప్టర్ల కుంభకోణం వంటివి బోలెడు రంగంలోకి రాబోతున్నాయి. అన్నిటికీ మించి ముసళ్ళ పండగ – సార్వత్రిక ఎన్నికలు కనుచూపు మేరలోకి వచ్చేశాయి. కాంగ్రెసు నాయకులు మెల్లగా పార్టీలోంచి బయటకు వెళ్ళడానికి దారులు వెదుక్కుంటున్నారు. ముఖం చెల్లని నాయకుల్ని తప్పించి కొత్త ముఖాల్ని వెదికే పనికి రాహుల్ గాంధీ స్వయంగా నడుం కట్టారు. ఇప్పుడు నందన్ నీలకేణి, చందన్ చతుర్వేదీ, మరో దానయ్యలను వెదకాల్సిన పని ఏర్పడింది. అలాంటివారికి కొండకి వెంట్రుకని కట్టే అవకాశం. కాంగ్రెసుకు మరో గత్యంతరం లేని దేబిరింపు. ఏనాడయినా – అరిచి గీపెట్టినా ఈ పార్టీ నందన్ నీలకేణి వంటి ఉద్దండులకి అవకాశం ఇచ్చేదా – లల్లూవంటి సహచరులు ఉండగా? తెలంగాణా ధర్మమా అంటూ తెలుగు దేశంలో బొత్తిగా కొత్తమొహాలకు అన్వేషణ జరగాల్సిందేనని రాజకీయ ప్రముఖులు అంటున్నారు.

ఉన్నట్టుండి పైకి ఎగదన్నే ఆవేశం నిజాయితీ అనిపించుకోదు. ఆకతాయితనం అనిపించుకుంటుంది. ఇది బోరవిరుచుకున్న అవినీతి కంటే పండి ముదిరిన ఆత్మవంచన.

(**జనవరి** 13,, 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (January 20,2014) Anjanammaku Nivali అంజనమ్మకు నివాళి

నా జీవితంలో మొదటిసారిగా – నా ఎనిమిదో ఏట – విశాఖపట్నం మినర్వా టాకీసులో అంజనమ్మని చూశాను. ఆ సినీమా 'బాలరాజు '. అందులో ప్రముఖంగా ముగ్గురు నటీనటులు – అక్కినేని, ఎస్.వరలక్ష్మి, అంజలీదేవి. నా అదృష్టం ఏమిటంటే – నా జీవితంలో ఆ ముగ్గురితోనూ నటించే అవకాశం కలిసి వచ్చింది. మరో 14 సంవత్సరాలకు అక్కినేని కంపెనీ అన్నపూర్ణా సంస్థ ద్వారా సినీరంగ ప్రవేశం చేసి వారికి సంభాషణలు రాశాను. తర్వాతి కాలంలో వారితో ఎన్నో చిత్రాలలో నటించాను. ఎస్.వరలక్ష్మిగారు నా కంటే తేలికగా 11 సంవత్సరాలు పెద్ద. కనీసం నాలుగు చిత్రాలలో మేమిద్దరం భార్యాభర్తలుగా నటించాం. "శ్రీవారు" సినీమా ఆమె నన్ను గదమాయించి నా కాళ్ళకు నమస్కారం పెట్టడంతో ప్రారంభమవుతుంది. అంజనమ్మగారు నాకంటే పన్నెండేళ్ళు పెద్ద. రెండు చిత్రాలలో అక్కా తమ్ముళ్ళం. ఒక చిత్రంలో నేను ప్రతినాయకుడిని.

నా చిన్నతనం నుంచీ అంజమ్మగారి చిన్నతనాన్ని చూస్తున్నా నాకేమో ఆమెలో ఎప్పుడూ పెద్దతనమే కనిపించేది. కొందరు యువకులు పుట్టుకతోనే వృద్ధులు – అన్నారు శ్రీశ్రీ. ఆ మాట విమర్శగా కాక అభినందనగా అంజమ్మకి వర్తిస్తుంది. ఆమె ముఖంలో ఆర్ద్రత, ఓ ప్రసన్నత కనిపిస్తుంది. విచిత్రం ఏమిటంటే అంజనమ్మ తొలిచిత్రాలలో వాంప్ పాత్రల్ని నటించడం. "పల్లెటూరి పిల్ల"నాటికి హీరోయిన్ గా ఎన్నో రకాల పాత్రలు చేసినా అంజమ్మగారు తెలుగు ప్రేక్షకులకి సీతమ్మ.

కన్నాంబని చూడగానే హుందాతనం కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. శ్రీరంజని ఆర్ద్రతకు పెట్టింది పేరు. అంజమ్మ పవిత్రతకి. సావిత్రి ఏ మూసకూ లొంగదు. ఏ పాత్రలోనయినా తనదయిన ప్రత్యేకతతో ఒదిగిపోతుంది.

పెద్దాపురం నుంచి వచ్చిన పదేళ్ళ అంజనమ్మని నూకయ్యగారనే ఆమె పెద్దదిక్కు ఆదినారాయణగారి దగ్గర వదిలారు – నాటకాల్లో ప్రవేశాన్ని కల్పించమని. ఆయన సైకిల్ హాండిల్ మీద కూర్చుని నాటకశాలకు వచ్చేది. ఆయనకప్పటికే పెళ్ళయింది. కానీ కోరి, పంతం పట్టి ఆయన్నే చేసుకుంది. తొలినాటి ఆమె అనుభవమంతా కాకినాడ యంగ్ మెన్స్ హాపీ క్లబ్బు. గండికోట జోగినాధం, రేలంగి, ఎస్వీ రంగారావు, ఆదినారాయణ ప్రభుతులకి అది ఆటపట్టు. 1937 – 40 మధ్య ఆమెకి నెలకు వందరూపాయలు జీతమని గర్వంగా చెప్పుకునేవారు. ఆనాటి వంద ఇప్పుడు లక్షలకి సాటి. "స్ట్రీట్ సింగర్స్" అనే నాటకంలో ఎస్వీ రంగారావుగారూ, అంజనమ్మగారూ ఆ రోజుల్లో నటించారు. 1939 లో "కుచేల" ఆమె మొదటి నాటకం. చాలా సంవత్సరాల క్రిందట – పి.సాంబశివరావుగారి దర్శకత్వంలో మాధవీ ఫిలింస్ ప్రసాద్ గారు ఒక చిత్రాన్ని ప్లాన్ చేశారు. అప్పటికి 50 సంవత్సరాల ముందు నటించిన ప్రముఖ దర్శకులు కె.ఎస్.ప్రకాశరావుగారు అతి బలవంతం మీద ఆ చిత్రంలో నటించడానికి అంగీకరించారు. మరి అంత పెద్దాయనకి భార్యగా ఎవరు వేయాలి? అంజలీదేవిగారిని పిలిచారు. మరి ఆవిడ తమ్ముడు వేషానికి ఎవరు? నన్ను పిలిచారు. ఆ తర్వాత శాఖమూరి రామచంద్రరావుగారి "పోరాటం", చెరుకూరి ప్రకాశరావుగారి "మానవుడే మహనీయుడు" చేశాను. అలనాటి (1956) ఎల్వీ ప్రసాద్ గారి "ఇలవేలుపు" చిత్రంలో అక్కినేని సరసన నటించిన నటీమణి అతి హుందాగా కేరెక్టర్ పాత్రలవేపు ప్రయాణం చేశారు. "మానవుడే మహనీయుడు" చిత్రంలో హీరో అక్కినేని. అంజమ్మగారిది కేరక్టరు పాత్ర. కథనాది.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బా నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఆమె చేసిన "సువర్ణసుందరి" "అనార్కలి" వంటి చిత్రాలు ఇతిహాసాల స్థాయిలో నిలిచిన చిత్రాలు. ఆమె భర్త సంగీత దర్శకత్వానికీ తలమానికంగా నిలిచిన కళాఖండాలు. ఆయన బాణీలకు ఆమె మొదటి శ్రోత. ఆమె అంగీకారం ఆ పాటకి తూకపురాయి. ఈ దాంపత్యం భారతీయ సినీమాలోనే అనన్యం. బహుశా గురుదత్, గీతారాయ్ కొంతమేరకు జ్నాపకం వస్తారు. అలనాటి ఆమె పాత్రలు ఆయా సినీమాలను ఒక అలౌకికమైన epics. **నేడు కథలూ, పాత్రలూ, సన్నివేశాలూ – వాస్తవికత పేరిట నేలబారుగా – నేలకంటే బారుగా మారిపోయాయి. కానీ ఆ రోజుల్లోఅంజలీదేవి వంటి నటీమణులు వెండి తెరకు ఒక eerie అనుభూతిని సంతరించిన నటీమణులు. అందుకనే ఆమె 'సీత ' ఇప్పటికీ ప్రాణం పోసుకుని మనకు దర్శనమిస్తుంది. ఈ మధ్య సినీమాలో కనిపించిన సీత పక్క థియేటర్ లోనే నేలకు జారిపోయే పాత్రలో సీత ఇమేజ్ ని ఛిన్నాభిన్నం చేస్తుంది. "బైబిల్" సినీమాలో ఏసుప్రభువుగా నటించిన నటుడు మరే పాత్రవేయడానికీ ఒప్పుకోలేదట. సినీరంగం నుంచి శాశ్వతంగా తొలిగిపోయాడు – ఒకే పాత్రకి శాశ్వతత్వాన్ని సంతరిస్తూ. సీత పాత్ర చేసిన అంజలీదేవి ఆ పాత్రీకరణ ఇమేజ్ కి భంగం కలిగించే ఏ పాత్రనీ తర్వాతి కెరీర్ లో చెయ్యలేదు. ప్రేక్షకుల మనస్సుల్లో అనుభూతి నటుడు సంపాదించుకున్న ఆస్తి. దాన్ని అంజలీదేవి ఏనాడూ దుబారా చెయ్యలేదు.**

**చిత్తూరు నాగయ్యగారి పేరిట ఆవిడ అనేతృత్వంలో ఒక ట్రస్టుని ఏర్పాటు చేసి ఏటేటా ఒక సంస్మరణ సభని జరిపేవారు. ఓసారి ఆ సభకి ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ అంజమ్మగారు నాకు ఫోన్ చేశారు. కానీ మరేదో పని అడ్డుపడి వెళ్ళలేకపోయాను.**

**ఆమె ఆఖరి రోజులు – ఆమె వ్యక్తిత్వానికి తగ్గట్టుగానే సత్యసాయిబాబా సేవలో జరిగిపోయాయి. చాలామంది ఇవ్వలేనంత ఆస్తిని ఆమె పుట్టపర్తికి సమర్పిం చుకున్నారు.** ఆమె వ్యక్తిత్వాన్నీ, ఆరోగ్యాన్నీ చక్కగా పోషించాయి.

వెండితెర పాత్రమీద తప్పనిసరిగా ఆ నటుని వ్యక్తిత్వ ప్రభావం ఉంటుంది. అలాగే పాత్ర స్వభావం వ్యక్తిమీదా ఉంటుంది. "శంకరాభరణం"లో శంకరశాస్త్రి పాత్రని ధరించిన జె.వి.సోమయాజులుగారు సిగరెట్టు కాల్చడాన్ని అమెరికాలో అతి విడ్డూరంగా చూసేవారు. మరి "కొండమీద కొక్కిరాయి" వంటి పాటలు పాడే తొలినాటి వాంప్ పాత్రలు చూసినా అంజనమ్మని తెలుగుదేశం సీతమ్మగానే అక్కున చేర్చుకుంది. అంటే ఆమెలో ప్రసన్నత – ఆయా పాత్రల వెగటుదనాన్ని ఉపశమింపజేసింది. అది ఆమె అదృష్టం. తెలుగు దేశం అదృష్టం కూడా. మిత్రుడు, దుక్కిపాటి అల్లుడు జగదీష్ చంద్ర ప్రసాద్ కి నేను మొదటి చిత్రం రాశాను. నిజానికి ఆ చిత్రంలో ప్రధాన పాత్ర ఎస్వీ రంగారావుగారిది. కాని మొదటి షెడ్యూలు అవుతూనే ఆయన కాలం చేశారు. మేమంతా గతుక్కుమన్నాం ఏం చెయ్యాలో తోచక. సినీరంగమంతా. సినీరంగమంతా వెదికినా ఆయనకి ప్రత్నామ్నాయం మాకు తట్టలేదు. ఇమేజ్ లో కాకపోయినా ప్రతిభలో, గాంభీర్యంలో ఆయనకు ప్రత్యామ్నాయమనదగిన నటి ఒక్కరే తోచారు – అంజలీదేవి. ఆ పాత్రని స్త్రీని చేసి అంజలీదేవిగారి చేత చేయించాం. ఆ సినీమా పేరు "చల్లని తల్లి". ఆ మాట నిజానికి పాత్రకే కాదు ఆ నటికీ వర్తిస్తుంది.

75 సంవత్సరాల పాటు గుండెలనిండా జ్నాపకాలను, పాత్రీకరణలనూ, ఉదాత్తతనూ, ఆత్మీయతనూ పంచిన "చల్లనితల్లి" అంజలీదేవి.

( **జనవరి** 20,, 2014 )



# (January 27,2014) Sthitaptajnudu స్థితప్రజ్ఞుడు

అక్కినేనిని 51 సంవత్సరాలుగా అతి సమీపంగా చూస్తున్నవాడిగా, 65 సంవత్సరాలుగా ఆయన చిత్రాలని అభిమానిస్తున్నవాడిగా –అక్కినేనిలో అతి విచిత్రమైన విపర్యయాలు కనిపిస్తాయినాకు. ఆయన దేవుడిని నమ్మరు. ఆయన యింట్లో గోడలకి దేవుడి పఠాలను చూసిన గుర్తులేదు. కాని దేవుడి పాత్రల్నీ, భక్తుల పాత్రల్నీ ఆయన నటించిన తన్మయత్వం, తాదాత్మ్యం అపూర్వం. కాళిదాసు, తుకారాం, నారదుడు, విప్రనారాయణ, భక్త జయదేవ –యిలా ఎన్నయినా ఉదాహరణలు మనస్సులో కదులుతాయి. ఆయనకి బొత్తిగా నచ్చనిది –సానుభూతి. ఎక్కువగా ఆశించనిది –పొగడ్త. అమితంగా ప్రదర్శించనిది –ఆర్ద్రత. వీటన్నిటికీ లొంగే ఎన్నో సందర్భాలూ, సంఘటనలూ ఆయన జీవితంలో ఉన్నాయి. మనిషిలో వ్యగ్రతకీ, వ్యధకీ అతి సహజమయిన ఆటవిడుపు కన్నీరు. నిజజీవితంలో అక్కినేని కన్నీరు కార్చిన గుర్తులేదు. వెండితెరమీద కన్నీరు కార్చని అక్కినేని సినీమా నాకు గుర్తులేదు –ఏ మిస్సమ్మ, చక్రపాణి వంటి చిత్రాలనో మినహాయిస్తే. అయితే ఒక్క సందర్భాన్ని ఆయనే పదే పదే సభల్లో చెప్పిన గుర్తుంది. ఆయన పెద్దబ్బాయి వెంకట్‌కి చికిత్స చేయడానికి వచ్చిన డాక్టరు వెంకయ్యగారు కుర్రాడిని బతికించి వెనక్కి వెళ్తూ కారు ఏక్సిడెంట్‌లో మరణించారు. అప్పుడు ఆయన భోరుమన్నారు. తర్వాత ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. అది వేరే కథ. ఆర్ద్రతనీ, గుండె చప్పుళ్లనీ అంత నిర్దుష్టంగా, అంత మనస్ఫూర్తిగా ఒప్పించిన నటుడు మరొకరు కనిపించరు. ఃమెలోడ్రామాః తెరమీద ఆయనకి ఆయుపు పట్టు. నిజజీవితంలో అది ఆవలిగట్టు. మరొక గొప్ప లక్షణం –ఈ 51 సంవత్సరాలలోనూ నేను గమనించినది మరొకటి ఉంది. పదిమందీ ఎదిరించడానికీ, లోనవడానికీ వణికిపోయే గడ్డు సందర్భాలను అధిగమించే సాహసాన్ని –గర్వంగా, గొప్పగా, ధైర్యంగా పూనుకునే అసాధారణమైన శక్తీ, ఉద్ధతీగల వ్యక్తి అక్కినేని. నాలాంటి వారిని ఆశ్చర్యపరిచే విషయం –అర్ధరాత్రి తనని లేవదీసుకుపొమ్మని గదికి వచ్చిన అమ్మాయిని వెన్కకి పంపి, తీరా వేళ మించిపోయాక గుండె పగిలి మందుకు బానిసయిన ఃదేవదాసుః ఈయనేనా అనిపిస్తుంది –అది ఆయన నటించిన పాత్రయినా. ఆ స్వభావం ఆయనది కాదు. పాత్రది. ఆ పాత్రని భారతదేశంలో అనితర సాధ్యంగా ఒప్పించిన వ్యక్తి అక్కినేని. అంటే ఆయన వ్యక్తిగత స్వభావం నుంచి అధ: పాతాళానికి, స్వయం నాశనానికి కృంగిపోయే రేంజ్‌ని 60 ఏళ్ల కిందటే ఒడిసిపట్టుకున్న మహానటుడు.

విషయానికి దూరం వచ్చాను. డెబ్బైయ్యో దశకంలో ఆయనకు బైపాస్ జరిగినప్పుడు –అదెంత క్లిష్టమయిందో, విచిత్రమైందో అక్కినేని మా అందరికీ గంటలకొద్దీ చెప్పడం గుర్తుంది. మొన్న కేన్సర్ వచ్చినప్పుడు –ఆయనే పత్రికలవారిని పిలిచి కేన్సర్ కణాలు వయస్సు ముదురుతున్నకొద్దీ ఎలా బలహీనపడతాయో వివరించి చెప్పారు! దాదాపు 30 సంవత్సరాలు అన్నపూర్ణమ్మగారు కీళ్లనొప్పులతో బాధపడినా ఎప్పుడు అడిగినా –ఆయన నొసలు కాస్త ముడుత పడేది కాని –ఒక్కనాడూ నిస్పృహ పెదాలు దాటేదికాదు. నా షష్ఠిపూర్తికి –అంటే అప్పటికి ఆయనకి యిప్పటి నావయస్సు –విశాపట్నం కళాభారతిలో వేదిక మెట్లు దిగడానికి రెండుసార్లు చెయ్యి అందించబోయాను. రెండుసార్లూ నా చెయ్యి విదిలించుకున్నారు. మూడోసారి అందించబోతే ఃఃముందు మీరు దిగండిఃః అన్నారు. నేనిప్పుడు నిస్సంకోచంగా చెయ్యికోసం చుట్టూ ఎదురుచూస్తున్నాను. జీవితంలో కష్టాన్నీ, నష్టాన్నీ, కన్నీళ్లనీ, నిస్పృహనీ –తనచుట్టూ 75 సంవత్సరాలు ముసురుకున్న కోట్లాది ప్రజానీకానికి ప్రయత్నపూర్వకంగా కాక, స్వభావరీత్యా దూరంగా పంచిన స్థితప్రజ్ఞుడు. కాని తన వ్యక్తిగతమయిన కష్టాలమీదా, నష్టాలమీదా




నిరంకుశంగా తెరదించడం, నిర్దుష్టంగా ముసుగు వేయడం ఓ నటుడికి సాధ్యమయే పనికాదు. ప్రయత్నించకపోయినా అతని కళ్లు వర్షించగలవు. పెదాలు వణక గలవు. గొంతు గాద్గదికం కాగలదు. కాని వీటికి వేటికీ లొంగని ఆత్మవిశ్వాసం, Self Pity–కి లొంగని Non-chalance అక్కినేని సొత్తు.

నేనెప్పుడూ నామీద ఆయనకి అభిమానం ఉన్నా, ఆయనపట్ల నాకెంతో గౌరవం ఉన్నా ఆయన్ని పూసుకు తిరగలేదు. కాని కేన్సర్ అని తెలిశాక ఒక్కసారయినా వెళ్లి ఆయన్ని పలకరించాలని మనస్సు పీకింది. కాని ఈ దశలో ఆయన ఎవరినీ చూడడానికి యిష్టపడడం లేదేమో! అలా చూడడం వారి సన్నిహితులకు యిష్టం లేదేమో! అలాంటి సానుభూతి నచ్చని వ్యక్తి ఆ క్షణంలో కుంచించుకపోతారేమో. సాహసం చెయ్యలేకపోయాను. కాని ఒక్కటి మాత్రం మనసులో కదిలేది. తన దు:ఖానికీ, తన వేదనకీ గర్వంగా తెరదించిన ఈ మహానటుడు చివరి రోజుల్లో భరించరాని వేదనకీ, చూడలేని దైన్యానికీ లొంగిపోతారేమోనని బాధ కలిగేది. కేన్సర్ ఎలాంటి వజ్ర కవచాన్నయినా ఛేదించే భయంకరమైన వ్యాధి. కాని –విచిత్రం! కేన్సర్‌కీ ఆయన లొంగలేదు. 44 సంవత్సరాల క్రిందటి నుంచే అలసిపోయిన ఆయన గుండె ఆయనకి కలిసివచ్చింది. కేన్సర్ నించి, దాని దుర్మార్గం నుంచి ఆయన గాంభీర్యాన్ని హుందాతనాన్ని రక్షించింది. కేన్సర్‌ని మోసం చేసింది. అక్కినేని అనే ఓ గొప్ప Objective Personality కి అద్భుతమైన ముగింపు రాసింది. రాత్రి పిల్లలందరితో నవ్వుతూ భోజనం చేసి –అర్ధరాత్రి కేన్సర్‌ని నిద్రపుచ్చి –అలవోకగా, నిశ్శబ్దంగా శలవు తీసుకున్నారు అక్కినేని. ఆయన నిర్దుష్టమయిన హుందా జీవితానికి ఆ ముగింపు ఓ గొప్ప హంసగీతి.

ఆయన స్థితప్రజ్ఞుడు. మృత్యువునీ తన షరతుల మీదనే, తన పరిధులలోనె ఆహ్వానించే యోధుడాయన. జీవితమంతా నటనని ఆరాధించిన మహానటుడు –భరించరాని వ్యధనీ, వ్యగ్రతనీ దాటే దగ్గర తోవలో అంతే హుందాగా, అంతే గర్వంగా నిష్క్రమించారు. ఈ దశలో –ఒక్కసారయినా –ఆయన నమ్మని, ఆయన టిప్పణిలో లేని ఒక్కమాటని వాడాలనిపిస్తోంది. ఆయన యోగి. ఇలాంటి మృత్యువు యోగులకు మాత్రమే దక్కే ముగింపు. ఈ మాటని సమర్థించడానికి సాక్ష్యం నా దగ్గర ఉంది. ఇక్కడ చాలామంది గుర్తించని విషయం –అదే రోజున –అంటే పుష్య బహుళ పంచమినాడు 157 సంవత్సరాల కిందట నాదయోగి త్యాగరాజస్వామి కన్నుమూశారు. రెండు రంగాలలో ఇద్దరు యోగుల నిష్క్రమణకి ఆ రోజు సంకేతం. పుష్య బహుళ పంచమినాడే హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జన్మించడం కూడా విశేషమే!

(**జనవరి** 27, 2014)




## (February 03, 2014) Sattaleni Dinamulu..సత్తలేని దినములు..

157 సంవత్సరాల కిందట త్యాగరాజస్వామి వాపోయిన తీరు ఇది. కలిలో ప్రథమ పాదంలోనే యిన్ని అనర్థాలు జరుగుతున్నాయన్నారు. 2014 లో ఆయా సందర్భాల విశ్వరూపాన్ని చూస్తున్నాం. ఇంకా ఇది కలిలో ప్రథమ పాదమే. గూండాలూ, రేపిస్టులూ పదవుల్లో నిలవడం, దౌర్జన్యం, బుకాయింపు రాజ్యమేలడం, నిర్భయ వంటివారి దారుణ మరణాలు, కేమ్కావంటి నీతిపరులయిన ఆఫీసర్ల శంకరగిరి తిరణాలూ... ఇంకా ఇది కలిలో మొగటి భాగమే!

అయితే 157 సంవత్సరాల కిందటే ఈ మాట అనగలిగిన, అనవలసిన అరాచకాన్ని త్యాగరాజస్వామి ఏం చూశారు? ఆయన కీర్తనలు వెదికితే ఆ ఛాయలు కనిపిస్తాయి. "నాదుపై పలికేరు నరులు, వేదసన్నుత భవము వేరు జేసితి ననుచు.." అని వాపోయారు. అప్పటికే త్యాగరాజు రచనా సరళిని, జీవన దృక్పథాన్ని దుయ్యబట్టే 2014 మార్కు ప్రబుద్ధులున్నారన్నమాట. "సోమిదమ్మ సొగసుగాండ్రను మరిగితే సోమయాజి స్వర్గార్హుడగునా?" అని నిలదీశారు. వేగలేచి, బూది పూసి నకిలీ భక్తిని కురిపించే కుహనా భక్తుల్ని ఎండగట్టారు. ఆనాటికి అవి అపశృతులు. భయంకరమైన కలిప్రభావానికి గుర్తులు. ఇప్పుడు? కులాంతర వివాహాలు. ఇద్దరు ముగ్గురితో సంబంధాలు, స్వామీజీల రంకు కథలూ, నాయకుల రొమ్ము విరిచిన అవినీతి... ఇంకా ఇది కలిలో మొదటి భాగమే! అయితే ఇది నెగిటివ్ పార్శ్వం. చెడిన కాలానికి మచ్చుతునక. మరి కలిసిరాని కాలానికి? వివేకానంద మరో పదిహేనేళ్లు బతికి ఉంటే? శంకరాచార్య, రామానుజం, జీసస్ మరో పాతికేళ్లు ఉండగలిగితే? మానవాళికి ఎంత మేలు జరిగేది? ఇవన్నీ 'సత్తలేని దినముల..." ఛాయలేకదా?

నేనా మధ్య నార్వే వెళ్లాను. నార్వేలో నెత్తికెత్తుకునే –ఆ మాటకు వస్తే ప్రపంచ నాటక రంగం నెత్తికెత్తుకునే మహారచయిత హెన్రిక్ ఇబ్సన్ ఇల్లు, మ్యూజియం చూసి పులకించాను. ఒకసారి –ఆయన వృద్ధాప్యంలో ఓ 18 ఏళ్ల అమ్మాయి ఆయన ప్రేమలో పడింది. కాని ఆ ప్రేమకు సార్థక్యం లేదు. ఆ ప్రేమకి భవిష్యత్తు లేదు. ఆ ప్రేమకి అర్థమూ లేదు. ఆ నిజాన్ని ఇబ్సన్ ఆమెకి తెలిసేటట్టు చేశాడు –ఆలోచనలో పరిణతీ, ప్రవర్తనలో ఉద్ధతీగల రచయిత. తర్వాత ఈ ఇతివృత్తం నేపథ్యంగా ఒక నాటకం రాశాడు. దానిపేరు 'ది గోస్ట్స్'. ఈ ప్రేమ గురించి సమీక్షించమంటే వందమంది వంద రకాలుగా చెప్పగలరు. కాని ఇబ్సన్ ఒకే వాక్యంలో ఒక మహాకావ్యాన్ని చెప్పాడు.She is the May sun in my September life అన్నాడు. (ఆమె నా సెప్టెంబరు జీవితంలో మే సూరీడు.)

సత్తలేని దినములు..

ప్రముఖ పాత్రికేయులు నార్ల వెంకటేశ్వరరావు గారు విజయవాడలో మా యింటి పొరుగున ఉండేవారు. కేవలం తన సంపాదకీయాల్తో, రాజకీయ విమర్శలతో ఆనాటి రాజకీయ నాయకుల జీవితాల మీద ప్రభావం చూపగల శక్తివంతమయిన పాత్రికేయులు. ఆయనకి ఒకసారి గుండెపోటు వచ్చింది. ఆరోగ్యం అంతంతమాత్రంగా ఉండేది. ఆ రోజుల్లో నాతో ఒకమాట అన్నారు "ఇంకా కొన్నాళ్లుండాలని ఉంది మారుతీరావుగారూ. ఇప్పటికి ఇద్దరు ముఖ్యమంత్రుల్ని పదవుల్లోంచి దించాను. మరొక్కరిని దించి హ్యాట్రిక్ చేయాలని ఉంది" అని.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

సత్తలేని దినములు..

97వ యేట నాకు పినమామగారు, పద్మభూషణ్ పినాకపాణిగారిని కలిశాను. మాట్లాడుతూ "ఇన్నేళ్లుగా సాధన చేస్తున్నాను. ఇంకా భైరవి స్వరూపం అంతుచిక్కడం లేదు" అన్నారు. సంగీతంలో ఆవలిగట్టుని గుర్తెరగడానికి వారి జీవితం 97 వ ఏట కురుచ అయింది!

సత్తలేని దినములు..

మహాత్ముల కాలం కురుచ అవడానికీ, మామూలు మనుషుల కాలం దుర్వినియోగం కావడానికీ సారూప్యాన్ని వెదకడం ఈ 'కాలమ్' ఉద్దేశం కాదు. మారే కాలధర్మంలో దుర్మార్గులకు కాలం కలిసివచ్చినట్టుగా, మహానుభావులకు కలిసిరావడం లేదు. అయితే ఇదీ కలికాల ధర్మమేమో! కొందరి మహానుభావుల ఉద్ధతిలో క్షీణత –దురదృష్టం. వారికి కాలం దుర్మార్గంగా కలిసిరాదు. కొందరు దౌర్భాగ్యుల జులుం రెచ్చిపోవడానికి కాలం కలిసివస్తుంది –అది అరిష్టం. రెండూ ఓ నాదయోగి భావనలో "సత్తలేని దినములు..." కు నిదర్శనాలే!

(**ఫిబ్రవరి** 03,, 2014)









# (February 10, 2014) 'Repu' Kathalu..రేపు కథలు..

రేపుని తెలుసుకోవాలనుకోవడం మానవుని బలహీనత. అది తన గురించే అయితే ఆ బలహీనత వెర్రితలలు వేస్తుంది. అది స్వప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని తెలుసుకోవాలనుకుంటే ఇక ఆ రోగానికి అవధులు ఉండవు. ఈ ఒక్క కారణానికే మన దేశంలో జ్యోతిషాన్ని చాలామంది గబ్బుపట్టించారు. గ్రహాల గమనం, తత్కారణంగా భూమిమీదా, మానవుల మీదా వాటి ప్రభావం, ఏతావాతా ఇందువల్ల మానవునికి జరిగే ప్రయోజనానికీ సంబంధం ఒక దృష్టితో చూస్తే కనిపించకపోవచ్చు. కాని సహేతుకంగా చూడగలిగితే ఆ దృష్టి ఆ వాస్తవాలను నిరూపిస్తుంది – సాధారణంగా. అలనాడు మహాతపస్వి పిడపర్తి దక్షిణామూర్తిగారి వంటి మహానుభావులు నిరూపించిన సంఘటనలు చాలానే ఉన్నాయి. అవి పుస్తకరూపంలోనూ వచ్చాయి.

చాలా సంవత్సరాల కిందట నేను మురారి అనే సినిమాలో పనిచేస్తున్నాను. ఒక సన్నివేశంలో నటించడానికి చక్కని గెడ్డం, తెల్లని జుత్తుతో గంభీరంగా ఉన్న వ్యక్తిని ఒకానొక వేషానికి పిలిపించారు. ఆయన పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో జ్యోతిష శాస్త్ర విభాగానికి అధిపతి సి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం గారు. నాలుగయిదు రోజులు కలిసి పనిచేశాం. చర్చలు న్యాయంగా జ్యోతిషం మీదకీ, దాని గురించి ప్రచారంలో ఉన్న అసంబద్ధాల మీదకీ పోయాయి. వారప్పుడు చెప్పారు. జ్యోతిషం ప్రధానంగా వైద్యానికీ, వ్యక్తి పాప ప్రక్షాళనకీ సంబంధించిన శాస్త్రమని. "పూర్వజన్మ కృతం పాపం వ్యాధిరూపేణ బాధతే" అన్నారు. పాపపుణ్యాలని నమ్మకపోయినా మనం గతంలో చేసిన కర్మలు (ఇదీ గొడవ గనుక, కర్మ అంటే పనులు అనుకుందాం) మన మనస్సు మీదా, ఆరోగ్యం మీదా ప్రభావాన్ని చూపుతాయి. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో లక్షలాది యూదుల్ని చంపించిన నాజీ నాయకులు –క్రమంగా నరాలలో నిర్వీర్యతకు లోనయారు. ఆ దృశ్యాలు వారిని పీడకలలై వెంటాడాయి. కొందరు తాగుబోతులయారు. నరాలు, కడుపు, పేగుల జబ్బులతో మంచం పట్టారు. ఆ బీభత్సాన్ని మనస్సులోంచి నెట్టే ఆస్కారం లేక నిస్సహాయులైన యూదుల్ని చావబాది చావబాది రహస్యంగా భోరుమనేవారట. ఇది చంపించిన ఆఫీసర్ల మాట! అంటే ఆ కర్మ మన ప్రయోజనానికయినా మరొకరికి హాని చేసేదయినా ఫలితం తప్పదు.

ఈ కర్మల నుంచి విముక్తికి 5 సాధనాలున్నాయట. జపం, హోమం, సురార్చన, ఔషధం, దానం. వీటికి మార్గాన్ని సుగమం చేసే శాస్త్రం – జ్యోతిషం. రేపు ఎన్నికలలో మెజారిటీ వస్తుందా, ఫలానా సినిమా హిట్టవుతుందా, పక్కవాడి బుర్ర ఎప్పుడు పగులుతుంది అనే విషయాలు తేల్చడం కాదు ఈ శాస్త్రం పని. ఇది తాటిచెట్టుకీ తాత పిలకకీ ముడి వేయడం. ఏమయినా ఈ కాలమ్ పని జ్యోతిషం మీద నమ్మకం లేనివారికి కలిగించడం, ఉన్నవారి భుజాలు పొంగించడం కాదు. మరో పార్శ్వం –డబ్బున్నవాడికి నిలుపుకోలేనేమోనన్న యావ. పదవి ఉన్నవాడికి ఊడుతుందేమోనన్న భయం. తనదికాని, చెయ్యనక్కరలేని పనులు చేసేవాడే –ఇలాంటి కాలజ్ఞానానికి అర్రులు జూస్తాడు. రేపటి యావ – ఉన్నవాడికి. ఏమీలేనివాడికి కాదు. ప్రపంచంలో ప్రధానంగా మూడే కష్టాలట. ఎదుటి వ్యక్తి తనకు అనుకూలంగా లేకపోవడం, డబ్బు సమయానికి లేకపోవడం, ఆరోగ్యం సరిగా లేకపోవడం. విచిత్రంగా మనిషి ముఖ్యమైన మూడోదానిని మూడో స్థానంలోనే ఉంచి ఆరోగ్యాన్ని దుబారా చేసుకుంటాడు. వీటిలో ఏ కష్టం వచ్చినా వీటినుంచి బయటపడే మార్గం సూచించిన రేపటి కథ అమృతప్రాయంగా ఉంటుంది. జ్యోతిషం దుర్వినియోగానికి ఇదీ దగ్గర తోవ. ఇలాంటి జ్యోతిషాన్ని ఆటపట్టిస్తూ ప్రముఖ రచయిత ఆస్కార్ వైల్డ్ ఓ గొప్ప కథని ఏనాడో రాశాడు




–"ది లార్డ్ ఆర్డర్ సెవైల్స్ క్రైమ్" దానిపేరు. రేపటి కథని తు.చ తప్పకుండా గుర్తించి ప్రవచించిన మహానుభావులు ఎందరో ఉన్నారు. ముందుగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, ఫ్రెంచి కాలజ్ఞాని నోస్టర్‌డామస్ గుర్తుకు వస్తారు. శ్రీకృష్ణ దేవరాయలు తన ప్రతీ జైత్రయాత్రకీ సశాస్త్రీయంగా ముహూర్తాన్ని నిర్ణయించుకుని బయలుదేరేవారట. ఇది మన దేశానికి పరిమితం కాదు. మానవ స్వభావంలో "కురుచదనం" విశ్వజనీనం. లూయీ గారిక్ అనే యూరోపియన్ జ్యోతిష్కుడు పదవ పోప్ లియో గారిక్ పదవిలోకి వస్తారని ముందుగానే సూచించారట. ఒకటవ హెన్రీ మహారాజు మృత్యువుని నోస్టర్‌డామస్ కుండ బద్దలుకొట్టినట్టు చెప్పాడు. నెపోలియన్ చక్రవర్తి అవుతాడని పియరీ లీ క్లెర్క్ అనే జ్యోతిష్కుడు బల్లగుద్ది మరీ చెప్పాడు. నమ్మకం శాస్త్రం మీద లేనివారికీ –వారు చెప్పే ఫలితాల మీద మాత్రమే వ్యామోహం ఉన్నవారికీ –శాస్త్రాన్ని దాటి వచ్చిపడే లాభం మీద మక్కువని పెంచుతుంది. ఓడిపోయే రాజకీయ నాయకుడు ఎన్నికల జ్యోతిషాన్ని నమ్మనంటాడు. గెలుస్తాడని చెప్పినప్పుడు ఆ నిజాన్ని భుజాన వేసుకు తిరుగుతాడు. ఇది మానవుని బలహీనత. సైన్యంలో పనిచేసిన, కోట్ల మందిని ఊచకోత కోయించిన గత దశాబ్దపు నియంత హిట్లర్‌కి జ్యోతిషం మీద నమ్మకం ఉంది. హనూస్సెన్ అనే జ్యోతిష్కుడు 1933 జనవరి 30 తర్వాత హిట్లర్ ప్రభ వెలిగిపోతుందని ఓ కవితని రాసి మరీ బల్లగుద్దాడు. (ఆ కవిత నాదగ్గర ఉంది.)

ఏతా వాతా సుబ్రహ్మణ్యంగారి మాటల్లో –మానవుని గత జన్మ –లేదా గతంలో చేసిన కర్మ (పోనీ, పనులంటే కొందరికి నచ్చుతుంది) కారణంగా వచ్చే అనారోగ్యాలకు –రాబోయే కాలంలో ఎంత ఉపశమనం కలుగుతుందో సూచించే శాస్త్రంగా జ్యోతిషాన్ని గుర్తుపడితే పక్కవాడిని దోచుకోడానికో, అర్హతలేని పదవికి ఎగబ్రాకడానికో జ్యోతిషాన్ని సాకు చేసుకుంటున్న అజ్ఞానుల కారణంగానే శాస్త్రం లక్ష్యం భ్రష్టుపడుతోంది. ఈ దేశంలో భగవాన్ రమణ మహర్షులూ ఉన్నారు. సినీతారల్ని పక్కలో వేసుకుని కాషాయం చాటుగా రంకు నడిపే నిత్యానందులూ ఉన్నారు. చిలుమును వెలిగించేదీ నిప్పే. సమిధెను రగిలించేదీ నిప్పే. నిప్పుది ధర్మం. ప్రయోజనానిది కల్మషం. రెండు సందర్భాలను గుర్తుచేసి ముగిస్తాను. మా నాన్నగారికి 1977లో తీవ్రంగా గుండెనొప్పి వచ్చింది. ఆయన 50 సంవత్సరాలు పైగా బీడీలు కాల్చారు. అది ఆయన చేసిన కర్మ. రెండు ఊపిరితిత్తులూ చెడిపోయాయి. కోమాలోకి వెళ్లిపోయారు. విశాఖలో వర్షాలు. అంతిమయాత్రకి ఏర్పాట్లు చేసుకుంటున్నాం. అప్పుడు మా తమ్ముడు అన్నాడు: "ఓసారి వేదుల కామేశ్వర శర్మగారిని కలుద్దామా" అని. ఆయన మా యింటి జ్యోతిష్కులు. ఆయనకి కుష్టువ్యాధి. నాన్నగారు అవసానంలో ఉన్నారనడానికి జ్యోతిషం సాయం అక్కరలేదు. చూస్తేనే అర్థమవుతోంది. అయినా ఆశపోదు. వెళ్లాం. గంటపైగా లెక్కలు వేశారు –మాకు అత్యంత హితులు శర్మగారు. ఆ క్షణంలో జ్యోతిషం మీదా, మా తమ్ముడిమీదా, శర్మగారిమీదా నాకు కలిగిన ఏహ్యభావం చెప్పలేను. అవతల వేళ మించిపోతోంది. లెక్కలు పూర్తయాక "మరేం పరవాలేదయ్యా. సుబ్బారావుగారికి గండం గడిచిపోతుంది" అన్నారు శర్మగారు. ఆ క్షణంలో ఆయన పుస్తకాల్ని చించి పోగులు పెట్టాలన్నంత కోపం వచ్చింది. దురుసుగా లేచాను. తర్వాత మా నాన్నగారు 14 సంవత్సరాలు జీవించి ఒకరోజు నిద్రలో వెళ్లిపోయారు.మిత్రుడు, రచయిత భమిడిపాటి రాధాకృష్ణ గణితంలో విచిత్రమైన పరిశోధనల్ని చివరి రోజుల్లో జరిపాడు. చాలా సత్యాల్ని నిరూపించాడు. ఆయన తన పుస్తకంలో తాను "సెప్టెంబరు 4, 2007న బాల్చీ తన్నేస్తాను" అని రాసుకున్నారు. అక్షరాలా అదే రోజున కన్నుమూశారు. వంకర శాస్త్రానిది కాదు. దానిని అన్వయించు కునే మనిషి బుద్ధిది. సత్యానికి రెండో పార్శ్వం ఉండదు. ప్రలోభానికీ, స్వార్థానికే ఎన్నో ముఖాలుంటాయి.

(ఫిబ్రవరి 10,, 2014)




## (February 17, 2014) O Niyamta Akhari rOjulu..ఓ నియంత ఆఖరి రోజులు..




కొన్ని లక్షల మంది మారణహోమానికి కారణమయి, ఒక శతాబ్దపు దౌష్ట్యానికి, పాశవిక ప్రవృత్తికీ కారణమయిన ఓ నియంతకి ఇంత మర్యాద అక్కరలేదు నిజానికి. 'ఓ నియంత దిక్కుమాలిన చావు' -అన్నా సరిపోతుంది. కాని హిట్లర్ చావుని పదేపదే చరిత్ర గుర్తుచేసుకునే సందర్భాలు ఎక్కువ. చాలాకాలం క్రితం -హాలీవుడ్ ఓ గొప్ప చిత్రాన్ని నిర్మించింది. "హిట్లర్ ఆఖరి రోజులు" దాని పేరు. ప్రముఖ నటుడు ఎలెక్ గిన్నిస్ హిట్లర్ పాత్రని ధరించి -నటనకు ఆస్కార్ బహుమతిని పుచ్చుకున్న గుర్తు. మరొక మహానటుడు -ఆయన జీవితకాలంలోనే ఓ గొప్ప పారిహాసికని నిర్మించారు: చాప్లిన్ 'ది గ్రేట్ డిక్టేటర్'. ఎందుకని? ఎవరిని ఉద్ధరించడానికి ఈ చిత్రాలు? నిజానికి ఎందుకు ఈ కాలమ్? సమాధానం ఉంది.

ఓ మహానుభావుడి జీవితం చెప్పగలిగినంత పాఠం ఓ దుర్మార్గుడి ముగింపు చెప్తుంది. ప్రముఖ రచయిత విలియమ్ బ్లేక్ ఓ మాట అన్నాడు. "క్రూరత్వానికి మానవీయమైన హృదయముంటుంది" అని. ఇలాంటి విచిత్రమైన, విలక్షణమైన విషయాలను ఈ కథ చెప్తుంది. హిట్లర్ నమ్మిన సిద్ధాంతం భయంకరమైనది. యూదుల కారణంగా మానవజాతి సర్వనాశనమౌతోందని, కొన్ని కోట్ల యూదుల దారుణమయిన చావుకి హిట్లర్ కారణమయాడు. హిట్లర్ మీద 1222 పేజీల అద్భుతమైన జీవిత చరిత్రను రాసిన జాన్ టోలెండ్ పుస్తకంలో ఆఖరి రెండు వాక్యాలు. "ఈ భూమి మీద నుంచి ఆరు మిలియన్ల యూదుల్ని నాశనం చెయ్యడం ప్రపంచానికి తాను చేసిన ఉపకారంగా హిట్లర్ భావించాడు. కాని తత్కారణంగా యూదులకి ప్రత్యేకమైన దేశమే ఏర్పడింది."




వ్యక్తిగా హిట్లర్ విచిత్రమైన స్వభావం కలవాడు. ఎన్నడూ తన ఆకలిని ప్రదర్శించలేదు. కష్టాన్ని నోటితో చెప్పలేదు. నష్టానికి బాధపడలేదు. బాధని వ్యక్తం చేయలేదు. ఎవరినుంచీ జాలిని ఆశించలేదు. జాలిని చూపించలేదు. చివరి దశలో తప్ప అతని కళ్లలో నీళ్లు ఏనాడూ నిలవలేదు. తన లక్ష్యం మీద విశ్వాసాన్ని వదులుకోలేదు. రోజుల తరబడి తిండిలేకపోయినా నోరిప్పలేదు. ఒక్కసారీ ఎవరితోనూ వ్యక్తిగతంగా అమర్యాదగా ప్రవర్తించలేదు. ముఖ్యంగా స్త్రీలతో. సెక్స్ కూడా మనిషికి ఒక విధమైన బలహీనత అని భావించేవాడు. వయసులో ఒకరిపట్ల మోజు కలిగినా కలిసిరాలేదు. మరొకరి పట్లనే జీవితాంతం ఆ దగ్గరతనాన్ని నిలుపుకున్నాడు. ఆమెపేరు ఈవాబ్రౌన్. అక్రమాన్ని జీవితలక్ష్యం చేసుకున్న ఈ నియంత ఏనాడూ అవినీతికి పాల్పడలేదు.

ఒక నాయకుడు పదిమందిలో అందరూ చేసే అతి సామాన్యమైన పనులను చేయకూడదనే వాడు. చేస్తూ కనిపించకూడదనేవాడు. ఉదాహరణకి –నాయకుడు బట్టలు ఊడదీసి ఈతకొట్టడం లాంటి పనులు చేయకూడదని చెప్పేవాడు. బార్‌లో డాన్స్ చెయ్యడానికి ఒప్పుకునేవాడు కాదు. ఏనాడూ తాగుడుకి లొంగలేదు. కారణం –తాగి తన ప్రవర్తన తన వశం తప్పే స్థితికి తీసుకువెళ్లడం అతను ఊహించలేని విషయం. వ్యక్తిగతమైన ఏ కోణమూ –జనజీవనంలో ప్రస్ఫుటం కాకూడదనేవాడు. తన సిద్ధాంతాలను ప్రకటించే, అద్భుతంగా ప్రవచించే, పదిమందీ గౌరవంగానో, మర్యాదగానో చూసే వ్యక్తిత్వమే హిట్లర్‌ని ఎవరయినా చూడగలిగినది. బట్టలులేని, బనీనుతో కూర్చున్న, ఆడపిల్లలతో సరసాలాడే, లేదా తైతక్కలాడే హిట్లర్‌ని ఎవరూ ఎప్పుడూ చూసి ఉండరు. అతను బీరు తప్ప మాదకద్రవ్యాలేవీ పుచ్చుకోలేదు. స్త్రీలతో అతి మర్యాదగా ప్రవర్తించేవాడు. అలనాటి ప్రపంచ ప్రఖ్యాత సౌందర్యరాశి హెడ్డీ లామర్ పొందిన గౌరవాలలో హిట్లర్ ఆమెని ముణుకులమీద నిలబడి చేతిని ముద్దుపెట్టుకోవడమని చెప్తారు. చివరి రోజులలో అతని హత్యకు చాలాప్రయత్నాలు జరిగాయి. ఒకానొక ప్రయత్నంలో ఎడమ చెయ్యి పట్టు పూర్తిగా పోయింది. ఆలోచనలు అదుపు తప్పాయి. మాట తడబడింది. అప్పుడప్పుడు చెప్పిందే పదే పదే చెప్పేవాడు. కాళ్లు తడబడే స్థితికి వచ్చాడు. అన్ని వేపులనుంచీ శత్రుదేశాలు తరుముకు వస్తున్నాయి. ఒక్కొక్కటే నగరాలు కూలిపోతున్నాయి. తన ప్రభావానికి, ప్రభుత్వానికి ఆఖరి రోజులు వచ్చాయని తెలుస్తోంది. ఆయన సహచరులు హిమ్లర్ వంటి వారు ఆయన్ని ఏ జపాన్‌కో, ఇండోనేషియాకో, సింగపూర్‌కో వెళ్లి తలదాచుకోమన్నారు. "ఈ క్షణంలో రాజధాని నుంచి పారిపోతే నైతికంగా నా వ్యక్తిత్వాన్ని కోల్పోతాను. ఈ క్షణంలో విధి చెప్పుచేతల్లో నేను నడుచుకుంటాను. ఈ దశలో నన్ను నేను రక్షించుకోగలిగినా ఆ పని చేయను. నౌకతో పాటే కేప్టెన్ కూడా కూలిపోవాలి" అన్నాడు. అవి 1945 ఏప్రిల్ మాసాంతం. శత్రువులు అన్నివేపులా దూసుకువస్తున్నారు. వాళ్లని ఆపగలిగితే మే 5 వరకూ కొనసాగించి కన్ను మూయాలని హిట్లర్ కోరిక. ఎందుకు? మే 5న నెపోలియన్ కన్ను మూసిన దినం.

ఆ దశలోనూ తన హోదామీదా, తన పెద్దరికం మీదా దృష్టిపోలేదు. ఒక రష్యన్ టాంకుని ధైర్యంగా ధ్వంసం చేసిన ఓ కుర్రాడికి లోహపతకాన్ని ఆ దశలో బహూకరించాడు. ఆ దశలో జీవితాంతం ఆయనతో సన్నిహిత సంబంధం పెట్టుకున్న ఈవా బ్రౌన్ ఆయన ఆహ్వానించకపోయినా ఆయన ఉండే రహస్య బంకర్ దగ్గరికి వచ్చేసింది. ఆమెని చూశాక ఆమె అవసరం ఎంతో ఆ క్షణాన గుర్తించాడు. జీవితంలో హిట్లర్ ఏనాడూ చెయ్యని పని –ఒకేఒక్కసారి –తన సిబ్బంది సమక్షంలో చేశాడు. ఆమె పెదాల మీద ముద్దు పెట్టుకున్నాడు. ఆయన జీవితాంతం తనమీద కప్పుకున్న వ్యక్తిత్వపు అహంకారానికి తన అశక్తత తూట్లు పొడుస్తున్న సందర్భమిది.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఆ బంకర్‌లో ఆఖరి విందుకి ఏర్పాట్లు జరిగాయి. ఈవా బ్రౌన్ పెళ్లికూతురుగా సిద్ధమయింది. ''సంవత్సరాల తరబడి జరిపిన పోరాటంలో వివాహానికి న్యాయం చెయ్యలేనని పెళ్ళి చేసుకోలేదు. ఇప్పుడు –నా జీవితానికి ముగింపు రాసే సమయంలో ఈమెను నా భార్యని చేసుకుంటున్నాను. సంవత్సరాల బాంధవ్యం తరువాత –తనంతట తాను ఈ దశలో నా దగ్గరికి వచ్చింది. తన యిష్టప్రకారమే నాతో మృత్యువును పంచుకోడానికి సిద్ధపడింది'' అన్నాడు. విచిత్రమేమిటంటే వారు మార్చుకున్న ఉంగరాలు వారి వేళ్లకు పెద్దవయిపోయాయి. అంతకంటే సరైన ఉంగరాలు ఆ దశలో దొరకలేదు. అప్పటికి ట్రెజరీలో ఆ ఉంగరాలే దొరికాయి. పెళ్లి సర్టిఫికేట్ మీద ఈవా బ్రౌన్ సంతకం చేసింది. కాని అందరి పెళ్లికూతుర్ల లాగానే ఆమె కూడా కంగారులో ఆ దశలో ఈవా అని రాశి 'హిట్లర్' అని రాయడానికి బదులు 'బ్రౌ' అని రాయడానికి 'బి' అక్షరం రాసింది. వెంటనే సవరించి హిట్లర్ అని రాసింది. అది ఏప్రిల్ 28 అర్ధరాత్రికి కాస్త ముందు. సాక్షిసంతకం వాగ్నర్ అనే ఉద్యోగి చేశాడు. ఒక కాగితం మీద మరొక కాగితం పెట్టడంతో ముద్దగా ఉన్న సిరా చెదిరిపోయింది. గంట తర్వాత ఈ తప్పుని గుర్తించాడు. వెంటనే కాగితం మీద రాసిన సమయాన్ని సవరించాడు. ఎలా? అప్పటి టైము చూసుకుని. అప్పటికి తేదీ మారి 29 వచ్చేసింది. (ఫొటో చూడండి) ఆవిధంగా ఒక చారిత్రకమైన ఘట్టానికి తప్పుడు సాక్ష్యం మిగిలింది.

ఇక ఆఖరి ఘట్టం. ఆత్మహత్య. ఆమెకి సైనైడ్ ద్రావకం ఉన్న చిన్న గొట్టాన్ని ఇచ్చాడు హిట్లర్. ఇది కొత్త పెళ్లికూతురుకి ఇచ్చిన మొదటి, ఆఖరి బహుమతి. అక్కడే ఉన్న మరొక నాజీ అధికారి ఓ అనుమానాన్ని వెళ్లబుచ్చాడు. ఆయన చుట్టూ శత్రువులున్నారు. తీరా ఆ గొట్టంలో ద్రావకం కల్తీ అయితే? అయితే దానివల్ల ఏం లాభం? లేదా ఏం నష్టం? శత్రువులకి హిట్లర్ దొరుకుతాడు. అతన్ని నానాహింసలూ పెట్టి అవమానించే ప్రమాదం ఉంది. మరి ఈ నిజాన్ని ఎలా గుర్తించాలి? హిట్లర్‌కి అత్యంత ప్రియమైన పెంపుడు కుక్క ఉంది. దానిపేరు బ్లాండీ. ఆ కుక్కకి విషాన్ని యిచ్చారు. వెంటనే బ్లాండీ చచ్చిపోయింది. ఒక జీవితకాలం తన యజమాని పట్ల విశ్వాసాన్ని చూపించిన కుక్క ఆ విధంగా యజమానికి తన రుణాన్ని తీర్చుకుంది. తర్వాత ఈవా పిస్తోలుతో ప్రాణం తీసుకోబోయింది. సాధ్యం కాలేదు. విషాన్ని మింగి ప్రాణం వదిలింది. హిట్లర్ విషాన్ని నమ్మలేదు. రివాల్వర్‌ని తీసుకుని తన గదిలోకి వెళ్లాడు. కాస్సేపటికి అక్కడివారు రివాల్వరు పేలిన శబ్దం విన్నారు. తామిద్దరూ పోగానే తమ శవాల్ని గుర్తు తెలియకుండా కాల్చెయ్యాలని ఆదేశాలు ఇచ్చారు హిట్లర్. ఎందుకని? అంతకంటే ముందే చచ్చిపోయిన ఇటలీ నియంత, హిట్లర్ మిత్రుడు ముస్సోలినీ శవాన్ని మిలాన్ పెట్రోలు బంకులో కాళ్లకి తాళ్లు కట్టి వేలాడదీశారు. ఒక నియంత శవానికి శత్రువులు చేయగల అవమానమిది. (గుర్తుంటే ఒసామా బిన్ లాడెన్ శవాన్ని సముద్రం మధ్యలో విడిచిపెట్టింది అమెరికా –ఆయన్ని హతమార్చాక). హిట్లర్ దంపతుల శవాల మీద లీటర్ల కొద్దీ పెట్రోలు పోసి తగులబెట్టారు. అవశేషాల్ని ఒక కేన్వాసులోకి ఎత్తి బంకరు గోడకి ఏర్పడిన బాంబుల కన్నంద్వారా బయటికి తెచ్చి మట్టిలో కప్పెట్టారు. ఒకప్పుడు హిట్లర్ ఆర్కిటెక్టు గీస్లర్‌తో అన్నారు: ''ఇక్కడే నేను పుట్టాను. ఇక్కడే నా ఉద్యమం సాగింది. ఇక్కడే నా హృదయం ఉంది'' అని.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఆయన రాసుకున్న కవిత ఒకటి ఉంది:

నేను నా దేశ పతాకను తడబడుతూనయినా, ఒంటరిగా ఎగరేస్తాను
నవ్వే నా పెదాలు పిచ్చి మాటల కోసం తడబడవచ్చు
కాని నాచేతిలోని పతాక నేను కూలిన తర్వాతే కూలుతుంది
నా శవానికి గర్వంగా ఆచ్చాదనంగా కప్పుతుంది

మరొక్కసారి విలియం బ్లేక్ మాటల్ని గుర్తుచేసుకుంటే –క్రూరత్వానికి మానవీయమైన హృదయం ఉంటుంది. హుందాతనం, అహంకారం, గాంభీర్యం, తాను నమ్మిన భయంకరమైన విశ్వాసం, ఓటమిని అంగీకరించని మూర్ఖపు పట్టుదలా, ఆత్మస్థైర్యం, కర్తవ్య దీక్షా, అన్నిటి వెనుకా ఏదో విచిత్రమైన క్రమశిక్షణా –యిన్ని కలిస్తే –ఒక నియంత. ఇందుకూ హిట్లర్‌ది కేవలం విని, నిటూర్చి, మరిచిపోయే చావుకాదు. దాదాపు ప్రపంచాన్ని జయించిన ఒక సిద్ధాంతపు విపర్యయానికి, విచిత్రమైన ముగింపుకీ ఇది సంకేతం.

(**ఫిబ్రవరి** 17, 2014)



# (February 24, 2014) Miriyala Pichikari..మిరియాల పిచికారీ..

చాలా కష్టపడి ఃపెప్పర్ స్ప్రేఃకి ఈ తెలుగు అనువాదం చేశాను. గత శతాబ్దంలో మన దేశానికి వచ్చిన వ్యాపారస్థులందరూ ఈ సుగంధ ద్రవ్యాలనే రవాణా చేసుకున్నారు తమ తమ దేశాలకి. మన దేశంలో మిరపకాయలు లేవు. కారం లేదు. గ్రీసు వంటి దేశాల నుంచి దరిమిలాను వచ్చాయని చెప్పుకుంటారు. మళ్లీ ఆనాటి మిరియాలకి జాతీయమైన ప్రతిష్టని ఈనాడు పెంచిన ఘనత లగడపాటి రాజగోపాల్‌గారిది.

లోక్‌సభలో మైకులతో కొట్టుకోవడం చూశాం. తిట్టుకోవడం చూశాం. కాగితాలు చింపడం చూశాం. ఈ మధ్యనే ఉత్తరప్రదేశ్ శాసనసభలో బట్టలిప్పి, కుర్చీలమీద నిలబడి నినాదాలు చేసే రాష్ట్రీయ లోక్‌దళ్ ఎమ్మెల్యే వీర్‌పాల్ రాఠీ వంటి నాయకుల్ని చూశాం. ఃఃలాగూలు కూడా విప్పి మీరు మగాళ్లని నిరూపించుకోండిఃః అని వాళ్లని ఎగదోసే మంత్రి ఆజమ్ ఖాన్‌వంటి మగాళ్ల పిలుపునీ విన్నాం. ఈ దృశ్యాన్ని చూస్తూ మనసారా ఆనందించి నవ్వుకునే ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌గారి సరసతని చూసి ఆనందించాం.

అలాగే జమ్మూ కాశ్మీర్‌లో ఒక నాయకుడు శృంగారంలో పడ్డారు. ఆయన మీద ఎఫ్ఐఆర్ నమోదయింది. అయినా ప్రభుత్వం చర్య తీసుకోలేదు. ఈ అలసత్వాన్ని నిరశిస్తూ పీపుల్స్ డిమాక్రటిక్ పార్టీ నాయకులు సయ్యద్ బషీర్ అహమ్మద్‌గారు కేకలు వేశారు చట్టసభలో. వారిని బయటికి పంపమని స్పీకర్ ఆర్డర్ వేశారు. బయటికి తీసుకువెళ్తున్న మార్షల్ చెంప పగలగొట్టారు అహమ్మద్. చట్టసభల్లో జరిగే చర్చలు ప్రత్యక్షంగా చూసే అవకాశం టీవీ ప్రసారాల ద్వారా కల్పించింది ప్రభుత్వం. అయితే ఈ వెసులుబాటుని అవకాశం చేసుకుని నాయకులు తమ వీరంగాన్ని ప్రజలముందు ప్రదర్శించే బాగోతమే మనమిప్పుడు చూస్తున్నది. ప్రస్థుత తరం నాయకులు ముఖ్యంగా రెండు వదిలేశారు –సిగ్గు, శరం. కాగా తాము వాటిని వదిలిపెట్టడానికి వారి వారి కారణాలను ఆవేశంగా ప్రదర్శించే ప్రతిభని మనం చూసి తరిస్తున్నాం.అయితే ఈ బాగోతాలకి తలమానికం మిరియాల పిచ్చికారీ. మన రాజకీయ నాయకులు రకరకాల దౌర్జన్యాలకి సిద్ధపడ్డారు కాని ఈ కొత్త పద్ధతిని గుర్తుపట్టలేకపోయారు. అది వారి అవగాహన లోపం గాని లగడపాటివారి తప్పుకాదు. వారెప్పుడూ ఆత్మరక్షణకి మిరియాల పిచ్చికారీని తన జేబులో ఉంచుకుంటారని వక్కాణించారు. ఆది ఆయుధం కాదని, ఆత్మరక్షణకి ఉపయోగపడే సాధనమని వివరించారు.

తమ కళ్లలో ఏం పడిందో ఊహించలేక తికమకపడే నాయకులు ఆసుపత్రులకు తరలే దృశ్యం చాలా ఉత్కర్ష భరితంగా ఉంది. యుద్ధాలలో సైనికులు చాలా ఆయుధాలు వాడతారు. అవన్నీ శత్రువులకు తెలియాల్సిన పనిలేదు. వాటిని ఎదుర్కోడానికి సిద్ధంగా లేకపోవడం సభ్యుల అసమర్ధతగాని లగడపాటి వారి బాధ్యతారాహిత్యం కాదు. ముందు ముందు పచ్చికారం, చింతపండు పులుసు, కషాయ పిచ్చికారీల వంటివి ఉత్తరప్రదేశ్ సభ్యులో మరెవరో సిద్ధం చేసుకుంటే మనం ఆశ్చర్యపడనక్కరలేదు. సభ్యులు ఒకరి మీద ఒకరు దొంగ దెబ్బ తీయడానికి, తీసే సాధనాలకు ఇది ప్రారంభమని మనం గుర్తిస్తే చాలు. చట్టసభల్లో చేసే ఈ పనులకీ చట్టరీత్యా శిక్షలు ఉండవు. స్పీకర్ ఒక్కరికే ఆ అధికారాలు ఉన్నాయి. అయితే వాటిని ఉపయోగించకుండా స్పీకర్ చేతుల్ని ఆయా పార్టీలే బంధిస్తాయి. కారణం –స్పీకర్ కూడా ఒక దశలో ఆయా పార్టీల మనిషే కనుక. 200 రోజులుగా జరుగుతున్న ఉద్యమాన్ని లెక్కచేయక, ముందు చెప్పిన మాటల్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ చూపిన అహంకారం, ప్రజా స్పందనని అర్థం చేసుకోని అలక్ష్యం అలాఉండగా –టీవీ ప్రసారాలను ఆపుజేసి, పార్లమెంటు తలుపులను మూసేసి,




తమ పార్టీ సభ్యుల్నే మార్షల్స్‌గా నిలిపి, సీమాంధ్ర నాయకుల్ని బర్తరఫ్ చేసి, ఓటింగు అయిందనిపించిన పార్టీ ఘనత ఒకపక్క –మిరియాల పిచ్చుకారీ మరొాక పక్క –పార్లమెంటు చరిత్రకి చక్కని ప్రతీకలు.

బాబా సాహెబ్ అంబేద్కర్, మావ్ లంకర్, అనంత శయనం అయ్యంగార్, చవాన్ వంటి గొప్ప రాజకీయవేత్తలు ఈ వ్యవస్థకి ఒక ఒరవడినీ, ఒక ఘనతనీ ప్రోదు చేశారు. కొన్ని అపూర్వమైన నియమాల్ని ముందుచూపుతో నిర్దేశించారు. కాని ఒకనాడు ఇంత పవిత్రమైన ప్రజా ప్రతినిధుల సభల్లోకి మిరియాల పిచ్చికారీలు వస్తాయని, సభ్యులు బట్టలిప్పుకు కుర్చీల మీద నిలబడతారని, ముఖ్యమంత్రులు ఆ దృశ్యాల్ని చూసి ఆనందిస్తారని, ఉద్యోగుల్ని కొట్టే పెద్దమనుషులకు ఈ సభలు అభివృద్ధిని సాధిస్తాయని, తలుపులు బిగించి చట్టాలు చేసే రోజులు వస్తాయని వారు ఊహించి ఉండరు. ఒక్కసారి కళ్లు మూసుకుని జయప్రకాష్ నారాయణ్, వల్లభాయ్ పటేల్, జె.బి.కృపలానీ, లాల్‌బహదూర్ శాస్త్రి మిరియాల పిచ్చికారీ దెబ్బకి కళ్లు నులుపుకుంటూ సభలో నిస్సహాయంగా నిలవడం ఊహించుకుంటే –(దయచేసి ఆర్.కె.లక్ష్మణ్ వంటి ఆర్టిస్టులెవరో ఈ కేరికేచర్ వేసి దేశానికి చూపాలి) ఈ పార్లమెంటు చరిత్ర ఏ స్థాయికి దిగజారిపోయిందో కాస్త అర్థమౌతుంది. మనిషి సంస్కారం, సభ్యత కేవలం వ్యక్తికి సంబంధించినవికావు. సంస్కారం తనచుట్టూ ఉన్న సమాజం ప్రతిఫలించే విలువ. సభ్యత వ్యక్తి తన విజ్ఞత, పెరుగుదల మేరకు ఏర్పరుచుకునే సంస్కారం. ఈ రెండూ పరస్పర ఆధారాలు. వ్యక్తినుంచి వ్యవస్థకు అందే విలువలు. వీటి పతనానికి మిరియాల పిచ్చికారీ, బట్టలిప్పిన నాయకుల వీరంగం, అధికారుల చెంపపగులగొట్టే నాయకుల కుసంస్కారం మంచి ఉదాహరణలు. మన నాయకులు మన ఆలోచనా స్థాయినే ప్రతిఫలిస్తారు. చట్టసభల్లో సభ్యుల సంస్కారం కూడా ప్రజల సంస్కారానికి అద్దం పడుతుంది. వేపచెట్టుకి మామిడికాయలు కాయవు. నాయకులు సమాజాన్ని మారాలని కోరుకోవడంలో ఆక్షేపణ లేదు. అయితే ఆ సంస్కరణని ఆశిస్తూ ఒకాయన ఒకప్పుడు ఆమరణ నిరాహారదీక్షని చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. మరొాకాయన మిరియాల పిచ్చికారీ జల్లి –రాష్ట్రాన్నీ, వ్యవస్థ సంస్కారాన్నీ నష్టపోయి రాజకీయ సన్యాసం తీసుకున్నారు –అందరికీ క్షమాపణ చెప్తూ. సభ్యతతో ఆలోచనను ఆవిష్కరించలేని అసమర్థత పాశవిక ప్రవృత్తికి దారితీస్తుంది. ఈ దేశంలో చట్ట సభలు ప్రజల అభీష్టాలకు మాత్రమే కాదు, ప్రజల సంస్కారానికీ అద్దం పట్టాలని నాయకులకు ప్రాధమిక పాఠాలు చెప్పవలసిన రోజులొచ్చాయి.

***భిక్షాటనకు వెళ్లిన వటువు –భిక్ష యివ్వలేని యిల్లాలి నిస్సహాయతను ఎరిగి ఆమెకు లక్ష్మీకటాక్షాన్ని కల్పించిన అపూర్వమైన సంస్కృతి మనజాతిది. మిరియాల పిచ్చికారీతో పశ్చాత్తాపానికి లోనయి –లక్ష్యాన్నీ, సంస్కారాన్నీ నష్టపోయిన దయనీయత ఈనాటి జాతిది.***

(**ఫిబ్రవరి** 24, 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (March 03, 2014) Napumsaka Pumsatvam 'నపుంసక ' పుంసత్వం

రాజకీయ సిద్ధాంతాలు, సామాజిక బాధ్యత, ప్రజా సంక్షేమం, నైతిక విలువలు వంటి పదాలు రాజకీయ రంగంలో బూతుమాటలయి ఎన్నాళ్లయింది? ఈ మధ్య ఏ నాయకులయినా ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారా? పోనీ, అసలు ఇలాంటి మాటలకు వీరికి అర్థం తెలుసా? ముందు ముందు రాబోయే వారాలలో వీటి వెక్కిరింతని మరింతగా చూడబోతున్నాం. నేను రాజకీయ జంతువుని కాను. ఒక మామూలు కాలమిస్టుని. రాజకీయ సిద్ధాంతాలు కాక, రాజకీయ మనుగడకోసం ఇప్పుడిప్పుడు ఎంతమంది కప్పదాట్లు వేస్తున్నారో ప్రతిదినం మనం పత్రికల్లో వినోదాన్ని చూస్తున్నాం. సల్మాన్ ఖుర్షీద్‌గారు 'నపుంసకత్వం' అనే మాటని నరేంద్రమోడీ పరంగా వాడారు. అది తప్పని కాంగ్రెస్ యువరాజు అంతే బాధ్యతారహితంగా వక్కాణించారు.

ఈ నపుంసకుడి గురించి ఒక్కసారి ఆలోచిద్దాం. 2002 మారణహోమం తర్వాత ఈ నాయకుడు నరేంద్రమోడీ తన పార్టీ మారలేదు. న్యాయస్థానంలో పోరాడి –కనీసం తాత్కాలికంగానయినా న్యాయస్థానం చేత నిర్దోషి ననిపించుకున్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్ .కె.అద్వానీ, సుష్మాస్వరాజ్ కనీసం పార్టీలు మారలేదు. మిగతా విషయాలెలావున్నా –ఇవాల్టి నేపథ్యంలో ఇది గొప్ప విషయంగా చెప్పుకోవచ్చు. పార్టీ నాయకులు సాధారణంగా పార్టీలు మారరని సమర్థించుకోవచ్చు. కాని ఆఖరికి నీలం సంజీవరెడ్డిగారు కూడా పార్టీని మార్చారే! ఆనాటి జనతా కాంగ్రెస్‌ని కొందరయినా జ్ఞాపకం తెచ్చుకోగలరనుకుంటాను. ఇప్పుడిప్పుడు పాలక కాంగ్రెస్‌లో దాదాపు అందరు నాయకులూ పార్టీలు మారుతున్న కథల్ని వింటున్నాం. ఈ జాబితాని ఉటంకించకపోవడానికి కారణం –ప్రయత్నిస్తే ఆంధ్రప్రదేశ్ శాసనసభ జాబితాని పూర్తిగా చెప్పడమే అవుతుందని.

ఏ కారణానికయినా 'తల్లి తెలంగాణా' పార్టీ హఠాత్తుగా 'తండ్రి తెలంగాణా' పార్టీలో కలిసిపోయింది. ఊహించలేనంత హఠాత్తుగా చాలామంది నాయకులు పార్టీలను మార్చేస్తున్నారు. రాజకీయాలలో తమ ఉనికి కాపాడుకోవడమే ఈ దూకుడు లక్ష్యం అని అందరికీ అర్థమౌతోంది. మరి రాజకీయ సిద్ధాంతాల మాటేమిటి? అసలు అలాంటివి ఉన్నాయా? ఒకాయన ఆ రోజుల్లోనే 'రాజకీయాలలో సిద్ధాంతాలకు చోటులేదు!' అని వక్కాణించారు. ఆయన పేరు బాలధాకరే.

2002లో గుజరాత్ మారణకాండని ఖండిస్తూ నరేంద్రమోడీని దుయ్యపట్టి ఎన్డీఏ కూటమి లోంచి వెళ్లిపోయిన ఎల్‌పీజీ పార్టీ అధినేత రాం విలాస్ పాశ్వాన్‌గారు పన్నెండేళ్ల తర్వాత చిరునవ్వుతో, తనకొడుకుతో సహా పార్టీ అధ్యక్షుడితో గ్రూప్ ఫొటోకి నిలబడ్డారు –అదే నరేంద్రమోడీ నాయకత్వాన్ని అంగీకరిస్తూ. రాజకీయ లబ్ధికి సిద్ధాంతాల ఆనకట్టలేదు. ఈ కారణానికయినా మోహన భగవత్, నరేంద్రమోడీలు పార్టీలు మారనందుకు –వారి పుంసత్వాన్ని అంగీకరించాలి. ప్రస్తుతం ఢిల్లీలో రాజ్యమేలుతున్న శరద్ పవార్, చిదంబరం, జైపాల్‌రెడ్డి, సుశీల్ కుమార్ షిండే ప్రభృతులు పార్టీలు మారి వచ్చినవారేనని మనం గుర్తుంచుకోవాలి. మరొక్కసారి –నేను రాజకీయ పక్షిని కాను. ఇప్పటి రాజకీయ వలసలు వ్యక్తి శీలానికి కాక, సామూహిక నపుంసకత్వానికి (ఆ మాటని సల్మాన్ ఖుర్షీద్ గారి ధర్మమా అని వాడుతున్నాం కనుక) నిదర్శనమని ఒప్పుకోవాలి.




ఎప్పుడో అయిదు తరాల కిందటి తమ పెద్దల దేశభక్తి అనే పెట్టుబడిని ఆసరా చేసుకుని –కేవలం ఆ ఇంగువ కట్టిన గుడ్డతో రాజ్యమేలుతున్న – ఏ విధంగా చూసినా అవినీతి, అసంబద్ధ పరిపాలనకూ –గత అయిదు సంవత్సరాలలో చరిత్రను సృష్టించిన నేటి ఢిల్లీ పెద్దల చెప్పుచేతల్లో ఉన్న మంత్రివర్యులకు మరొకరి 'నపుంసకత్వం' గురించి మాట్లాడే హక్కు లేదు! కనీసం ప్రస్థుతం బరిలో నిలిచిన ఆ వంశపు ఆఖరి వారసుడు –వారి యువరాజు –ఆ విషయాన్ని గ్రహించి సల్మాన్ ఖుర్షిద్‌గారి ఉవాచను వ్యతిరేకించారు. ఒక్కొక్కప్పుడు ఆఖరి క్షణాల్లో వికసించే విజ్ఞత –మాటల కసరత్తు చేసే అనుయాయుల దూకుడుకన్న కాస్త రుచిగా ఉంటుందేమో!

అసలు ఈ లోపం ఎప్పటికప్పుడు పదవుల్ని నిలుపుకోవాలన్న ఈ తరం నాయకుల యావకు నికృష్టమైన ఉదాహరణలు. లేకపోతే రాజీవ్ గాంధీ హంతకుల్ని బేషరతుగా విడుదల చేస్తామని –తమకా హక్కులేదని తెలిసికూడా ఒక రాష్ట్ర రాజకీయ పార్టీ చర్యకి మూలకారణం –కేవలం స్థానిక ప్రత్యర్థి పార్టీ మీద ప్రజాస్పందనని మూటగట్టుకోవాలనే తాపత్రయం కాకమరేమిటి? బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌గారు మూడో ప్రత్యామ్నాయానికి నడుం కట్టడంలో అర్థం ఏమిటి? ఐతే ఇలాంటి కసరత్తులకి ఇది కేవలం ప్రారంభం. ముందుంది ముసళ్ల పండగ. ఎన్నికల రంగం ముందుంది. ఈ నాయకులు –తమ దేశభక్తి, సిద్ధాంతాల ఆవశ్యకత, త్యాగం, ప్రజాశ్రేయస్సు గురించి మనల్ని ఊదరగొట్టే రోజులు ముందున్నాయి. మారిన కొత్త పార్టీ నీతిని –అంటే ఇప్పుడిప్పుడే వారు తీర్థం పుచ్చుకున్న కొత్త పార్టీ నీతిని –మరో ముప్పై రోజుల్లోనే వీరు మనకి బోధపరుస్తారు. మన చెవుల్లో చక్కని పువ్వులు పెడతారు. ఆఖరుగా ఒక్క నాయకుడిని గుర్తుచేసి ఈ కాలమ్‌ని ముగిస్తాను. ఒకానొక రాజకీయ పార్టీ తన ప్రయోజనాన్ని సాధించాక – ఇక ఆ పార్టీకి ముగింపు రాయాల్సిన క్షణం వచ్చిందని ఈ నాయ కుడు పార్టీ నాయకులకు –1947 ప్రాంతాలలోనే చెప్పాడు. ఏ లక్ష్యానికి ఈ పార్టీ పోరాటం సాగించిందో –దేశ స్వాతంత్ర్యాన్ని సాధించాక ఆ పార్టీ గౌరవంగా తన చరిత్రని ముగించాలని హితవు చెప్పారు. ఆ ఒక్క కారణానికే ఈ పార్టీ భారత చరిత్రలో మకుటాయమానంగా మిగిలిపోతుందన్నారు. కాని నాయకులకు ఆ మాట రుచించలేదు. అప్పుడా నాయకుడు ఏం చేశాడు? పార్టీకి రాజీనామా చేసి మరొక కుంపటి పెట్టలేదు. పార్టీనుంచి బయటికి వచ్చి, నాయకులతో ఆత్మీయతల్ని నిలుపుకుని, రాజకీయాలనుంచి శాశ్వతంగా బయటపడి, సమాజ నైతిక పరివర్తనకు ఉద్యమాన్ని తన ఆఖరి ఊపిరివరకూ కొనసాగించాడు. ఆయన పేరు మహాత్మాగాంధీ.

అప్పటి తరానికి రాజకీయ రంగం ఒక సాధన. ఒక పనిముట్టు. ఒక పవిత్రమైన యజ్ఞం. ఈ తరానికి అది వ్యాపారం. పెట్టుబడి. అధికారం, డబ్బు అనే మత్తుని కొనుగోలు చేసే దగ్గర తోవ. ఆ రోజుల్లో జైళ్లలో భోగరాజు పట్టాభి సీతారామయ్య, బాలగంగాధర తిలక్, రాజగోపాలాచారి, గాంధీ, నెహ్రూ వంటివారున్నారు. ఇప్పుడు జైళ్లలో ఏ. రాజా, కనిమొళి, సురేష్ కల్మాడీ, చార్లెస్ శోభరాజ్, మొద్దు శీను, రాజా భయ్యా వంటి వారున్నారు. అప్పటివారికి పార్టీ ఒక సాధనం. అందుకనే ఆ రోజుల్లో ఒక్కసారయి నా, ఒక్కరయినా పార్టీ నుంచి బహిష్కరించిన కథ మనం వినలేదు. ఇవాళ పార్టీ వ్యాపారం. లాభం పొందడానికి రకరకాలయిన దుకాణాలున్నాయి. వాడుకునే వ్యాపారులున్నారు. ఖరీదు చేసే బేరాలున్నాయి. అన్నిటికీ మించి పంచుకునే తాయిలాలున్నాయి. అందుకే లాభసాటి దుకాణాలను ఈ వ్యాపారాలు ఇప్పుడిప్పుడే వెదుక్కుంటున్నారు.

(మార్చి 03, , 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (March 10, 2014) XXX

నా ఆరోగ్య రహస్యం నేనెప్పుడూ తెలుగు ఛానల్స్ చూడను. అందువల్ల ముఖ్యంగా మనశ్శాంతి, అదనంగా ఆరోగ్యం కలిసివచ్చింది. కారణం ఛానల్స్‌లో జరిగేది ఎక్కువగా వ్యాపారం. సినిమాల సంగతి సరే. ఛానల్స్ కూడా ప్రేక్షకులకి కావాల్సిన ప్రోగ్రాంలు పంచే వ్యాపారాన్నే సాగిస్తున్నాయి. వాటిపని కేవలం అమ్మకం. మరొకపక్క ఈ వ్యాపారాన్ని జోరుగా సాగించే వ్యాపారులు –రాజకీయ నాయకులు. వారు కురిపించే వరాలు, చెప్పే నీతులు, మాట్లాడే 'నిజాయితీ', 'సేవ' వంటి మాటలు వారి నాయకత్వాన్ని బజారులో వ్యాపారంగా పెట్టిన దయనీయమైన దిగజారుడిని తలపిస్తుంది. నాకు తెలిసిన ఒక రాజకీయ నాయకుడు గత అయిదేళ్లలో మూడు రాజకీయ పార్టీలు, ముగ్గురు నాయకుల ఫ్లెక్సీలను తన ఆఫీసు ముందు మార్చడం నాకు తెలుసు. ఏ ఒక్కసారీ ఈ నాయకుడు సిద్ధాంతాల గురించి గానీ, సమాజానికి జరగాల్సిన మేలు గురించి గానీ మాట్లాడడానికి సాహసించలేదు. పాపం. అలాంటివి ఉంటాయని ఆయనకి తెలియదేమో! ఇలాంటి దిక్కుమాలిన వ్యాపారాలకి ఛానల్స్ వేదిక.

అమెరికా వెళ్ళినప్పుడు అక్కడ ఛానల్స్ చూశాను. అక్కడి వ్యాపారం ఇంకా రెచ్చిపోయి సాగుతుంది. ఆ విన్యాసాలు వర్ణనాతీతం. వారు అమ్మకానికి పెట్టే సరుకు, అమ్మే తీరు అనూహ్యం. అమ్మడంలో వారు చేసిన ప్రత్యేకమైన పరిశోధన, సాధించిన విజయాలు అత్యద్భుతం. ఉదాహరణకి మీరు వీపు గోక్కోవాలా? మూడు రకాలయిన సాధనాలున్నాయి. ఒకటి –వెన్నెముక చివరంటా పాకేది. రెండు వీపంతా సవరించేది. మూడు సేబుల్ పట్టుకుచ్చుతో మీ వీపుని పలకరించేది. మీకు అన్నీ లేదా కొన్ని –ఒకే ధరకి దొరుకుతాయి. నిరభ్యంతరంగా మూడు వారాలు మీ వీపు సుఖంగా గోకి చూసుకుని, నమ్మకం కుదిరితే ఉంచుకోవచ్చు. లేదా అప్పుడు వాపసు ఇచ్చినా మీకు పూర్తి మొత్తం ఇచ్చేస్తారు. మా మిత్రుడొకాయన –ఈ సదవకాశాన్ని వినియోగించుకుని –మూడేసి వారాలకు కొత్త 'గోకుడు' కుచ్చుల్ని తెచ్చుకుని –అప్పనంగా గోక్కొని తిరిగి ఇచ్చేస్తూంటాడు. ఆయన జీవితం –ఎప్పుడూ కొత్త కుచ్చు, కొత్త గోకుడు.

ఒక్కొక్కప్పుడు అసలిలాంటి వస్తువులతో వ్యాపారం చెయ్యవచ్చా –అని మనకు ఆశ్చర్యం కలిగించే సరుకులు కనిపిస్తాయి. సోఫాలో మూడు గంటలసేపు మీరు సినిమా చూస్తూ కూర్చున్నారనుకోండి. సోఫా హేండిలు మీద మోపిన మీ మోచెయ్యి నొప్పెట్టకుండా చిన్న సిల్కు కుప్పె ఒకటి సిద్ధంగా దొరుకుతుంది. కారులో మైళ్ళకొద్దీ ప్రయాణం చేసినప్పుడు గంటలకొద్దీ కూర్చునే మీ మెడకింద చిన్న సిల్కు మెత్తని అమ్ముతారు. వాటికి లాభసాటి షరతులెలాగూ ఉంటాయి. నేనామధ్య అమెరికాలో నాలుగు బనీన్లు కొన్నాను. తీరా ఇంటికి-– తీసుకువచ్చి తొడుక్కుంటే బిగువయింది. మరేం పర్వాలేదన్నాడు మా మిత్రుడు. మాల్‌వారు మూడింటిని వాపసు తీసుకుని, నాలుగో బనీను నాకు ఉచితంగా ఇచ్చేసి –డబ్బుని పూర్తిగా వాపసు చేశారు! ఇది ఆయా వ్యాపారులు మీ మానసిక దౌర్బల్యం మీదా, మీ అవసరాల మీదా, మిమ్మల్ని తమ వేపు ఆకర్షించే సరసతని గట్టి పరిశోధన చేసి –మీ మనస్సునీ, మీ పర్సునీ ఆకట్టుకునే గొప్ప ప్రత్యేకత. వినియోగదారుడి మనస్సుని అకట్టే అన్ని కట్టుదిట్టాలను చేసి –అతను కూడా ఊహించలేని దశలో తన లాభాన్ని చేజిక్కించుకునే అతి గడుసయిన వ్యాపారి అమెరికా మనిషి. అప్పుడప్పుడు ఇలాంటి వస్తువుల అవసరం మన జీవితంలో ఉందా అని మనల్నే ఆశ్చర్యపరిచి, తీరా చూశాక –ఇది లేకపోతే ఎలాగ అని మనల్ని వ్యామోహంలో పడేసే అతి విచిత్రమైన వస్తువులు –అమెరికాలో బోలెడు.









మా మిత్రుడి కొడుకు టేబిలుమీద –నోరు వెళ్లబెట్టి ఉన్న ఒక నక్క ముఖాన్ని చూశాను. దానిపని ఏమిటి? కేవలం అలంకరణా? నక్క అలంకరణ ఎలా అవుతుంది? ఇదెందుకని అడిగాను. ఆ కుర్రాడు నవ్వాడు. అతను కలం మూత తీసి రాసుకుంటూండగా హఠాత్తుగా ఏదో పిలుపువస్తే – తెరిచిన కలాన్ని ఆ నక్క నోటిలో అలాగే ఉంచవచ్చునట! తెరిచిన కలాన్ని మూయకుండా పరిగెత్తవలసిన సందర్భాలు మన జీవితంలో ఎన్ని వుంటాయి? మన సోమరితనానికీ ఒక సాకుని కల్పించే చక్కటి పరిశోధనాత్మక పరికరాలు అమెరికాలో బోలెడు! అసలు దాని అవసరాన్ని నువ్వు అర్థం చేసుకునే లోపల నిన్ను రెచ్చగొట్టే ఉత్సాహాన్ని కలిగించడం గొప్ప వ్యాపారి మేధాసంపత్తికీ, గడుసయిన వ్యాపార దక్షతకీ నిదర్శనం.

ఇప్పుడు అసలు కథకి వస్తాను. ఈ మధ్య మన తెలుగు ఛానల్స్‌లో అనుకోకుండా ఒక వ్యాపార ప్రకటనని చూశాను. నలుగురు అబ్బాయిలు, ముగ్గురు అందమయిన అమ్మాయిలు –ఒక బస్సు స్టాపు దగ్గర నిలబడ్డారు. అందరి కుర్రాళ్లలాగే వీళ్లూ అమ్మాయిల్ని కొంటె చూపులు చూస్తున్నారు. ఇది మన సినిమాల్లో, నగరాల్లో బోరుకొట్టే దృశ్యం. నా అలవాటు ప్రకారం ఛానల్ దాటిపోబోయాను. అనుకోకుండా ఒక సంఘటన జరిగింది. ఈలోగా బస్సొచ్చింది. నిలబడిన అమ్మాయిలలో ఒకరు చేతిలో మడతపెట్టిన చేతికర్రను తెరిచింది! మైగాడ్ –ఈ అమ్మాయి గుడ్డిది! నేను కుర్చీలో ముందుకు వొంగాను. నలుగురిలో ఒక అబ్బాయి నాలాగే బిత్తరపోయాడు. ఆ అమ్మాయి ముందుకు అడుగేసింది. ఈ కుర్రాడు ఆ అమ్మాయికంటే ఒకడుగు ముందుకువేసి –వచ్చి ఆగిన బస్సు గేటు దగ్గర తన మోకాలు వంచి మెట్టుగా నిలబడ్డాడు రోడ్డుమీద కూర్చుని. గుడ్డి పిల్లకి ఇది తెలీదు. తెలియాల్సిన అవసరమూ లేదు. గుడ్డి పిల్లకి అది అవసరమైన ఉపకారం. ఆమె కాలు అతని మోకాలిమీద వేసి బస్సెక్కింది. బస్సు వెళ్లిపోయింది. ఒక్క క్షణంలో ఆ దృశ్యం మూడ్ పూర్తిగా మారిపోయింది. సంఘటనలో పోకిరీతనం పోయి –ఒక ఉదాత్తత, ఒక అనూహ్యమైన మానవతా విలువల ప్రదర్శన జరిగిపోయింది. కుర్రాడు ఆలోచించి చేసినది కాదు. అమ్మాయి అర్థం చేసుకుని కృతజ్ఞత చెప్పినదీ కాదు. దానికో పేరుంది –సంస్కారం. *సంస్కారం ప్రతిఫలాన్ని కోరదు. అదొక అపూర్వమైన శక్తి.* తర్వాతి షాట్‌లో ఆమె కాలు మచ్చపడిన పాంటు ఉతుకుతున్న దృశ్యం. ప్రకటనకారుడు చెప్తున్నాడు –XXX "డిటర్జెంట్ సోప్ –సంస్కారవంతమైన సోప్" –అని.

*మంచి, పరువైన ఆలోచన మనల్ని వెంటాడుతుంది. మనస్సులో పదే పదే కదులుతుంది.* వ్యాపారమంటే రెచ్చగొట్టడం కాదు. ఊదరగొట్టడం కాదు, మెడలు వంచడం కాదు. బుజ్జగించడం కాదు. లొంగదీసుకోవడం కాదు. మతలబు చెయ్యడం కాదు. ఊరించడం కాదు. గోల కాదు. గోకడం కాదు. దువ్వడం కాదు. మన ఆలోచనకి మర్యాదగా దాని అవసరాన్ని తెలిసేటట్టు చెయ్యడం. మంచి ఆలోచన వ్యాపారం చెయ్యదు. మర్యాదగా 'చెప్తుంది'. అంతే దాని పని. నీ అవసరం, విచక్షణ దాన్ని కొనుగోలు చేస్తుంది.

మరునాడు మా ఆవిడని అడిగాను –బట్టలు ఉతకడానికి ఏ సబ్బు వాడుతావని. ఎప్పుడూ అడగని నా ప్రశ్నకి మా ఆవిడ ఆశ్చర్యపోయింది. "ఏమిటి విషయం?" అంది. "ఏం లేదు. ఈసారి సబ్బు కావల్సి వచ్చినప్పుడు XXX డిటర్జెంట్ సబ్బు కొను" అని సిఫార్సు చేశాను. వ్యాపారంలో సంస్కారం కొత్త కొనుగోలుదారుడిని సంపాదించిపెట్టింది.


(మార్చి 10, , 2014)



# (March 17,2014) Malli Avineetiki Pedda Peeta మళ్ళీ అవినీతికి పెద్దపీట

ఈ దేశంలో రాజకీయ నాయకుడు అన్నిటికీ తెగించి అయినా ఉండాలి లేదా వోటరు ఉత్త తెలివితక్కువ దద్దమ్మ అనయినా అనుకొని ఉండాలి. వోటరు కన్ను కప్పి ఏపనయినా చెయ్యవచ్చుననే కుత్సితపు ధీమాతో ఉండి ఉండాలి. లేదా వోటరుకి మరో గతి లేదన్న అలసత్వమయినా పెంచుకుని ఉండాలి. ఈ వ్యవస్థ బలహీనతల్ని కాచి వడబోసి అయినా ఉండాలి. లేదా ప్రజలు గతాన్ని సులువుగా మరిచిపోతారులే –అన్న మొండి ధైర్యాన్నయినా పెంచుకుని ఉండాలి. రాజకీయ నాయకుడు సమాజ వంచనని అసిధారా వ్రతంగా సాధించి అయినా ఉండాలి లేదా దక్కిందే దైవ ప్రసాదమని వోటరు సరిపెట్టుకోవడం తప్ప అతనికి మరొక గతి లేదని రహస్యంగా నవ్వుకుంటూనయినా ఉండాలి. అతని కళ్లు మూసుకు పాలు తాగుతూ ఎవరూ చూడడం లేదన్న ధీమాతోనయినా ఉండాలి. లేదా ప్రజలు గుడ్డివారన్న నమ్మకంతోనయినా ఉండి ఉండాలి. లేకపోతే అవినీతులు చేసి, కోట్లు దోచుకుని, జైళ్లకు వెళ్లి –కోర్టులు వారి అవినీతిని ఎత్తిచూపాక కూడా వారినే ఎన్నికల బరిలోకి దింపడం ఈ పార్టీల గుండెలు తీసిన తెగింపుకీ, ప్రజల ఆవేశాల పట్ల చీమకుట్టనట్టయినా లేని వారి నిర్లక్ష్యానికీ, అహంకారానికీ నిదర్శనం. మీరు నమ్ముతారో నమ్మరో –ఈ అయిదేళ్లలో కేవలం నాలుగుసార్లు పార్టీలు మారి –సమాజ శ్రేయస్సు గురించి మైకుల ముందు మాట్లాడుతూ వోటరు చెవిలో పువ్వులు పెట్టే నాయకమ్మన్యుల వీరంగాన్ని ఈ మధ్యనే చూశాం.

ఒక్కసారి మళ్లీ బరిలోకి దిగే ఈ నాయకుల నిర్వాకాన్ని తలచుకుని మురిసిపోదాం. ఈ దేశంలో కళ్లా భయంకరమైన ఆదర్శ హౌసింగ్ సొసైటీ కుంభకోణంలో కనీసం నలుగురు ముఖ్యమంత్రులు, పదిమంది ఐయ్యేయస్‌లూ, ఈ దేశాన్ని పాలించిన సైన్యాధిపతులూ –ఎందరో ఉన్నారు. ఈ కుంభకోణం బయటపడి, గందరగోళం జరగగానే మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఈ వ్యవహారంలో వాటా ఉన్న అశోక్ చవాన్ తన పదవికి 2010 నవంబర్ 9న రాజీనామా చేశారు. ద్రవిడ మున్నేత్ర కజగం నాయకులు ఏ.రాజా గారు కేవలం లక్షా 76 వేల కోట్ల 2జి కుంభకోణానికి మూలపురుషులు. వారు 2011 ఫిబ్రవరి 2న అరెస్టయి 15 నెలలు జైలులో ఉండి బెయిలు మీద బయటికి వచ్చారు. ఒలింపిక్ క్రీడలకు ఈ దేశంలో ప్రతినిధి –సురేష్ కల్మాడీగారు 2010 కామన్వెల్తు క్రీడల కుంభకోణంలో కేవలం 1600 కోట్ల కుంభకోణానికి మూలపురుషులు. వారిని సీబీఐ 2011 ఏప్రిల్ 25న అరెస్టు చేసింది. పదినెలలు జైలులో ఉండి బెయిలు మీద బయటికి వచ్చారు. ఇక రైల్వే మంత్రి పవన్ కుమార్ బన్సల్ గారి మేనల్లుడు విజయ సింగ్లా గారు తన మేనమామ ఆశీర్వాదంతో 90 లక్షల ముడుపులు మాత్రమే తీసుకున్నారు. ఈ రైల్‌గేట్ కుంభకోణంలో తన వంతు పాత్రకి గాను బన్సల్‌గారు 2013 మే 10న తన పదవికి రాజీనామా చేశారు. అలనాటి టెలి కమ్యూనికేషన్ల మంత్రి, కరుణానిధిగారి మేనల్లుడి కొడుకు దయానిధి మారన్ తన సొంత యింట్లోనే 323 టెలిఫోన్ కనెక్షన్లతో ఒక టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌నే పెట్టుకున్నారు. వీరికి 2జి కుంభకోణంలో వాటా ఉన్నదని బయటపడడంతో 2011 జూలై 7న తన పదవికి రాజీనామా చేశారు. ఇక కర్ణాటక ముఖ్యమంత్రి యెద్యూరప్పగారు అవినీతికి అధ్యక్షుడు. ఒక్క నమూనాని చెప్పుకుందాం. బెంగుళూరు దగ్గర రాచనహళ్లి అనే చోట ఒక ఎకరా స్థలాన్ని 40 లక్షలకి కొని, 2 కోట్లకి అమ్మిన ఘనత వారిది. వారి హయాంలో ఆయన వ్యక్తిగత ఆదాయం 292 శాతం పెరిగిందని అంచనా వేశారు. వీరు 2011 అక్టోబర్ 15న అరెస్టయి 23 రోజుల తర్వాత బెయిల్ మీద బయటపడ్డారు. ఇక ఈ దేశంలో పండి ముదిరిన ముఖ్యమంత్రి కరుణానిధిగారి ముద్దుల కూతురు, వారి సాహితీ వ్యవసాయానికి వారసురాలు కనిమొళి 2జి కుంభకోణంలో తన తల్లి దయాళు అమ్మాళ్ పేరిట 62 శాతం వాటాని ఏర్పాటు చేసుకుని, తనకి 20 శాతం పెట్టుకున్నారు. మే 2011లో అరెస్టయి ఆరు నెలలు జైలులో ఉండి బయటికి వచ్చారు

–బెయిలుమీద. స్వాతంత్ర్య పోరాటంలో దేశభక్తులకి కూడా దక్కనంతగా వారికి తీహార్ జైలు బయట వారి పార్టీ పెద్దలు స్వాగతాన్ని పలికారు. అవినీతిని పోషించి, అక్కున చేర్చుకునే గుండెలు తీసిన నాయకత్వం ఈ దేశంలో ఎంతగా పునాదులు వేసుకుందో, నిస్సిగ్గుగా ఎంతగా బరితెగించిందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ మాత్రం. బొగ్గు కుంభకోణంలో బొగ్గుమంత్రి సుబోధ్ కాంత్ సహాయ్ బంధుప్రీతిని చూపారని నేరారోపణ జరిగింది. మరి ఆ మంత్రిత్వశాఖ నాయకులు, మన ప్రియతమ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మాటేమిటి? అగస్తా కుంభకోణం బయటపడ్డాక కూడా నిమ్మకు నీరెత్తినట్టున్న మన రక్షణమంత్రి ఏంటోనీ గారి మాటేమిటి? గాస్ కేటాయింపులలో అవినీతి ఆరోపణలు వచ్చిన మన పెట్రోలియం మంత్రి వీరప్ప మొయిలీ గారికి కర్ణాటకలో చిక్‌బల్లాపూర్ నుంచి పోటీ చెయ్యడానికి టిక్కెట్టుని ఇచ్చారు. అప్పటి ఐపీఎల్ క్రికెట్ కుంభకోణంలో కేరళ ఫ్రాంచయిజ్‌కి ఒకప్పటి తన ప్రేయసి సునందా పుష్కర్‌ని వెనకేసుకు వచ్చినందుకు ఆనాడు శశిథరూర్ తన మంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. వారికిప్పుడు తిరువనంతపురం నుంచి పోటీచేసే అవకాశాన్ని కల్పించారు.

దీనివల్ల అర్థమయే నిజం ఈ దేశంలో ప్రతీ రాజకీయ పార్టీలోనూ తమ తమ స్వార్థానికి గడ్డి కరిచి, వీధిన పడిన అవినీతి భాగోతాలున్నాయి. అవి కోర్టులదాకా వెళ్లాయి. ఆయా ప్రబుద్ధులు జైళ్లలో ఉండి వచ్చారు. అయినా ఏరి కోరి వారికి రాబోయే ఎన్నికలలో సీట్లు ఇచ్చారు. రాజకీయాల్లో పార్టీలు నైతికమయిన బాధ్యతని ఎప్పుడో అటకెక్కించేశాయనడానికి ఇది గొప్ప ఉదాహరణ. అందరికీ ఇప్పుడు సామాన్యమైన రోగం –ఆత్మవంచన. వారు ఇంకా గుర్తించని విషయం –ప్రజలు ఈ భాగోతాలన్నింటినీ గమనిస్తున్నారని. కేవలం ఎన్నికలలో గెలిచే కారణంగానే పోటీలో నిలిచిన ఈ నేరస్థుల్ని ఇంటికి పంపుతారని. కాకపోతే మన దేశం ప్రస్థుతం –ప్రపంచంలో అవినీతిలో కూరుకుపోయిన దేశాలలో 18వ స్థానంలో ఉంది. ఈ పార్టీల పుణ్యమా అని ఆ ఘనతని పెంచే ప్రయత్నాలు ఈ పార్టీలు చేస్తున్నాయి.

పార్టీల అవకాశవాదానికీ, నీతిమాలిన తనానికీ –అతి క్రూరంగా తీర్పు చెప్పడానికి వోటరు ఉవ్విళ్లూరుతున్నాడు. నిన్నకాక మొన్న 25 వేల మెజారిటీతో మూడుసార్లు పదవిలోకి వచ్చిన ఢిల్లీ ముఖ్యమంత్రిని ఈ దేశంలో ఏనాడూ పోటీలో నిలవని ఓ అనామకుడి చేతుల్లో ఓడిపోవడమే నిదర్శనం. ఈసారి –మన ఎన్నికలలో మొదటిసారిగా ఏ ఒక్కడినయినా లేక అందరినయినా తిరస్కరించే అవకాశాన్ని –నోటాని –కల్పించా రు. మొదటిసారిగా వోటరు తన విసుగుదలని ప్రత్యక్షంగా చూపే అవకాశం కలగబోతోంది. ఇంతవరకూ బాచన్నను కాదని బూచన్ననీ మరొకసారి బూచన్నను కాదని బాచన్ననీ ఎన్నుకోవడం –ఆయా పార్టీల గొప్పతనం కాదని –వోటరుకి మరో గతిలేకపోవడమని వోటరు ఇప్పుడు నిరూపించబోతున్నాడు. మన ఎన్నికల ఖర్చు అమెరికా అధ్యక్షుడు ఎన్నిక ఖర్చు కంటే ఎక్కువని తెలిసింది. ఈ నాయకమ్మన్యులు తినే గడ్డికన్నా –వీరికి బుద్ధి చెప్పి ఇంటికి పంపడానికి –ఒక్కసారయినా ఆ ఖర్చు పెట్టడం తప్పుకాదని భావించేవారున్నారు. ఇంతవర కూ పోటీలో నిలబడిన నాయకులలో గతిలేక ఎవరినో ఒకరిని ఎన్నుకోక తప్పని దుస్థితి. ఇప్పుడు "అయిదేళ్ల లో నాలుగుసార్లు పార్టీలు మార్చిన" నాయకుల గోత్రాలను అతి క్రూరంగా, అతి నిర్థుష్టంగా, అతి నిర్దాక్షిణ్యంగా, అతి సూటిగా బయటపెట్టే రోజులు వచ్చాయి. వోటరుకి తన వోటు విలువ అర్థమవుతోంది. ఈ పార్టీల ఆత్మవంచన పట్ల అసహ్యం పెరుగుతోంది. విశాఖపట్నంని వాషింగ్టన్‌ని చేసినా, ఆంధ్ర దేశాన్ని భూతల స్వర్గం చేసినా, భారతదేశాన్ని చంద్రమండలంలో నిలిపినా –నీతీ జాతీ, అక్కరలేదని, తామేం చేసినా చెల్లుతుందని, అవినీతి అటకెక్కించి, పాత బురదనే నెత్తిన రుద్దే ఈ పార్టీల 'గబ్బు'ని పబ్లిగ్గా దుయ్యబెట్టడానికి వోటరు సిద్ధంగా ఉన్నాడు. ఆయా దేశాలలో లక్షల మంది రోడ్ల మీదకి వచ్చి రాజకీయ వ్యవస్థల్ని సమూలంగా కూల్చే సామర్థ్యాన్ని వోటరు చూస్తున్నాడు. అలాంటి రోజు త్వరలో రాబోతోంది. అందుకు నమూనా నిన్న కాక మొన్న రాంలీలా మైదానంలో

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

అన్నా హజారేకి బాసటగా నిలిచిన, మొన్న ఆమ్ ఆద్మీని గెలిపించిన నేలబారు మనిషి స్పందన. ఈ 2014 భారత దేశ చరిత్రలో గుర్తుంచుకునే అధ్యాయం కాబోతోందని ఆశిద్దాం

(**మార్చి** 17 ,   2014)

# (March 24,2014) Musugullo Nayakulu ముసుగుల్లో నాయకులు

ఈ మధ్య షూటింగుకి రాజమండ్రికి వచ్చాను. అక్కడ ప్రతీ వీధి జంక్షన్‌లోనూ కనిపించిన దృశ్యం నాయకుల విగ్రహాల మీద ముసుగులు. మా మిత్రుడిని అడిగాను –కారణమేమిటని. ఎన్నికల నిబంధనలు –అన్నాడాయన. పాపం, మన నాయకులు –తమ ప్రచారానికి విగ్రహాల్ని ప్రతిష్ఠించారు. ఎన్నికల సంఘం వారి మీద ముసుగులు దించింది –ప్రతీ వీధిమొగలో వారిని చూస్తే వోటరుకి వారికి ఓటు వేయాలని అనిపిస్తుందేమోనని వారి ఆలోచన అయివుంటుంది. కాని నేనంటాను –మరో విధంగా ఆలోచిస్తే 'వీరే మా కొంపలు ముంచారు' అనే హెచ్చరికగా ఉపయోగపడవా? అని..

ఏమైనా ప్రతీ వీధి చివరా, ప్రతీ నాలుగురోడ్ల జంక్షన్‌లో –ఒకటి, రెండు, మూడేసి విగ్రహాలతో తమ నాయకులకు నివాళులర్పించే కృషిలో నాకు గుంటూరు అగ్రస్థానంలో ఉంటుందనిపిస్తుంది. అన్ని విగ్రహాలను నేనే నగరంలోనూ, ఏ రాష్ట్రంలోనూ చూడలేదు. కాని రాజమండ్రిలో ఆఖరికి వీరేశలింగంవారి విగ్రహానికీ ముసుగు తప్పలేదు. మరి విశాఖపట్నంలో గురజాడకీ ఈ ముసుగు తప్పలేదా? వెళ్లి చూడాలి. ప్రజల కళ్లు కప్పే రాజకీయ నాయకుల ముఖాల మీద ముసుగులు తప్పవేమో! కాని ఈ ఉద్యమకారులేం పాపం చేశారు? ఎన్నికల సంఘానికో, వారి ఆదేశాలను పాటించే ఉద్యోగులకో నాయకులకీ, ఉద్యమకారులకీ తేడా తెలియలేదు. ఆశ్చర్యం లేదు. నాయకులే ఉద్యమాలను మరిచిపోయి చాలారోజులయిపోయింది.

ఒక నాయకుని కృషిని రోడ్డుమీద విగ్రహం ద్వారా చిరస్మరణీయం చెయ్యడం మనిషి ప్రాథమికమైన ఆలోచనకి నిదర్శనం. ఆయా నాయకుల కృషిలో, ఉదాత్తత పెరుగుతున్నకొద్దీ ఈ విగ్రహాల ఆవశ్యకత తగ్గిపోతూంటుంది. ఎందుకంటే వారు నిలిచేది వీధి మొగిలో పోలీసుల్లాగ కాదు. ప్రజల మనస్సుల్లోనే దేవుళ్లుగా. సర్ ఆర్థర్ కాటన్, సి.పి.బ్రౌన్, మానవాళి జీవితాలనే విప్లవాత్మకంగా మార్చివేసిన థామస్ ఆల్వా ఎడిసన్, గ్రాహంబెల్ విగ్రహాలు ఎక్కడున్నాయి? ప్రతిరోజూ విద్యుత్తుని వాడుకునే ఎవరయినా ఎడిసన్‌ని గుర్తు చేసుకుంటున్నారా? నేడు సెల్‌ఫోన్ల ముమ్మరంలో ఉన్న ఎవరయినా గ్రాహం బెల్‌ని గుర్తు చేసుకుంటారా? గుర్తు చేసుకోనంత మాత్రాన వారి ఆశీర్వాదం మానవాళికి దక్కకుండా పోతుందా? *నిజమైన, ఉదాత్తమైన, సార్వజనీనమైన సేవ గుర్తింపును ఆశ్రయించదు. గుర్తింపు కేవలం సర్టిఫికెట్. సేవ దైవీయం.*

చెన్నైలో డి.ఎమ్.కె. హయాంలో చాలాసంవత్సరాల కిందట మౌంట్ రోడ్‌లో బుహారీ హోటల్ దగ్గర కూడలిలో కరుణానిధి విగ్రహాన్ని పెట్టారు. తర్వాత పాలకులు మారారు. ఒకరాత్రి ఒక లారీ ఆ విగ్రహం ఉన్న దిమ్మను గుద్దేసింది. తర్వాత ఆ విగ్రహం ఏమయిందో ఎవరికీ తెలియదు. కీర్తికి రెక్కలురావడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ లేదు. ఏమయినా విగ్రహాలను ప్రతిష్ఠించడంలో మన తెలుగువారు అతి ఉదారులు. మన తిరుపతిలో భారత రత్న ఎమ్మెస్ సుబ్బులక్ష్మి విగ్రహాన్ని ప్రతిష్ఠించాం. అన్నమాచార్య కీర్తనలు పాడని తమిళ గాయకులు ఉండరు. మరి తమిళనాడులో ఏ పట్టణంలోనయినా మన అన్నమాచార్య విగ్రహాన్ని ప్రతిష్ఠించారా? విశాఖపట్నం బీచిలో ద్రవిడ కజగం పెరియార్ విగ్రహం ఉంది. ఏదీ? మన టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని కడలూర్‌లో చూపమనండి. నిన్నకాక మొన్న ఒక తెలంగాణా నాయకులు వక్కాణించారు –ఇంకా తెలంగాణా ఏర్పడలేదు. ప్రభుత్వం అక్కడ పదవిలోకి రాలేదు. టాంక్‌బండ్ మీద ఉన్న సీమాంధ్ర ప్రముఖుల విగ్రహాలను




తొలగిస్తామని బల్లగుద్దారు. ఇది తప్పనిసరిగా వారి తెలంగాణా అభిజాత్యానికీ, అభిమానానికీ నిదర్శనం. అయితే ఎవరిని తొలగిస్తారు? నన్నయ్యనా? తిక్కన్ననా? శ్రీనాథుడినా? వీరు సీమాంధ్రకు ప్రతినిధులా? తెలుగు సాహిత్యానికా? తెలుగు జాతికా? కూచిపూడి నృత్యం కృష్ణా జిల్లాకి చెందినది కనుక రేపు ఆ నాట్యాన్ని తెలంగాణాలో బహిష్కరిస్తారా? కృష్ణా జిల్లావాడు కనుక తెలంగాణా గాయకులు క్షేత్రయ్యని, నారాయణ తీర్థ తరంగాలను పాడరా? శ్రీశ్రీని, విశ్వనాథని కూడా బహిష్కరిస్తారా? పోనీ, సీమాంధ్ర దేశభక్తుడు పింగళి వెంకయ్య రూపొందించాడు కనుక ఇకనుంచీ మన జాతీయ జెండాని ఎగురవేయరా? మరి ఒరిస్సా వాడయినా జయదేవుని అష్టపదులను పాడుతున్నామే! తెలంగాణాలో ఇక పొందూరు ఖద్దరు కట్టుకోరా? కాకినాడ కాజా తినరా? ఆ మధ్య ఎవరో అన్నారు –'మా తెలుగుతల్లికి' అన్నపాట సీమాంధ్ర పాటకనుక తెలంగాణాలో పాడమని. మంచిదే. మరో కొత్తపాట, గొప్పపాటకి స్వాగతం. కాని ఈ పాట సీమాంధ్ర రచయిత రాయలేదు. శంకరంబాడి సుందరాచారి నాకు పరమ ఆప్తులు. ఆయన సంయుక్త మద్రాసు రాష్ట్రం ఉన్నరోజుల్లో ఎప్పుడో నా చిన్నతనంలో రాశాడు. ఆయన జన్మస్థలం కంచి. ఇందులో రాణీ రుద్రమని తలచుకుని గర్వపడ్డాడు. పిల్లలమర్రి పినవీరభద్రుడు, రామప్ప శిల్పకళా వైభవం –తెలుగు జాతి అంతా గర్వపడే వైభవానికి తార్కాణాలు. *సంస్కృతికి భౌగోళికమైన ఎల్లలు ఉండనక్కరలేదని ఈ తరం రాజకీయ నాయకుల హ్రస్వ దృష్టికి అర్థంకాదు. వారి ఆలోచనలు, నినాదాలు వోట్లకు పరిమితం. జాతి సంస్కృతీ వైభవానికి కాదు. నిజానికి వారి ఆలోచనలు అంత దూరం పోవు.*

ఏమైనా మహానుభావులు రోడ్లమీద బారులు తీర్చిన విగ్రహాలలో కాదు –సమాజానికి చేసిన సేవలో చిరస్మరణీయులవుతారు. రోడ్లమీద విగ్రహాలు –అతి సంకుచితమైన పరిధిలో –సమాజం గుర్తింపుకి అతి పరిమితమయిన నివాళి. విశాఖపట్నం బీచిలో వెళ్తున్నప్పుడల్లా కాకిరెట్టలతో నిస్సహాయంగా నిలబడిన శ్రీకృష్ణదేవరాయలుని చూసి "అయ్యో, 'ఆముక్తమాల్యద' వైభవం ఈ కాకులకి తెలియదే!" అని వాపోతాను. "కాకి" అనే మాటలో ధ్వనిని ఉద్దేశించే వాడుతున్నాను.

అయితే ఎన్నికల సమయంలో వారి మొహాలు చూసినా, వారిని తల్చుకున్నా, వారి జ్ఞాపకాలు మనసులో కదిలినా ఈ సమాజానికీ, వోటు వేసే మనిషి విచక్షణకీ మేలు జరగదని, కాగా కీడే జరుగుతుందని ఈ రంగంలోనే, ఈ దేశ పాలకులే భావించే వ్యక్తుల విగ్రహాలను మనం అనునిత్యం లక్షలాదిసార్లు రోడ్లమీద చూస్తున్నామా? అంత కీడు తలపెట్టే వ్యక్తుల జ్ఞాపకం మన రోడ్ల మీద కొలువుతీరాయా? ఆయా పార్టీలు మెజారిటీతో పదవుల్లోకి వచ్చినప్పుడు ప్రజల మీద రుద్దిన వారి జిడ్డుకి ఈ విగ్రహాలు తార్కాణమని? నేననడం లేదు. వ్యవస్థ అనుకుంటోంది. అంటోంది. లేకపోతే ఎందుకీ ముసుగులు? నన్ను ఉత్సాహపరిచి, స్ఫూర్తినిచ్చి, సరైన దిశలో నడిపించే నాయకుల జ్ఞాపకాలనైనా రోజూ నడిచే రోడ్లపైన నేను నిలుపుకోగలిగే అదృష్టం ఈ వ్యవస్థ నాకు ఇవ్వలేదా? ఎంత దురదృష్టం? *నేలబారు మనిషికి డబ్బు ఇవ్వకండి. పదవులు ఇవ్వకండి. మంచి బతుకు బతికే అవకాశం ఇవ్వకండి. కాని రోడ్డు మధ్య అతనికి మంచి ఆలోచనని కలిగించే దృశ్యాన్ని కూడా మృగ్యం చేసిన ఈ దేశపు రాజకీయ నైచ్యాన్ని –ఈ దేశపు అగ్రసంస్థ –ఎన్నికల కమిషన్ గుర్తుపట్టిన నేపథ్యంలో ఏమనుకోవాలి?*

నా శ్రేయస్సుకోసం –పొరుగు రాష్ట్రం రాజకీయ నైచ్యాన్ని ఉదహరిస్తాను. తమిళ రాష్ట్రమే కాదు –భారతదేశమంతా గర్వపడే మహానటుడు శివాజీగణేశన్. ఆయన కన్నుమూశాక –అప్పటి డిఎంకె ప్రభుత్వం (తొలి రోజుల్లో శివాజీ, కరుణానిధి సినిమాలలో ప్రవేశానికి కలిసి కృషి చేశారు) వారి విగ్రహాన్ని మెరీనా బీచ్‌లో ఉంచాలని నిర్ణయించింది. ఎక్కడ? దేవీప్రసాద్ రాయ్ చౌదరీ ప్రఖ్యాత గాంధీ విగ్రహానికి దాదాపు

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

పక్కనే. ఇది అసమంజసమని ఎవరో కోర్టుకి వెళ్లారు. కోర్టు ఆ విగ్రహం అక్కడ కాక మరెక్కడయినా ఉంచనుంది. కోర్టు తీర్పు ఇచ్చిన ముందు రోజే రాత్రికి రాత్రి ఆ విగ్రహ ప్రతిష్ట జరిగిపోయింది. ఇప్పుడు తీస్తే విగ్రహం పాడవుతుందంది ప్రభుత్వం. ఇప్పుడు జయలలిత ప్రభుత్వం పదవిలోకి వచ్చింది. ప్రస్థుతం ఆ విగ్రహాన్ని అక్కడినుంచి లేవదీసే ప్రయత్నం. జరుగుతోందని విన్నాను. ఆశ్చర్యం లేదు. మట్టి బొమ్మలకి కూడా రాజకీయపు ముసుగులు వేయక తప్పని దరిద్ర స్థాయి మన రాజకీయాలు వచ్చేశాయి.

అయితే ప్రతీరోజూ వీరేశలింగం విగ్రహం ముందునుంచి వెళ్తున్నప్పుడూ, టాంక్‌బండ్ మీద తెలుగు సంస్కృతికి అద్దం పట్టిన మహానుభావులు నాయకుల చేతుల్లో పడ్డందుకు మనసు చివుక్కుమంటుంది. ఇది పాముకాటుకి సిద్ధపడుతూ చీమకాటుకి బాధపడే ఓ పిచ్చివాడి ఆవేదన.

(**మార్చి** 24 , 2014)




# ( March31, 2014) Devudu Kshaminchu Gaaka! దేవుడు క్షమించు గాక!

గత సోమవారం శ్రీలంక నెదర్లాండ్‌ల ఆట ముగించే సమయానికి ముందుగానే టీ20 క్రికెట్ ఆటలో ఓడించింది. ఇంకేం చెయ్యాలో తెలీక నాకు చాలా యిష్టమైన ఛానల్ 'టైమ్స్ నౌ'కి వెళ్లాను. అప్పుడే శ్రీరామ సేన నాయకులు ప్రమోద్ ముతాలిక్ గారి వీరంగాన్ని చూసే అదృష్టం కలిగింది. అయ్యో! కాస్తముందుగానే ఈ అదృష్టాన్ని పుంజుకోలేకపోయానే అని బాధపడుతూ ఈ వినోద ప్రదర్శనని తిలకించాను. చాలామందికి ప్రమోద్ ముతాలిక్ ఎవరో తెలీకపోవచ్చు. కర్ణాటకలో భారతీయ సంప్రదాయ వైభవాన్ని కాపాడడానికి కంకణం కట్టుకుని, తనని తానే నియమించుకున్న ఓ నైతిక సైన్యాధిపతి ప్రమోద్ ముతాలిక్. వీరి ఆదర్శం ఈ దేశపు నైతిక విలువల్ని కాపాడడం. మన సంస్కృతీ వైభవాన్ని కాపాడడం. మీరీపాటికే ఈ మహానుభావుడిని గుర్తుపట్టకపోతే నేనర్థం చేసుకోగలను. ఆయన సాధించిన గొప్ప విజయాలను ఒక్కసారి స్మరించుకోవడం మన జన్మకి సార్థకం. జనవరి 2009లో మంగుళూరు పబ్‌లో నా మనుమరాళ్ల వయస్సున్న అమ్మాయిల్ని తరిమి తరిమి చావగొట్టడం ఒక్కటి చాలు. వాళ్లు చేసిన నేరం ఆ సమయంలో తమ స్నేహితులతో పబ్‌లో కూర్చుని కబుర్లు చెప్పుకోవడం. వారి ద్వారా మనదేశానికి దిగుమతి అయిన పాశ్చాత్య నాగరికతలోని అవలక్షణాలు మన మతాన్ని కలుషితం చేస్తున్నాయని వీరి ఉద్దేశం. కెమెరాల ముందే ఆయన తీసుకొచ్చిన రౌడీలు నిర్దాక్షిణ్యంగా ఆడపిల్లలను వెంటబడి కొట్టారు. దెబ్బలతో కొందరు ఆడపిల్లలు ఆసుపత్రిలో చేరారు. వారు తమ మిత్రులతో ఏం చేస్తున్నారో తెలీదుకాని –వాళ్లు నిస్సహాయంగా పరుగులు తీస్తూ –నేలమీద దొర్లి ఏడుస్తున్న దృశ్యాలు అతి దయనీయంగా, జుగుప్సాకరంగా కనిపించాయి. ప్రమోద్ ముతాలిక్‌ను అటుతర్వాత చాలా నేరాల కింద అరెస్టు చేశారు.

హిందూ మతాన్ని, దాని అభ్యున్నతినీ ఆవిధంగా కాపాడిన ప్రమోద్ ముతాలిక్ మళ్లీ 2014లో గోమతేశ్వరుడిలాగ తలయెత్తాడు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో బిజెపి తరఫున పోటీ చెయ్యడానికి టిక్కెట్టును సంపాదించుకున్నాడు. కేవలం 4 గంటల్లో పార్టీ అధినాయకత్వం ఏమనుకుందో కాని అంతే హఠాత్తుగా ఆయన్ని బయటికి పంపించారు. దేశభక్తుడైన ముతాలిక్ గుండె పగిలింది.

"నేనేం తప్పుచేశాను?" అని దీనంగా, కిండర్ గార్డెన్ స్కూలు విద్యార్థిలాగ ప్రశ్నించాడు ముతాలిక్. మతం పేరిట అమ్మాయిల్ని చావగొట్టిన ఘనతకి రావలసిన గుర్తింపు రాలేదన్న వేదన వారి ముఖంలో ద్యోతకమైంది.

ఇదీ –ఆనాటి 'టైమ్స్ నౌ' కార్యక్రమానికి నేపథ్యం. గునుస్తున్న ముతాలిక్‌ని ఓ పత్రికా ప్రతినిధి అడిగాడు: 'ఆనాడు ఆడపిల్లల్ని చావగొట్టిన ఘనకార్యానికే తన టిక్కెట్టు గల్లంతయిందని, ఆనాటి తన చర్యకి ఈనాడు విచారిస్తున్నారా?' అని. మొదట నెమ్మదిగా సమాధానం ప్రారంభించారు ముతాలిక్ –అది అయిదేళ్ల కిందటి సంఘటన అంటూ. అంతలో రెచ్చిపోయి, పుంజుకుని –సరిగ్గా మేడమ్ మాయావతిలాగే –ఇది తనంటే కిట్టనివారు, ఛానల్స్, ముఖ్యంగా 'టైమ్స్ నౌ' తన మీద దుమ్ము రేపుతున్నారని కాలుదువ్వారు. ఆయనకి ఇంగ్లీషుకాని, హిందీకాని సరిగ్గా రాదు –ముఖ్యంగా కోపాన్ని, కసినీ చెప్పుకోగలిగినంత బొత్తిగా రాదు. వచ్చిందల్లా కన్నడభాష. అయితే భాషకి కూడా లొంగనంత ఉద్రేకంగా –హెచ్చరికలు చేస్తూ అన్నిభాషల కలగాపులగంగా తన అక్కసుని వెళ్లగక్కారు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఈ దశలో మన తెలుగు సినిమాల్లో విలన్ పక్కనే నిలబడే రౌడీలను తలపించే పిక్కబలం ఉన్న వస్తాదులు ముందుకు తోసుకొచ్చారు. తమ కోపాన్నీ, ఉద్రేకాన్నీ మిళాయిస్తూ, సరిగ్గా సినిమా ధోరణిలో "బాస్! అందుకే ఇలాంటి ఛానల్స్‌కి మీరు ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని మేం చెప్తూంటాం" అని కసురుకున్నారు. వెంటనే బాస్ వెనక్కి తగ్గి, తన ధోరణిని సర్దుకున్నాడు. ఇప్పుడు బాస్ వెనక ఇంతసేపూ నిలబడిన రౌడీ శిష్యుడు ముందుకు దూసి -కేవలం రోడ్డుమీది ఆకతాయి జనానికి మాత్రమే చెల్లే భాషలో 2009 నాటి తమ దాడిని భయంకరంగా సమర్ధించాడు. మొదట నాసిరకం హిందీలో ప్రారంభించి, తర్వాత నాటు కన్నడ భాషలోకి ప్రవేశించి -పోను పోను -మనకి అర్ధంకాని తుళు, ఇంగ్లీషు భాషల కషాయంగా తన ఉద్రేకానికి రూపుదిద్దాడు. అతని నోటి వెంట వచ్చే భాషకాక, అతని వీరంగం, కళ్లూ, కండలూ తిరిగిన విన్యాసం -అయిదేళ్ల కిందట వారు చేసిన దాడి ఈ సమాజానికి, ఈ దేశానికీ, ఈ సంస్కృతికీ -వెరసి మన మతానికి ఎంత ఉపకారమో తెలియజేశాడు. ఇది వారి సంస్కార వైభవానికి పట్టాభిషేకం.

ఇంకా కథ అక్కడితో ముగియలేదు. ముందురోజు ఒక పత్రికా సమావేశంలో ముతాలిక్ కళ్లనీళ్లతో తనకి పార్టీ టిక్కెట్టుని నిరాకరించడం -ఎంత అన్యాయమో, బాధాకరమో, ఎంత షాకో వివరించారు, దుర్మార్గుడి కన్నీరు ఎంత అసహ్యంగా, అపహాస్యంగా ఉంటుందో ఆ క్షణంలో తెలియవచ్చింది. ఆ రాత్రే టైమ్స్ నౌ ఛానల్‌లో చర్చకి తన చెంచాలతో వేంచేశారు ఈ దేశభక్తుడు. కేవలం పది నిముషాలలో వీరిని ఆర్నాద్ గోస్వామి ముక్కలు ముక్కలుగా చీల్చేశాడు. గోస్వామి అడిగిన ప్రతీ ప్రశ్నకీ ముతాలిక్‌గారు కేవలం 30 సెకెన్ల వ్యవధితో నాలుగే నాలుగు మాటల్ని పదేపదే వక్కాణించారు.

'మీ లెక్చర్లు వినడానికి నేనిక్కడికి రాలేదు' (మిగతా పానల్ వ్యక్తులు వారిని అలనాటి దేశభక్తి గురించి ప్రశ్నించినప్పుడు.)

'మీరెవరు నన్నడగడానికి, ఇది ప్రజాస్వామ్యం! (అర్నాద్ గోస్వామి ఈయన దేశానికి సిగ్గుచేటు. రాజకీయాలకి రాచపుండు -అన్నప్పుడు)

'నేను జైల్లో 15 రోజులు ఉన్నాను' (ఆయన చేతుల్లో అవమానాలు పాలయి, గాయపడిన ఆడపిల్లలు, భయంతో తర్వాత జరగబోయే పరిణామాలకి భయపడి నేరారోపణ చెయ్యడానికి ముందుకు రాలేకపోయారని -పానల్‌లో పెద్దలు సూచించినప్పుడు.)

*ఆ రోజుల్లో -దేశభక్తుల కాలంలో జైలు ఒక దేవాలయం. ఈ రోజుల్లో జైలు ఒక సాకు. నేరస్థులకూ, రాజకీయ నాయకులకూ -జైలు ఒక సర్టిఫికేట్!*

'ప్రజలు నన్నే సమర్థిస్తున్నారు' (పార్టీ తనని ఎందుకు తొలగించిందని పానల్ పెద్దలు అడిగినప్పుడు) అచిరకాలంలో దేశమంతా చూసే టెలివిజన్‌లో సంజాయిషీ చెప్పడం పబ్బుల్లో ఆడపిల్లల్ని చావగొట్టినంత సులభం కాదని గ్రహించిన ముతాలిక్, ఆయన చెంచా అక్కడినుంచి లేచి వెళ్లిపోయారు.




రాతియుగంనాటి ఆలోచనా స్రవంతితో ఈ దేశాన్ని ఉద్ధరిస్తున్నామని కంకణం కట్టుకున్న ప్రమోద్ ముతాలిక్ వంటి నాయకమ్మన్యులు మనకి ఈ దేశంలో చాలా రాష్ట్రాలలో, చట్టసభల్లో బట్టలిప్పుకుని దర్శనమిస్తారు. నేటి తరానికి ఇలాంటి నాయకుల చర్యలు, బెదిరింపులు భయంకరమైన ప్రమాదకరమని వీరు ఎప్పటికప్పుడు మనకి గుర్తు చేస్తుంటారు. కాని వీరి వెనుక పశుబలం ఉంది. అంతకుమించి డబ్బు ఉంది. బుకాయింపు ఉంది. అన్నిటికీ మించి వారిని సమర్థించే నాయకత్వం ఉంది. కొద్దిలో తప్పిపోయింది కాని –వీరు తప్పనిసరిగా రాబోయే అయిదేళ్లపాటు మనకి పార్లమెంటులో దర్శనమిచ్చి –దేశభక్తి గురించీ, భారతీయత గురించి మనకి ఉపన్యాసాలిచ్చేవారు. దేవుడుని నెత్తికెత్తుకుని –పిల్లల్ని చావగొట్టే ఇలాంటి వీరులు –సాగితే చట్టసభలదాకా ప్రయాణం చేసే అన్ని వసతులూ సమకూర్చుకుని ఉన్నారు మనదేశంలో. 'దేవుడు, మతం' వీరి కొంగుబంగారం. 2014లో వీరి ఉనికి ఎండగట్టే ప్రజాభిప్రాయం నిలదొక్కుకుంటోందని నాలుగుగంటలు ఆలశ్యంగా నయినా ఆ రాజకీయ పార్టీ తేలుకొని తేల్చుకోవడం ఈ దేశానికి శుభసూచకం.

*ఈ తరం పిల్లల్ని చదువుకోనివ్వండి. సంస్కారాన్ని నేర్పండి. ఇలాంటి రౌడీ మూకనుంచి వారి ఉనికిని కాపాడండి. తమకేది శ్రేయస్సో, ఈ దేశానికి ఏం కావాలో నిలదీసి చెప్పేతరం ఇప్పటికే దూసుకు వస్తోంది. అందుకు –శుభసూచకం –సురేష్ కల్మాడీలు, సుబ్రతోరాయ్‌లూ జైళ్లలో కూర్చోవడం. నేరస్థుల స్థాయీ బేధాల్ని అడ్డంగా నరికే, నరకాల్సిన, నరకడానికి సిద్ధపడే తరం ముందుకు వస్తోంది.*

మొదట మన దేవుడినీ, మతాన్నీ ఇలాంటి గూండాలనుంచి కాపాడుకుందాం.

(**మార్చి** 31 , 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (April 07, 2014) Nee Banchen, Kalmokkuta నీ బాంచెన్, కాల్మొక్కుతా!

ఈసారి ఎన్నికలలో నన్ను గొప్పగా ఆకర్షించిన ఎడ్వర్టైజ్‌మెంట్ –కాంగ్రెస్‌ది. మేడమ్ సోనియా గాంధీ ఓ నేలబారు పల్లెటూరు ముసలమ్మని చిరునవ్వుతో కావలించుకోవడం అతి అపురూపమైన, అరుదైన సుందర దృశ్యం. నేను సినిమా నటుడిని. నా ఉద్దేశంలో ఈ పల్లెటూరి మనిషి – ఏ సినిమా నటో కావచ్చు. బహుశా ఈ ప్రకటన షూటింగ్ 10, జనపత్ రోడ్డులో మేడమ్‌కి సౌకర్యంగా ఉన్న సమయంలో జరిగి ఉండవచ్చు. ఆ నేలబారు మనిషికి నిజంగా ఆవిడ నేలబారు మనిషే అయితే ఇటలీ సెంటు సమృద్ధిగా పూసి ఉండవచ్చు. లేకపోతే మేడమ్ సోనియాగాంధీ చిరునవ్వుతో కావలించుకునే దృశ్యాన్ని అయిదు సంవత్సరాల కొకసారి చూసే భాగ్యం మనబోంట్లకి ఎలా కలుగుతుంది? వారు హెలికాప్టర్లలో తిరుగుతారు. ఎవరో రాసిచ్చిన ఉపన్యాసాలను చదువుతారు. వారు ముఖ్యమంత్రులకే దర్శనం ఇవ్వరు. రాష్ట్ర రాజకీయ ప్రముఖులు ఆమె దర్శనానికి రోజుల తరబడి ఢిల్లీలో వేచి వేచి ఆ అదృష్టం లేక తిరిగివస్తారు. అలాంటిది ఈ అరుదైన దృశ్యం వోటర్లకు ఆమె సమర్పించిన ఎఱ. ఈ పదేళ్లలో కేవలం రెండుసార్లు మనం చూసే అదృష్టం కలిగింది.

ఈ దేశంలో సోనియాగాంధీ గారిది అరుదైన వ్యక్తిత్వం. ఆవిడ నిర్ణయించిన మనిషే ప్రధాని అవుతారు –వారెంత అసమర్థులయినా. వారు నిర్ణయించిన మనిషే ముఖ్యమంత్రి అవుతారు –రాష్ట్రంలో ఎవరూ ఎప్పుడూ కలలో కూడా ఆ వ్యక్తి గురించి ఆలోచించకపోయినా. వారు నిర్ణయించిన మనిషే పార్టీ అధ్యక్షులవుతారు. వారు నిర్ణయిస్తేనే రాష్ట్రం ఏర్పడుతుంది. ఆవిడ తర్వాత అటువంటి అరుదైన అనూహ్యమైన అధికారాలూ, తెలివితేటలూ ఉన్నది –ఒక్క రాజకుమార్ రాహుల్ గాంధీగారికే. ఆయన ఏం చెప్తే అది వేదం. అదే వేదమని సమర్థించే గొర్రెలు పార్టీలో సమృద్ధిగా ఉన్నాయి. రాష్ట్రాన్ని విభజించాలా వద్దా అన్న మీమాంస వచ్చినప్పుడు –ప్రతీ కాంగ్రెస్ గొర్రె –మేడమ్ ఏం చెప్తే దానికి కట్టుబడి ఉంటామని వాక్రుచ్చారు. పాపం, ఈ బానిసత్వపు సంప్రదాయాన్ని మేడమ్ నమ్మింది. ఆ ప్రకారమే తన నిర్ణయాన్ని తీసుకొంది. నిజానికి ఎప్పుడో తెలంగాణా ఇవ్వవలసిన పరిస్థితి. న్యాయంగా రెండు వర్గాలనూ సమావేశపరచి –వారి వారి కష్టాలనూ, నష్టాలనూ ఎరిగి ఈ నిర్ణయం తీసుకోవాలి కదా? కాని నేలబారు గొర్రెలకు ఆ అదృష్టం ఎలా దక్కుతుంది? మేడమ్ కాంగ్రెస్ గొర్రెల బానిసత్వాన్ని ఊతంగా తీసుకుంది. ఇదే మన ప్రజాస్వామ్యానికి జీవగర్ర. నిజంగా కాంగ్రెస్ నాయకులు తమ తమ పదవులకు రాజీనామాలు చేయాలంటే –సబవులు వంద ఉన్నాయి. ఎన్నో కారణాలకి ఎన్నో సందర్భాలలో ఆత్మగౌరవం, సామాజిక న్యాయాన్ని నమ్మిన ఏ నాయకుడైనా ఈపాటికి –ఈ ఏకపక్ష నాయకత్వానికి నిరసనగా వందసార్లు రాజీనామాలు చేయాలి. కాని వారు నిలబెట్టుకోదలచింది ఆత్మగౌరవం కాదు. తమ స్వలాభం. అందుకే వారు పదవుల్ని పట్టుకు వేలాడేరు. అలా వేలాడడం అవసరమని మనకి నచ్చచెప్పబోయారు. ఈ బానిసత్వం మేడమ్‌కి తెలుసు. తెలియనిదల్లా – ప్రజాభిప్రాయం. నాయకుల అవకాశవాదం –ప్రజల అభీష్టం కాదని మేడమ్‌కి అర్థమయేసరికి వేళ మించిపోయింది. ఆమె చర్యలకు గంగిరెద్దులాగ తలలూపే ఈ నాయకమ్మన్యులు –తమ నిజాయితీవల్ల గాక, ప్రజాభిప్రాయం వెల్లువెత్తిన కారణంగా తలలు వొంచక తప్పలేదు.

బెల్లం వున్నప్పుడు మాత్రమే మూగి, నోటికి కరుచుకు తిని, అది కాస్తా ఐపోయిందని తెలిసినప్పుడు అక్కడినుంచి మాయమవడం జంతు ప్రవృత్తి. బెల్లం వున్నప్పుడే చీమలు చేరతాయి –అన్నది సామెత. అయితే అప్పుడు కూడా స్వామి భక్తితో యజమానిని అంటిపెట్టుకు ఉండే జంతువు

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఒకటుంది. కుక్క, దాని బలహీనత విశ్వాసం. చెన్నైలో ఒక యజమాని కుక్క పేరు 'అబోట్', తన యజమానిని దొంగలు ఎదుర్కొన్నప్పుడు వారిని ఎదిరించి చచ్చిపోయింది. యజమాని కరిగి నీరయి –తన స్థలంలోనే దానిని సమాధి చేసి –ఆ స్థలానికి 'అబోట్స్‌బరీ' అని పేరుపెట్టారు. ఇలాంటి దుర్గుణాలు మన సీమాంధ్ర రాజకీయ నాయకులకు లేవు. జంతువు చచ్చాక కూడా పీక్కుతినే మరికొన్ని జంతువులున్నాయి –నక్కలు, దుమ్ములగొండి, గద్ద యిలాంటివి. ఈ రెండు రకాల నాయకత్వాన్ని మనం ప్రస్తుతం చూస్తున్నాం. ఎన్ని వలసలు? స్వామిభక్తి మీద మిగిలిన నాయకులు పదవులు దక్కించుకోడానికి ఎన్ని నీతి సూత్రాలు! అసలు ఆ 'స్వామి'కే ఈ దేశం మీద కాక, ఈ దేశం వోట్లమీద భక్తి. తెలంగాణా నాయకత్వం తమ లక్ష్యానికి ఒక్కటయి నిలిచారు. పోరాడారు. రాష్ట్రాన్ని గెలుచుకున్నారు. సీమాంధ్ర నాయకులది –ఒక్కొక్కరికి ఒక్కోదారి. ఒక్కో స్వార్థం. తమ వ్యాపారాలు, పెట్టుబడులు, సంపాదనలు కాపాడుకోడానికి పదవి కావాలి. అది ఏ పార్టీ అయినా పరవాలేదు. వీరినోటి వెంట 'సమాజ శ్రేయస్సు', 'సామాజిక నీతి', 'లోక కళ్యాణం' వంటి బూతుమాటలు విని ఎన్నాళ్లయింది?

విపత్తు ముంచుకు వచ్చినప్పుడు వ్యక్తి శీలం బయటపడుతుంది. పదేళ్లుగా ఈ దేశాన్ని అవినీతితో, తన నిరంకుశత్వంతో ముగరబెట్టిన నాయకత్వం –అన్ని రంగాలలోనూ, అన్నివిధాలా భ్రష్టుపట్టిన తర్వాత –భౌగోళిక, సాంస్కృతిక, సామాజిక ప్రమేయం పట్టించుకోకుండా –10, జనపత్ రోడ్డులో మరొక నిరంకుశ నిర్ణయంలాగే ఈ రాష్ట్రాన్ని విభజించిన తర్వాత –బానిసలు మేల్కొన్నారు.

వీరందరూ అవకాశవాదులని దేశానికి, వోటరుకి అర్థంకాక మానదు. ఒక్కొక్క నాయకుడు –ఈ అయిదేళ్లలో నాలుగు, మూడు, రెండేసి పార్టీలు మారారు. నిన్న కొత్త పార్టీ నాయకుడిని తిట్టిన ఆ నోటితోనే ఆ పార్టీ ఈ దేశాన్ని ఉద్ధరిస్తుందని మనకి సందేశాలిస్తున్నారు.

నిన్నకాక మొన్ననే ఓ వినోదభరితమైన వార్త పేపర్లో వచ్చింది. కాంగ్రెస్ ఈసారి 75 మంది కొత్త అభ్యర్థులకి అవకాశం కల్పిస్తోందట. వోటరు చెవిలో పువ్వు పెట్టుకు లేదని అర్థాంతరంగా అందలం ఎక్కిన ఈ పెద్దలకి తెలియదు పాపం. వెనకటికి ఒకాయన పెద్ద ఎత్తు మీంచి కింద పడ్డాడట. పళ్లు విరిగాయి. రక్తం వచ్చింది. ఏమిటయ్యా అంటే –నేలగట్టిగా ఉందో లేదో తెలుసుకోడానికి దూకాను అన్నాడట –పళ్లూడిన ఆ పెద్దమనిషి. అలావుంది ఇప్పటి కాంగ్రెస్ నాయకత్వం దుస్థితి. ఇప్పుడు వలసలు పోయిన సీనియర్ నాయకులంతా ఉన్నప్పుడు కొత్తవారికి అవకాశం ఇచ్చివుంటే అది పెద్దమనసు అనిపించుకొనేది. ఒకపక్క ఆకలితో కడుపు మాడుతూంటే నేను చేసేది 'నిరాహార దీక్ష' అని గొప్పలు చెప్పుకున్నట్టు ఉంది –బోర్లాపడి పళ్లూడిన ఈ పార్టీ తంతు. పోయినవాళ్లు పోగా –ఉన్నవాళ్లకి మిగిలిన పదవులైనా దక్కవా అని ఎదురు చూసే 'మినహాయింపు' నాయకుల దుస్థితి ఇది.

రాష్ట్రం విడిపోయింది. రెండు ప్రాంతాలకీ ఇంకా అసంతృప్తులు ఉండనే ఉన్నాయి. మేడమ్ కావలించుకున్నపాటి నేలబారు గ్రామీణ ముదుసలి ప్రాముఖ్యం ఆయా ప్రాంతాల నాయకులకి ఇచ్చివుంటే కాంగ్రెస్‌కి ఈ దురవస్థ వచ్చేదికాదు. ముఖ్యంగా సీమాంధ్రలో కాంగ్రెస్ పరిస్థితి అత్యంత శోచనీయం. ఈ దురవస్థకు కారణమైన మేడమ్ నిరంకుశత్వాన్ని, అహంకారాన్ని, ఆలోచనారాహిత్యాన్నీ, అవినీతినీ, అవకాశవాదాన్నీ అసహ్యించుకునే వోటరు –ఈ పార్టీ దురవస్థని అత్యంత ఆనందకరంగా చూసి ఆనందిస్తున్నాడు. పది సంవత్సరాలపాటు తన అహంకారంతో, అవినీతితో, ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో –తమ జీవితాన్ని కుక్కలు చింపిన విస్తరి చేసిన కాంగ్రెస్‌ని ఓడించడానికి వోటరు ఉవ్విళ్లూరుతున్నాడు. ఈ విషయాన్ని గ్రహించిన నాయకులు –తమ కొంపల్ని సర్దుకుంటున్నారు. కొంపని పట్టుకుని ఏదో




దక్కించుకోవాలనుకొనే మరో రకం నాయకత్వం –కృతజ్ఞత గురించీ, స్వామిభక్తి గురించీ మాట్లాడుతోంది. కోట్లాది వోటర్ల విశ్వాసాన్ని మంటగలిపిన మీ నాయకత్వం మాటేమిటని వోటరు రేపు అడగబోతున్నాడు. సోనియాగాంధీ నిరంకుశత్వం కన్నా తన నిర్ణయం విలువ గొప్పదని వోటరు గ్రహించాడు. ఆ విషయాన్ని గ్రహించిన కాంగ్రెస్ విన్యాసంలో భాగమే పల్లెటూరి మహిళని ఆప్యాయంగా కావలించుకున్న మేడమ్ సినిమా ఉద్దేశం. ఇది ఆ పార్టీ కోరి తెచ్చుకున్న –తమ బానిసల అవకాశవాదానికి మోసపోయిన దుస్థితి. తమ పబ్బం గడుపుకుని తట్ట తగలేసే నాయకమ్మన్యుల వలసలకి, వోటర్ని తమ అవసరాలకి పావుగా మలుచుకోవచ్చునన్న అవకాశవాదులకు గుణపాఠం –రేపటి తీర్పు –రేపటి ఎన్నిక.

( **ఏప్రిల్** 07, 2014 )

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పొల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

# (April 14, 2014) Boothu Puranam బూతుపురాణం!

కాం(గెసుని దారుణంగా దుయ్యబట్టే కార్యక్రమాన్ని ఈ మధ్య ఛానల్లో చూశాను. ఇటీవల కాం(గెసు మీద ఎవరు దుమ్మెత్తిపోసినా అది ప్రేక్షకులకు ఆనందాన్ని కలిగిస్తోంది సమృద్ధిగా. ఆ అమ్మాయికి పాపం –తెలుగురాదు. ఆ విధంగా టీవీ ఏంకరు కావడానికి మొదటి అర్హతను సంపాదించుకుంది. ఆమె మాటకన్నా – మాట్లాడే విషయం రాణిస్తోంది కనుక – ప్రేక్షకులు ఆమెని భరిస్తున్నారు. ఉన్నట్టుండి ఈవిడ "కాం(గెసు 'స్వకుచ మర్ధనం చేసుకుంటోంది ' అంది. నేను తుళ్ళిపడ్డాను. ఆ మాట అర్ధమేమిటో రాసిన రచయితకి అర్ధం కాలేదని మనకి అర్ధమౌతుంది. ఏంకర్ కి అర్ధంకాదన్న విషయం మనకు తెసిందే. ఈ అమ్మాయికి తెలియడం లేదని మనకి బాగా తెలుస్తోంది. 'స్వకుచమర్ధనం ' అంటే ఎవరి స్థనాల్ని వాళ్ళు పిసుక్కోవడం. రాసినవాడికీ, చెప్పేవాడికీ అర్ధంకాని బూతు వినేవాడికీ అర్ధం కాదన్న ధైర్యం ఈ చానల్ కి పెట్టుబడి కావచ్చు. ఆ విధంగా ఈ ఛానల్ చాలా ప్రముఖమైనదే. ఈ మధ్యకాలంలో మనకి అజ్నానమే శ్రీరామరక్ష. అర్ధంకాని బూతు పవిత్రమైన ఆలోచనే కిందే లెక్క. అయితే స్వకుచ మర్ధనాన్ని దృశ్యంగానే చూస్తూ ఆనందించే నేటి సినిమా ప్రేక్షకులకు ఇది మరీ అంత అభ్యంతరమైన బూతుగా కనిపించకపోవచ్చు.

నా చిన్నతనంలో "బాలరాజు" సినీమాలో శివరావు 'నా అప్పడాల కర్రా, నా ఆవకాయబద్దా!' అన్నాడని మా అమ్మ బుగ్గలు నొక్కుకుంది. ఇది కనీసం 65 సంవత్సరాల కిందటిమాట. బూతు వీధిన పడి మనతరంలో చాలా ఏళ్ళయింది.

మా ఆవిడ ఓ డీ.యీ.వో గారి కూతురు. ఆవిడ జీవితంలో ఏనాడూ చుడీదార్ వేసుకోలేదు. దాని ఊసెత్తితే తిట్టేవారట మేష్టరుగారు. ఓసారి ఒళ్ళు కనిపించే చీర కట్టుకుందని (అప్పుడాయన స్కూలు హెడ్మాష్టరుగారు) వెంటనే ఆమెని ఇంటికి పంపించేశారంటా చీర మార్చుకు రమ్మని. ఆమెకి తెలిసిన దుస్తులు – వోణీ, పరికిణీ, చీర. అయితే ఇది 50 ఏళ్ళ కిందటిమాట. ఇప్పుడు 70 ఏళ్ళ తెలుగు మహిళలూ చుడిదార్ లలో కనిపిస్తున్నారు. శుభం.

బూతు కార్యం జంతు ప్రవృత్తి. సంఘర్షణ మానవ నైజం కాదు. కానీ శృంగారం కళ. శృంగారాన్ని బూతు స్థాయికి సాగదీసి, మనకి ఆ దురభిప్రాయాన్ని అమ్మి ఖరీదు చేసుకునే వ్యవస్థ ఒక్కటే ఉంది – సినిమా. దాని చెల్లెలు – టీవీ.

అల్లసాని పెద్దన కంటే అందంగా సెక్స్ ని చెప్పినవారు నాకు కనిపించరు. ప్రవరాఖ్యుడనే అందగాడిని చూసిన వరూధిని అనే గాంధర్వ కన్య.. 'ఏడ్చె కలస్వనంబుతో మీటిన విచ్చు గుబ్బచనుమిట్టల నశ్రులు చిందువందగన్ ' అన్నాడు.

ఆ మధ్య ఎవరో వ్యాసం రాశారు – పోతన రచనల్లో శృంగారాన్ని గురించి. ఆయన స్పృశించినంత శృంగారం మరెవరూ చేయలేదట. సరస్వతిని కూడా "చనుకట్టుబయిబడనేల ఏడ్చెదో గాటభరాజువైరి?" అన్నాడు.

చాలాసార్లు టీవీల్లో వినిపించే మరొక మాట ఉంది స్థనశల్య పరీక్ష అని. ఇది బాగా అలవాటయి – బూతు అరిగిపోయి పాతబడింది. స్థనశల్య పరీక్ష అంటే స్థనాలలో ఎముకని వెదకడం. ఎముక ఉండదు. ఉండే ఆస్కారం లేదు. లేనిచోట ఉండనిదాన్ని వెదకడం – స్థన శల్య పరీక్ష.



అజ్ఞానానికి ఒక సుఖం ఉంది. అర్ధంకానిది పవిత్రంగా ఛలామణీ అయిపోతుంది. అయితే తమకి అర్ధంకానిదంతా అనర్ధమనే తెలివితేటలు విజ్రుంభించే వ్యవస్థలో మనం ఉన్నామిప్పుడు – అది దేవుడయినా, మామయినా, సంస్కృతి అయినా, సంప్రదాయమయినా, పెళ్ళయినా, పెళ్ళామయినా. ఒక్కసారి బరితెగించాక ఎక్కడికి పోతామన్న పట్టింపు లేదు.

ప్రస్తుతం మనం బూతుకు పరిమితమౌదాం. ఓఢ్ర మహిళ గురించి శ్రీనాధుడు చెప్తూ

మకరధ్వజుని కొంప ఒక చెంప కనుపింప

చీరగట్టినదయా చిగురు బోడి – అన్నాడు.

ఇది పచ్చి బూతు. కానీ అనడం బాగుంది. గొప్పగా ఉంది. అసభ్యానికి కవిత్వ స్థాయి వచ్చేసరికి 'పరువు ' పెరిగింది.

ఏ సమాజంలోనూ, ఏ పరిస్థితులలోనూ, ఏ కారణంగానూ విలువలు రాజీపడవు.పడకూడదు. అదే మన సంస్కృతి బలం. కానీ సందర్భం, ఔచిత్యం, చిన్న ముసుగు, సూచన – ఇవన్నీ ఆ విలువకి ఎంతో కొంత పెద్దరికాన్ని ఇస్తాయి.

బూతుకార్యం జీవలక్షణం. అయితే బూతు ప్రసక్తి సమాజంలో కాస్త 'అంటు '. మాంసం తింటూ పేగులు మెడకి చుట్టుకోం కదా! బాబూ! ఇప్పుడు చుట్టుకుంటున్నాం. అందుకే ఈ కాలం.

ఉండవలసిన చోట దాన్ని ఆపినా, ఇవ్వగలిగినంత గడుసుదనం ఉన్నా, అసభ్యతను మరిపించే ఉద్దతి ఉన్నా – బూతుకి సామాజిక గౌరవం వస్తుంది.

"లేపమంటావా? నువ్వు లేవనంటావా?" అనడానికీ

"ఆరేసుకోబోయి పారేసుకున్నాను" అనడానికీ తేడా ఉంది. మొదటిది రెచ్చగొడుతుంది. రెండోది కితకితలు పెడుతుంది.

ఆఖరుగా — బూతుమీద ఈ కాలం కి మరో పేరుంది – దీన్నే స్థనశల్య పరీక్ష అంటారు.

(**ఏప్రిల్** 14, 2014)




# (April 21, 2014) Kasi Mamayyalu కాశీ మామయ్యలు!

ఇటీవల ఒక దినపత్రికలో ఒక ప్రకటనని చూశాను -'కనబడుటలేదు' అంటూ. ఏలూరు వోటర్లు నగరంలో గోడల మీద ఈ ప్రకటనని అంటించారట. "మా ఏలూరు లోక్‌సభ ప్రతినిధిగా మేము ఎన్నుకున్న ఎం.పి., కేంద్ర మంత్రి... గత కొన్ని రోజులుగా కనిపించుటలేదు. వారి ఆచూకీ తెలిపిన -వారికి తగిన బుద్ధి చెప్పబడును" -ఇదీ ప్రకటన.

చక్కని హాస్యం, ఎక్కువ కడుపుమంట ఉన్న మహానుభావులు ఇలా వీధిన పడ్డారు. ఎలాగూ -ఈ నాయకుల పుణ్యమా అని తమకు దరిద్రం తప్పలేదు కనుక -ఈ ఖర్చుకూడా దానిలో భాగమేననుకొని ఈ ప్రకటనతో గోడలెక్కారు.

అయితే ఈ ప్రకటన ఇచ్చినవాళ్లతోనే నా తగాదా. పాపం, మీరు మీ నియోజకవర్గం నాయకుల గురించే వాపోయారు. ఓ వోటరుకి ఏ నాయకుడు ఏ నియోజకవర్గంలో కనిపించి చచ్చాడు? ఈ పోస్టర్లని తమరు దేశమంతా పంచాలని, అన్ని నగరాలలో అన్ని గోడలూ అలంకరించవలసిన యోగ్యత ఈ పోస్టర్లకి ఉన్నదని నా మనవి. నేను కొన్ని సంవత్సరాలుగా విశాఖపట్నంలో ఉంటున్నాను. రోడ్డుమీద పోయే ఏ పదిమందినో ఆపి -ఈ రెండు ప్రశ్నల్నీ అడగండి. 1. బాబూ! ఈ నియోజకవర్గంలో మీ నాయకుడెవరు? 2. ఆయన్ని మీరెప్పుడయినా చూశారా? (కలుసుకోవడం కాదు). ఒక్కరు -ఒక్కరు -సరైన సమాధానం చెప్తే నేను నా చెవి కదపాయిస్తాను -గిరీశం మాటల్లో.

ఈ నలభై రోజులే నాయకులు మనకు దర్శనమిస్తారు 'సామాజిక సేవ, ప్రజలకు న్యాయం' అనే బూతుమాటలు మాట్లాడుతారు. మీ అరిచేతుల్లో వైకుంఠాన్ని పెడతారు. తర్వాత టీవీల్లో, విమానాల్లో -యింకా వారి సామర్థ్యం ముదిరితే కోర్టుల్లో, తీహార్ జైళ్లలో దర్శనమిస్తారు. పొరపాటున ఎప్పుడయినా తటస్థపడితే "ఎవరయ్యా నువ్వు? నీ పేరేమిటి? అప్పుడే నీకు 500, విస్కీ పాకెట్టు ముట్టింది కదా" అని విసుక్కొంటారు. ఇంకా నిలదీస్తే 'నీ దిక్కున్నవాడితో చెప్పుకో' అని తప్పుకుంటారు.

సోనియాగాంధీగారు ఆంధ్రదేశానికి వచ్చి ఎన్నాళ్లయింది? తెలంగాణా వచ్చి "నేనే మీకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చాను. నాకు రెండు రాష్ట్రాల మీదా ప్రేమ ఉంది' అని వక్కాణించారు. మరి ఆంధ్రాకి రాలేదేం? ఆంధ్రా సభలో వారలా బోర విరుచుకుని చెప్పే అదృష్టం మనకి లేదా? ముఖం చెల్లని పని చేసిన guilt మన సోనియాగాంధీగారి రోగం. ఆమె తెలంగాణా సభ వల్ల జరిగిన మేలు కంటే ఆంధ్రా సభలో పాల్గొనలేని నిస్సహాయత కొట్టవచ్చినట్టు కనబడి ఆ పార్టీని చీల్చి చెండాడుతుంది. ఏమయినా ఆ పార్టీ రూపురేఖలు ఉన్నప్పటి మాటకదా!

రాష్ట్రాన్ని చీల్చిన ఆ ఘనులు ఏరీ? పి.చిదంబరంగారు రాజకీయ సన్యాసం తీసుకున్నారేం? దిగ్విజయ్‌సింగ్ కొడుకు నిలబడడానికి ముఖం చెల్లలేదేం? వందలాది ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఆమె త్యాగానికి తలబొప్పికట్టి పార్టీని వదిలిపోతున్నారేం? 500 రూపాయలు, బ్రాందీ పేకట్టుతో వోట్లని కొల్లగొట్టే వ్యాపారుల రోజులు పోయాయి. చిన్నపామునయినా పెద్ద కర్రతోకొట్టే అరుదైన విజ్ఞానాన్ని సమకూర్చుకున్న వోటరు నిలదొక్కుకునే రోజులు. అందుకు ఈ ఏలూరు ప్రకటనే తార్కాణం. ఇంతకూ కాశీ మామయ్య కథ చెప్పలేదు. ఆ మధ్య ప్రముఖ హిందీనటుడు

అమీర్‌ఖాన్ "సత్యమేవ జయతే" కార్యక్రమంలో ఓ చక్కని ఉదాహరణ చెప్పారు. ఒక యాత్రికుడు వారణాశి రైలు స్టేషన్లో రైలు దిగాడట. "ఏరా చిన్నా, బాగున్నావా?' అంటూ ఓ ముసలాయన వాటేసుకున్నాడు. ఇతను చిన్నా అని ఆయనకేం తెలుసు? రైలు కంపార్టుమెంటు మీద రిజర్వేషన్ చార్టు ఉంటుంది కదా? ఇంతకీ చిన్న ఆశ్చర్యపోయాడు. 'మీరెవరు?' అన్నాడు బలహీనంగా. "నేనురా బుచ్చిమామయ్యను. నీకు గుర్తుండదులే. నీ చిన్నతనంలోనే కాశీకి వచ్చేసి ఉండిపోయాను. అమ్మ బాగుందా?' అన్నాడు.

"పోయింది. ఆవిడ కోసమే..."

"ఇంక చెప్పకు. మా దొడ్డ ఇల్లాలు. నేను దగ్గరుండి నా చెల్లి రుణం తీర్చుకుంటాను. ముందు గంగలో మునిగి కాశీవిశ్వేశ్వరుడి దర్శనం చేసుకుందువుగాని పద" అని సంచీ అందుకున్నాడు. తెలియని క్షేత్రంలో తెలిసిన మనిషి కనిపించినందుకు చిన్న ఆనందించాడు. దశాశ్వమేధ ఘాట్ దగ్గర బట్టలు విప్పి, వస్తువులన్నీ సంచీలో పెట్టి ఈ బుచ్చి మామయ్యని చూస్తూ గంగ లో దిగాడు. ఒక్కసారి మునిగిలేచాడు. అంతే. కాశీ మామయ్య లేడు. తన బట్టలు, డబ్బు, వస్తువులు మాయమయాయి. ఎవరీ మామ య్య? ఎక్కడ ఉంటాడు?

ఏలూరి వోటర్‌దీ ఇదే పరిస్థితి. అయిదేళ్ల కొకసారి మనల్ని గంగలో దించి, మొలలోతు నీళ్లలో గావంచాతో వదిలేసి, మన సర్వస్వాన్నీ దోచుకుపోయే కాశీ మామయ్యల కాలమిది. ఇది నా కథ కాదు. అమీరు ఖాన్‌ది.

మరో కారణానికి నాకు ఏలూరు వోటర్లమీద జాలిగావుంది. ఈ నాయకులెవరో కనిపిస్తే ఏం చేస్తారు? వారికి బుద్ధి చెప్తారట. అయ్యా! వారికి లేనిదీ, అవసరం లేనిదీ, తమకి ఉన్నా ఉపయోగం లేనిదీ ఒకటుంది –దాని పేరు బుద్ధి. వారి కున్నది కౌశలం. *బుద్ధి విచక్షణని నేర్పుతుంది. సంయమనాన్ని ఇస్తుంది. అక్కరలేనిదానిని దూరంగా ఉంచంటుంది. కౌశలం చేతనైనదాన్ని దక్కించుకునే ప్రావీణ్యం. దక్కించుకున్నదాన్ని నిలుపుకునే దగ్గరతోవకి స్ఫూర్తి.* అయితే ఎప్పటికప్పుడు మోసపోయినా నిలదొక్కుకోడానికి వోటరుకి కలిసివచ్చేది –బుద్ధి. దాన్ని నష్టపోకండని మనవి చేస్తున్నాను.

ఇలాంటి పోస్టర్ల నకళ్లు ప్రతీ నియోజకవర్గం వారూ ప్రతీచోటా ప్రతీ గోడమీదా అలంకరించాలి. అందువల్ల నాయకులకి బుద్ధి వస్తుందని నేను అనుకోను. వెనకటికెవరో అడిగారట: "తెలివితేటల వల్ల ఏమిటి ప్రయోజనం?" అని. "ఎదుటి వ్యక్తిలో లేనిదేదో గుర్తు పట్టడానికి" అన్నాడట ఆ పెద్దమనిషి.

అయిదేళ్ల కొకసారి అవకాశం వచ్చినా బాలెట్ బాక్స్ త్రాచుపాము అనే స్పృహ –సంస్కారం వల్లగాక తమ స్వప్రయోజనాలు చెల్లుబాటుకాలేని 'ఆటకట్టు' కారణంగానయినా నాయకుల వెన్ను అదురుతుంది. వాళ్ల మనస్సుల్లో మార్పుకాకపోయినా, మార్పురానివారిని గద్దె దించే 'మర్యాద' వోటరుకి దక్కుతుంది. గోడకెక్కిన పోస్టర్లు నాయకుల నెత్తికెక్కిన అధికార దుర్వినియోగానికి విరుగుడు. వోటరు నిర్వీర్యతకు అభిజ్ఞ.

**(ఏప్రిల్ 21, 2014)**

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

## (April 28, 2014) Ennika(la)lu ఎన్నిక(ల)లు!

నేను తేలికగా 51 సంవత్సరాలుగా సినీరంగంలో ఉన్నాను. రచనలు చేశాను. నటించాను. గొప్ప గొప్ప సినీమాలను చూశాను. కళ్లముందు పంచ రంగుల కలల్ని ఆవిష్కరించే అతి ఆకర్షణీయమైన మాధ్యమం సినీమా అని మొన్న మొన్నటిదాకా నమ్మాను. కాని ఆ నమ్మకం ఇప్పుడిప్పుడే సడలిపోయింది. సినీమా కంటే –కళ్ల ముందు వెయ్యి రంగుల కలల్ని ఆవిష్కరించగలిగిన శక్తీ, సామర్థ్యం వున్నది రాజకీయరంగమని, ఏ నటుడూ రాజకీయ నాయకునికి సాటిరాడని ఇప్పుడిప్పుడే రుజువవుతోంది .సినీమా 'కళ'గా కాక వ్యాపారంగా మారిపోయి చాలా ఏళ్లయింది. కాని దాన్ని తలదన్నే వ్యాపారం –రాజకీయం. వ్యాపారంలో లాయకీలన్నీ యిప్పుడిప్పుడు రాజకీయ నాయకులు ఉపయోగిస్తున్నారు. ఈ విషయాన్ని ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి రమేష్ పోఖ్రాల్‌గారి సతీమణి రేణూ పోఖ్రాల్ స్పష్టంగా చెప్పింది. "మీరు టీవీల్లో చూస్తూంటారు కదా? ఒక వస్తువు కొంటే రెండోది ఉచితం అని. అలాగే నేనూ ఓ ఆఫర్ యిస్తున్నాను. ఇది డబుల్ కా దమ్. నాకు ఓటు వెయ్యండి. రాష్ట్ర ముఖ్యమంత్రిని ఉచితంగా పుచ్చుకోండి" అన్నారు. గమనించాల్సిన విషయం –రమేష్ పోఖ్రాల్ బిజెపి అభ్యర్థి. రేణూ పోఖ్రాల్ కాంగ్రెస్.

కుటుంబాల్లో ఇలాంటి పంపకాలు మనకి కొత్తకాదు. ధర్మాన ప్రసాదరావుగారు మంత్రిగా ఉన్నంతవరకు కాంగ్రెస్ మనిషి. కేసులొచ్చి ఈ మధ్య కండువా మార్చారు. వారి తమ్ముడు వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి. అంటే రాష్ట్రంలో ఏ కండువా పదవిలోకి వచ్చినా గ్రూపు ఫొటోలో వారి కుటుంబ సభ్యులొకరు ఉంటారు. ఈ మధ్య పేపర్లో, టీవీల్లో ముఖాలు చూడడం మానేశారు ప్రజలు. మెడలో కండువాలే చూస్తున్నారు. ఏది ఎప్పుడు మారుతుందో నాయకులకీ ఒకప్పుడు అంతుబట్టడం లేదు కనుక. ఏమిటీ? ఏదో మాట వినిపిస్తోంది? సిద్ధాంతాలా? తప్పు బాబూ! అలాంటి బూతు మాటలు రాజకీయ నాయకుల విషయంలో మాట్లాడకండి. వసుంధరా రాజే బిజెపి. జ్యోతిరాదిత్య సింధియా కాంగ్రెస్. అలనాడు మహారాణీ విజయరాజే సింధియా బిజెపి. ఆమె కుమారుడు మాధవరావు సింధియా కాంగ్రెస్. కొందరు దంపతులున్నారు. ఇంట్లో ఏమోగాని రాజకీయాల్లో వారు ఒకే కండువా మీదే నిలుస్తారు. ఉదాహరణకి –కొండా సురేఖ, మురళి దంపతులు. వారింట్లో ప్రస్థుతం నాలుగు రకాల కండువాలున్నాయి. ముందు చెయ్యి గుర్తు కండువాలు. తర్వాత ఫ్యాన్ గుర్తు. తర్వాత మళ్లీ చెయ్యి, తీరా వారు చెయ్యిచ్చాక ఇప్పుడు కారు గుర్తు. సిద్ధాంతాలా? అదిగో మళ్లీ....

చంద్రబాబుగారంటే నాకభిమానం. హైదరాబాద్‌ను ఆకాశంలో నిలిపిన నాయకులు. ఆయన మొన్న ఒక సభలో "మీకు కూలీగా పనిచేస్తాను. నాకు ఓటు వెయ్యండి" అని ప్రజల్ని దేబిరించారు. అయ్యా! ప్రజలు కూలీలకు ఓటు వెయ్యరు. నిజాయితీగా సేవచేసే నాయకులకు వేస్తారు. మీదగ్గర నిజాయితీ ఉన్నదా? మీరు కూలీల స్థాయికి రానక్కరలేదు. కూలీలు హీనులని నా ఉద్దేశం కాదు. నిజంగా సమాజానికి సేవచేసే వ్యక్తి ఉదాత్తంగా చెయ్యాలి. గర్వంగా చెయ్యాలి. గర్వపడేటట్టు చెయ్యాలి.

ఇక నేను కేసీఆర్ గారికి ప్రత్యేకాభిమానిని. వారి బూతులు, తిట్లు, వారి లాజిక్ నాకు మార్గదర్శకం. "మొన్న ఓ సన్నాసి అంటున్నడు. కేసీఆర్ కుటుంబంతో రాజకీయాల్లో దిగిండని. ఏం? నువ్వూ దిగరాదు? నువ్వు గంగలో దిగుతవా? నిన్ను దిగొద్దని ఎవుడన్నా ఆపినాడా? మళ్లీ ఆ మాటెత్తితే నాలుక్కోస్తా. నిన్న ఆ గెడ్డం మాసినోడు –ఎవుడాడు?" పక్కాయన్ని చూస్తాడు. ఈయనకి జ్ఞాపకం రాక కాదు. జ్ఞాపకం ఉంచుకోవలసినంత ప్రాముఖ్యం ఆ గెడ్డపోనికి లేదని. పక్కవాడందిస్తాడు–

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

''పవన్‌కళ్యాణ్''

''తెలంగాణాలో ప్రచారం చేస్తాడంట. నువ్వు ఆ బుద్దర్ ఖాన్ ఏసాలేసుకోక ఎందుకీసోయి? ఎందుకీ లత్తుకోరు కబుర్లు? నోరు ముయ్యాల. లేదా గుడ్డలిప్పి ఖమ్మందాకా వెంటబడి తంతాం'' ఇది కేవలం నమూనా సంభాషణ మాత్రమే.

జగన్‌గారు నాకు ఆఖరు అభిమాన నాయకులు. వారి హయాంలో రాష్ట్రంలో పూరిపాకలు తీసేసి అందరికీ పెంకుటిళ్లు కట్టిస్తామన్నారు. ఇది నిజంగా గొప్పసేవ. పూరిపాకలేని ఆంధ్రదేశం అరచెయ్యి పట్టనంత వైకుంఠం.

ఇక కాంగ్రెస్ రాకుమారుడు రాహుల్ కేసీఆర్‌ని 'చాకూమార్‌హై' అని అభివర్ణించారు. తెలంగాణా యిస్తే కాంగ్రెస్‌లో చేరుతానన్న కేసీఆర్ తెలంగాణాను ఇవ్వనిచ్చి, తీరా యిచ్చాక –సకుటుంబంగా వచ్చి అమ్మతో గ్రూపు ఫొటో తీయించుకుని ఆమె మొహం చాటు చేసేసరికి ప్లేటు ఫిరాయించారని –చాకుతో దొంగదెబ్బ తీసే మనిషి అని అభివర్ణించారు. కాంగ్రెస్‌లో మరో మహానుభావుడున్నారు. వారి మాటల్ని పార్టీ అధినాయకత్వం విన్నదో, విన్నా రహస్యంగా ఆనందిస్తుందో మనకు తెలియదుగాని వారు నరేంద్రమోడీ ''పశువు'' అన్నారు. లత్కోరు సాబులు, సన్నాసులు, హిట్లర్లు, పశువులు, చాకూమార్‌లు, అభినవ శిశుపాలురు –నా ఎరికలో ఇంత 'రుచి'కరమైన ఎన్నికని నేను చూసి ఎరగను.

చాలా సంవత్సరాల కిందట –దక్షిణాఫ్రికాలో ఎన్నికలు జరిగినప్పుడు ఒక అభ్యర్థి ఎన్నికల సభలోకి ఎదుటి పార్టీ అభ్యర్థి వచ్చి వేదిక ఎక్కాడట. ఈ పార్టీవారు ముందుకు దూకబోయారు. కేకలు వేయబోయారు. ఆ ప్రత్యర్థి వారిని ఆపాడు. మైకు అందుకున్నాడు. ప్రేక్షకులతో అన్నాడు. ''నేనూ ఈ ప్రత్యర్థి శత్రువులం కాము. మా మధ్య వైరం లేదు. స్పర్ధలేమీ లేవని నిరూపించడానికే నేను ఈ వేదిక మీదకి వచ్చాను. మేమిద్దరం మీకు సేవచెయ్యాలనే ఆదర్శంతో ఎన్నికలో పోటీ చేస్తున్నాం. ఆయన సిద్ధాంతాలవి. నా సిద్ధాంతాలివి. ఆయనకొక ప్రణాళిక ఉంది. నాకొక ప్రణాళిక ఉంది. మీకేది నచ్చితే వారిని ఎన్నుకోండి. మీరు ఎన్నికచేసిన వ్యక్తే పదవిలోకి వస్తాడు''. ప్రేక్షకులు షాక్ అయారు. కాని అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఇప్పుడిప్పుడు ఎన్నికల పోటీలో ఎదుటి వ్యక్తి బుద్దర్ ఖాన్, సన్నాసి, లత్తుకోరు మనిషి, పశువు –అని పిలుచుకునే రోజులు వచ్చాయి. కారణం –ఎవరికీ సేవ ముఖ్యం కాదు. సాధించుకునే పదవి, దానివల్ల వచ్చే ప్రయోజనం ముఖ్యం.

సేవకి ప్రజలు అర్పించే నివాళికి ఒక అద్భుతమైన సన్నివేశాన్ని చెప్పి ముగిస్తాను. కలకత్తా వీధిలో మదర్ థెరెస్సా వెళ్తోంది. ఎదురుగా కమ్యూనిస్టులు సమ్మె చేస్తూ ఊరేగింపుగా వస్తున్నారు. ఆమెను చూసి ఊరేగింపులో చాలామంది బయటికి వచ్చి –దేవుడినీ, దైవత్వాన్నీ నమ్మని వీరు నడిరోడ్డు మీద చెప్పులు తీసి –థెరెస్సాకి నమస్కారం చేసి ఊరేగింపులో కలిసిపోయారు.

మానవసేవ మతాతీతమయింది. కులాతీతమయింది. మతాలు, కులాలు, మైనారిటీలు, మెజారిటీలు –యివి ఈనాటి రాజకీయాలకు పెట్టుబడులు. సంస్కారానికి ఈ పోరులో మొదటి విడాకులు.

(ఏప్రిల్ 28, 2014)



# (May 5, 2014) Upasamanam ఉపశమనం!

ఎండలు మండిపోతున్నాయి. వేసవికాలాన్ని తట్టుకుని భరించడానికి భగవంతుడు రెండు ఉపశమనాల్ని ఇచ్చాడు. మామిడికాయ, మల్లెపువ్వు. ఆంధ్రు డు భోజనప్రియుడు. మామిడికాయతో చెయ్యగలిగినన్ని వంటకాలు, చూపించగలిగినన్ని రుచులు మరే విధంగానూ సాధ్యంకావు. వేసవికాలంలో తలనిండా మల్లెపువ్వులు తురుముకోని ఆడపిల్ల కనిపించదు.

ఇప్పుడిప్పుడు తెలుగువాడి గుండెలు మండిపోతున్నాయి. కాంగ్రెస్ చేసిన ఈ దుర్మార్గాన్ని, అరాచకాన్ని తట్టుకోడానికి భగవంతుడు రెండు ఉపశమనాల్ని ఇచ్చాడు. మొదటిది –అప్పుడే జరిగిపోయింది. బాధ్యతగల, ఆత్మాభిమానంగల నాయకులంతా ప్రాణంలేని 'బొంది'ని వదిలిపోయినట్టు పార్టీని వదిలిపోయారు. ఈ నిష్క్రమణం వారి వారి స్వార్థాలకయి నా అలా వెళ్లడం గొప్ప ఉపశమనం.

రెండో ఉపశమనం –ఎన్నికలు. పార్టీని నేలబారు వోటరు పాతరవేసే అవకాశం. పేదవాడి గుండెలు ఎప్పుడూ రగులుతూనే ఉంటాయి. భగవంతుడు వారికి రెండు ఉపశమనాల్ని ఇచ్చాడు. ఆత్మాభిమానం, ఆకలి. ఆకలి ఉపశమనం ఏమిటని అనిపించవచ్చు. తెల్లారిలేస్తే ఆకలిని జోకొట్టడానికి నిత్యం శ్రమించే పేదవాడికి యింకే పనయినా చెయ్యడానికి అవకాశమూ లేదు, వ్యవధీ లేదు. ఆకలి అతని ఆవేశాలకూ, ఆలోచనలకూ ఆనకట్ట.

జీవితంలో మనకు ఎదురయే ఏ కష్టం నుంచయినా విముక్తి కలిగించేది –దాని పరిష్కారమే కానక్కరలేదు. మన దృష్టి. హెలెన్ కెల్లర్ మూగది. గుడ్డిది. చెమిటిది. కాని ప్రపంచంలో ఈ మూడు ముఖ్యేంద్రియాలనూ నష్టపోయిన ఎందరికో మార్గదర్శకం అయింది.

పాలకుల అసమర్థత, ఎలక్ట్రిసిటీ సిబ్బంది నిర్వాకం కారణంగా చెమటలు కక్కే కరెంటు కోత నరకాన్ని అనుభవించే క్షణాల్లో వొడినిండా మల్లెపువ్వుల్ని పోసుకుని దండగుచ్చే మా ఆవిడని చూసి ఆటవిడుపుని తెచ్చుకుంటాను. ఆమె యిప్పటి నరకాన్ని మరిచిపోడానికి మరి కాస్సేపటిలో విచ్చుకునే మల్లెపువ్వులను ఆశ్రయించిన అదృష్టవంతురాలు.

చాలా సంవత్సరాల కిందట ఆస్కార్ బహుమతిని, ఉత్తమ నటుడి అవార్డుని గెలుచుకున్న హాలీవుడ్ చిత్రం –"మై లెఫ్ట్ ఫుట్" ఎప్పుడూ జ్ఞాపకం వస్తూంటుంది. డేనియల్ దే లివిస్ అనే –మరీ అందంగాలేని నటుడు ("గాంధీ" చిత్రం తొలిభాగంలో గాంధీ, ఫాదర్ చార్లెస్ ఆండ్రూస్ పేవ్ మెంటు మీద నడుస్తూంటే ఎదిరించిన అల్లరిమూకలో ప్రథముడు) అపూర్వంగా నటించిన చిత్రం. పుట్టుకతోనే శరీరంలో నరాలు బిగుసుకుపోయిన 'స్పాస్టిక్' అవలక్షణంతో ఉన్న వ్యక్తి.

అతి దీనమయిన, తన మనోగతాన్ని చెప్పుకోలేని దయనీయమైన జీవితం అతనిది. అతను క్రమంగా కదిలే తన ఎడమకాలు బొటనవేలుని స్వాధీనం చేసుకుని ఆ బొటనవేలితో తన జీవితాన్ని ఆవిష్కరించే ఆత్మకథని రాశాడు. దానిపేరు, సినిమా పేరు –'మై లెఫ్ట్ ఫుట్'. ఈ సినీమాని చూడనివారు వెంటనే ఇంటర్నెట్‌కి వెళ్లి చూడాలి. పరిస్థితులు సానుకూలపడని దురదృష్టానికి ఉపశమనం –పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చుకోవాలనే సంకల్పం, తెచ్చుకునే కృషీ.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

మరొక మహానుభావుడు ఉన్నాడు. అతను పసితనంలో ఆకలిని మరిచిపోడానికి పార్కులో కడుపునిండా మంచినీళ్లు తాగి, మరిపించడానికి గట్టిగా పాటలు పాడి, గెంతులు గెంతి –ఆ గెంతుల్ని కళగా మలిచాడు. ఉపాధికోసం బారుల్లో పాటపాడుతూ –కేవలం కాలే కడుపు కారణంగా గొంతుపోయిన తన తల్లిని తాగుబోతులు అల్లరి చేస్తూంటే ఆమెని కాపాడడానికి పసితనంలోనే స్టేజిమీదకు దూకి ఆమె పాడిన పాటలు పాడి సభికుల్ని మెప్పించాడు. తను కళాకారుడు కావడం –కళకోసం కాదు, పట్టెడన్నం కోసమని చెప్పాడు.

కష్టానికి కన్నీటికి కొత్తకోణాన్ని, కొత్త రుచినీ మప్పిన మహానటుడు –చార్లీ చాప్లిన్.జీవితం ఎవరికీ వొడ్డించిన విస్తరి కాదు. మన సామర్థ్యం, వాతావరణం, సమాజం, కుటుంబం, పరిస్థితులూ –యివన్నీ సమష్టిగా జీవితాన్ని ఒక ఛాలెంజ్‌గానో, ఒక పరీక్షగానో నిలపవచ్చు. చికిత్స కు రెండే రెండు సాధనాలు –తట్టుకునే సంకల్పబలం, చిత్తశుద్ధి. విజయానికి ఏనాడూ దగ్గర తోవలేదు. వ్యక్తిగతమైన కష్టానికి నిస్పృహ కాలకూటవిషం. నిర్వీర్యత అపజయానికి తొలిమెట్టు.

క్రిస్టొఫర్ రీవ్ చాలా అందమైన, అద్భుతమైన నటుడు. కిందటి శతాబ్ది ఎనిమిదో దశకంలో 'సూపర్ మాన్' చిత్రాలలో ప్రపంచ ప్రఖ్యాతిని సాధించాడు. 1995లో ఒకానొక చిత్రంలో గుర్రపు స్వారీ చేస్తూ కిందపడి మెడనుంచి కిందభాగమంతా స్పర్శని కోల్పోయి పక్షవాతంతో మూలనబడ్డాడు. కాని అంతటితో ఆగిపోలేదు. కృంగిపోలేదు. తనలాంటి దురదృష్టవంతుల్ని ఆదుకునే చికిత్సకోసం, అందించవలసిన వైద్య సదుపాయంకోసం కంకణం కట్టుకుని ఒక సంస్థని –క్రిస్టోఫర్ రీవ్ పెరాలిసిస్ ఫౌండేషన్‌ని ప్రారంభించి –42.5 మిలియన్ల డాలర్ల నిధులను పోగుచేసి –అలాంటి దురదృష్టవంతుల చికిత్సకు తమ దేశచట్టాన్ని, ఇన్సూరెన్స్ విధానాలను తిప్పిరాయించి, మరో 9 ఏళ్లు జీవించి తన 54వ యేట కన్నుమూశాడు. అతను నిజమైన సూపర్‌మాన్. అతని పెట్టుబడి –అకుంఠితమైన ఆశాభావం, కష్టాన్ని అవకాశంగా మార్చుకునే పాజిటివ్ దృక్పథం.

ఏతావాతా, వేసవితాపం నన్ను బాధపెట్టదు. మల్లెపువ్వు నాకు ఉపశమనాన్ని యిస్తుంది. నానాటికీ పెరిగిపోతున్న కాంగ్రెస్ మీద ఏహ్యాభావం నన్ను హింసించదు. రాబోయే ఎన్నిక, నా చేతిలో వోటు నాకు ఊరటనిస్తుంది.

(మే 03, 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (May 12, 2014) Asalu Kadu Kosaru అసలు కాదు కొసరు!

వెనకటికి మా మిత్రుడొకాయన పెద్దలు నిర్ణయించిన అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడు. ఆయన మెరైన్ ఇంజినీరు. సంవత్సరానికి ఆరునెలలు సముద్రంలో ఓడలో ఉంటాడు. బోలెడంత జీతం. భార్యకి అపురూపమైన నగలన్నీ చేయించాడు. ఆమె శరీరం మీద దిగేశాడు. కేవలం నాలుగు సంవత్సరాలు తిరగకుండా ఆయన కారు డ్రైవరు ఇతని పెళ్లాన్ని తీసుకుని నగలతో ఉడాయించాడు. డ్రైవరుగారికి పెళ్లాం కన్నా నగల మీద మోజు కుదిరింది. ఈ కథలో నీతి –ఎంత అందమైన పెళ్లాన్నయినా మితిమీరి అలంకరించకు. రెండో నీతి: ధనం కూడబెట్టి దాచాల్సింది –పెళ్లాం శరీరం మీద కాదు. ఇనప్పెట్టెలో. 'మేము చేరము బాబోయ్' అంటున్న తెలంగాణావారిని ఆరోజు రాష్ట్రంగా కలుపుకుని, వారికి ఏ మాత్రం న్యాయం జరగకుండా వేధించుకు తిని –వారి ప్రాంతాన్ని –హైదరాబాద్‌ని అలంకరించి, ఆకాశంలో నిలిపి –ఇప్పుడు మళ్లీ మరో రాజధానికి మూడోసారి వెదుకులాడే ఘనత తెలుగువాడిది.

ఏతావాతా, మన రాష్ట్రానికి అసలు పోయింది. కొసరుకోసం వెదుకుదల మొదలైంది –రాజధాని. ఇది మూడోసారి. నాలుగోసారి –భగవంతుడు మేలు చేస్తే అచిరకాలంలోనే తప్పనిసరి అయే సూచనలు అప్పుడే వినిపిస్తున్నాయి. నాయకులు ఎప్పుడూ తమకు వెంటనే కిట్టుబాటయే ప్రయోజనాలనే చూస్తారు. నాగార్జునసాగర్, భాక్రానంగల్, హీరాకుడ్ డామ్‌లు కట్టించే, జాతి దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే వెర్రిబాగుల నాయకుల రోజులు పోయాయి. పోలవరం ఎవడిక్కావాలి బ్రిటిష్‌వారి కాలం నుంచీ నలుగుతున్న ప్రాజెక్టు అది. ఓ చుక్కనీరు ఆంధ్రాకు రానివ్వమని అప్పుడే కేసీఆర్ గారు వాక్రుచ్చారు. కలర్ టీవీలు, సైకిళ్లు, ఆడపిల్లలకి తాయిలాలు, మందు సీసాలు, నోట్లు ఇచ్చి వోట్లు దండుకునే రోజులొచ్చాయి. 'ఫలానా ఆస్తి మనదే' అని ప్రజల్ని రెచ్చగొట్టడం ఆటవిక ప్రవృత్తి. 'ఎదుటివాడిని కూడా కలుపుకొందాం' అనడం ఉదాత్తతకు చిహ్నం. జంతువులు, ఆటవికులు –కలిసి తిరగడానికి కారణం –పరస్పరం ప్రేమ కంటే సామూహిక శ్రేయస్సు ముఖ్యకారణం. ఈ ఆటవిక నీతిని రెచ్చగొట్టడం నాయకులకు బాగా తెలుసు.

అన్ని సరుకుల్ని, అందరి అవసరాల్ని ఒకచోటే పోగుచేయడం వ్యాపారి లక్షణం. బేరం కలిసి వస్తుంది. వ్యాపారం లాభసాటిగా సాగుతుంది. కాని ఒక వర్గం మేలుని కాంక్షించే అసలైన నాయకుడు –వారికి ఎప్పటికప్పుడు ఉపయోగపడే మేళ్లను విస్తరిస్తాడు. వికేంద్రీకరిస్తాడు. మనదేశంలో ముంబైకి దెబ్బతగిలితే ఈ దేశంలో వాణిజ్యం గల్లంతవుతుంది. ఢిల్లీకి కీడు జరిగితే జాతి ఉనికికే దెబ్బ. ఆస్ట్రేలియాకి రాజధాని మెల్బోర్న్ కాదు, సిడ్నీ కాదు, పెర్త్‌కాదు, అడిలైడ్ కాదు. మరేమిటి మెల్బోర్న్‌కి 288 మైళ్ల దూరంలో ఉన్న కాన్బెరా అనే చిన్నఊరు. నేనక్కడికి వెళ్లాను. చాలా అందమైన పట్టణం. ఒక రాజధానికి కావల్సిన వసతులు మాత్రమే ఉన్న పట్టణం. కాన్బెరా అంటే గిరిజనుల భాషలో స్త్రీ స్థనాల మధ్య ఉన్న లోయ –అని అర్థం. మౌంట్ బ్లాక్, ఆన్సిక్ అనే రెండు కొండల మధ్య గల అందమైన లోయ. అలాగే కాలిఫోర్నియాకి రాజధాని శాక్రమెంటో –నేను సాధారణంగా వెళ్లే డబ్లిన్‌కి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న మరో అందమైన పట్టణం. అసలే జనాభా వత్తిడి ఉన్న నగరాలకు దూరంగా, రాజధాని అవసరాలను మాత్రమే తీర్చే తగుమాత్రపు పట్టణాలను ఆయా ప్రభుత్వాలు ఎంపిక చేసుకున్నాయి. ఇలాంటి పని చెయ్యడానికి మనదేశంలో –అందునా మన రాష్ట్రంలో ఎవరు ఒప్పుకుంటారు ఏదీ అనకాపల్లినో, అమలాపురాన్నో, బాపట్లనో, ప్రొద్దుటూరునో చెయ్యమనండి. మన నాయకత్వం ఎడ్డెం అంటే తెడ్డెం అనే ధోరణి గలది. నిర్ణయాల్లో వారి మాట చెల్లాలి. వారికి మేలు జరగాలి.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఇంకా మాట్లాడితే 'వారికే' మేలు జరగాలి. మంచి ఉదాహరణ చెప్తాను. తమిళనాడులో అన్నాడిఎమ్‌కే పదవిలో ఉన్నప్పుడు –రక్షణ శాఖతో సెంట్ జార్జి కోటలో సెక్రటేరియేట్ ఉండడానికి చేసుకున్న 99 ఏళ్ల లీజు పూర్తి అవుతోంది కనుక –స్థానిక అన్నా విశ్వవిద్యాలయం పక్కనే ఒక మంచి స్థలాన్ని ఎంపిక చేసింది. ఆ రోజుల్లో భూమి పూజ కూడా జరిగిపోయింది. ఆ తర్వాత డిఎమ్‌కే పదవిలోకి వచ్చింది. పెట్టినా, పొమ్మన్నా అత్తే అనాలి అన్నది సామెత. వస్తూనే ఆ ప్రభుత్వం చేసిన మొదటి పని –అక్కడ పనిని నిలిపివేసి ఆ స్థలంలో ఒక లైబ్రరీని నిర్మించింది! అటు తర్వాత అతి రద్దీగా ఉన్న అన్నాశాలై పక్క స్థలాన్ని ఎంపికచేసి ఆఘమేఘాల మీద కొత్త సెక్రటేరియేట్‌ని నిర్మించేసి –తమ హయాం అయిపోతోంది కనుక –ఇంకా పూర్తికాకుండానే అక్కడ ఒక అసెంబ్లీ సమావేశాన్ని కూడా నిర్వహించేసింది. శుభం. ఇప్పుడు మళ్లీ అన్నాడిఎమ్‌కే పదవిలోకి వచ్చింది. అంటే కొత్త అత్త. వస్తూనే ఆ సెక్రటేరియేట్‌ను ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చేసి –99 ఏళ్లు గడిచిపోయినా సెంట్ జార్జి కోటలోనే ఉనికిని సాగిస్తోంది! నాయకుల పంతాలకి ప్రజాశ్రేయస్సు, ధనం ఎంత బాధ్యతారహితంగా ఖర్చు చేశారో చెప్పడానికి ఇది గొప్ప ఉదాహరణ.

ప్రస్థుతం ఆంధ్రాలో ఏ ఒక్క పట్టణానికీ రాజధాని కావలసిన అర్హతలు లేవు. అందుకు ఉద్దేశించిన పట్టణాలు కావు కనుక. ఇప్పుడిక హైదరాబాదులాగ –అన్ని సంస్థలన్నీ ఒక్కచోటే కుదిస్తారా ఇప్పటికి నెత్తికెక్కిన అనుభవంతో –ఎలాగూ మరో రాజధాని తప్పదుకనుక –ఆయా సంస్థలను అక్కడక్కడ పంచుతారా మామిత్రుడిలాగ –ఆస్తినంతా ఒక్కచోటే దిగేస్తారా? లేదా ఆయా ప్రాంతాలకు పంచిపెడతారా? ఏ ప్రాంతం వారికి ఏదిస్తారు తాము కోరుకున్నది రాకపోతే వారు మరో ప్రత్యేక రాష్ట్రమంటారా? అప్పుడే అసంతృప్తులు బయటపడుతున్నాయికదా భాషాప్రయుక్త రాష్ట్రాలకు నాందీ పలికిన ఘనత మనదే. తెలుగు రాష్ట్రం రెండుగా చీలిన ఘనత కూడా మనదే. ఇప్పుడిక మూడవుతుందా ముక్కలవుతుందా? రాజకీయ లబ్ధికి రాజధానికూడా మరొక పావుఃగా మారుతుందా? అందరినీ అన్నీ తృప్తిపరచలేవు. నోరు, శక్తి, అవసరం, లబ్ధి –యిన్నిటి పెట్టుబడి ఇకముందు రాబోయే రాజధాని. అసలు ఎలాగూ పోయింది. కొసరుకోసం కొత్త ఎసరుః ప్రారంభమయింది. ఇప్పుడు పరిశీలిస్తున్న కమిటీ కూడా మొన్నటి జస్టిస్ కృష్ణా కమిటీలాగ సలహాలిచ్చే కమిటీయే! తీరా రిపోర్టు వచ్చాక దాన్ని అటకెక్కించేశారు పెద్దలు. ఎవరికి ఏ భాగం దక్కుతుందో వేచిచూడాలి.

కాన్బెరాలో శాసనసభా భవనం మీద ఒక దీపం ఉంది. శాసనసభ జరుగుతున్నప్పుడు ఆ దీపం వెలుగుతుంది. దారినపోయే ఏ పౌరుడయినా నిరభ్యంతరంగా వచ్చి అతిధుల గాలరీలో కూర్చుని తాను ఎన్నుకున్న ప్రతినిధులు ఏం చేస్తున్నారో నిరభ్యంతరంగా చూడవచ్చు. నేనలా లండన్ లో కామన్స్ సభలో కూర్చుని వచ్చాను. కాని మనదేశంలో మన నాయకులు దీపాలు ఆర్పేసి, సభ్యుల్ని చీకట్లో ఉంచి తాము ఆశించిన నిర్ణయాన్ని మనకు చెప్తారు. మన పార్లమెంటులో జొరబడడానికి ఒక్కరికే అవకాశముంది –దౌర్జన్యకారులకి! అది మన తలరాత.

(మే 12, 2014 )

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (May 19, 2014) Pradhani Samasya 'ప్రధాని' సమస్య

అసమర్ధుడైన 'మంచి' ప్రధాని గద్దె దిగి, సమర్ధుడైన 'అంత మంచి' కాని ప్రధాని గద్దెని ఎక్కే రోజులు వచ్చాయి. ఈ కాలమ్ ప్రధాని ఎవరో తేలిన తర్వాత మీరు చదువుతున్నా -నేను తేలకముందు రాసినది. ఎన్నికల ఫలితాలు ప్రకటించే సమయంలో నేను ఆకాశంలో ఉంటాను. మన ప్రధాని ఎవరో టోక్యో, జపాన్‌లో వింటాను.

కాని ప్రధాని మోడీ కాబోతున్నాడని మాధ్యమాలన్నీ వక్కాణిస్తున్నాయి. మోడీ నిజానికి అంత గొప్పగా ప్రజాదరణ పొందిన నాయకుడు కాదు. 2002 లో 2000 మంది ముస్లింల ఊచకోత వెనుక ఆయన ప్రభుత్వ హస్తం, ఆయన హస్తమూ పరోక్షంగా ఉందని ఆయా మైనారిటీల, కొన్ని పత్రికల అభియోగం. కాని అందుకు రుజువులేవీ లేవని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. తర్వాత అలాంటి ఘోరమైన దాడులే ముజాఫర్‌నగర్‌లో జరిగాయి. అయితే ఆ ప్రభుత్వమో, నాయకులో ఫోకస్‌లో లేరు కనుక -ఆ 'అరాచకానికి' అంత ప్రచారం రాలేదు.

మోడీని ఎదిరించే పార్టీలన్నీ మొదట 2002 అల్లర్లనే పెట్టుబడిగా చేసుకున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్. తమ అవినీతికి లక్ష సాక్ష్యాలు దొరికినా, తమ మంత్రులు, నాయకులు నెలల తరబడి జైళ్లలో ఉన్నా -ఒక్క మతపరమైన హింసాకాండ ఎదుటి నాయకుడిమీద కాలుదువ్వడానికి వారి పెట్టుబడి.

అయితే ఈసారి దేశంలో డబ్బై శాతం పైగా ఓటు వేశారు. మాధ్యమాల ఊహాగానాల ప్రకారం వారిలో సగం పైగా నరేంద్రమోడీని నాయకుడిగా ఎన్నుకొన్నారు. గమనించాలి. ఈ దేశంలో సగం మంది కాదు. ఓటు చేసినవారిలో సగం మంది. మిగతా పార్టీలన్నీ కుక్కలు చింపిన విస్తరి అయాయి. అనూహ్యమైన మెజారిటీని సాధించి మోడీ, అతి నీచమయిన స్థాయికి దిగజారి కాంగ్రెస్ చరిత్రని సృష్టించాయి. నిన్నకూడా -మోడీ ప్రధాని అవుతారన్న నమ్మకం కలిగాక కూడా -ఒకవర్గం వారిని చూసి భయపడుతున్నారంటున్నారు కొందరు పాత్రికేయులు.

ఈ దేశంలో రాజకీయాలకు ఆత్మవంచన పెట్టుబడి. మోడీని ఎప్పుడు దుయ్యబట్టాలన్నా 2002 సంఘటన ఒక్కటే చాలు. ఆయన మత ఛాందసమని చెప్పేపార్టీలు మతాన్ని ఆధారం చేసుకుని ఎంత నిర్వాకాన్ని చేశాయో దేశం చూసింది. నిన్న సునీల్ అలఘ్ అనే పారిశ్రామికవేత్త అంటున్నాడు: పొగిడి బిజెపి కన్నా -తిట్టి సంజయ్‌ఝా, మణిశంకర్ అయ్యర్ మోడీకి చాలా ఉపకారం చేశారని. ఆయన 'టీ' వృత్తిని కెలికి -కొన్ని లక్షలమంది ఓటర్లని ఆయనకి పోగుజేసి ఇచ్చారు ఒక్క మణిశంకర్ అయ్యరే.

తేల్చుకోవలసినదల్లా -ఇంత విపరీత ప్రజాభిప్రాయం ఉండగా దేశం మోడీని ప్రధానిగా ఎన్నిక చేయడంలో, ఒక చరిత్రని సృష్టించడంలో కారణం ఏమిటి? ఏమిటి మోడీలో మైనారిటీల పట్ల (ఒకవేళ ఉందని సుప్రీం కోర్టుని కాక ఈ ప్రజాభిప్రాయాన్ని నమ్మినా) అసహిష్ణతని దాటి ప్రధానిగా ఎన్నుకున్నారు? సాధికారికమైన ప్రకటనకి ముందే ఈ విచికిత్సని జరిపి విమానం ఎక్కాను. ఇక్కడ మొదటివాక్యం -మరొక్కసారి. అసమర్ధుడైన మంచివాడి నిర్వాకాన్ని ఈ దేశం పదేళ్లు చూసింది. నోరెత్తకుండా చాపకింద నీరులాగ తను అనుకొన్నదాన్ని మూర్ఖంగా నిర్వహించిన సోనియా గాంధీ -దేశంలో చరిత్రని సృష్టించే కోట్ల అవినీతి కుంభకోణాల పర్వాన్ని నిర్వహించడాన్ని వోటరు అసహ్యించుకున్నాడు. తాడూ బొంగరం లేని -దేశ సమస్యలకే ఒక నిర్దిష్టమయిన అభిప్రాయంలేని రాహుల్ గాంధీ (ఉదా: ఒక్క టైమ్స్ నౌ




ఇంటర్వ్యూ చాలు) బుకాయింపుని, బొత్తిగా అనుభవం చాలని వాగుడుని దేశం వింది. కేవలం తమ ప్రయోజనాలే లక్ష్యంగా గాంధీ కుటుంబానికి బ్రహ్మరథం పట్టే షిండేలు, కపిల్ సిబల్‌లు, బేణీ ప్రసాద్ వర్మలు, చిదంబరంలు –మొదలయినవారి ఆత్మగౌరవం లేని బానిసత్వాన్ని చూసి ఈసడించుకుంది. ఆంధ్ర రాష్ట్రాన్ని చీల్చినా నోరుమూసుకున్న వెన్నెముకలేని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వాన్ని అసహ్యించుకుంది. ధరలు ఆకాశాన్నంటాయి. పరిశ్రమలు ఛిన్నాభిన్నమయాయి. జాతీయాదాయం పడిపోయింది. ఇంత దరిద్రమైన నేపథ్యంలో –అక్కడ నరేంద్రమోడీ గుజరాత్‌లో పది సంవత్సరాలలో తన రాష్ట్రాన్ని ఆర్థికంగా, పాలనాధోరణిలో మన్నికయిన స్థాయిలో నిలిపి –2002 తర్వాత హిందూ ముస్లింలు సామరస్యంతో బతికే అవకాశాన్ని కల్పించడాన్ని ఓటరు గుర్తించాడు. ఇదీ నరేంద్ర మోడీవేపు ఇంతమంది మొగ్గుచూపడానికి కారణం.

వోటరు సుప్రీం కోర్టు తీర్పుని అర్థం చేసుకున్నాడు. గత కొన్ని నెలలలో 3 లక్షల కిలోమీటర్లు –అంటే భూమిని ఏడుసార్లు ప్రదక్షిణం చేసినంత దూరం తిరిగి, 5187 సభల్లో మాట్లాడి –25 రాష్ట్రాలలో 477 ఎన్నికల మీటింగులలో ప్రసంగించి, దేశంలో ప్రతి నాలుగుమంది ఓటర్లలో ఒకడిని వ్యక్తిగతంగా కలిసి మోడీ ప్రసంగించాడు. 60 సంవత్సరాల అరాచకాన్ని భరించిన మీరు 60 నెలలు తనకి అవకాశం ఇవ్వమన్నాడు. ఒక్కసారి కూడా మతం ప్రసక్తి తీసుకురాలేదు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రతీసారీ మతం ప్రసక్తి తీసుకురాకుండా మాట్లాడలేదు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి గురించే మాట్లాడాడు. నరేంద్రమోడీ ఎంత దౌర్భాగ్యుడో సోనియాగాంధీ ప్రసంగించింది. ఎంత నీచుడో ప్రియాంక గాంధీ వక్కాణించింది. ఆయన ప్రధాని అయితే 24 వేల మంది ప్రాణాలు కోల్పోతారని రాహుల్‌గాంధీ వాక్రుచ్చారు. కొన్నివేల గంటలు, కొన్ని కోట్లమంది ప్రతీఅక్షరాన్ని విని, చూసి, బేరీజు వేసుకొన్న నేపథ్యంలో మోడీ ధోరణిలో, బాడీ లాంగ్వేజీలో, ఆత్మవిశ్వాసంలో, చిత్తశుద్ధిలో వారికి నిజాయితీ కనిపించింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రభృతుల బాడీ లాంగ్వేజీలో వారి అసమర్థత, బుకాయింపు, అసహిష్ణుత, ఓడిపోతామన్న భయం కనిపించింది. నటుడిగా 40 సంవత్సరాలు కెమెరా ముందు నిలబడినవాడిగా కెమెరాలు మోసం చెయ్యలేవు. కెమెరా బూతద్దం. నిజం నిప్పు అవుతుంది. అబద్ధం తాచుపామవుతుంది. కాగా, మీలో నిజాయితీ లేకపోతే మీ బట్టలు ఊడదీసి నిలబెడుతుంది. ఆ విధంగా రెండు వర్గాలు మోడీ ప్రచారంలో పాల్గొన్నాయి. 1. ఆయన ఆత్మ విశ్వాసాన్ని చాటే పార్టీ ప్రచారం, 2. ఆయన్ని నీచస్థాయికి దిగదొక్కే మణిశంకర్‌ల, ఝాల, గాంధీల ప్రచారం.

నేను మోడీని చూడలేదు. కలుసుకోలేదు. నేను గుజరాత్‌లో విజయాలను చూడలేదు. వోటు వేసిన 85 శాతం ప్రజలూ చూడలేదు. మరేం చూశారు? నిస్సహాయతతో కృంగిపోయిన వ్యవస్థలో, నిజాయితీగా తమ అండని నిలుస్తాననే ఒక గొంతుని గుర్తుపట్టారు. ఎంత నిజాయితీ? గుజరాత్ అంత నిజాయితీ. స్థంభంలోంచి వచ్చిన ఉగ్రనరసింహుడి అవతారానికి ప్రహ్లాదుడి భక్తి ఎంత కారణమో హిరణ్యకశిపుడి దుర్మార్గమూ, రాక్షసత్వమూ అంతే కారణం. పదేళ్ల కాంగ్రెస్ అరాచకం కూడా మోడీ విజయానికి పెట్టుబడి. ఇక్కడ ఒక గొప్ప కథ గుర్తుకొస్తుంది. బెకెట్ రెండో హెన్రీ రాజుకి తొత్తు. ఒక దశలో తనని ప్రేమించిన అమ్మాయిని రాజు కోరికకి ఎరగా యిచ్చేస్తాడు. దేశపు మత గురువు చచ్చిపోయాడు. అతని చేతిలో ఖజానా ఉంది. రాజు తన చెప్పుచేతల్లో ఉన్న బానిసని మత గురువుని చేశాడు –ఇతను వద్దని మొత్తుకున్నా. మతగురువు దేవునికి, దైవత్వానికి ప్రతినిధి. దేవుని సన్నిధిలో ఓ తొత్తు ఉదాత్తమయిన మతగురువుగా పరివర్తన చెందాడు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

అత్యంత ఆత్మస్థైర్యంతో దేవునికి తనని తాను సమర్పించుకున్నాడు. రాజుకి శత్రువయాడు. అతని హత్య కథకి ముగింపు. తాను చేపట్టే పాత్ర, స్థానం ఆ వ్యక్తిలో ఎంతటి మార్పును తీసుకురాగలవో చెప్పే ఓ గొప్ప ఉదాహరణ.

రేపు ప్రధాని గద్దెని ఎక్కబోతున్న మోడీ కేవలం తనకు వోటు వేసిన వారికే కాదు దేశానికంతటికీ ప్రధాని. ఆయనతో విభేధించినవారూ, వోటు వెయ్యనివారూ, ఆయన గురించి కేవలం విన్నవారూ, ఆయన పట్ల ఆశలు పెంచుకున్నవారూ –అందరూ ఉన్నారు. బానిస దేవుడికి ప్రతినిధి అయి –ఆకాశాన్ని నిలిచిన కథ బెకెట్. చిత్తశుద్ధి, ఆత్మస్థైర్యం గల నాయకుడు ఇన్ని కోట్ల ప్రజానీకం ఆశల్ని, ఆకాంక్షల్నీ నెరవేరుస్తాడన్న అపూర్వమైన విశ్వాసానికి ప్రతీక ఆయన ఎన్నిక. బాధ్యత ఉదాత్తతని ఇస్తుంది. విశ్వాసం మామూలు మనిషిని దేవుడిని చేస్తుంది. ప్రపంచంలోనే తన ఎన్నికల ప్రచారంలో చరిత్రని సృష్టించిన మోడీ కేవలం నేలబారు నాయకుడు కాదు. రాబోయే 60 నెలలు ఆ నిజాన్ని నిరూపిస్తాయని, నిరూపించాలని ప్రపంచంలోకల్లా పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కోరుకుంటోంది. అందుకనే ఆయనకి పట్టం గట్టింది. నేను మోడీ ప్రధాని అయిన పది రోజుల్తరవాత మన దేశం వస్తాను. ఆయన పాలనను పదిరోజులు నష్టపోతున్నాను.

(మే 19, 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (May 26, 2014) Viluvalaku Kaladsham విలువలకు కాలదోషం

మనదేశంలో క్రికెట్ కేవలం వినోదం కాదు. జీవన విధానంలో ఒక భాగం. ఈసారి ఐపిఎల్ పోటీలు మూడోవంతు యునైటెడ్ ఎమిరేట్స్‌లో జరిగాయి –మన ఎన్నికల దృష్ట్యా. ఎవరయినా గుర్తించారో లేదో –అక్కడి ఆటలకీ మనదేశంలో ఆటలకీ తేడా ఉంది. అక్కడ –నిజంగా ఈ ఆటలకి అక్కరలేని, అదనంగా జతచేసిన చీర్ లీడర్స్ విన్యాసాలు –చాలా ముచ్చటగా జరిగాయి. ఆడపిల్లలందరూ వొంటినిండా బట్టలేసుకుని – ప్రేక్షకుల్ని, ఆటగాళ్లను ఆనందపరిచే పనిచేశారు. మొన్న ఈ పోటీలు మనదేశానికి దిగుమతి అయాయి. అంతే. అమ్మాయిల వొంటిమీద బట్టలు 80 శాతం లేవు. పెద్ద పెద్ద శరీరాల్ని వీధిన పడేసి, బారుల్లో తైతక్కలని స్ఫురింపజేసే వెర్రి గెంతులు మనం చూస్తున్నాం. ప్రేక్షకుల్ని ఆనందపరచడం కాక, రెచ్చగొట్టడం లక్ష్యంగా వెనుదియ్యని పెద్దశరీరాల సర్కసు ఇది.

ఏమొచ్చింది మనదేశానికి? చిన్న దేశాలు చూపగల అభిరుచి, నియతి, ఆరోగ్యకరమైన ఆనందాన్ని చూపలేని అభిరుచి దారిద్ర్యం, ఆకర్షణకి వెంపర్లాట. సంస్కృతికి శతాబ్దాల చరిత్ర ఉన్నదని బోరవిరుచుకునే ఈ దేశంలో పిల్లా పెద్దా చూస్తున్న జీవితంలో ఒక భాగమైన ఈ ఆట ఇంత బరితెగించి వీధినపడాలా? ఎవరూ గుర్తించడం లేదా? నేను బొత్తిగా సనాతనంగా, కిందటి శతాబ్దపు మనిషిగా మాట్లాడుతున్నానా? సంవత్సరాల కిందట మాలే దేశం వెళ్లాను. అది రంజాన్ మాసం. ముస్లింలకు అతి పవిత్రమైన సమయం. ఎయిర్ పోర్టులో దిగగానే హెచ్చరించారు. 'అయ్యా, ఇక్కడ పగలు బహిరంగంగా మంచినీళ్లు కూడా తాగకూడదు" అన్నారు. విదేశీ యాత్రికులకు –మా హోటళ్లలో మందుని ఏర్పాటు చేశారు. అయితే గదిదాటి బయటికి రాకూడదని ఆంక్ష. ఇది సబబైన, ఆ దేశం ఏర్పరుచుకున్న విలువలకు ప్రతీక.

చాలా సంవత్సరాల కిందట పాట్నా వెళ్లాను. రోడ్డుమీద నడిచే ప్రతీ ఆడపిల్లా తలచుట్టూ ఓ పరదా చుట్టుకుంది. ముక్కు, చెవులు, నోరు, తల అన్నీ ఆ ముసుగు వెనుక. ఒక్క కళ్లే కనిపిస్తున్నాయి. ఇదేమిటి? అన్నాను మా మిత్రుడితో. ఇది ఇక్కడి ధోరణి –అన్నాడు క్లుప్తంగా. ఆ మధ్య ఓ మునిసిపల్ కమిషనర్ వచ్చారట. ఆడపిల్లలు ఇలా గుడ్డలు చుట్టుకోకూడదని, అపాయం వస్తే గుర్తు పట్టలేక రక్షణకి భంగమని, వెంటనే తీసెయ్యాలని ఆర్డరు వేశాడట. అంతే. మిన్ను విరిగి మీదపడింది. "మమ్మల్ని ఆపడానికి నువ్వెవరు? మేం టెర్రరిస్టులనుకుంటున్నావా? మా స్వేచ్ఛని కాదనే హక్కు నీకెవరిచ్చారు? ఆర్డరు ఉపసంహరించుకోకపోతే కోర్టుకి వెళ్తాం" అని హుంకరించారట. ఇదేమిటి? పెద్దలు, తల్లిదండ్రులు మాట్లాడరేం? అని వాపోయి, నాకెందుకులే అని సమాధానం పడి బదిలీ అయాక వెళ్లిపోటాడట. ఇప్పుడీ వికారం మన రాష్ట్రానికీ వచ్చింది. మంచి విలువని అలవరించుకోడానికి దశాబ్దాలు పడుతుంది. జబ్బుని కొనితెచ్చుకోడానికి క్షణం చాలు.

బాధ్యతగల పెద్దమనిషిగా నా అనుభవం చెప్తున్నాను. ఆ మధ్య హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అంబేద్కర్ విశ్వవిద్యాలయం పక్కనుంచి వస్తున్నాను. ఓ అబ్బాయి, అమ్మాయి మధ్యాహ్నం పక్కనే ఉన్న పార్కులోంచి వస్తున్నారు –కులాసాగా. బయటికి వచ్చాక –ఆ అమ్మాయి – తలచుట్టూ గుడ్డ చుట్టుకుని తన స్కూటర్ ఎక్కివెళ్లిపోయింది. ఇది తలకే కాదు అవినీతికి ముసుగు, ఒక అవకాశం, ఒక సాకు అయే, అవుతున్న, అవడానికే తలపెట్టిన 'దొంగస్వేచ్ఛ' అనిపిస్తుంది.




ఈ తరం ఆడపిల్లలు తమ సామర్థ్యంతో పదవుల్ని సంపాదించుకుని, పదిమంది మధ్యకీ వచ్చి, మగవారికి దీటుగా తమ ఉనికినీ, ఆధిక్యాన్నీ గర్వంగా చాటుకునే రోజులు. మా చిన్నతనంలో కన్నా –ఆఫీసుల్లో, కాలేజీల్లో స్వేచ్ఛగా తిరిగే ఆడపిల్లలు ఈ జాతి ప్రగతికి సంకేతాలు. మధ్యలో ఈ ముసుగులేమిటి? బురఖా మతపరంగా నియమం ఉన్నవారే దాన్ని వదులుకుని తమ విశృంఖలత్వాన్ని చాటుతున్నారు. ఇరాన్ వంటి దేశాలలో నౌషీన్ అహ్మదీ, ఫతేమా కరోబీ వంటివారు, నిన్నకాక మొన్న తాలిబన్లకు ధైర్యంగా ఎదురునిల్చిన యూసఫ్ జాయ్ మలాలా వంటివారు ప్రపంచాన్ని దిగ్భ్రాంతుల్ని చేస్తున్నారు. మనవాళ్లు –దరిద్రపు కారణాలకి ముసుగులవెనుక మాయమౌతున్నారు.

ఆ మధ్య ఓ సిగ్నల్ దగ్గర నా కారు ఆగింది. నా పక్కనే ఓ ముసుగు అమ్మాయి స్కూటర్ ఆగింది. నన్ను చూస్తూనే ఆ అమ్మాయి కళ్లు పెద్దవయ్యాయి. "నన్ను గుర్తుపట్టి ఆనందిస్తున్నావా? పళ్లు కొరుకుతున్నావా?" అని అడిగాను. గుడ్డ వెనక నుంచే "నేను మీ ఫాన్‌ని సార్!" అంది. ఆకుపచ్చ దీపం వచ్చేలోగా ఆ అమ్మాయిని అడిగాను: 'ఏమమ్మా, రెండు చెవులు, రెండు ముక్కుపుటాలు, ఒక నోరు, చుట్టూ ఉన్న అవయవాలన్నీ మూసేసుకున్నావు. మంచిదే. మరి చూడడానికి రెండు కళ్లెందుకమ్మా? ఒక్కటి చాలదా? ఇదీ ఒకటి మూసేస్తే బాగుంటుంది కదా?" అన్నాను. ఆ అమ్మాయి –నవ్వి –నాలాంటి తండ్రో, తాతో, మునిసిపల్ కమిషనరో లేనందుకు ఆనందంగా నిష్క్రమించింది.

సభ్యతకీ ఆధునికతకీ సంబంధం లేదు. ఒకదానికొకటి చుక్కెదురూ కాదు. వ్యక్తిగతమైన స్వేచ్ఛకీ, వ్యక్తి ఇష్టాయిష్టాలకీ మనం బతికే సమాజంలో వాటా ఉంది. నలుగురి మధ్యా గోచీ లేకుండా నడవడం స్వేచ్ఛ అనిపించుకోదు. అలాగే అక్కరలేని, అర్థంలేని ముసుగు –వ్యక్తి విలువల దుబారాగా కనిపిస్తుందే తప్ప హుందాతనాన్ని పెంచదు. కాగా శతాబ్దాలుగా లేని వికారానికి ఇప్పుడు కారణం ఎలా వెదకగలం? పోనీ, మగ పశువులబారినుంచి తమని కాపాడుకోడానికి 'నిర్భయ' కాకుండా ఈ ముసుగు అంటారా? పశువుల్ని ముసుగులు ఆపవు.

ఈ సమాజంలో ఆలోచనా ధోరణిలో మార్పు రావాలి. వ్యవస్థ ఆడపిల్లకి దీటుగా నిలబడాలి. ఐపిఎల్ వంటి క్రీడ మనకి ఆనందదాయకమే. ఆనందిద్దాం. కాని మన విలువల్ని తాకట్టు పెట్టి దాన్ని బూతు దృశ్యం చేయనక్కరలేదు. దానికి కొన్ని రోజుల ముందు –యూఏయీ జరిపి చూపిన విధానమే సాక్ష్యం. సగం బట్టలతో, బారుల్లో వొళ్లు విరుచుకునే హంగులతో –తైతక్కలాడే శరీరాలు మన అభిరుచికీ, ఆనందానికీ దర్పణాలు కానేరవు. నేను ప్రమోద్ ముతాలిక్ ధోరణిలో మాట్లాడడం లేదు. ప్రమోదానికి అభిరుచి దారిద్ర్యం దగ్గర తోవకాదని హెచ్చరించడమే నా లక్ష్యం. ఏమయినా –తక్కువ వ్యవధిలో తమ విలువలకు రాజీపడని యూఏయీ దేశాల సంప్రదాయానికి మనస్ఫూర్తిగా అభినందనలు పలుకుతున్నారు.

( మే 26, 2014 )

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (June 2, 2014) Charitra Tappatadugulu చరిత్ర తప్పటడుగులు

మానవ జీవన గమనాన్ని నిర్దేశించడంలో చరిత్ర తిరుగులేని నియంత. తనదైన బాణీ, ధోరణీ, సరళీ, స్వారస్యం వున్న గమనం చరిత్రది. చరిత్ర అర్ధంకాని విదేశీ లిపి -అన్నాడో -కవి. ఎప్పుడో కాలం గడిచాక -వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు -వేడుకగా ఎకసెక్కం చేసే వింత వినోదం చరిత్రది.

గత శతాబ్దాన్ని -దుర్మార్గమయిన కారణానికి చిరస్మరణీయం చేసిన నియంత హిట్లర్. అతని చావుని ఎన్నో లక్షలమంది కోరుకున్నారు. ఎదురుచూశారు. ఎన్నో వందల మంది ఆయన్ని చంపడానికి కుట్రలు పన్నారు. ప్రయత్నాలు చేశారు. కాని అన్నిటినీ అధిగమించి చరిత్ర అతన్ని బతికించింది. దాదాపు 6 కోట్లమంది యూదుల మారణహోమానికి సూత్రధారిని చేసింది. ఇప్పటికీ పోలెండులో, జర్మనీలో, ఆశ్వజ్, దాషూ వంటి నగరాలలో సమష్టి మారణహోమ శాలలు ఉన్నాయి -ఒకనాటి భయంకరమైన దాష్టీకానికి గుర్తుగా.

కొన్ని హత్యా ప్రయత్నాల వింతకథలు. మొదటి ప్రపంచ యుద్ధంలో ఇంగ్లండు యోధుడు హెన్రీ టాండీకి యుద్ధభూమిలో పీలగా, విసురుగా ఉన్న ఒక జర్మన్ సైనికుడు తారసపడ్డాడు. అతన్ని చూస్తూ చంపాలనిపించక వదిలేశాడు. ఆ పొరపాటు -ప్రపంచ చరిత్రని దారుణంగా ప్రభావితం చేస్తుందని అతను అప్పట్లో ఊహించలేదు. అతనే అడోల్ఫ్ హిట్లర్. తన తప్పిదానికి టాండీ జీవితాంతం -అంటే 86 సంవత్సరాలు పశ్చాత్తాప పడ్డాడు. 86వ యేట -అంటే హిట్లర్ మారణహోమాన్ని కళ్లారా చూసి మరీ కాలం చేశాడు.

హిట్లర్‌ని హత్య చెయ్యాలన్న కుట్రలు మరెన్నో జరిగాయి. వీటి నుంచి ప్రాణాలతో బయటపడినప్పుడల్లా "విధి నేను సాధించాల్సిన కృషికి నన్ను ఎంపిక చేసింది" అనేవాడు. నిజానికి మృత్యువు గురించి ఆయనకో వేదాంతపరమైన దృక్పథం ఉండేది. "మృత్యువు వేదన నుంచి, నిద్రరాని క్షణాల నుంచి, మానసికమైన వత్తిడులనుంచి విముక్తి" అనేవాడు. కొన్ని కోట్లమంది మృత్యువుకి కారణమయిన ఓ నియంతలో ఈ ధోరణి విపరీతం, కొండొకచో పరిహాసాస్పదం. ఒకానొకప్పుడు ఒక మిత్రునితో ఆయన మాటలు: నాతో ఎప్పుడూ ఒక పిస్తోలు ఉంటుంది. కాని అదికూడా నిరుపయోగం. నా ముగింపు దగ్గర పడినప్పుడు -ఒక్క యిదే నన్ను కాపాడేది" అని గుండె చూపించాడు.

మిలటరీ యోధుల సమావేశంలో ప్రసంగించడానికి 1939 నవంబరు 9న మ్యూనిక్ వచ్చాడు. ఆ రోజు ఎందుకనో అతని మనస్సు కీడుని శంకిస్తోంది.'ఇవాళ నా ధోరణి మార్చాలి' అన్నాడు. జార్జ్ అల్సన్ అనే ఓ వడ్రంగి కళానిపుణుడు సమావేశానికి ముందుగానే వేదిక పక్కన ఉన్న ఓ కర్రస్థంబానికి దొంగ అరని తయారు చేసి ఉంచాడు. సభ జరిగే రోజున ఒక పక్క పార్టీ కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తూండగా -తను సిద్ధం చేసిన అరలో బాంబుని ఉంచి సరిగ్గా 11 -20 కి పేలేటట్టు ఏర్పాటు చేసి ఉంచాడు. పది గంటలకు హిట్లర్ ప్రసంగం ప్రారంభమవుతుంది. ఆవేశంగా ఊగిపోతూ గంటల కొద్దీ ప్రసంగించడం హిట్లర్‌కి అలవాటు. అంటే ప్రసంగం మధ్యలో బాంబు పేలుతుంది. సభ, హిట్లర్ జీవితం అర్ధాంతరంగా ముగుస్తాయి. అదీ ప్లాను.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

విచిత్రంగా ఆనాడు 11 –07 నిముషాలకి హిట్లర్ తన ప్రసంగాన్ని ఆపేశాడు. సాధారణంగా ప్రసంగం ముగిశాక కనీసం ఓ అరగంట కార్యకర్తలతో మాట్లాడుతూ గడపడం హిట్లర్‌కి అలవాటు. కాని ఆనాడు అందుకు భిన్నంగా ప్రసంగం ముగియగానే హిట్లర్ బయటకి వెళ్లిపోయాడు. సరిగా –8 నిముషాల తర్వాత బాంబు పేలింది!

మరో సందర్భం. ఈ శతాబ్దంలోనే పెద్ద జోక్. నాజీ సైన్యంలో పనిచేసే ఓ సైనికోద్యోగి హిట్లర్‌ని హత్య చెయ్యడానికి పన్నాగం పన్నాడు. ఆ రోజు హిట్లర్ ప్రసంగించే వేదిక కిందనే బాంబుని ఉంచాడు. అంతా పకడ్బందీగా జరిగిపోయింది. ఇక పేలడమే తరవాయి. హిట్లర్ ప్రసంగం ప్రారంభమయింది. ఈలోగా బాత్‌రూంకి వెళ్లాల్సిన అగత్యం ఏర్పడింది ఈ ఉద్యోగికి. వెళ్లాడు. విచిత్రంగా బాత్‌రూం బయటి గడియపడిపోయింది. బాత్‌రూంలో ఇరుక్కుపోయాడు. హిట్లర్ ప్రసంగం ముగిసింది. బాంబు పేలకుండానే ఉండిపోయింది!

ఒక పక్క హిట్లర్ శత్రువులు అతణ్ణి అంతమొందించే ప్రయత్నాలు చేస్తున్నా విధి ఆయన్ని కాపాడుతున్నట్టనిపించింది.

మరో సందర్భం ఇంకా విచిత్రం. నెపోలియన్‌కి వ్యతిరేకపోరాటంలో ప్రధానపాత్రని వహించిన యోధుడి మునిమనుమడు క్లాస్ షాంక్ వాన్ స్టాఫెన్ బర్గ్. ప్రస్థుత నాజీ సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్. హిట్లర్‌ని హతమార్చాలనే వర్గంలో సభ్యుడు. చాలా సమర్ధుడు. సైనిక శాఖలో చాలా పరపతి ఉన్నవాడు. అయితే ఆ ప్రయత్నాన్ని చేసేలోగానే ఆయనకి చుక్క ఎదురయింది. ఆయన కారు ఒక లాండ్ మైన్ (భూమిలో పాతిపెట్టిన బాంబు) మీద నడిచి పేలింది. ఒక కన్ను, ఒక చెయ్యి, రెండో చేతికి మూడువేళ్లు పోయాయి. అయినా హిట్లర్‌ని చంపే ఆలోచనని వదులుకోలేదు. ఒకానొక సమావేశంలో హిట్లర్‌తో పాటు గోరింగ్, హిమ్లర్ అనే ఇద్దరు ప్రముఖ నాయకులు పాల్గొంటున్నారు. ఆ సమావేశంలో స్టాఫెన్ బర్గ్ కూడా పాల్గొనాలి. ఈ ముగ్గురినీ ఒకే బాంబుతో హతమార్చాలని ప్లాను. ఒక ఎర్ర బ్రీఫ్ కేసులో అధికార పత్రాలతోపాటు ఒక ఇంగ్లీషు బాంబుని పెట్టుకుని కార్యాలయానికి వచ్చాడు.

సమావేశం జరిగే హాలులో పెద్ద టేబిలుముందు హిట్లరు కూర్చుంటాడు. సహాయకుడికి స్టాఫెన్ బర్గ్ చెప్పాడు: "హిట్లర్‌కి వీలయినంత దగ్గరగా నా సీటుని ఏర్పాటు చెయ్యి. నా చెవి సరిగ్గా వినబడదుకనుక –దగ్గరగా ఉంటే అర్థమవుతుంది" అని. అలాగే ఏర్పాటు జరిగింది. హిట్లరు కుర్చీకి దగ్గరగా టేబిలు కింద బాంబు ఉన్న బ్రీఫ్ కేసుని పెట్టేశాడు. తన పని అయాక మెల్లగా జారుకున్నాడు.

సమావేశంలో ఒక ఆఫీసరు హిట్లరు చూపించే పఠాన్ని చూడడానికి టేబిలుమీదకి వొంగబోయాడు. కాని పూర్తిగా వొంగలేకపోయాడు. కారణం –కాలికి ఏదో తగులుతోంది. చూస్తే ఓ బ్రీఫ్ కేసు. కాలితో పక్కకి త్రోయబోయాడు. అది కదలలేదు. కిందకి వొంగి టేబిలుకి అటుపక్క– హిట్లరు కుర్చీకి దూరంగా వుంచేసి పఠాన్ని చూస్తూ నిలబడ్డాడు.

12 –42 నిముషాలకు భయంకరమైన శబ్దంతో బాంబు పేలింది. అందరూ తుళ్లిపడ్డారు. కుర్చీలు గాలిలోకి లేచాయి. కాని హిట్లర్‌ని చంపవలసిన బాంబు దూరంగా పేలిన కారణంగా –కనీసం గాయపరచనుకూడాలేదు. హిట్లరు పాంటు తునాతునకలయింది. ముఖమంతా నల్లని బూడిద అలుముకుంది. మిగతావారికి గాయాలయాయి.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

తునాతునకలయిన పొంటుని గర్వంగా చూపిస్తూ: "నాకెప్పుడూ అనిపిస్తూంటుంది. యిలాంటి అనర్థం ఏదో జరుగుతుందని" అని నవ్వాడు హిట్లర్.

జీవితంలో విపర్యయం ఏమిటంటే –ఎందరో చంపడానికి ప్రయత్నాలు చేసినా తట్టుకుని బతికిన హిట్లరు –1945 ఏప్రిల్ 30న ఒక మిలటరీ బంకర్‌లో చావుకి కొన్ని నిముషాల ముందు తనతో జీవితమంతా కలిసి ఉన్న ఈవాని పెళ్లిచేసుకుని –తన 7.65 కాలిబర్ వాల్తర్ పిస్తోలుతో తనని తాను కాల్చుకుని చచ్చిపోయాడు. మరొక్కసారి –మానవజాతి గమనాన్ని నిర్దేశించడంలో చరిత్ర తిరుగులేని నియంత.

(జూన్ 2, 2014)




# (June 9, 2014) Tegipoyina Gnaapakaalu తెగిపోయిన జ్ఞాపకాలు

రెండు రాష్ట్రాలుగా విడిపోయిన రెండింటిలో ఎన్నో సమస్యలు, ఎన్నో సౌకర్యాలు, మరెన్నో సర్దుబాట్లు తప్పనిసరికావచ్చు. తప్పదు. ఈ దేశం రెండుగా విడిపోయినప్పుడు –సరిహద్దుల్లో ఒక అమ్మాయి చదువుకునే బడి పొరుగుదేశంలో ఉండిపోయింది. ఆమె ప్రతీరోజూ స్కూలుకి వెళ్లిరావాలి. అంటే సరిహద్దుదాటి పొరుగుదేశానికి వెళ్లాలి. ఆమెని ఇటు ఉద్యోగులు అప్పగిస్తే అటుపక్క ఉద్యోగులు ఆమెని స్కూలు దగ్గర వదిలిపెట్టి మళ్లీ సరిహద్దుకి తీసుకువచ్చి అప్పగించేవారు. ఒకావిడ పుట్టిల్లు పొరుగు దేశంలో ఉండిపోయింది. నాకు సంబంధించినంతవరకూ నా గొప్ప జ్ఞాపకాలన్నీ పొరుగు రాష్ట్రంలో ఉండిపోయాయి. నా మిత్రులు, నా తొలి ఉద్యోగమూ, ఆనాటి స్మృతులూ అన్నీ తెలంగాణాలోనే ఉన్నాయి.

53 ఏళ్ల కిందట నాకు హనుమకొండలో పెళ్లయింది. శుభలేఖ ముద్రించడానికి పట్టణాల లిస్టులో ఆ వూరుని పట్టుకోలేకపోయాను. చాలా శ్రమపడ్డాక –అది హనుమకొండగా కాక హన్మకొండగా ఉండడం గమనించాను. పలుకుబడిలో జరిగిన వికృతిరూపం. మన ప్రియతమ ప్రధాని నెహ్రూ కన్నుమూసిన రోజున అప్పటి సమాచార, పౌర సంబంధాల మంత్రి పీ.వీ.నరసింహారావుగారి శ్రద్ధాంజలి రికార్డు చేయడం మరిచిపోలేను. తదాదిగా హైదరాబాద్‌లో హైదర్‌గూడాలో వారింటికి, ప్రధానిగా రిటైరయాక ఢిల్లీలో వారింటికి వారి చివరిరోజుల వరకూ వెళ్తూండేవాడిని. ఆయనే నన్ను ఆత్మకథ వ్రాయమని ప్రోత్సహించారు –నాకు 'ఇన్సైడర్' కాపీని యిస్తూ. 62 సంవత్సరాల కిందట మొదటిసారిగా హైదరాబాద్ వచ్చినప్పుడు పంజగుట్ట తర్వాత నగరం లేదు. అప్పుడు శ్రీనగర్ కాలనీ లేదు. అప్పుడు నా చిన్ననాటి మిత్రుడి యింట్లో ఉన్నాను. సాయంకాలం ఆరుగంటలనుంచే నక్కల అరుపులు వినిపించేవి. ప్రతీయేటా గాంధీ మైదానంలో ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌కు వెళ్లడం పిల్లల సరదా. వాళ్లు కేరింతాలు కొడుతూ ఆడుతూంటే ఒక పక్క బెంచీ మీద కూర్చుని వేడి వేడి సమోసాలు తినడం మంచి జ్ఞాపకం. హిమాయత్ నగరమొగిలో చాలా గలీజుగా ఉన్న ఇరానీ హొటల్ ఉండేది. అక్కడ ఇరానీ ఛాయ్ అద్భుతం. తెలంగాణా వారు ఎప్పుడు తారసపడినా మొదటి చూపులోనే మా ఆవిడని తమ బిడ్డని చేసేసుకునేవారు. "మా పోరిని షాదీ చేసుకున్నవు బిడ్డా. మంచిగ చూసుకోవాలె" అనేవారు. హైదరాబాద్ అంతా ఓ పెద్ద కుటుంబంలాగ అందులో ఒకింత స్థలం పంచుకోడానికి వచ్చినట్టు అనిపించేది.

1956 లో ఆంధ్రా విశ్వవిద్యాలయ ఆంధ్రాభ్యుదయోత్సవాలకు ఇద్దరు అనుంగు మిత్రులు –దాశరథి, సి.నారాయణరెడ్డి వచ్చారు. ఠీవిగా వారు చదివిన కవితలు, ఆ తరహా కవిత వినడం అదే మొదటిసారి. ఇద్దరితో కలిసి పనిచేసే అవకాశం నాకు తర్వాత కలిసివచ్చింది. ఒకరితో రేడియోలో, మరొకరితో సినీమాలో. మిత్రులు మోదుకూరి జాన్సన్, నిడదవోలు మాలతి, కొలకలూరి ఇనాక్, కొండముది శ్రీరామచంద్రమూర్తి మేమంతా ఈ కవితలకు ముగ్ధులయిన క్షణాలు విలువైనవి.

మాట్లాడని మల్లెమొగ్గ మాదిరిగా నడిచిరా

నిశ్శబ్దం ఎరుగనట్టి నిమ్నగ వలె విడిచిపో

ఇక సినీమా. ఒకరోజు దాశరథి, అన్నపూర్ణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దుక్కిపాటి మధుసూదనరావుగారు గగన్ మహల్ రోడ్డులో ఒక కారు షెడ్డుని ఇంటిగా తీర్చిదిద్దిన నా ఇంటికి వచ్చారు –నన్ను సినీమా రాయమంటూ. నాకేమీ తెలీదు మొర్రో అంటూంటే దాశరధిగారు

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

బలవంతంగా కారులో కుదేశారు. రోజూ అబిడ్స్ తాజ్‌మహల్‌లో ఫలహారం. అప్పుడప్పుడు అప్పటి ఉస్మానియా విశ్వవిద్యాలయం స్టూడెంటు లీడర్ జైపాల్‌రెడ్డి మమ్మల్ని పలకరించేవారు. తాజ్‌మహల్ ప్రొప్రయిటరు (పేరు గుర్తులేదు) పలకరించేవారు. నా జీవితం పెద్ద మలుపు తిరిగి, ఆశలు ఆకాశంలో తేలిపోతున్న రోజులవి. ఆ రోజుల్లో హైదరాబాద్ చలి వణికించేది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ పక్కన పేవ్‌మెంటు మీద రుచికరమైన మిరపకాయ బజ్జీలు వేసేవారు. ఒక్కో సాయంకాలం నేనూ మా ఆవిడా ఆరేళ్ల బాబుని (ఇప్పుడతని వయస్సు 53!) ఎత్తుకుని టాంక్‌బండ్‌కి నడిచి సిమ్మెంటు బెంచీమీద కూర్చునేవాళ్లం. ఆ రోజుల్లో ట్రాఫిక్ ఇంత ముమ్మరం లేదు. అప్పటికి నాకు పెళ్లయి 14 నెలలు. నా భవిష్యత్తు కలలన్నీ ఆమెముందు విప్పేవాడిని. నా ఏకైక ప్రేక్షకురాలు అప్పట్లో నా భార్యే. నన్ను విన్నందుకు బహుమతిగా మేమిద్దరం టాంక్‌బండ్ మధ్యలో ఉండే బ్రూక్ బాండ్ కంపెనీ బంకుదాకా నడిచి వేడి వేడి టీ తాగేవాళ్లం.

కొన్ని సాయంకాలాలు బస్సులో కోటీకి వచ్చి అక్కడినుంచి సుల్తాన్ బజారుదాకా పేవ్‌మెంట్ల దుకాణాలను చూసుకొంటూ –అక్కర్లేని, అర్థంలేని చిన్న చిన్న సామాన్లని కొనుక్కుంటూ నడిచేవాళ్లం. సుల్తాన్ బజారు నుంచి బర్కత్‌పురాకి పావలా యిస్తే రిక్షా. మా రెండో అబ్బాయి –కాస్త బొద్దుగా ఉండేవాడు. రిక్షా ఎక్కితే కళ్లు సంతోషంతో మెరిసేవి. ఇద్దరూ నేలమీద కూర్చున్నట్టున్న రిక్షాలో మా కాళ్ల దగ్గర కూర్చునేవారు. ఇద్దరి మధ్యా ఒకే సంవత్సరం వార. ఒకేలాగ ఉండేవారు. తలలు తట్టి పేర్లు చెప్పమంటే –'సుబ్బు' 'కిట్టు' అనేవారు. అవి మధ్యతరగతి జీవితంలో అమూల్యమైన క్షణాలు. ఇవాళ మన రాజకీయనాయకుల ధర్మమా అని హిందూ ముస్లింల మధ్య మైనారిటీల పేరిట అంతరాలు పెంచారు గానీ –ఆ రోజుల్లో హిందువెవరో ముస్లిమెవరో తెలిసేదికాదు. అందరూ తెలంగాణా, ఉర్దూ యాసతోనే తెలుగు మాట్లాడేవారు. వారి ఆప్యాయతలూ, ఆదరణా అబ్బురంగా ఉండేది. శాంతియుతంగా, సామరస్యంతో అంతా జీవించే ఆనందమయమయిన రోజులవి.

ప్రతీ ఒకటవతేదీన జీతం చేతికి రాగానే ఇంటికి వెళ్తూ దారిలో ఇరానీ కేఫ్‌లో కేకులు కొనేవాడిని. నెలల తరబడి జరిగే ఈ పనిని కేఫ్ యజమాని గుర్తించాడు. ఒక్కోసారి –నన్ను గుర్తుపట్టి రెండుకేకులు ఎక్కువ యిచ్చేవాడు. 207 రూపాయల జీతగాడికి అది గొప్ప వితరణ. మా ఆవిడా పిల్లలూ జీతంకోసం కాక, కేకులకోసం ఎదురుచూసేవారు. ఆ రోజుల్లో ఆలిండియా రేడియోలో నౌఖరి. జావీద్ (నిజానికి పేరు సరిగ్గా గుర్తులేదు) సారంగీ వాదన, జి.ఎం.ఖాన్ (ఈ పేరు వేరే కారణానికి బాగా గుర్తుంది) వాయించే తబలా నాకేమీ అర్థమయేదికాదు. ఇద్దరూ గొప్పవాద్యగాళ్లని చెప్పేవారు. ఆఫీసు మూసాక డ్యూటీ ఆఫీసర్‌గా మాదే సర్వాధికారాలు. ఒకనాటి ఉదయం జి.ఎం.ఖాన్ కోసం ఒక ఆఫ్ఘన్ వడ్డీవ్యాపారి వచ్చాడు. అతన్ని చూసి ఖాన్ స్టూడియోలోకి పారిపోయాడు. ఖాన్ అతనికి చాలా డబ్బు బాకీపడ్డాడట. నిలదీయడానికి వచ్చాడు. అతన్ని బయటికి పిలవమంటాడు. నేను ఒప్పుకోలేదు. తగాదా పెట్టాడు. నేను భీష్మించుకున్నాను. ఉర్దూలో నన్ను తిట్టుకుంటూ ఈ వ్యాపారి వెళ్లాడు. తర్వాత ఖాన్ వచ్చి చక్కని ఉర్దూలో నాకు కృతజ్ఞత చెప్పుకున్నాడు. నాకు ఒక్కమాట అర్థంకాలేదు. కాని ఒక కళాకారుడిని కాపాడినందుకు నాకు గర్వమనిపించింది. తర్వాత అతను పాకిస్థాన్ వెళ్లిపోయి స్థిరపడ్డాడని తెలిసింది.

తెలంగాణా విడిపోడానికి లక్ష కారణాలు ఉండవచ్చు. కాని నా జీవితంలో అతి ముఖ్యమయిన దశలో ప్రధాన పాత్రని వహించిన తెలంగాణా ఎప్పుడూ బంగారు జ్ఞాపకాలతో నన్ను పలకరిస్తూనే ఉంటుంది.

( జూన్ 9, 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (June 16, 2014) Amma అమ్మ

దేశాల మధ్య దౌత్య సంబంధాలలో ఇంతవరకూ క్రికెట్, బస్సుయాత్ర, మసీదుల సందర్శన ముఖ్యపాత్ర వహించాయి. ఇప్పుడిప్పుడు మరో కొత్త అంశం చోటుచేసుకుంది. అమ్మ, ఆయా ప్రయత్నాలలో సంబంధాలు మెరుగుపడలేదు కాని –అమ్మ ఆ పనిని నిర్దుష్టంగా చేయగలదని నా నమ్మకం. పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ కాశ్మీరు సమస్యకి దగ్గర తోవని అద్భుతంగా సూచించినా ఇంత ఆనందం రాదు. ఆయన అంతకంటే గొప్పపనే చేశారు. నరేంద్రమోడీ 95 ఏళ్ల తల్లికి తెల్లని చీరెని కానుకగా పంపారు. నవాజ్ షరీఫ్ గారు అంతకు ముందు ఇండియా వచ్చినప్పుడు నరేంద్రమోడీ మంచి దుశ్శాలువాని ఆయన తల్లికి బహూకరించారు. "మానాన్న స్వయంగా ఆ శాలువాను మా నాయనమ్మకి ఇచ్చారు. ఆమె చాలా ఆనందించింది" అంటూ నవాజ్ షరీఫ్ కూతురు మర్యాం ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు.

అంతకుముందు నరేంద్రమోడీ ఎన్నికలలో విజయం సాధించాక –తల్లి దగ్గరికి వెళ్లినప్పుడు హీరాబెన్ కొడుక్కి మిఠాయిని తినిపించడం చూసి నవాబ్ షరీఫ్ తల్లి షమీమ్ అఖ్తర్ ఆనందపడిపోయిందట. ఊహించని విషయం నవాజ్ షరీఫ్‌ని నరేంద్రమోడీ తన ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించడం. ఇంకా ఊహించని విషయం –మోడీ నవాజ్ షరీఫ్ తల్లికి శాలువాని బహూకరించడం.

ఈ విషయాలు వినడానికీ, చెప్పుకోడానికీ చాలా ముచ్చటగా ఉంటాయి. మోడీలో పరిపాలనా దక్షతని పక్కన పెడితే ఎప్పటికప్పుడు ఆయన నిలబడిన నేలని మరిచిపోకపోవడం, ఒక మనిషిగా ప్రవర్తించడం నాకు ఆయన్ని మనిషిగా గుర్తుపట్టడానికి రుజువుల్ని సూచిస్తుంది. ఉదాహరణకి మొన్న పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగంపై స్పందనకి సమాధానం చెప్పడానికి నిలబడిన ప్రధాని మోడీ "మొట్టమొదటి సారిగా పార్లమెంటులో నోరు విప్పుతున్నాను. నాకంటే అనుభవంలో, వయస్సులో ఎందరో పెద్దలు ఈ సభలో ఉన్నారు. నా మాటలో ఏదైనా తప్పిదం ఉంటే క్షమించండి" అంటూ మొదలెట్టారు. నాకు తెలిసి ఏ దేశంలోనూ, ఏ దేశ నాయకుడూ ఈ మాటని అనలేదు. ఒక నాయకుడు వ్యక్తిగా తన పరిమితిని గుర్తుపెట్టుకోవడం, దానిని ఒప్పుకోవడం అతని పెద్దరికానికి, ఔన్నత్యానికీ గుర్తు. "మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది, ఎదిగిన కొద్దీ ఒదగమనే అర్థమందులో ఉంది".

మళ్ళీ కథకి వస్తే –దేశాలు తమ మధ్య ఒప్పందాన్ని నోటి మాటతో, కొండొకచో తుపాకులతో ప్రయత్నిస్తారు కాని –మరో బలమైన ఆయుధం తమ చేతుల్లో ఉన్నదని మరిచిపోతున్నారు. దాని పేరు –అమ్మ. ఈ ప్రపంచంలో ఈ ఆయుధానికి లొంగనివారు ఇంకా పుట్టలేదు. సృష్టిలో మరే శక్తికీ, వ్యక్తికీ లేని, సాధ్యంకాని బంధుత్వం ఒక్క అమ్మతోనే ఉంది. కడుపులో మాంసం ముద్దకి ప్రాణం పోసి, తను తిని ఆ బిడ్డకి ఆయువునిచ్చి ఈ భూమిమీదకు తెచ్చాక కూడా పసిగుడ్డుతో బంధుత్వం తల్లికిపోదు. తల్లినీ బిడ్డనీ తల్లిపేగు ఇంకా ముడివేసే ఉంచుతుంది. తల్లినుంచి బలవంతంగా విడదీశాకే ఆ మనిషి ఉనికి ప్రారంభం. అందుకనే ఈ సృష్టిలో అన్నిటినీ పరిత్యజించిన సన్యాసికి కూడా తను ఈ జన్మలో తీర్చుకోలేని రుణం ఒక్కటి ఉండిపోతుందట. అది తల్లిరుణం. అందుకే సన్యాసికి అందరూ మోకరిల్లాలి. కాని అతనూ మోకరిల్లే శక్తి –తల్లి. ఈ దేశంలో ఆదిశంకరులు మొదటి విప్లవకారులు. సర్వసంగపరిత్యాగి అయిన సన్యాసికి అర్హత లేదని తెలిసికూడా తల్లికి కర్మని నిర్వహించిన గొప్ప వ్యక్తి. ఇంతకంటే తల్లికి గొప్ప కితాబు లేదు.




దేశనాయకుల, మహానుభావుల గొప్పతనాన్ని ఒక్కక్షణం పక్కన పెడితే –వాళ్లని మనతో మన స్థాయికి నిలపగల గొప్పశక్తి –తల్లి. రెండు దేశాల నాయకులు తాము ప్రేమించే ఇద్దరు తల్లుల గురించి పలకరించుకోవడం విని ఎన్నాళ్లయింది?

చరిత్రలో కొందరు నియంతలు కూడా తల్లి ముందు తలవొంచిన సందర్భాలు ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో ఎన్నో విజయాల్ని మూటగట్టుకుని తిరిగివచ్చిన నెపోలియన్ అవసాన దశలో ఉన్న తన తల్లి పక్కన కూర్చున్నాడు. ఆమె చేతులు పట్టుకుని: 'అమ్మా, నువ్వు బతకాలి. ఈ ప్రపంచం నన్ను నా పేరుతో పిలవడం మరిచిపోయింది అప్పుడే. నువ్వు వెళ్లిపోతే నన్ను నా పేరుతో పిలిచే ఒక్క వ్యక్తిని నష్టపోతాను" అన్నాడు.

కన్నీటికి కొత్త భాష్యాన్ని చెప్పిన మహానటుడు చార్లీ చాప్లిన్ జీవితంలో ఆరోయేట స్టేజి ఎక్కడానికి కారణం నీరసంతో గొంతు చెడిన తల్లిని తాగుబోతులు ఎకసక్కెం చేస్తూండగా కాపాడడానికి. ఆ రోజుల్లోనే అయిదు పౌన్లు సంపాదించిన అతన్ని చూసి తల్లి అన్న మొదటివాక్యం ఎప్పుడూ మరిచిపోలేదు. 'అవసరమైనప్పుడు నాకు కప్పు టీ ఇచ్చివుంటే నేనిక్కడకి వచ్చేదాన్ని కాదు' అంది గుండు చేయించుకుని మెంటల్ ఆసుపత్రిలో చేరిన ఆ తల్లి. కృత్రిమమైన జీవితానికి, విలువలకి అద్దం పట్టే హాలీవుడ్‌లో –ప్రపంచంలోకల్లా ఖరీదయిన నర్సింగ్ హోంలో మతిస్థిమితం లేని దశలో ఆ తల్లి వెళ్లిపోయింది. చాప్లిన్ పసిబిడ్డలాగ ఏడ్చాడు –ప్రపంచాన్ని కన్నీళ్లతో నవ్వించిన ఓ గొప్ప తత్వవేత్త.

ప్రహ్లాదుడు ప్రహ్లాదుడు కావడానికి కారణం తల్లికడుపులో ఉండగా నారదుని భక్తిబోధ. విచిత్రం ఏమిటంటే నరసింహావతారం అనూహ్యమైన రౌద్రావతారం కాదు. ప్రహ్లాదుడనే పసివాడిమీద భగవంతుడి కరుణ ఆ అవతారానికి స్ఫూర్తి. అందుకనే భగవంతుడి అపారమైన కరుణని కోరుకునే భక్తులు నరసింహుడిని ఆశ్రయిస్తారు –ఆది శంకరులతోసహా. శ్రీరాముడు ఆదర్శమూర్తి. శ్రీకృష్ణుడు ఆచార్యుడు. నరసింహుడు ఆశ్రయమూర్తి. 'యోగీశ శాశ్వత శరణ్య భవాబ్దిపోత, లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్".

51 సంవత్సరాలు సినీమాలతో సంబంధం ఉన్నవాడిగా అమ్మ ప్రసక్తి వచ్చిన –అమ్మని ఆకాశంలో నిలబెట్టిన ఏ సినీమా ప్రేక్షకుల ఆదరణ పొందకుండా మిగలలేదు. వెంటనే గుర్తుకొచ్చే సన్నివేశం –దీవార్ సినీమా. తమ్ముడి ఎదుట గర్వంగా నిలబడిన హీరో "నా దగ్గర కోట్లు వున్నాయి. భవంతులున్నాయి, అధికారం ఉంది, అవకాశం ఉంది. ఏముంది నీదగ్గర?" అని తమ్ముడిని నిలదీస్తాడు.

తమ్ముడు అతి సరళంగా, హుందాగా సమాధానం చెప్తాడు: "నా దగ్గర అమ్మ ఉంది" అని. దీవార్‌లో గ్లామర్‌ని, వ్యాపార విలువల్ని ఈ ఒక్క వాక్యంతో బేరీజు వేశారు –స్క్రీన్‌ప్లే రచయితలు.

ప్రపంచ ప్రఖ్యాత నాయకులు అబ్రహాం లింకన్ అన్నారు: "నేను మా అమ్మ నా కోసం చేసిన ప్రార్థనల్ని ఏనాడూ మరిచిపోలేదు. జీవితమంతా అవి నాకు తోడుగా నిలుస్తూనే ఉన్నాయి" అని.

(జూన్ 16, 2014)



## (June 23, 2014) The Beautiful Game ది బ్యూటిఫుల్ గేమ్

ప్రపంచంలో మన ప్రాంతాలలో క్రికెట్ ఒక జీవన విధానం. అదిలేని జీవితాన్ని మనం ఈ రోజుల్లో ఊహించలేం. క్రికెట్‌కి ప్రత్యేకమైన ఛానళ్లు, ప్రత్యేకమైన అభిమానులూ, దానికి మాత్రమే సంబంధించిన అవినీతులూ ఈ దేశంలో వెల్లివిరుస్తున్నాయి. కాని మన దేశానికి అంతగా అర్థంకాని, ప్రపంచ దేశాలలో ఊహించలేని ప్రాముఖ్యం ఉన్న ఆట –బంతి ఆట. ఒకే ఉదాహరణ. ప్రపంచంలో 104 దేశాలలో క్రికెట్ ఆట మోజు ఉంది. మొన్న ముగిసిన ఐపిఎల్ 7 ని ప్రపంచంలో 225 మిలియన్ల ప్రేక్షకులు చూశారు. బంతి ఆట పిచ్చి 209 దేశాల సొంతం. ఒక్క ప్రపంచ కప్పునే ప్రపంచంలో దాదాపు 3.2 బిలియన్లు చూస్తున్నారు. ఇది ఒక చిన్ననమూనా. ఆయా దేశాలలో బంతి ఆట కేవలం ఆటకాదు. వారి జీవిత లక్ష్యం. జీవితం. చాలా సంవత్సరాల కిందట నేను నార్త్ లండన్ నుంచి పికడిల్లీకి మెట్రోపాలిటన్ రైలులో వస్తున్నాను. దారిలో వెంబ్లీ ఫుట్‌బాల్ స్టేడియం స్టేషన్ దాటాలి. ఆ రోజు ప్రపంచ కప్పులో హాలెండు గెలిచింది. రైలంతా కాషాయరంగు వ్యాపించేసింది (అది హాలెండు యూనిఫారం). అక్కడి నుంచి పికడిల్లీకి సాధారణంగా 20 నిముషాలు ప్రయాణం. ఆ రోజు 3 గంటలు మాత్రమే సాగింది.

నేనూ, మా ఆవిడా, మా అబ్బాయి ఇటలీ వెళ్లాం. నేపుల్స్‌లో ఓ పెద్ద భవంతి ముందు మా డ్రైవరు కారాపేశాడు. "ఇదేమిటో తెలుసా ప్రపంచ ప్రఖ్యాత ఆటగాడు దిగో మారిడోనా ఇల్లు" అన్నాడు. మెడిటెరేనియన్ సముద్రానికి ఎదురుగా అందమైన భవనం. మా ఆవిద అడిగింది: "నేపుల్స్ చూశాక ప్రాణం వదిలినా పరవాలేదుః (సీ నేపుల్స్ అండ్ డై) అని ఎందుకంటార"ని. డ్రైవరు తన గొంతుని మరింత పూరించి –మరో రెండడుగులు పెరిగి చెప్పాడు: "ఇక్కడ మారిడోనా ఉంటున్నాడు కనుక!"

చాలా సంవత్సరాల కిందట –కలకత్తా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఓ చిత్రాన్ని ప్రదర్శించారు –ఎస్కేప్ టు విక్టరీః. రెండో ప్రపంచ యుద్ధంలో మిత్రరాజ్యాల ఖైదీలను నాజీ ప్రభుత్వం జైలులో ఉంచింది. అందులో ప్రపంచంలో ఉన్న గొప్ప బంతి ఆటగాళ్లందరూ ఉన్నారు. జర్మన్ ఆఫీసరు ఒకరున్నారు. ఆయన బంతి ఆట అభిమాని. నాజీల తరఫు ఆటగాళ్లకీ, మిత్రరాజ్యాల ఆటగాళ్లకీ ఒక బంతి ఆట పోటీ ఎందుకు పెట్టకూడదు అనే ఆలోచన వచ్చింది అతనికి. వెంటనే ఏర్పాట్లు చేశాడు. ఒక పక్క ఆట, మరొక పక్క జైలులోంచి తప్పించుకునే ప్రయత్నమూ కథ. మిత్రరాజ్యాలు ఆటలో గెలిచి –దొంగతనంగా కాక, ప్రేక్షకుల హాహాకారాల మధ్య సైనికుల కళ్లముందే స్వేచ్ఛని సంపాదించుకోవడం కథ. ప్రపంచంలో అప్పటి గొప్ప బంతి ఆటగాళ్లందరూ –పీలే, బాబీ మూర్, దేనా, మైక్ సమ్మర్ బీ –మొదలైనవారంతా ఉన్నారు. అదొక గొప్ప చిత్రం. ఆటనీ, సినీకళనీ మేళవించిన ప్రయోగం. పెద్ద హిట్. ఈనాటి నేపథ్యంలో రొమారియో, జిదానే, రొనాల్డో, రొనాల్దినో, జొహాన్ క్రుఫ్, మెస్సీ, నేమర్ –ఇవన్నీ అభిమానుల్ని ఉర్రూతలూగించే పేర్లు. వీళ్ల సాధనలు, ఈ ఆట చరిత్ర రాయాలంటే ఈ ప్రపంచకప్పులో ఎన్ని ఆటలున్నాయో అన్ని వ్యాసాలు రాసినా చాలదు. 1958లో తన 17వ యేట స్వీడన్ ప్రపంచ కప్పు ఫైనల్ పోటీలలో పీలే చేసిన మొదటి గోల్ ఇప్పటికీ ప్రపంచ చరిత్రలో గొప్పదిగా చెప్పుకుంటారు. అలాగే 1970 లో వార్తా ప్రసారాలు ప్రారంభమయాయి. ఆ సంవత్సరం పీలే చేసిన 100వ గోల్‌ని ప్రపంచమంతా మొదటిసారి చూసి –గోల్‌నీ, ప్రసారాన్నీ చిరస్థాయిగా మనస్సులలో నిలుపుకుంది. 1986లో మెరడోనా చేసిన గోల్ ఇప్పటికీ వివాదాస్పదంగా అభిమానులు చెప్పుకుంటారు. కాని ఆనాటికి అది చరిత్ర. "నిజానికి బంతికి నీ చెయ్యి తగిలిందాలేదా" అని పత్రికల వాళ్లు అడిగినప్పుడు, మారొడోనా నవ్వి "ఆ గోల్‌లో దేవుడి చెయ్యి ఉందిః" అన్నాడు! థామస్ ముల్లర్ పోర్చుగల్‌ని అతి క్రూరంగా ఈ ఆటలో హాట్




ట్రిక్‌తో 4 –0 స్కోరుతో ఓడించిన ఆట చిరస్మరణీయం. ఇంతవరకూ బంతి ఆటలో మరెవరూ హాట్ ట్రిక్ చెయ్యలేకపోయారు. 2006లో ఇంగ్లండు ఆటగాడు పీటర్ క్రోచ్ గోల్ చేశాక చేసిన డాన్స్ ఇంతవరకూ కనీవినీ ఎరగలేదెవరూ. ఇప్పటికీ దానిగురించి చెప్పుకుంటారు. అలాగే 1958లో స్వీడన్‌లో ఫ్రాన్స్ ఆటగాడు ఫాంటేన్ చేసిన 13 గోల్స్ ఇప్పటికీ ప్రపంచ రికార్డు. పీలే గొప్ప ఆటగాడు. గొప్ప మాటగాడు కాదు. రొమారియో అనే గొప్ప ఆటగాడు పీలే గురించి ఓ మాట అన్నాడు: ఃపీలే నోరిప్పక పోతే గొప్ప కవిః –అని. నిజానికి తమ ఆటతో తమ తమ క్రీడలలో కవిత్వాన్ని తలపించిన మహానుభావులు ఎందరో ఉన్నారు. టెన్నిస్‌లో రోజర్ ఫెడరర్, క్రికెట్‌లో సచిన్ టెండూల్కర్‌బీ పీలే, మారడోనా బంతి ఆటలో. ఇంకో విషాద సంఘటన కూడా మరిచిపోలేనిది. కొలంబియా ఆటగాడు ఆంథ్రీ ఎస్కోబార్ పొరపాటున తన టీంకే గోలుని చేసేశాడు. ప్రపంచం నిర్ఘాంతపోయింది. ఇది ఆటలో అనుకోని సంఘటన. ఆ కారణానికి ఒక అభిమాని ఆయన్ని పిస్తోలుతో కాల్చి చంపాడు. ఆనాడు ఆటలో జరిగిన విద్దూరానికి యూరోపులో ఎందరో జూదగాళ్ల ముఠాలు కొన్ని కోట్లు నష్టపోయారట. ఆ కోపానికి వారే ఆ హత్య చేయించారని చెప్పుకున్నారు.

ఇండియాకు సంబంధించిన ఓ వీర అభిమానుల కథ. ఆయన పేరు –పన్నాలాల్ ఛటర్జీ. వయస్సు 81. ఆయన భార్య చైతాలీ. వయస్సు 72. వీరి వ్యాపారం చీరెలు అమ్మడం. వీరిద్దరి నెలసరి ఆదాయం 7500 రూపాయలు. గత 36 సంవత్సరాలుగా ప్రపంచ కప్పు ఏ దేశంలో జరిగినా వీరు విధిగా వెళ్లిచూస్తారు. ఈ సంవత్సరం 9వ సారి బ్రెజిల్‌లో ఉన్నారు. నాలుగేళ్ల పాటు ఈ ప్రయాణానికి డబ్బు కూడదీసుకుంటారు. ఆదా చేస్తారు. ఎప్పుడైనా అనారోగ్యం, అనుకోని పండగలు, పెళ్లిళ్లూ వస్తే –ఖర్చయిన డబ్బుని భర్తీ చేయడానికి ఓ నెల చేప తినడం మానుకుంటారు. వీరు 1986 లో దేవుడు చెయ్యికలిపిన మారడోనా గోల్ చూశారు. పీలేని కలిశారు.

బ్రెజిల్ బంతి ఆటకి ప్రాణం. ఈ దేశం నుంచే పీలే, రోనాల్డో, రోనాల్డిన్హో, కాకా, జికో వంటి గొప్ప ఆటగాళ్లు వచ్చారు. ఆటకి ప్రపంచ ప్రఖ్యాతిని తెచ్చారు. బ్రెజిల్ భాషలో బంతి ఆటని "ది బ్యూటిఫుల్ గేమ్" అని పిలుస్తారు. 13 జూన్ నుంచి నెలరోజులపాటు బ్రెజిల్‌లో జరిగే ఈ ప్రపంచ కప్పు పోటీలు –భారతీయులకు ఆనందాన్ని ఇవ్వడం మాట ఎలావున్నా నిద్రలేకుండా చేస్తాయి. ఆట తెల్లవారుఝామున ఒకటిన్నరకు ప్రారంభమయి తెల్లవార్లూ జరుగుతుంది. ఉదయాన్నే కళ్లు ఎర్రగా వాచినట్టున్న వారిని ఈ రోజుల్లో చూస్తే వారిని బంతి ఆట అభిమానులుగా మనం గుర్తుపట్టవచ్చు.

మొన్న టీవీలో ఇంగ్లండు ఆటగాడు రాబీ ఫౌలర్ ఏదో టీవీ కార్యక్రమంలో పాల్గొన్నాడు. వెంటనే తెరమీద ఒక అభిమాని ట్వీట్ పంపాడు. "ఇండియాలో గాడ్‌ని తెరమీద చూస్తానని నేనూహించలేదు" అని. ఈ 33 రోజుల్లో ఎంతమంది దేవుళ్లు రూపుదిద్దుకుంటారో, మరెంత మంది పతనమవుతారో తెలీదు.

ఏమైనా ఇండియాకూ ఈ ఆటలో వాటా దక్కింది. మన ప్రధాని నరేంద్రమోడీని బ్రెజిల్ అధ్యక్షురాలు దిల్మా రోసెఫ్ ఆట ఫైనల్స్‌కి ఆహ్వానించారు.బంతి ఆట పిచ్చి కలకాలం వర్థిల్లుగాక!

( జూన్ 23, 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

## (June 30, 2014) Bariteginchina Boothu బరి తెగించిన బూతు

ఈ వ్యాపార ప్రకటనని ఇప్పుడిప్పుడు టీవీ ప్రేక్షకులు రోజూ చూస్తూనే ఉంటారు. ఇంటి హాలులో –పడకగదిలోకాదు –ఒక యువతిమీద ఒక కుర్రాడు సోఫాలో పడుకుని ఉన్నాడు. హఠాత్తుగా వీధి తలుపు చప్పుడయింది. అమ్మాయి స్నేహితుడిని మీద నుంచి కిందకి తోసేసింది. కుర్రాడికి పారిపోయే అవకాశంలేదు. తండ్రి చర్రున లోపలికి వచ్చేశాడు. అమ్మాయి సమాధానం చెప్పలేక బిత్తరపోయి నిలబడింది. కుర్రాడు ఒకచేతిలో బూట్లు, సగం విడిన బట్టలు, మరొక చేతిలో ఒక సెల్ ఫోనుతో గోడకు అంటుకుపోయి నిలబడ్డాడు. అమ్మాయి తండ్రి కళ్లబడ్డాడు. తర్వాత సీను ఏమిటో ఎవరయినా ఊహించగలరు. కాని వ్యాపారి గడుసువాడు. తండ్రి ప్రియుడిమీద విరుచుకు పడలేదు. అతని చేతిలో సెల్‌ఫోన్ తండ్రిని ఆకర్షించింది. దాన్ని చూసి మురిసిపోయాడు. కూతురు తెల్లబోయింది. విటుడు జారుకున్నాడు. ఇదీ ప్రకటన! సందేశం –అయ్యా, మీరు చేస్తున్న వ్యభిచారాన్ని కూడా మరిపించగల గొప్ప సాధనం –మా సెల్ అని ప్రకటన. తమకు గుర్తు వచ్చి ఉండాలి. "ఈ ఛానల్‌లో ఏదైనా అభ్యంతరకరమైన ప్రసారాలు జరిగితే ఫలానావారికి తెలియజేయండి" –అని ఒక్క స్క్రోల్ నడుస్తూంటుంది ఆయా ఛానళ్లలో. మరి ఇది ఎవరికీ అభ్యంతరం లేనట్టుంది!

ఈ మధ్య దిలీప్ కుమార్ ఆత్మకథ చదివాను. ఆయన సినీ పరిశ్రమలో 70 సంవత్సరాలు పనిచేశారు. గత 16 సంవత్సరాలుగా పరిశ్రమకి దూరంగా ఉన్నారు. అయినా ఆయన పరపతి తగ్గలేదు. 450 పేజీల పుస్తకం వెనక ఆయన మాటల్ని –కేవలం రెండు వాక్యాల్ని ప్రచురించారు. "నటులు సహేతుకమైన సామాజిక బాధ్యతని కలిగి ఉండాలని నేనెప్పుడూ నమ్ముతాను. కోట్ల ప్రజల అభిమానాన్ని –సమాజంలో ఒక స్థాయిని, ఒక గౌరవాన్నీ చూరగొన్న నటుడు సమాజానికి తప్పనిసరిగా రుణపడతాడు." ఇదీ ఆ వాక్యం.

బూతుని ఆకర్షణగా తర్జుమా చేసిన నేటితరం సినీమా వ్యాపారానికి ఈ మాటలు విడ్డూరంగా కనిపించవచ్చు. ఆయన గొప్ప చిత్రంగా రాణించిన 'గంగా జమునా'లో హీరో హీరోయిన్ల మధ్య సాన్నిహిత్యాన్ని గురించి రాస్తూ –"అలాంటి సందర్భాలలో శారీరకమైన సాన్నిహిత్యాన్ని చూపకూడదని నేను తెగేసి చెప్తాను." అంటూ "ఆరుగురు అమ్మాయిలు, అయిదుగురు అబ్బాయిలు ఉన్న కుటుంబానికి పెద్దగా ఎటువంటి అసభ్యతనైనా నేను గర్హిస్తాను. అలాంటి సందర్భాలలో నా మనసులో కదిలే మొదటి ఆలోచన నేను అలాంటి అసభ్యకరమైన సన్నివేశాన్ని చేస్తే నా చెల్లెలు ఎటువంటి వ్యగ్రతకి గురి అవుతుంది –అన్నది".

ఆయనతో ఏడు సినీమాలు చేసిన వైజయంతిమాల (ఆమె కూడా ప్రస్థుతం ఎనభయ్యో పడిలోనే ఉన్నారు) వ్రాస్తూ –ప్రేమ సన్నివేశాలలో చూడముచ్చటగా చిత్రీకరించారేకాని ఎక్కడా శారీరకమైన సంబంధాన్ని సూచనగా నయినా రానిచ్చేవారు కాదు –అని పేర్కొన్నారు ఆయనను అభినందిస్తూ. తోటి నటులతో ఆయన కలిసినప్పుడు –ఒక్కసారయినా మాట తూలడం కాని, చవకబారు మాట మాట్లాడడం కాని, తేలికపరిచే మాటలు మాట్లాడడం కాని చేసేవారు కారని చెప్పారు.

ఆయన ఎప్పుడూ లతా మంగేష్కర్‌ని తన చిన్న చెల్లెలుగా పేర్కొనేవారు. ఈ పుస్తకంలో ఆయన గురించి వ్రాస్తూ లతామంగేష్కర్ చెప్పిన రెండు సందర్భాలు –ప్రముఖ సంగీత దర్శకులు కళ్యాణ్‌జీ ఇంట్లో భోజనం చేసినప్పుడు –భోజనం తర్వాత తాంబూలం –కిళ్లీల పళ్లెం తెచ్చిపెట్టారట.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఆమె పక్కనే కూర్చున్న దిలీప్ కుమార్‌కి కిళ్లీ ఇవ్వబోయారట. ఉత్తర దేశపు సంప్రదాయం –తండ్రి కొడుక్కి కిళ్లీ యిస్తే తనతో సమ ఉజ్జీగా అంగీకరించినట్టు. తనతో సమంగా భోగాలను పంచుకునే అర్హత సంపాదించాడని గుర్తించినట్టు. ఇక స్త్రీ అయితే ఇద్దరే మగాడికి కిళ్లీ ఇవ్వాలి. భార్య తన హక్కుగా, వేశ్య తనని ఆహ్వానిస్తూ. రెండు వ్యక్తిగతమైన విషయాలు. "నువ్వు ఇవ్వకూడదమ్మా –ఇంకెప్పుడూ ఆ పని చెయ్యకు" అని ఆమెని మందలించారని ఈ పుస్తకంలో ఆమె గుర్తుంచుకున్న ఒక సందర్భంగా పేర్కొన్నారు. మరొక అపూర్వమైన సందర్భం –1974లో రాయల్ ఆల్బర్ట్ హాలులో మరిచిపోలేని లతామంగేష్కర్ కచ్చేరీ. దిలీప్‌కుమార్ స్టేజి మీదకు వచ్చి ఆమె పాడబోయిన పాటల జాబితా అడిగారట. ఆమె పాడనున్న మొదటి పాట: "ఇన్హీ లోగోన్నే లే లేనా..' (వీళ్లే నా పరువుని, మర్యాదనీ దోచుకున్నారు –నా దుపట్టా (కొంగు)ని నానుండి దొంగిలించి) దాదాపు ఇదీ అర్థం. ఇది 'ఫకీజా'లో ఆమె పాడిన, చాలా ప్రాచుర్యం పొందినపాట. "ఎందుకీపాట ముందు పాడాలనుకుంటున్నావు?" అంటూ అభ్యంతరం పలికారట. అంత గంభీరమయిన సందర్భంలో తన చెల్లెలు ఇలాంటి చిన్నబుచ్చే పాట పాడరాదని ఆయన ఉద్దేశం –అన్నారు లతామంగేష్కర్.

అభిరుచికీ, మర్యాదకీ, సెక్స్‌కీ, గౌరవానికీ, కుటుంబంలో పెద్దరికానికీ –చేసేపని ఎటువంటి అపశృతినీ కలిగించరాదని నమ్మిన –ప్రస్థుతం తొంభయ్యో పడిలో ఉంటూ దేశంలో భారత రత్నలుగా గౌరవించబడుతున్న ముగ్గురు సినీ కళాకారులు –దిలీప్‌కుమార్, లతా మంగేష్కర్, వైజయంతి మాల భావాల్ని –వారి మాటల్లోనే వింటున్నాం.

ఈ 450 పేజీల ఆత్మకథలోనూ ఎక్కడా –ఒక్కసారయినా ఆయన తీసుకున్న డబ్బు ప్రసక్తి రాలేదు. ఎవరో నిర్మాత రెట్టించి అడిగితే "మరీ వ్యాపారిలాగ మాట్లాడకు" అని మందలించారట.

డబ్బుకోసం, విజయంకోసం మర్యాదనీ, అభిరుచినీ, సంస్కారాన్ని –అన్నింటినీ తాకట్టు పెట్టేసే –ఏ విధమైన కమిట్‌మెంటులేని రోజుల్లో మనం బతుకుతున్నాం. సెల్ ఫోన్ అమ్మడానికి వ్యభిచారాన్ని పెట్టుబడిగా చూపే ప్రకటనని –మన ఇళ్లల్లోకి చొచ్చుకు వచ్చే మాధ్యమంలో మనం భరిస్తున్నామంటే –ఈ సమాజాపు విలువలను ఎంతా రాజీపరుస్తున్నామో అర్థమౌతుంది.

వ్యాపారంలో నియతి ఒకరు విధించేది కాదు. ఒకరు నిర్ణయించేది కాదు. ఒకరు నిర్దేశించేదికాదు. అదే సెల్‌ఫోన్ అమ్మకానికీ, సినీమాకీ తేడా. కాని సినీమాని సెల్‌ఫోన్ అమ్మకం స్థాయికే తెచ్చే రోజుల్లో –టీవీ ప్రకటన –ఎవరికీ చీమకుట్టినట్టయినా ఉండకపోవడంలో ఆశ్చర్యం లేదు.

ఒక జీవితకాలం ఈ సమాజాన్ని ప్రభావితం చేసి –ఇప్పటికీ కోట్లాది అభిమానుల మన్ననలు పొందుతున్న ఒక సినీ నటుడి జీవితాన్ని చదువుతున్నప్పుడు –నాలాంటి వారికి ఒక పవిత్రమైన రంగంలోకి అడుగుపెట్టిన తొలి రోజుల జ్ఞాపకాలు ఒక్కసారి గుండెలను పొంగించి, గర్వపడేటట్టు చేస్తాయి.

*కోట్లమందిని ఆకర్షించే మాధ్యమంలో అభిరుచిని నిలుపుకోవడం కూడా సామాజిక బాధ్యతే!*

( **జూన్** 30, 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (July 07, 2014) Mother Mamatha మదర్ మమతా

కిందటి వారం ఒక్కరోజు కలకత్తాలో ఉండడం తటస్థించింది. ఆ 24 గంటలూ రాజకీయవాతావరణం అక్కడ అట్టుడికినట్టు ఉడికిపోయింది. కారణం –తృణమూల్ కాంగ్రెస్ రాజకీయనాయకుడు, (నేనూ సిగ్గుతో తలవొంచుకోవలసిన కారణం) సినీనటుడు తపస్ పాల్ తన పార్టీ కార్యకర్తలను ఎదిరించే వారిళ్లకు తమ కార్యకర్తల్ని పంపించి వాళ్ల భార్యల్ని రేప్ చేయిస్తామని ఒక బహిరంగ సభలో పేర్కొన్నారు. సభలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌వారంతా ఆనందంతో కితకితలు పెట్టినట్టు సంతోషించారు. నినాదాలు చేశారు. పొంగిపోయారు. అంతే. మిన్ను విరిగి మీదపడింది. అందరూ ఒక్కసారిగా తపస్ పాల్ మీద కత్తులు దూశారు.

ఇంతకుముందు కూడా ఈ ఘనుడు ఇలాంటి సూచనలు తమ పార్టీ కార్యకర్తలకు ఇచ్చాడు. తమ పార్టీ వారిమీద ఎవరు ఎదిరించినా వారి పీకలు తెగగోయమని ఈయన లోగడ సలహాలిచ్చారు.

అయితే ఇలాంటి అరాచకాలు తృణమూల్ కాంగ్రెస్‌వారికి వెన్నతో పెట్టిన విద్య. ఉదాహరణకి మరికొందరు తృణమూల్ మహానుభావుల ఉవాచలు విందాం:

"మా అమ్మ, నాయకురాలు మమతా బెనర్జీ మీద ఎవరు చెయ్యెత్తినా మేం ఆ చేతిని నిర్దాక్షిణ్యంగా నరుకుతాం" –మణిరుల్ ఇస్లాం.

"కాంగ్రెస్ కార్యకర్తలు మా పార్టీ పోస్టర్లని, మమతా బెనర్జీ పోస్టర్లని చించితే –వారి చేతులు నరుకుతాం. రాత్రి వారి ఇళ్లమీద దాడి చేస్తాం" –జ్యోతిప్రియ మల్లిక్.

"మిమ్మల్ని ఎవరు ఎదిరించినా వాళ్లని అడ్డంగా నరకండి. మీ సంగతి నేను చూసుకుంటాను" –అనూప్ చక్రవర్తి.

అయితే ఈ కాలమ్ ఉద్దేశం ఇలాంటి నాయకుల అరాచకం కాదు. ఈ అరాచకానికి ఆ పార్టీ నాయకురాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందనని ఉటంకించడానికి. "మేం హత్యలు, అసభ్యతల్ని ఎప్పుడూ ఖండిస్తాం" అంటూనే ఇంకా రెచ్చిపోయే విమర్శకుల పట్ల కోపంతో: "నన్నేం చెయ్యమంటారు? అతన్ని చంపెయ్యమంటారా?" అని విసుక్కున్నారు. బహుశా ఈ దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇలా స్పందించలేదేమో! ఇదీ గొప్ప రాజకీయజ్ఞతకు నిదర్శనం.

నిన్న ఒక పత్రికలో ఒక కాలేజీ అమ్మాయి ఈ ఘనత వహించిన ముఖ్యమంత్రిగారికి బహిరంగ లేఖ రాస్తూ మమతా బెనర్జీ అన్నమాట జూనియర్ స్కూలులో తన బిడ్డ పక్క కుర్రాడి కేరేజీలో అన్నం దొంగతనం చేస్తే తల్లి అనే మాటల్ని గుర్తుచేశాయన్నారు. "నేను పదేళ్లు కలకత్తా రోడ్లమీద కాలేజీకి నడిచాను. ఎవరయినా కుర్రాడు అత్యాచారం చేస్తే మీ పోలీసులు "చీకటి పడ్డాక రోడ్డుమీద ఎందుకు నడుస్తున్నావు?" అని అడుగుతారు. మీరయితే "నగరంలో అందరు ఆడపిల్లలకూ మానభంగం జరగలేదు కదా?" అని సెలవిచ్చారు. తమకు ఈ నాయకుల అరాచకాలు –సరిపెట్టుకోవలసిన కుర్రచేష్టలుగా కనిపిస్తాయి. కాని తమ హయాంలో తమ పార్టీలో తపస్ పాల్ వంటి లక్షలాది కార్యకర్తలున్నారు" –యివీ ఆ అమ్మాయి మాటలు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

మూర్తీభవించిన మాతృమూర్తి మమతా బెనర్జీ. పక్క పార్టీల పెళ్లాల్ని మనషుల్ని పెట్టి రేప్ చేయించే తమ నాయకుల ప్రవర్తన –క్షమాపణతో సరిపెట్టుకోగలిగిన ఆకతాయితనం కిందే సరిపెట్టుకొనే ఔదార్యం ఆ తల్లిది. ఇలాంటి సందర్భాలను మీడియా ఆమెకు తెలియజేసినప్పుడు – మమతా ఎక్కడలేని విసుగుదలను చూపిస్తారు. ఇలాంటి చిన్న విషయాలను ఎత్తిచూపే పాత్రికేయుల లేకితనాన్ని గర్హిస్తారు. కోపం తెచ్చుకుంటారు. మూతి విరుస్తారు. ఒకానొక బహిరంగ సభలో ఇలాంటి ప్రవర్తన పట్ల ఆమె మాటలు: "వీళ్లంతా కుర్రాళ్లు. అప్పుడప్పుడు ఈ కుర్రాళ్లు పెంకితనం చేస్తారు" అన్నారు. కాని అమ్మా! రేపు మీ కార్యకర్తలు మీరు ఉదారంగా సరిపెట్టుకున్న చర్యల్ని ఆయా పార్టీల ఇళ్లకు వెళ్లి చేస్తే న్యాయస్థానం కరెక్టుగా ఆ శిక్షనే విధిస్తుంది. చంపెయ్యమంటుంది.

చంపెయ్యమంటారా? అనే విసుగుదల ఆ నేరస్థులను ఏమీ చెయ్యలేని నిస్సహాయతకు చిహ్నమా? లేక తన చేతకానితనానికా? మంత్రిగా ఉంటూ లక్షా డెబ్బై అయిదు వేల కోట్లు దోచుకున్న అవినీతి పరుడు ఏ. రాజాని కరుణానిధిగారు ఏం చెయ్యాలి? చంపెయ్యాలా? పాపం వారాపని చెయ్యలేదు. మరొకసారి పార్టీ టిక్కెట్టు ఇచ్చి ఎన్నికలలో నిలబెట్టారు.

కామన్వెల్తు ఉత్సవాల్లో కోట్లు ఫలహారం చేసిన సురేష్ కల్మాడీని ఎవరు చంపేశారు? అక్క చెల్లెళ్లను మానభంగం చేసి, చంపి, చెట్లకు వేలాడ దీసిన పెద్ద మనుషుల్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏం చేసింది?

ఉదారంగా ఇలాంటి దారుణమయిన కూతలు కూసే నాయకుల్ని అక్కున చేర్చుకునే ముఖ్యమంత్రి అలుసుని చూసు కుని –ఈ కాలేజీ అమ్మాయి అన్నమాట: "తమ నాయకురాలి అండతో రేపు కాలేజీ నుంచి ఇంటికెళ్లే అమ్మాయిని ధైర్యంగా రేప్ చేసే సంస్కారాన్ని మీ పార్టీ పెంచుకుంటుంది. అయితే ప్రతిపక్షాల భార్యల్ని రేప్ చెయ్యమని చెప్పే తపస్ పాల్ నాకు పీడకల కాదు. కాని అతని మాటలకు ఆనందంతో విర్రవీగే ప్రేక్షక కార్యకర్తల రేపటి వీరంగం తలుచుకుంటే నాకు వణుకుపుడుతోంది. నాయకుల విచక్షణ ఎంతోకొంత శ్రీరామరక్ష. కాని నేలబారు కార్య కర్తకు తమ నాయకురాలి అలసత్వం పైశాచికమైన ఆయుధం" అంది. అందుకే భగవద్గీతా కారుడు: "యద్యదాచరతి శ్రేష్ఠః" అని హెచ్చరించాడు.

మనతా బెనర్జీకి నా సవినయమైన మనవి: తప్పమ్మా. అలాంటి 'నీతి' పరుల్ని చంపడం మహాపాపం. వాళ్ల పాదాలు కడిగి, పూజగదుల్లో ప్రతిష్టించి –యింత ఘనత సాధించినందుకు భజనలు చేయండి. వారిని ఎదిరించినవారిని చంపండి. సాధికారికంగా రేపులు చేసే విభాగాన్ని ఏర్పాటు చెయ్యండి. మీలాంటి నాయకుల్ని ఎన్నుకున్న ప్రజానీకానికి ఆమాత్రపు బుద్ధి చెప్పేహక్కు మీకుంది. తమవంటి నాయకత్వం నుంచి ఇంతకన్న గొప్ప నిర్వాకాన్ని ఆశించే హక్కు ప్రజలకు లేదు.

విమానం ఆకాశంలోకి ఎగురుతూండగా –నా అదృష్టవశాత్తూ నేను ఈ దేశంలో పశ్చిమ బెంగాలు, ఉత్తరప్రదేశ్, బీహార్‌లోలేనందుకు భగవంతుడికి కృతజ్ఞతలు చెప్పుకున్నాను.

(జూలై 07, 2014 )

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

## (July 14, 2014) Hindutva Budget హిందుత్వ బడ్జెట్

ఈ మధ్య బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ మీద జరిగిన విమర్శలలోకల్లా నాకు బాగా నచ్చిన విమర్శ –అది బొత్తిగా హిందుత్వ వాసన కొడుతున్న బడ్జెట్ అన్నది.

మన దేశంలో ఎందరో మేధావులు ఉన్నారు. మతాతీత దృక్పథంతో రాజకీయాలతో ప్రమేయం లేని తటస్థులు ఉన్నారు. మతం అంటే మండిపడే పాత్రికేయులున్నారు. వారంతా మహానుభావులు. వారిని దృష్టిలో పెట్టుకోకుండా ఈ ప్రభుత్వం హిందుత్వ బడ్జెట్ ప్రతిపాదించడం అన్యాయం. కుట్ర.

ఏమిటా హిందుత్వ ఛాయలు? ఈ ప్రభుత్వం ప్రతిపాదించిన చాలా స్కీములకు లోగడ ఉన్న పార్టీలు –భారతీయ జన సంఘ్ నాయకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన దయాళ్ ఉపాధ్యాయల పేర్లు పెట్టడం. ఈ రెండు పేర్లలోనూ దేవుడు లేడు. కాని ఆ నాయకులలో హిందుత్వం ఉంది.

మనకి జవహర్ రోజ్‌గార్ యోజనావుంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది. ఇందిరా ఆవాస్ యోజనా వుంది. ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్ వుంది. మన అదృష్టవశాత్తూ ఈసారి కాంగ్రెస్ పదవిలోకి వచ్చి వుంటే 'రాబర్ట్ వాద్రా' మంచినీటి పథకం, రాహుల్ గాంధీ శిశుసంక్షేమ పథకం వంటివి వచ్చేవి. అయితే ఇవన్నీ హిందుత్వానికి సంబంధం లేని మతాతీత వ్యవస్థకు సంకేతాలు. వీటిని ఈ మేధావులు ఎవరూ ఆక్షేపించలేదని మనం గుర్తుంచుకోవాలి.

గంగానదిని స్వచ్ఛంగా వుంచే ప్రణాళిక ఆర్ఎస్ఎస్ ఆదర్శం. మిగతా మతాలవారికి అది మురికికూపంలాగ ఉన్నా ఆక్షేపణ లేదు. ఈసారి ప్రభుత్వం అందుకొక మంత్రిత్వ శాఖనే ఏర్పరిచింది. అరుణ్‌జైట్లీగారు 'నమామి గంగా' పథకానికి 2037 కోట్లు కేటాయించారు. ఇది రూఢిగా హిందుత్వ పక్షపాతం.

మనకి హజ్ యాత్రకి ప్రభుత్వ సహాయ పథకాలున్నాయి. కాని వైష్ణోదేవి యాత్రకికాని, అమర్‌నాథ్ యాత్రకికాని లేవు. ఎందుకని? మనది హిందుత్వ వ్యవస్థకాదు కనుక, పై మతాలనే ప్రోత్సహిస్తాం.

కాగా, గంగానదికి హరిద్వార్, కాన్పూర్, వారణాశి, అలహాబాదు, పాట్నా, ఢిల్లీలలో స్నానఘట్టాల ఏర్పాటుకి, అభివృద్ధికి నూరుకోట్లు కేటాయించారు. గంగానదికే ఎందుకు చేయాలి? –ఈ దేశంలో కోట్ల మంది స్నానాలు చేస్తూంటారు కనుక. మరి చేపల చెరువు, పాటిబండ పాలెం, మస్తాన్ రెడ్డికాలువ, కట్టవారి పల్లెల్లో స్నాన ఘట్టాలు ఎందుకు చెయ్యకూడదు? అరుణ్ జైట్లీ గారికి బొత్తిగా గడుసుదనం లేదు. మంచి జరగాల్సిన, జరపాల్సిన చోట కాస్త ఎదుటివారినీ తృప్తిపరచాలి. ఈ కార్యక్రమానికి 'నమామి గంగా' అనికాక 'నమామి ప్రియాంక' అని పేరు పెడితే ఏం కొంపమునిగిపోయింది? హిందుత్వ విమర్శ తమ దగ్గరికి వచ్చేదా?

గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ప్రతిష్టకు 200 కోట్లు కేటాయించారు. అయ్యా, ఈ దేశ ప్రధాని గుజరాత్ వాస్తవ్యులు. ఆయన తన రాష్ట్రం నుంచి వచ్చిన ఓ గొప్ప నాయకునికి ఒక స్మృతి చిహ్నాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మనకి ఆక్షేపించే అవకాశం లేదు. నన్నడిగితే రాయ్

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

బెరైలీలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నూరుకోట్లు కేటాయించి దానికి 'ఖత్రోచీ స్మారక యోజనా పథకం' అని పెడితే తీరిపోయేదని. అప్పుడు ఎవరినయినా నోరెత్తమనండి. మన హిందుత్వం మూలాలు 'ఇటలీ'లో ఉన్నవని మనం మరిచిపోకూడదు.

ఇక, మన వారసత్వాన్ని ప్రతిపాదించే పవిత్ర యాత్రాస్థలాల అభివృద్ధికి నిధులని ప్రకటించారు. ఇందులో ప్రమాదవశాత్తూ మధుర, గయ, కాంచీపురం ఉన్నాయి. అదీ ఆర్థికమంత్రి చేసిన అపరాధం. ఈ జాబితాలో అమృతసర్ ఉంది. వేలంకన్ని ఉంది. అజ్మీర్ ఉంది. సాంచీ, సారనాథ్ లు ఉన్నాయి. అయినా ఇది హిందుత్వ పక్షపాతం.

ఇంకా భయంకరమైన నేరాన్ని అరుణ్‌జైట్లీ గారు తనకి తాను ప్రచారం చేసుకునే ప్రయత్నం చేశారన్న విమర్శ ఉంది. ఈశాన్య భారతదేశంలో 24 గంటలూ ప్రసారాలను చేసే ఛానల్‌ని ప్రారంభిస్తూ –అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగే అభివృద్ధి కనుక ఆ ఛానల్‌కి 'అరుణ ప్రభ' అని నామకరణం చేశారు. అయితే అరుణ్ జైట్లీగారు ప్రతిపాదించే ఛానల్‌పేరు 'అరుణ ప్రభ' అనడం విమర్శలకి దారితీస్తుందని వారు మరిచిపోయారు. ఈ దేశంలో కోడిగుడ్లమీదా ఈకలు వుంటాయని, వాటిని పీకే సమర్థులు, మేధావులు ఉంటారని వారి అనుభవం వారికి నేర్పకపోవడం విచారకరం. ఇంత కుండబద్దలు కొట్టినట్టుగా తను చేసే పనికి తన పేరే పెట్టుకోవడం బొత్తిగా విచక్షణా రహితం. ఈ ఛానల్‌కి 'చిదంబర ప్రభ' అనో, 'గులాం నబీ ప్రభ' అనో, అదీ యిదీ కాకపోతే ఏకంగా 'సోనియా ప్రభ' అనో పెడితే ఎవరికీ ఆక్షేపణ ఉండేదికాదు.

ఈ ఈ కారణాలకి బిజెపి బడ్జెట్ బొత్తిగా హిందుత్వ వాసన కొడుతోందని విమర్శలు వినిపించాయి. ఈ విమర్శల నుంచి బయటపడడానికి ఒకటి రెండు సూచనలు. కనీసం ఒక ప్రణాళికకయినా 'మావో రోజ్‌గార్ యోజనా' అని పేరు పెట్టండి. 'కామ్రేడ్ వెంకయ్య అభివృద్ధి పథకం' అనండి.

మదరసాల అభివృద్ధి కేవలం కంటి తుడుపు పని. ఒక్క ప్రణాళికకి "హాఫీజ్ మహమ్మద్ సయీద్ విద్యావిధాన పథకం" అనండి. శ్యామ్‌ప్రసాద్, దీనదయాళ్ ఉపాధ్యాయ వంటి నాయకుల పేర్లు చాలామంది వినలేదంటున్నారు. ఈ మధ్య ప్రపంచ ప్రఖ్యాతిని సాధించిన వ్యక్తి 'అజ్మల్ కసాబ్ ప్రజా సంక్షేమ పథకం' అని నామకరణ చెయ్యండి. గంగా, యమున వంటి దిక్కుమాలిన నదుల అభివృద్ధిని కొంతకాలం అటకెక్కించండి. ఉప్పుటేరు, చేపలగూడెం, దివాన్ కాలువ వంటి అభివృద్ధి పనులు ప్రారంభించమనండి.

ఒక ముఖ్య విషయం. మనది భారతదేశం. ఈ దేశంలో ప్రముఖ విశ్వాసం –హిందూమతం. ఆ కారణానికే ఇక్కడ 'శ్రీరామ' అంటే బూతుమాట అని మరిచిపోకూడదు. మోడీగారికి ఎన్ని గొప్ప గొప్ప ఆలోచనలున్నా 'రా' అన్నా 'మా' అన్నా గొడవలో పడతారని హెచ్చరిస్తున్నాను –ఒక హిందువుగా. నేను హిందువుని. ఆ కారణానికే ఇటలీని నెత్తిన పెట్టుకోగలను. కాని హిందుత్వాన్ని ససేమిరా సహించలేను.

(జూలై 14, 2014)



## July 21, 2014) Peddala Pedda Tappulu పెద్దల పెద్ద తప్పులు

ఈ కాలమ్‌లో ఒక్క వాక్యం కూడా నా మాటకాదు. కేవలం జరిగిన విషయాల్ని పత్రికల్లో చదివింది చదివినట్టు చెప్పే ప్రయత్నం మాత్రం.

మొన్న బీహార్‌లో వినయ్ బిహారీ అనే ఓ మంత్రిగారు మొబైల్ ఫోన్లలో సినీమాలు చూడడంవల్లా, మాంసాహారం తినడం వల్లా మన:ప్రవృత్తిలో ఉద్రేకాల్ని రెచ్చగొట్టే ధోరణి పెరుగుతుందని, తద్వారా స్త్రీల మీద దౌర్జన్యాలు పెరుగుతున్నాయని అన్నారు. ఇలాంటి మాటే ఓ గోవా మంత్రిగారు అన్నారు. పాలీగంజ్ ఎమ్మెల్యే ఉషా విద్యార్థి అన్నారు కదా? "ఈ మంత్రిగారి భాషణ నాన్సెన్స్. మొబైల్ ఫోన్లవల్లా, మాంసాహారం వల్లా రేపులు జరగవు. పిల్లల పెంపకం లోపం వల్ల జరుగుతాయి" అని. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు వారికి మంచి బుద్ధి నేర్పాలన్నారు. పాట్నా విశ్వవిద్యాలయ విద్యార్థినాయకుడు ఈ మంత్రి యువతకి క్షమాపణ చెప్పాలన్నారు. "సొల్లు కబుర్లు చెప్పకు. నీపని నువ్వు చూసుకోవయ్యా" అని మంత్రికి హితవు చెప్పారు.

కర్ణాటక కాంగ్రెస్ శాసనసభ్యురాలు శకుంతలా శెట్టి –మొబైల్ ఫోన్లవల్ల సెక్స్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. కేంద్ర మంత్రి అనంత్ కుమార్ స్కూళ్లలో, కాలేజీలలో మొబైల్ ఫోన్లు వాడకూడదన్నారు.

షరున్ మోహిని అనే మహిళా హక్కుల సంస్థ సభ్యురాలు –కారుల్లో మనుషుల్ని ఎత్తుకు పోతున్నారు కనుక –కార్లను బహిష్కరించాలని అన్నట్టుంది వీరిమాట –అని ఎద్దేవా చేశారు. చాలాకాలం కిందట అప్పటి ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారి దినేష్‌రెడ్డిగారు ఆడపిల్లలు సరైన బట్టలు వేసుకోకపోవడం వల్ల అల్లరవుతున్నారన్నారు. ఆ మాట అన్నందుకు ఆయన అల్లరయారు. చాలామంది సభ్య మహిళలు ఆయనమీద కాలుదువ్వారు.

మొహం కనిపించకుండా గుడ్డలు కట్టుకోవడం తప్పమ్మా అని పుణ పోలీసు కమిషనర్ ఒకాయన ఆడపిల్లలకి హితవు చెప్పబోయారు. "మేమేం ఉగ్రవాదులమనుకున్నారా? మా యిష్టం" అని మహిళలు ఆయనమీద విరుచుకుపడ్డారు. ఇదంతా "మోరల్ పోలీసింగ్" అంటారని తెలుసుకున్నాను. నైతికంగా పిల్లలు ఎలా ప్రవర్తించాలో చెప్పనక్కరలేని 'పెద్దలు' పెద్దరికాన్ని నెత్తిన వేసుకుని చెప్పబోవడం, చెప్పే సాహసం 'మోరల్ పోలీసింగ్' అని నాకు తెలిసింది.

'పిల్లలు భయంకరమైన నేరాలు చేస్తున్నారు. వాళ్లమీద తీవ్రమైన చర్యలు తీసుకోవాలి" అన్నారు శక్తి మిల్స్‌లో 22 ఏళ్ల ఫొటో జర్నలిస్టుని దారుణంగా రేప్ చేసిన కుర్రాళ్ల (వయసొచ్చిన వారు కాదు) కేసుని వాదించిన ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నిగమ్. మరో రెండు వారాల తర్వాత లోగడ ఇలాగే ఓ టెలిఫోన్ ఆపరేటర్‌ని –వీళ్లలో కొందరు రేప్ చేసిన ఉదంతం బయటపడింది. అప్పుడు ఈ ఆడపిల్లలు ఎలాంటి బట్టలు వేసుకున్నారో, వీళ్లని రేప్ చేసిన కుర్రాళ్ల దగ్గర మొబైల్ ఫోన్లు ఉన్నాయో లేదో –ఉన్నా వాటిలో సెక్స్ సినీమాలు చూస్తున్నారో లేక "హరిశ్చంద్ర", "మహాభారత్" వంటి సినీమాలు చూస్తున్నారో మనకు తెలీదు.




ఇప్పుడు మరొక ముఖ్య సంఘటన. నిన్నకాక మొన్న రాజమండ్రి సమీపంలో జరిగింది. పోలీసులు 8 మంది యువకుల్ని అరెస్టు చేశారు. ఈ మధ్యనే ఈ కుర్రాళ్లు 60 ఏళ్ల రిటైర్డ్ నర్సుని చంపి ఒకటిన్నర లక్షల నగదుని దోచుకున్నారు. వీరిలో ఒక కుర్రాడు తన అమ్మమ్మని ఎలా దోచుకుని నగలు దక్కించుకోవాలో తన మిత్రులకు చెప్పి పంపాడు. వీరంతా హాయిగా జెఎన్‌టియుసి లో చదువుకుంటున్న యువకులు. ఇద్దరు బీయస్సీ, మరో ఇద్దరు బీటెక్ చదువుతున్నారు. ఒక కుర్రాడు విద్యార్థి. వీరి దగ్గర 13 మోటారు సైకిళ్లు, 280 గ్రాముల బంగారు నగలు, వెరసి 11 లక్షల ఆస్తి దొరికింది. అన్నట్టు వీరి ద్గగర రెండు మొబైల్ ఫోన్లు కూడా దొరికాయి.

ఇప్పుడు –57 సంవత్సరాల కిందటి సంఘటన. మా ఆవిడ కాస్త పలచటి చీరె కట్టుకుని ఆ రోజుల్లో హైస్కూలుకి వెళ్లిందట. వాళ్ల నాన్నగారు – శ్రీపాద రామకృష్ణారావుగారు (ప్రముఖ కవి సి.నారాయణరెడ్డి గారి గురువులు) హైస్కూలు హైడ్మాష్టరు. ఆమెని నిలదీసి ఇంటికెళ్లి ఆ చీరె మార్చుకురమ్మని –అప్పటికప్పుడు పంపేశారట. ఆ రోజుల్లో బిజెపి లేదు. కాని అప్పటికే బిజెపి ఆలోచనలున్న ముసిలివాళ్లుండేవారని అర్థమవుతోంది. నిజానికి యిలాంటి బిజెపి బుద్ధులు –పాతతరం వారికి –చాలామందికి ఉండేవని నాకిప్పుడు అనుమానంగా ఉంది. ఆ మాటకి వస్తే పరాశరుడనే మహర్షి వున్నాడు. ఆయన అన్నాడు కదా –వయస్సొచ్చిన తోబుట్టువుని కూడా పరాయి స్త్రీగానే పరిగణించాలి –అని. సందేహం లేదు. వీరంతా పురాణకాలపు మోరల్ పోలీసులు.

మొన్న గురుపూర్ణిమనాడు నాకు ఒకే ఒక విచిత్రమైన ఫోన్‌కాల్ వచ్చింది. కైలాసపతిరావు అనే తెలంగాణా పెద్దమనిషి –మా మామగారి శిష్యుడు –వయ్సుసు 78 ఏళ్లు –ఫోన్ చేశాడు. "ఇవాళ గురుపూర్ణిమ. మా గురువులు –మీ మామగారు గుర్తొచ్చారు. అలాంటి గురువులు అరుదు. హైస్కూలు పరీక్షల్లో మా అమ్మపోతే పరీక్ష రాయలేకపోయాను. ఆయన చేరదీసి, స్వయంగా పూనుకొని, నన్ను ప్రోత్సాహపరిచి పరీక్ష రాయించారు. ఆయనవంటి గురువుల వల్లే నా జీవితం బాగుపడింది. గురుపూర్ణిమనాడు వారు గుర్తొచ్చి మీకు ఫోన్ చేశాను. మా చెల్లెమ్మ బాగున్నదా?" అన్నారు. మా ఆవిడా ఆయనా మా మామగారిదగ్గర ఒకే సమయంలో, ఒకే హైస్కూలులో చదువుకున్నారు. ఇప్పుడు ఈ వాక్యాలు నావి. ఏమయినా నీతులు చెప్పే "మోరల్ పోలీసు" చర్యలు దుర్మార్గం. ఇలాంటి మంత్రుల్ని, దినేష్‌రెడ్డి, పుణ కమిషనర్, బతికుంటే మా మామగారి వంటివారిని ఇంకా వీలయితే పరాశర మహర్షిని దేశం నుంచి బహిష్కరించాలి. బికినీతో ఏ ఆడపిల్లయినా ఎక్కడికయినా వెళ్లే స్వేచ్ఛని, అలాగే వాళ్లకి నచ్చిన బట్టలు కట్టుకునే (లేదా విప్పుకునే) వెసులుబాటుని కల్పించాలి. అది వారి స్వేచ్ఛకు సంబంధించిన విషయం. అమ్మాయిల్ని రేప్ చేసే దుర్మార్గుల ప్రవృత్తి? అది కోర్టులకు సంబంధించిన విషయం. చేతులు కాలినప్పుడు ఆకులు కావాలి. కాని కాలడానికి కారణాలకీ, ఆకులకూ సంబంధం లేదు. అవసరం లేదు. అవసరాలను సూచించినవారెవరయినా "మోరల్ పోలీసులు". చదువుకునే ప్రతీ కుర్రాడికీ గవర్నమెంటు సబ్సిడీలిచ్చి అయినా మొబైల్ ఫోన్లు యివ్వాలి. ముఖ్యంగా రాజమండ్రిలో అరెస్టయిన 8 మంది చదువుకున్న కుర్రాళ్లకి మనదేశంలో గొప్ప పదవుల్లోకి రాగల అన్ని అర్హతలూ ఉన్నాయని మనవి చేస్తున్నాను.

మరొక్కమాట. వరసగా రెండు కాలమ్‌లు ఇలాంటి విషయాల మీద రాశాక –నా ఆలోచనల మీద చాలామందికి అనుమానాలు రావచ్చు. కనుక ఈ వాక్యం చెప్పక తప్పదు. నేను బిజెపి సభ్యుడినో, కార్యకర్తనో కాను.

(జూలై 21, 2014 )

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

## (July 28, 2014) KathalU Kalalu కథలూ – కళలూ

ఇటీవల విశాఖ కళాభారతిలో ఆంధ్రా మ్యూజిక్ అకాడమీ 'నృత్య వైశాఖి' ఉత్సవాన్ని జరిపింది. కొన్ని నెలల కిందట ఇదే సంస్థ రాజస్థానీ జానపద నృత్య కార్యక్రమాన్ని నిర్వహించింది. భారతదేశంలో అటు మణిపూర్, గౌహతి నుంచి ఇటు తిరువనంతపురం దాకా వెల్లివిరిసే భారతీయ కళా వైశిష్ట్యాన్ని ప్రతిఫలించే కార్యక్రమం ఇది. అయితే ఈ కాలమ్ ఈ కార్యక్రమాల గురించి కాదు. ఆయా నృత్యాలలో ప్రతిఫలించిన ఇతివృత్తాన్ని గురించి మాత్రమే. భారతదేశం తూర్పు పొలిమేరల్లో ఉన్న మణిపురి కళాకారులు ఏ విషయాన్ని తమనృత్యాలలో చెప్తారు? ఆశ్చర్యం. దాదాపు మధ్య ప్రాచ్యం నుంచి –అంటే ఒరిస్సా కవి (జయదేవుని) రాసిన అష్టపది 'జయజగదీశ హరే' అనే దశావతారాలను నృత్యం చేశారు! మరి ఒరిస్సా నుంచి వచ్చిన కళాకారులు? రామాయణ శబ్దం –రావణుడు సీతను అపహరించడం, జటాయువు వారించబోవడం, అతని వధ –ఇదీ ఇతివృత్తం. పంచభూతాలకు నివాళి "పుష్పాంజలి" మరొక ఇతివృత్తం.

ఇటు తిరువనంతపురం –అంటే దక్షిణాదినుంచి –అంటే సేతువునుంచి వచ్చిన సంస్కృతిని ప్రతిఫలించే 'మోహిని ఆట్టం' ఇతివృత్తం ఏమిటి? ఊరేగింపులో వచ్చిన స్వామిని భక్తురాళ్లు రకరకాలుగా వర్ణించుకుని తమకు తెలిసిన దేవుళ్లను తలచుకుంటారు –సూర్యుడా? గణేశుడా? కాదు పద్మనాభుడని గుర్తుపట్టి పులకించి నివాళులర్పిస్తారు. గమనించండి –వారి స్ఫురణకు వచ్చిన తొలిదేవుడు కర్మసాక్షి–సూర్యుడు.

రెండు భరతనాట్య కార్యక్రమాలు. ఒక నృత్యం 'శ్రీకృష్ణ దర్శనం'. మరొక కార్యక్రమం –విచిత్రంగా సూర్యునికి నివాళి. హరికేశనల్లూర్ ముత్తయ్య భాగవతార్ అద్భుత ఖమాస్ రాగ వర్ణం "మాతే మరకతమణి సంజాతే.." అంటూ మధుర మీనాక్షికి నివాళి.

ఇక అటు ఈశాన్య సరిహద్దులనుంచి వచ్చిన కళాకారుల ఇతివృత్తం ఏమిటి? వీరిది గిరిజన నృత్యం. అంటే అత్యంత ప్రాచీనమూ, ప్రాథమికమూ. దీన్ని 'సత్రియా నృత్యం' అన్నారు. ఏమిటి వీరి పాటల్లో, ఆటల్లో కథ? శ్రీకృష్ణుడు –భాగవతం. 500 సంవత్సరాల కిందట ఆనాటి వైష్ణవ ఆరామాలలో రూపుదిద్దుకున్న ఇతివృత్తాలివి. అప్సర నృత్యం, గోపి నృత్యం వంటివి అపూర్వంగా ఈ జాతి వైభవాన్ని ప్రతఫలిస్తాయి.

ఇంతకంటే విభ్రాంతిని కల్గించిన కార్యక్రమం –నెలల కిందట ఇదే సంస్థ నిర్వహించిన రాజస్థాన్ జానపద నృత్య వైభవం. ఎక్కడో రాజస్థాన్ ఎడారుల్లో నివసించే వ్యక్తులు సామూహికంగా పండగ చేసుకోవాలంటే ఏం పాడుకుంటారు? అసలు వీళ్లెవరు? పేరే చెప్తుంది వీరెవరో. బుట్టేఖాన్, చంపాఖాన్ బృందం. వీరంతా ముస్లింలు. మంగనియార్ జాతివారు. చుక్కనీటికి మొహంవాచిపోయే ఎడారుల్లో జీవించే వీరినీ ఆనందపరిచే కళలున్నాయి. వాటి ఇతివృత్తాలు? అశోకవనంలో సీతను విశ్లేషిస్తూ పాటలు పాడతారు. ఆడవారు ఎడారిని ఆరాధిస్తారు. తమ మొగాళ్లను క్షేమంగా కాపాడమని ప్రార్థిస్తారు. వీళ్లలో బుంగన్‌ఖాన్ ఒక ప్రత్యేకమైన (చిడతల వంటిది –దాన్ని కర్‌తాళ్ అంటారు) వాద్యాన్ని వాయిస్తూ మైమరిచిపోయే దృశ్యం అపూర్వం. నృత్యం చేసే స్త్రీలు ముస్లింలు. కాని వారి కట్టూ బొట్టూ రాజస్థాన్ వైభవాన్ని ప్రతిఫలించేవి. ఒకమ్మాయి నృత్యం చేస్తూ వెనక్కి వొంగి నేలమీద ఉంచిన నాణేల్ని తనకంటి రెప్పలతో అందుకుంటుంది. (ఇప్పుడు స్థనాల్ని ప్రదర్శించాలికదా మన సినీమాల్లో అయితే!) ఎక్కడా అసభ్యత లేదు. ఈ అమ్మాయి మన ఇంట్లో తిరిగే ఆడపిల్ల మర్యాదకు ఏ విధంగానూ తీసిపోదు. ఈ

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

అమ్మాయి ప్రతీ విన్యాసానికీ సభికులకి నమస్కారం చేస్తుంది. బుట్టేఖాన్ తన్మయత్వంతో హార్మోనీ వాయిస్తూ సీతమ్మ గురించి గానం చేస్తూంటే – ఏమి ఈ జాతి వైభవం! అని వొళ్లు పులకరిస్తుంది. (ఈ మాట చెప్తూ ఇంటర్నెట్‌కి వెళ్లి యూట్యూబ్ చూశాను. ఈ పాటల్ని 3 లక్షల 33 వేల మంది ఇప్పటికి చూశారట.)

ఏమిటి ఈ దేశ సంస్కృతి వైభవం? సానియా ముస్లిం అమ్మాయా? పాకిస్థానీ కోడలా? ఫలానా కుర్రాడు ఆంధ్రా కుర్రాడా? అతనికి తెలంగాణా డబ్బు చెల్లించాలా? ఆంధ్రా అడ్రసు ఉన్న నీళ్లనీ, కావేరీ అడ్రసు ఉన్న నీళ్లనీ గుర్తులు పెట్టుకోడానికి మల్లగుల్లాలు పడుతున్న ఈనాటి నేపథ్యంలో కేవలం 'విలువలు' ప్రాతిపదికగా ఆసేతు హిమాచలం ఈ జాతిని ఏకీకృతం చేసిన దేమిటి? పురాణం. ఇతిహాసం. అవి ప్రతిపాదించే శాశ్వత విలువలు. రామాయణం. భాగవతం. ఇవి ఒక దేశ మతానికి ప్రతీకలు కావు. శాశ్వతమైన విలువలకు అద్దం పట్టే ఇతిహాసాలివి. లేకపోతే ఇన్ని శతాబ్దాలు నిలువవు. ఒక మానవ సముదాయపు శాశ్వత విలువలకు ప్రతీకలు.

మతం నల్లమందుగా, అక్కరలేని అనర్థంగా, అర్థంలేని ఆటంకంగా, ఒక వికారంగా పరిణమించిన ఈనాటి తెలివైన సమాజంలో రాజస్థాన్ ముస్లిం, అతని కూతురు సీత గురించి పాడేపాట, అటు అస్సాం గిరిజనుడు చేసే దశావతార నృత్యం, అక్కడెక్కడో మణిపూర్‌లో ఒరిస్సా పాటకి నృత్యం –ఎంత అద్భుతమైన భావసమీకరణ!

ఇప్పటికీ భద్రాచలం వెళ్తే గోసవీడు షేక్‌హసన్ సాహెబ్ కొడుకు నన్ను కలిసి పలకరిస్తాడు. వాళ్ల నాన్న అత్తాకోడలంచు పంచె కట్టుకుని, తన నాదస్వరం మీద ఆంజనేయుడి బొమ్మని పెట్టుకుని 'నాద తనుమనిశం..' అంటూ త్యాగరాజ కీర్తనని హైదరాబాద్ రేడియోలో వాయించడం నాకు గుర్తు. మొన్న కేసీఆర్ గారు టాంక్‌బండ్ మీద ఎన్నో పనికిరాని విగ్రహాలున్నాయన్నారు. రేపట్నుంచీ హైదరాబాద్ రేడియోలో త్యాగరాజ కీర్తనలు ఎవరూ పాడరేమో!

జేసుదాస్ 'వాతాపిగణపతిం భజే..' అంటూ హంసధ్వనిని ఆలాపిస్తే ఎవరికి మతం జ్ఞాపకానికి వస్తుంది? దీక్షితార్ క్రిస్టియన్ కాదు. ఏసుప్రభువు మానవుల్ని మానవులుగా ప్రేమించవద్దని చెప్పలేదు. బడే గులాం ఖాన్ తుమ్రీలో ''సయ్యా గయా పరదేశ్..'' అంటూ గానం చేస్తే పరవశించిన భారతీయులు ''బాబూ ఈ 'సయ్యా' ముస్లిమా, తమిళ అమ్మాయా, గుజరాతీయా?' అని అడగలేదు.మరే దేశంలోనూ, మరే మతంలోనూ, మరే సంస్కృతిలోనూ, మరే కళల్లోనూ లేని అద్భుతమైన భావసమైక్యతను సాధించిన సంస్కృతి –భారతీయ సంస్కృతి. ఇంటిముంగిట పెట్టే ముగ్గుల్లో, పొద్దుటే చేసుకునే కాలకృత్యాల్లో, పసిబిడ్డకు తినిపించే గోరుముద్దల్లో ('చందమామ రావే జాబిల్లిరావే' అని తల్లులకు 750 సంవత్సరాల కిందటే తాయిలం ఇచ్చాడు పదకవితా పితామహుడు అన్నమయ్య), కళాకారుల మాటల్లో, పాటల్లో, ఆటల్లో, ఆలోచనల్లో –అన్నిటిలోనూ భావసమైక్యతను రంగరించిన వైభవం, వారు సాధించిన ఫలితం –అనన్యసామాన్యం.

ఎదుటివాడు చేసే మంచిపనిలో వాడి మతాన్ని, పక్కవాడు అన్నమాటలో వాడికులాన్నీ, ఆకలి తీర్చుకునే అవసరంలో డబ్బునీ, అంతస్థుల్నీ మన అసమగ్రమైన తెలివితేటలతో, స్వలాభాపేక్షతో గీతలు గీసుకుంటున్న నేపథ్యంలో శతాబ్దాల కిందటే ఓ బుట్టేఖాన్‌నీ, ఓ రాఘవరాజ్ భట్‌నీ, ఓ

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

సవాహన్‌బీ దేవినీ, సరోదీ సైకియాలో గిరిజనుల ఉత్సవ సంప్రదాయాన్నీ నిక్షిప్తం చేసి, భౌగోళికమైన ఎల్లల ప్రమేయం లేని భావ సమైక్యతను సాధించిన ఈ సంస్కృతి మూలాలను యిదివరకటికంటే యిప్పుడు యువత తెలుసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది.

శతాబ్దాల పాటు ఈ జాతికి శాంతియుతమైన సహజీవనాన్ని అలవాటుచేసిన ఈ కళలు ఎంతగొప్పవి? ఎంత ముందుచూపు గలవి? జాతిని ఏకీకృతం చెయ్యడానికి, ఒక దేశ సమష్టి ఆలోచనా విధానాన్ని ప్రోదుచేసిన ఇతిహాసాలు, పురాణాలూ ఎంత గొప్ప పునాదులు? మనదేశంలో ఈస్టిండియా కంపెనీలు, బుడతకీచులు వచ్చి దిక్కుమాలిన వ్యాపారాలు చేసి, దోచుకుని, మనకి అక్కరలేని చదువుల్నీ, ఉద్యోగాల్నీ, డబ్బునీ అలవాటు చేశారు. (ఆనాటి వారికి డబ్బు తెలీదు. కరెన్సీని కళ్లతో చూడలేదు. అవసరమూ లేదు. తమ తమ వృత్తులతో, నైపుణ్యంతో, సామర్థ్యంతో సమాజం సమష్టిగా జీవించడమూ, వారి సామరస్యమూ ఆనాటి జీవన విధానం.) అందుకు కళలు దోహదం చేశాయి. కాదు. కళలను అలా మలుచుకున్నారు. ఈ జీనియస్ ప్రపంచంలో మరే సంస్కృతికీ లేదు. (గ్రీసు, ఈజిప్టు, ఇటలీ వంటి దేశాలలో ఏ కాస్తో కనిపిస్తుంది.) 2014 నాటి 'విశాఖ ఉత్సవ్' అందుకు గొప్ప సాక్ష్యం.

సద్గురు శివానందమూర్తిగారి చూపు గొప్పది. ఉదాత్తమైనది. ఆదర్శం అపూర్వమైనది. ఈనాటి యువతకి ఈ ఆలోచన, ఆదర్శం అందేటట్టు చేయాలన్న సంకల్పమే ఈ విశాఖ ఉత్సవ్. వారికి ఈ జాతి ఎల్లవేళలా రుణపడి ఉంటుంది.

(జూలై 28, 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (August 04, 2014) Abhimanamu AdhikAramu అభిమానము – అధికారము

నేను ఎక్కడికి వెళ్లినా –అది ఎయిర్ పోర్టయినా, రైలు స్టేషనయినా, మరేదయినా –నన్ను చూడగానే కుర్రాళ్లు, ఆఫీసర్లు పరుగున వచ్చినా చేతిలో సూట్‌కేసుని అందుకుంటారు. చిరునవ్వుతో పలకరిస్తారు. రైలు స్టేషనయితే విఐపి రూంలో కూర్చోపెట్టి 'కాఫీ కావాలా సార్?' అని అడుగుతారు. ఈ పని మరొకరికీ చేస్తారు. నిజానికి ఆ 'మరొకరికి' మరింత భయంగా చేస్తారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు. నిజానికి వీరెవరూ నాకీ మర్యాద చెయ్యనక్కరలేదు. కాని చేస్తారు. కారణం –వారికి నా పట్ల గల అభిమానం. మిగతావారికి చెయ్యడానికి కారణం –వారి అధికారం. అయిదేళ్ల తర్వాత వారి పెట్టెలు వారే మోసుకోవాలి. కాని నాకిచ్చే మర్యాద నేను జీవితమంతా కష్టపడి సంపాదించుకున్నది. వాళ్లు అభిమానంతో యిస్తున్నది. అధికారం మన స్వేచ్ఛను భంగపరిచే శక్తి. అభిమానం తమ ఆనందాన్ని ప్రదర్శించే మర్యాద.

నిజానికి వారికా అధికారం ఇచ్చింది మీరూ, నేనూ. ఆ ఆలోచనవారిని మరింత ఒదిగేటట్టు చేయాలి. వారు అనుభవించే ప్రత్యేక మర్యాదలు –వారు మనకి చెయ్యగల, చెయ్యవలసిన బాధ్యతల్ని దృష్టిలో పెట్టుకుని మనం కల్పించింది. ఎంపీగారు పార్లమెంటుకి వెళ్లాలి. అది మనకి ఉపయోగం. మనకంటే ఒకడుగు ముందు వెళ్లడం న్యాయం. క్యూలో అతనికి మినహాయింపు. ఆయన గొప్పతనానికి కాదు. ఆయన అవసరానికి. అవసరాన్ని అవకాశం చేసుకుని, ప్రత్యేక మర్యాదల్ని హక్కులుగా భావించే చాలామందిని మొన్ననే ఓటరు నిర్దాక్షిణ్యంగా గద్దెదించాడు.

ఓ తెల్లవారుఝామున హైదరాబాద్ ఎయిర్ పోర్టులో ఒకాయన పెద్ద పెద్ద కేకలు పెడుతూంటే విమానాశ్రయం అంతా షాక్ అయి చూసింది. ఆయన రాజకీయ నాయకుడు. రాత్రి తాగిన మందు దిగక –పొద్దుటే నిద్రమత్తులో ఎయిర్ పోర్టుకి వచ్చారు. వ్యక్తుల్ని తణిఖీ చేసే ఉద్యోగి ఉత్తర హిందూదేశంవాడు. ఈయన గొప్పతనం తెలీదు. జేబులు తణిఖీ చేస్తున్నాడు. అతనిమీద ఒంటికాలుతో లేచాడు. అదీ సీను. అమెరికాలో మన రాష్ట్రపతి అబ్దుల్ కలాంగారిని రెండుసార్లు ఇలా తణిఖీ చేసిన విషయం విన్నాం. ఆయన చెప్పలేదు. మరెవరో చెప్పారు.

నిజానికి ఆ ఉద్యోగి చేసేది బాధ్యత. మనకి ఉపకారం. మన శ్రేయస్సు, ప్రయాణీకుల శ్రేయస్సు దెబ్బతినకుండా జాగ్రత్త. నిజానికి ఈ నాయకుడు –ఏమయినా విచక్షణ ఉంటే అతణ్ణి ప్రోత్సహించాలి. కాని మన నాయకుల ఫద్|ష లోనే ఆ దరిద్రం ఉంది. అధికారం జన్మహక్కుగా భావించే మధ్యంతర సిరిమంతులు వీరు. చిన్న చేతి సంచీని ఎయిర్ పోర్టు ఉద్యోగి తీసుకురాగా –చేతులూపుకుని ఆలశ్యంగా విమానం ఎక్కే ఎందరో రాజకీయ నాయకుల్ని నాకు తెలుసు.

ఇది ఢిల్లీదాకా వర్తిస్తుంది. ఈ నాయకులకంటే వారి చెంచాల వీరంగం వర్ణనాతీతం. మర్యాదని పాటించే నాయకుల అనుచరులు –ఈ అరాచకానికి పూనుకోరు. నాయకులకే మర్యాద తెలియకపోతే చెంచాలకేం తెలుస్తుంది?

మొన్న టీవీలో చూశాను. గుజరాత్ గవర్నరు –కమలా బేణీవాల్ అనే ముసలావిడ –తన హయాంలో అహమ్మదాబాదు నుంచి తన సొంతవూరు జైపూర్‌కి వెళ్లడానికి కేవలం 53 సార్లు గవర్నమెంటు విమానాన్ని వాడారట. 277 గంటలు విమానంలో ప్రయాణం చేశారట. పదవిలో 500




రోజులు ఇలాంటి పర్యటనల్లో గడిపారట. మరొక అద్భుతమైన నాయకురాలు –మన మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్. ఆమె తమ్ముడు ఈ మధ్యనే ఒక హత్యకేసులో అరెస్టయారు. (పరవాలేదు. అంత పెద్ద నాయకురాలి తమ్ముడు అంత పెద్దవాడు కాకపోవచ్చు. కాలేకపోవచ్చు. తప్పులేదు.) కాని ఆవిడ తన హయాంలో విదేశీ ప్రయాణాలకు –సకుటుంబంగా వెళ్లడానికి కేవలం 18.08 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. తన అయిదేళ్ల పదవిలో 22 దేశాలు –12 విదేశీ యాత్రలు –205 కోట్లు ఖర్చయింది. ఇది మరొక రకమయిన అధికార దుర్వినియోగం. ఇప్పుడు మూడు ఉదాహరణలు చెప్పి –ఈ కాలమ్ ముగిస్తాను. ఈ విషయాన్ని లోగడ చెప్పినట్టు గుర్తు. అయినా మరోసారి చెప్పుకుంటే తప్పులేదు. కాగా మంచికి పునరుక్తి దోషం అంటదు.

ఇవాళ ముఖ్యమంత్రుల వెనక ఎంతమంది వంధిమాగధులు, చెంచాలు తిరుగుతూంటారో మనం చూస్తున్నాం. సంవత్సరాల కిందట ఒక ముఖ్యమంత్రిగారికోసం రాధారీ బంగళా బయట చాలామంది వేచి ఉన్నారు. లోపల్నుంచి ముఖ్యమంత్రి రావడం ఆలశ్యమవుతోంది. కారణం – ఆయన లాల్చీకి బొత్తాం తెగిపోతే ఒక నౌఖరు ఆయన వొంటిమీద చొక్కాకి బొత్తాం కుడుతున్నాడు! (ఒక ముఖ్యమంత్రి ఈ మధ్యనే 800 జతల బట్టలు కొన్నవార్త పేపర్లో వేశారు!) ఈ ముఖ్యమంత్రి పేరు టంగుటూరి ప్రకాశం. ఆయన జేబులో డబ్బుండదని బయట ఒకాయన ఆయన రైలు టిక్కెట్టుకి డబ్బు ఒక సహచరుడికిచ్చి "ఆయన డబ్బు పుచ్చుకోరు. టిక్కెట్టు కొని జేబులో పెట్టమ"ని చెప్పి వెళ్లాడు!

చాలా సంవత్సరాల కిందట –నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉపన్యాసానికి వెళ్లాను. మరో ఉపన్యాసకులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు. ఆయన చేతిలో ఒక జత బట్టలున్న ఖద్దరు సంచీ. సభ అయాక నేను ఎక్కిన కారులో ఆయన్ని తీసుకెళ్లి బస్సుస్టాండులో దింపాం. మరొక్కసారి – ఆయన ఎమ్మెల్యే. ఈ తరం ఎమ్మెల్యేలకి రూటు బస్సులలో ప్రయాణం ఎలావుంటుందో ఎరగరేమో! వారు అంత:పురాలలో పుట్టివుండరు. అయిదేళ్ల తర్వాత అక్కడ ఉండరు. కాని వారి ఫద్|ష అది.

మరొకాయన సాయంకాలం 7 గంటలకి తన ఆఫీసు మెట్లు దిగుతున్నాడు. రెండో ఫ్లోరు దగ్గర ఒకావిడ ఒంటరిగా నిలబడి ఉంది. ఎందుకు? లిఫ్టు పనిచెయ్యడం లేదు. ఆయన బాస్. ఆమె వద్దని వారిస్తున్నా ఆమెతో ఆగి, స్వయంగా ఆమె కారుదాకా వచ్చి ఆమెని కారెక్కించి మరీ వెళ్లాడు. ఆయన పేరు జే.ఆర్.డి. టాటా. ఆవిడ సుధ. తర్వాత ఇన్ఫోసిస్ నారాయణమూర్తి గారిని పెళ్లాడి సుధామూర్తి అయారు. మరో కథ.

కేరళలో తుంబ అంతరిక్ష పరిశోధన కేంద్రంలో ఒక సైంటిస్టు పనిచేస్తున్నా డు. ఆఫీసుకెళ్తే రాత్రి ఏ పదిగంటలకో ఇల్లు చేరుతున్నాడు. పిల్లలకి సినీమాకి వెళ్లాలని ముచ్చట. ఓ రోజు –ఉండబట్టలేక భార్య చెప్పిం ది. ఆయన బాధపడిపోయాడు. ఆ సాయంకాలం పిల్లల్ని రెడీగా ఉంచమన్నాడు. అయిదుగంటలకి వచ్చేస్తానన్నాడు. ఆఫీసుకి వెళ్లి బాస్‌తో చెప్పాడు –ఆ సాయంకాలం 5 గంటలకి ఇంటికి వెళ్లి పిల్లల్ని సినీమాకి తీసుకువెళ్తానని. బాస్ ఆనందపడ్డాడు. నిజానికి ఉద్యోగం అయిదువరకే. ఆయన పర్మిషన్ అడగనక్కరలేదు. ఆ రోజూ ఎప్పటిలాగే పనిలో మునిగిపోయాడు సైంటిస్టు. వాచీ చూసుకునేసరికి రాత్రి తొమ్మిదయింది. భార్య, పిల్లలు గుర్తుకొచ్చి సిగ్గుపడిపోయాడు –మాట చెల్లించలేనందుకు. దిగాలుగా ఇంటికి వచ్చాడు. భార్య ఒక్కతే ఉంది. "పిల్లలేరీ?" అన్నాడు. "సినీమాకు వెళ్లారు" అందావిడ. ఆశ్చర్యపోయాడు. "ఎవరు తీసుకెళ్లారు!" అడిగాడు. "సాయంకాలం మీ బాస్ వచ్చి పిల్లల్ని సినీమాకు వెంటబెట్టుకు వెళ్లారు" అన్నది భార్య. సైంటిస్టు

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

నిర్ఘాంతపోయాడు. ఆ బాస్ పేరు అబ్దుల్ కలాం. తర్వాత ఈ దేశానికి రాష్ట్రపతి అయారు. అంతేకాదు. పైన చెప్పిన ఇద్దరూ ఈ దేశంలో 'భారతరత్న'లయారు.

అధికారాన్ని హక్కుగా భావించడం కుసంస్కారం. దుర్వినియోగం. గవర్నరుగారి విచ్చలవిడితనం దోపి డీ. విచక్షణారాహిత్యం. ప్రశ్నించవలసినంత దుర్మార్గం. ఎదిగినకొద్దీ ఒదిగే పెద్దరికం విస్తరిస్తుంది. విశ్వరూపం దాలుస్తుంది. ఉదాత్తమౌతుంది. వ్యక్తుల్ని ఆకాశాన నిలుపుతుంది. అభిమానం ఎన్నికలలో దొంగదారిన దక్కించు కునే దొంగ సొమ్ముకాదు. పదవుల్ని అడ్డం పెట్టుకుని కొల్లగొట్టే మధ్యంతర సిరికాదు. అవసరమయితే కష్టపడి, నష్టపడి ఎదుటి వ్యక్తి మనసెరిగి మసిలే మహానుభావుల కొంగుబంగారం. అందుకు ఉదాహరణగా –రెండు పేర్లు –జె.ఆర్.డి.టాటా, అబ్దుల్ కలాం.

( ఆగస్టు 4 ,  2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (August 11, 2014) Maataki Teralu మాటకి తెరలు

ప్రఖ్యాత సోషియాలజిస్టు ఆల్విన్ టాఫ్లర్ చెప్పినమాట. ఈ భూమి మీద మానవుని ఉనికిని గత 50,000 సంవత్సరాలలో పరిశీలిస్తే –ఒక మనిషి జీవిత పరిమితి 61 సంవత్సరాలనుకుంటే –మానవుడు 800 జీవితకాలాల నుంచీ ఈ భూమిమీద జీవిస్తున్నాడు. షాక్ అయే విషయం – అందులో 650 జీవితకాలాలు గుహల్లో గడిపాడు. గత 150 జీవితకాలాల నుంచే గుహలనుంచి బయటకు వచ్చాడు. అదెలా సాధ్యమయింది? మాట కారణంగా. ఒకరితో ఒకరు తమ ఆలోచనలను పంచుకునే శక్తిని, వెసులుబాటునీ పెంచుకున్న కారణంగా. ఈ ఒక్క కారణమే మనిషికీ జంతువుకీ తేడాను నిర్ణయించేది. మనిషి ఆలోచిస్తాడు. ఆలోచనను చెప్పగలుగుతాడు. జంతువు చెప్పలేదు. అదీ అతని శక్తి. ఈ శక్తి యొక్క పరాకాష్ట –కళ. అంటే గొప్పగా చెప్పడం. బలంగా చెప్పడం. ఆవేశంగా చెప్పడం. అన్నిటికన్నా ముఖ్యం –అర్థమయేలాగ చెప్పడం. ఈ పనిని మనిషి గత మూడు జీవితకాలాల నుంచే సమర్థవంతంగా చేస్తున్నాడట. ఇక్కడ ఆల్విన్ టాఫ్లర్‌ని అటకెక్కించేద్దాం.

ఆఫ్రికా మేక తెలుగు మేకతో తనగోడు చెప్పుకోలేదు. తమిళం ఎద్దు హిందీ ఎద్దు కష్టసుఖాలను అర్థం చేసుకోలేదు. కాని ఆఫ్రికా మనిషి –కాస్త ప్రయత్నిస్తే తెలుగు మనిషితో మాట్లాడగలడు. తమిళం మనిషి హిందీ మనిషి కష్టసుఖాలను తెలుసుకోగలడు. తెలుసుకోగలగడమే సమిష్టి జీవనం అర్థం. ప్రయోజనం. అవకాశం కూడా. జాతి సమైక్యంగా ఉండాలంటే అందరూ ఒక ఆలోచన చెయ్యకపోయినా, చెయ్యలేకపోయినా – ఒక భాష మాట్లాడాలి. ఉపాధి పేరిటో, మంచి జీవితానికి రుచిచూసో, తప్పనిసరి అనిపించో గత 200 సంవత్సరాల పైగా ఆ పని ఇంగ్లీషు చేసింది. 1889 గురజాడ అప్పారావుగారి 'కన్యాశుల్కం' లో అగ్నిహోత్రావధాన్లు పెళ్లాం వెంకమ్మ గిరీశాన్ని తన కొడుకుతో ఇంగ్లీషులో మాట్లాడమంటుంది. వేదం చదువుకుంటున్న కరటక శాస్త్రి శిష్యుడు అదిచూసి పొంగిపోతాడు. ఇంగ్లీషు గ్లామరు, అవసరం అప్పుడే వంటబడుతున్న రోజులు. ఇప్పుడు మంచి చెడ్డల గురించి బేరీజు వేస్తున్నాం కాని ఆసేతు హిమాచల పర్యంతం ఇంగ్లీషు నేర్చుకునే అవసరాన్ని, అవకాశాన్ని బ్రిటిష్‌వారు కల్పించి విజయం సాధించారు. తర్వాత మనకి స్వాతంత్ర్యం వచ్చింది. మనకి నచ్చినది నచ్చినట్టు చేసుకొనే హక్కు వచ్చింది. దేశాన్నంతిటినీ ఏకీకృతం చేసేది భాష అని గుర్తించిన పెద్దలు 'హిందీ'ని జాతీయ భాష అన్నారు. కాని మనం స్వతంత్రులం కదా? ఇప్పుడెందుకు ఒప్పుకుంటాం? ఆనాడు బ్రిటిష్‌వారి మాట 'వచ్చినట్టు' విన్నాం. నేర్చుకున్నందుకు గర్వపడ్డాం. గర్వంగా కుండలుచేసే కుమ్మరి 50 రూపాయల ఉద్యోగం చేస్తున్నందుకు అలనాడు గర్వంగా 'దవాలా' సర్దుకున్నాడు. వేదాన్ని వదిలేసి 'ప్లీడరు గుమాస్తా' అయిన పంతులుగారు ఏనాడూ చూడని, అవసరంలేని కరెన్సీని లెక్కపెట్టుకుని పొంగిపోయాడు. పరవాలేదు. అందరూ ఒద్దికగా ఒక్క భాషమీద నిలబడ్డారు.

కాని స్వతంత్ర భారతదేశంలో 'మాకు హిందీ వద్దు' అని బస్సులు తగలెట్టి, ఆస్తులు కూల్చి గవర్నమెంటు తలవొంచారు. 40 ఏళ్ల ద్రవిడ పార్టీలు దక్షిణాదిన అలా తలవొంచగలిగిన కారణంగానే పదవిలోకి వచ్చాయి. ఇక్కడ విజయం వ్యవస్థ కాదు. ఒక వ్యవస్థని కూల్చడం. మనం స్వతంత్రులం కదా? 67 సంవత్సరాల తర్వాత కూడా మనం హిందీ చదువుకోము. ఎందుకు? చదువుకోకపోవడం మన హక్కు కనుక. అది హిందీ కనుక. అది మరొక భాషని మన మీద రుద్దడం కనుక. అన్నిటికీ మించి –ఎదిరించి తలవొంచడం రాజకీయమైన విజయానికి గుర్తు కనుక. ఇది మెజారిటీని దుర్వినియోగం చేసుకునే దరిద్రం.





మొన్న కలకత్తానుంచి విశాఖపట్నం విమానంలో వస్తున్నాను. రుమేనియానుంచి వచ్చిన పైలెట్ విమానం నడుపుతున్నాడు. విమానం సముద్రాన్ని దాటి నగరం మీదకి వచ్చి దాదాపు నేలమీద వాలుతుందనగా –ఉన్నట్టుండి ఆకాశంలోకి ఎగిరింది. మేం షాక్ అయాం. రుమేనియా పైలెట్ మాట విశాఖపట్నం రాడార్‌ని చూస్తున్న అప్పలకొండకి అర్ధం కాలేదా? మాకు వొళ్లు చల్లబడింది. అర్ధం కాకపోతే 168 మంది ప్రాణాలు బలి అయిపోతాయి. ఓ గొప్ప గుండె జబ్బు నిపుణుడు ఉన్నాడు. అతను బెంగాలీవాడు. ఆపరేషన్ టేబులు మీద పేషెంటు గుండెని తెరిచారు. రక్తం పోతోంది. తెలుగు రక్తం గురించి బెంగాలీ రక్తం గుర్తు పట్టలేదు. టేబిలుమీద పేషెంటు ఏమవుతాడు? భాష కారణంగా ఒక గొప్ప నిపుణుడి ప్రత్యేకత మరొకరికి అందకుండా తెరలు దించుతున్నామా? పంజాబులో గుడ్డివాడు రోడ్డు దాటుతున్నాడు. ఎదురుగా బస్సు వస్తోంది. తమిళం అయ్యరుగారికి తెలుస్తోంది. కాని ఆ క్షణంలో గుడ్డివాడికి ఎలా చెప్పాలో తెలీదు. తెరలు.

విజ్ఞానం యొక్క గొప్ప ప్రయోజనం అజ్ఞానం ఎల్లలు చెరిపేయడం. మానవశ్రేయస్సుని వీలయినంత విస్తృతం చేయడం. ఆ పనిని, దాని అవసరాన్ని ఇంగ్లీషువాడు గుర్తించి, సాధించినట్టుగా మరెవరూ చేయలేదు. మీకు ఇంగ్లీషు వస్తే వేదాలు చదువుకోవచ్చు. భగవద్గీత చదవొచ్చు. శుశ్రుతుడి కృషిని తెలుసుకోవచ్చు. అన్నమాచార్య పదాలు పాడుకోవచ్చు. చెలంగారి నవలని చదువుకోవచ్చు. కాఫ్కా కథని చదవొచ్చు. టర్జినీవ్ రచనల్ని, గెలీలియో పరిశోధనల్ని తెలుసుకోవచ్చు. ఇవాళ ఒక్క ఇంగ్లీషు పెట్టుబడిగా దాదాపు ప్రపంచంలో ఏమూలకయినా వెళ్లి కాలం గడపవచ్చు. భాష తెలీని జపాన్, ఇటలీ, థాయ్‌లాండ్ వంటి దేశాలలో కూడా కనీసం ఒక్కరినయినా ఇంగ్లీషు తెలిసే దుబాసీలను ఆయా సంస్థలలో ఉంచుతారు.

నాకీ మధ్య ఓ మిత్రుడు ఈ మెయిల్ పంపించాడు. సంస్కృత భాష మనమెదడులో ఏదో ప్రత్యేకతను పరిపుష్టం చేస్తుందట. ఒక విదేశీ ప్రముఖుడు మన దౌత్య అధికారిని అడిగాడట: "ఏమయ్యా, మీ దేశంలో అంత గొప్ప భాష –సంస్కృతం –ఉందికదా. దాన్ని అభివృద్ధి చేసుకోరేం?" అని. దౌత్య అధికారి కంగారు పడి: "మాది సెక్యులర్ వ్యవస్థసార్. ఆ భాష మతానికి సంబంధించినది. ముట్టుకోం" అన్నాడట. శుశ్రుతుడు, వరాహమిహిరుడు, ధన్వంతరి మొదలైనవారంతా మతానికి సంబంధించినవారు కాదుబాబోయ్! అని ఈ తరానికి ఎవరు చెప్తారు? ప్రజాభిప్రాయంలో మెజారిటీ లేనిదానిని అటకెక్కించడం శ్రేయస్కరం.

మన మెజారిటీలో మూర్ఖత్వం వుంది. తాత్కాలిక ప్రయోజనం ఉంది. అందుకే హెన్రిక్ ఇబ్సన్ దాన్ని "ఇనిమీ ఆఫ్ ది పీపుల్" అన్నాడు. హిందీని మన స్వేచ్ఛ పేరిట దూరం చేసుకుని, చేసుకున్న కారణానికే ప్రభుత్వాలను గద్దె దించే నిర్వాకం వెలగబెట్టిన మనం –200 సంవత్సరాలు తప్పనిసరిగా మీదపడి, నేర్చుకోవడాన్ని ఒక ఘనతగా, అవసరంగా, తప్పనిసరిగా భావించిన ఇంగ్లీషుని మన 'స్వేచ్ఛ' పేరిట అటకెక్కించడం ఏమి సబబు? అనిపిస్తుంది నాకు.

తేలుకుట్టింది. పక్కింటి శత్రువు దగ్గర మందు ఉంది. ఆయన శత్రువుకనుక ఆ మందు వాడననుకోవడం ఏం తెలివి? ఆ రోజుల్లో మహాత్మాగాంధీ, రైట్ ఆనరబుల్ శ్రీనివాసశాస్త్రి, సర్వేపల్లి రాధాకృష్ణన్, అంబేద్కర్, బాలగంగాధర తిలక్, పరమహంస యోగానంద ఈ మాట అనుకుని ఉంటే మనం ఎక్కడ ఉండేవాళ్లం?

మనకి ఇంగ్లీషు వద్దనడం ఏరుదాటాక తెప్ప తగలెయ్యడం వంటిదని అనిపిస్తుంది. ప్రపంచాన్ని తన పరిధిలోకి తెచ్చుకున్న ఓ గొప్ప సంస్కృతిని, ఆ భాషద్వారా ఒడిసిపట్టుకుందాం. మన మెజారిటీ శక్తి –భాష కారణంగా మన మధ్య తెరలు దించకూడదు. ఈ ఒక్క కారణానికే ఆ రోజు ఈస్టిండియా కంపెనీ, డచ్చి వ్యాపారులు మన దేశాన్ని కొల్లగొట్టారు. మన పెద్దలు బ్రిటిష్‌వారిని వారి ఆయుధంతోనే ఓడించారు. మనం వారి ఆయుధంతోనే ప్రపంచాన్ని జయిద్దాం. భాష ద్వారా వారు సాధించిన ప్రయోజనాన్ని వారు నేర్పిన విద్యతోనే సాదిద్దాం. ఇంగ్లీషుని వద్దని మనం ఒక గొప్ప ప్రపంచాన్ని అటకెక్కిస్తున్నాం.

ప్రాంతీయ అభిమానం దురభిమానం కాకూడదు. ఆయా ప్రాంతీయ భాషల్లో చదువుకున్నవారు పట్టణాల్లో చదువుకున్నవారితో పోటీ పడలేకపోతే వారి సామర్థ్యాన్ని పెంచే అవకాశాలు కల్పించండి. గుర్రం 50 అడుగులు కొండదాటి గెంతాలి. గెంతే శక్తిలేకపోతే గుర్రం శక్తిని పెంచాలి –కొండ ఎత్తుని తగ్గించడం కాదు. మనకి అలవాటులేని, అర్థంకాని భాష పట్ల ఆనాడు బ్రిటిష్ పాలకులు రుచినీ, నేర్చుకోవడం వల్ల ప్రయోజనాల్ని చూపి ఎలా ప్రోత్సహించారో గుర్తుపట్టండి.

పార్లమెంటులో మనకి మరుగుజ్జు నాయకులున్నారు. పిల్లల అసమర్థతకి అనువుగా ఒక గొప్ప 'అవకాశాన్ని' కుదించాలని ప్రయత్నిస్తున్నారు. దూరదృష్టిలేని నాయకమ్మన్యుల విన్యాసాలివి. విస్తృతి, వికాసం, అవకాశం, అవసరం కారణంగా ఇప్పటికే మన జీవితాల్లోకి తొంగిచూసిన 'ఇంగ్లీషు' ఓ గొప్ప వరం. దాన్ని గత 67 సంవత్సరాలుగా చూస్తున్నాం. ప్రాంతీయత పేరిట తెరలు దించి ఒక రుమేనియా పైలెట్, ఒక బెంగాలీ వైద్య నిపుణుడు, ఒక తమిళ పర్యాటకుడి సేవల్ని నష్టపోవద్దు. నా మాటలు చాలామందికి నచ్చకపోవచ్చు. కాని ఓ గొప్ప భాషని అద్భుతంగా మరే దేశమూ సాధించలేనంత గొప్పగా ఒడిసిపట్టుకున్న భారతదేశం ప్రాంతీయత పేరిట దాని ప్రాముఖ్యాన్ని కుదించడం దురదృష్టమని నేను భావిస్తాను. ఇంగ్లీషు భాషలేకపోతే రవీంద్రుని 'గీతాంజలి', ఆర్.కె.నారాయణ్, రాజారావు, స్వామి రామా రచనలు, అద్భుతమైన తీర్పుల్ని కళాఖండాలను చేసిన వి.ఆర్.కృష్ణయ్యర్ ప్రతిభా పాటవాలు, కమలాదాస్ కవితలు, నిన్న మొన్నటి చేతన్ భగత్ రచనలు ఏమయేవని నేను వాపోతాను. ఇప్పటికీ చాప్లిన్ ఆటోబయోగ్రఫీ, డిలన్ థామస్ కవితా, ఆర్థర్ మిల్లర్ నాటకాలు, అరవిందుల 'సావిత్రి', జిడ్డు కృష్ణమూర్తి ప్రసంగాలు, గాంధీ ఆత్మకథ, ఎమిలీ బ్లాంటే, షా, ఆస్కార్ వైల్డ్, ఎమిలీ డికిన్సన్ చదివినప్పుడల్లా ఇంగ్లీషు భాష అనే ఒక్క వరాన్ని ఇచ్చినందుకు బ్రిటిష్‌వారికి మనస్సులో కృతజ్ఞతలు చెప్పుకుని పులకిస్తూ ఉంటాను.

( ఆగస్టు 11 , 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (August 18, 2014) Jaihind జైహింద్

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 67 సంవత్సరాలయింది. ఒక వ్యక్తి జీవితంలో అది వృద్ధాప్యం. ఒక వ్యవస్థ జీవనంలో అది పరిణతి. ఈ 67 ఏళ్లలో ఏం జరిగింది? ప్రజాస్వామ్యాన్ని ఆసరాగా చేసుకుని దేశాన్ని దోచుకునే బెల్లింపునీ, చాకచక్యాన్నీ పెంచుకునే శక్తులు రెచ్చిపోయి, మెజారిటీని బలం చేసుకుని రెచ్చిపోయే రోజులొచ్చాయి.

ఈ దేశంలో మకుటాయమానంగా నిలవగల ఒక కార్పొరేట్ సంస్థ అధిపతి సహారా సుబ్రతా రాయ్ దేశానికి కోట్ల రూపాయలు బాకీపడి గత రెండు నెలలుగా జైల్లో ఉన్నారు. అలాంటి పనిచేసిన మరొక కార్పొరేట్ సంస్థ అధిపతి సత్యం రామలింగరాజు– కొన్ని సంవత్సరాలు జైల్లో ఉన్నారు. ఒక కేబినెట్ మంత్రి, ఒక మాజీ ముఖ్యమంత్రి, ఒక ముఖ్యమంత్రి కూతురు జైలుకెళ్లి వచ్చారు. ఒక రాష్ట్రం ప్రతిపక్ష నాయకుడు 11 నెలలు జైల్లో ఉన్నారు. ఒక గవర్నరు రాజ్‌భవన్‌లో శృంగారం నడిపారు. ఒక 87 ఏళ్ల గవర్నరు అధికార దుర్వినియోగానికి బర్తరఫ్ అయారు. ఒక ముఖ్యమంత్రి (జయలలిత) తాను పదవిలో ఉండే అర్హతలేదని కోర్టు శాసిస్తే ఒక అనుచరుడు (పన్నీర్ శెల్వం) ను కుర్చీలో కూర్చోపెట్టి పాలనను సాగించారు. మరోనాయకుడు లల్లూ ప్రసాద్ ఇదే కారణానికి వంటింట్లో ఉన్న తన భార్య (రాబ్రీ దేవి)ని అందలం ఎక్కించారు. తను విదేశీ పౌరురాలన్న కారణానికి ఓ పార్టీ అధ్యక్షురాలు ప్రధానమంత్రినే కుర్చీలో కూర్చోపెట్టి వెనుకనుంచి అవినీతి పాలనని కొనసాగించారు. సుప్రీం కోర్టు తిరస్కరించిన ఒక అవినీతి పరుడయిన న్యాయమూర్తిని ప్రధాని హైకోర్టు న్యాయమూర్తిని చేశారని ఒక మాజీ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తే వెల్లడించారు.

గూండాలూ, రేపిస్టులూ, కుట్రదారులూ, అవినీతిపరులూ గర్వంగా శాసనసభల్లో బారులు తీరారు. బట్టలిప్పుకుని కుర్చీలమీద వీరంగం చేశారు. కాస్త అవినీతిని కొనసాగిస్తే తప్పులేదని నాయకులు ఉద్యోగులకు హితవు చెప్పారు. ఈ పాలక వ్యవస్థకి దశాబ్దాలుగా వెన్నెముకలాగ నిలిచిన ఐయ్యేయస్‌లు నాయకుల అవినీతితో రాజీపడి తలలువొంచుకుని దయనీయంగా జైళ్లకు బారులు కట్టారు. ఈ దేశపు ధనాన్ని ఎందరో నాయకులు, పెద్దలు విదేశీ బాంకులకు తరలించారు. మైనారిటీలను మైనారిటీ నాయకులే దోచుకున్నారు. చట్టం అంటే భయం పోయిన నరరూప రాక్షసులు నిరాటంకంగా రేపులు చేసి, హత్యలు చేస్తున్నారు. నీతికి నిలబడే ఐయ్యేయస్‌లు ఆరు నెలలలో 40 సార్లు బదిలీలవుతున్నారు. ఐపీయస్‌లు మానభంగాలు చేసి కోర్టు బోనుల్లో నిలబడుతున్నారు. మానభంగాలు కుర్ర చేష్టలని పెద్ద పెద్ద నాయకులు కితాబులిస్తున్నారు. ప్రతిపక్షాల నాయకుల్ని నిర్ధాక్షిణ్యంగా మనుషుల్ని పంపి రేపులు చేయిస్తామని బహిరంగంగా నాయకులు బెదిరిస్తున్నారు. అలా బల్లగుద్దిన నాయకులతో ఆయా పార్టీల నాయకులు గ్రూపు ఫోటోలలో నిలబడుతున్నారు. వెయ్యి రూపాయల లంచం తీసుకున్న ఉద్యోగి అరెస్టవుతున్నాడు. కోట్లు దోచుకున్న నాయకుడు పదవుల్లో కూర్చుంటున్నాడు. 'సుజలాం సుఫలాం మలయజ శీతలాం..' అంటూ గర్వంగా ఈ దేశ స్వాతంత్ర్యాన్ని ఆహ్వానించిన సగటు మనిషి ఈ అవ్యవస్థలో దారి తెలీక కకావికలవుతున్నాడు. ఇది దయనీయమైన పరిస్థితి.




gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

మహామహుల, త్యాగధనుల సదుద్దేశాలలోనే వంకరదారులు వెదికి, ఆ దారుల్ని రాజమార్గం చేసుకున్న నాయకమ్మణ్యుల స్వైరవిహారం పత్రికల్లో దైనందిన వార్తా విశేషాలవుతున్నాయి. ప్రపంచంలో 177 అవినీతిపరమయిన దేశాల జాబితాలో మన దేశం 94వ స్థానంలో ఉంది. అయితే ఈ శుభతరుణంలో –ఈ చీకటి కథలనే తలుచుకు కృంగిపోనక్కరలేదు. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్యమయిన భారతదేశం చాలాకారణాలకి గర్వంగా తలయెత్తుకునే స్థితిలోనే ఉంది. ఎవరు ఏం చేసినా, చెయ్యకపోయినా –ఈ వ్యవస్థ ఏనాడూ ప్రజాస్వామ్యం మీద విశ్వాసాన్ని కోల్పోలేదు. (ఒక్కసారి –ఒకే ఒక్కసారి తన పదవిని, పాలనని కాపాడుకోవడం కోసం ఇందిరాగాంధీ భయంకరమైన తప్పటడుగువేసి ఎమర్జెన్సీని విధించారు). అయితే దేశం తన ప్రతిఘటనను ప్రకటించి ఎదిరించింది.

ఎన్ని అసంతృప్తులూ, అపశృతులూ ఉన్నా వ్యవస్థలో ప్రజాస్వామ్య ధర్మానికి ఈ దేశం తిలోదకాలివ్వలేదు. ఈ ఒక్క విశేషం చాలు ఈ వ్యవస్థ పరిణతికీ, 'సమాజ ధర్మం' పట్ల విశ్వాసానికీ తలమానికంగా నిలవడానికి. మనతో పాటే స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న పొరుగుదేశం – పాకిస్థాన్ 1958 నుంచి కనీసం మూడుసార్లు సైనికాధిపతులు ప్రజాస్వామికంగా ఎన్నికయిన వ్యవస్థని తొలగించి –మిలటరీ పాలనని చేపట్టారు. కొన్ని దశాబ్దాల పాటు మిలటరీ పాలకులు నిరంకుశంగా ఆ దేశాన్ని పాలించారు. ప్రజలు ఎన్నుకున్న ఒక ప్రధానిని ఒక మిలటరీపాలకులు ఉరి తీయించారు. ఇవికాక పాలక వ్యవస్థని కూలదోయడానికి ఎన్నోసార్లు పితూరీలు జరిగాయి. ప్రధాని కావలసిన బేనజీర్ భుట్టోని పట్టపగలే దారుణంగా హత్య చేశారు. ఇప్పటికీ ఆ దేశంలో తమ దేశీయులే దారుణంగా దాడులు జరిపి మారణకాండని సృష్టించే కథలు ప్రతిదినం చదువుతున్నాం. ఒక వ్యవస్థ పరిణతి చాలని స్థితికి ఇది నిదర్శనం.

శాస్త్రీయ పరిజ్ఞానంలో, అంతరిక్ష యానంలో, పురోగతిలో, కళలలో, తాత్విక చింతనలో, ఉదాత్తతలో –భారతదేశం ఇప్పటికీ ప్రపంచ దేశాలలో కరదీపికగా ఉంది.

అన్నిటికంటే తలమానికంగా నిలిచే గొప్ప పరిణామం –గొప్ప పరిణతి –ఇటీవల వోటరు ప్రదర్శించినది. ప్రజాస్వామ్యం పేరిట చదువురాని నేలబారు మనిషి చేతిలో వోటుని ఉంచితే ఎలా దుర్వినియోగం చేసుకోవచ్చునో –తెలివైన దోపిడీదారు దాదాపు 65 సంవత్సరాలు పథకాలు వేశాడు. కాని, ఆ దశని వోటరు దాటాడు. నానాటికీ పెచ్చురేగిపోతున్న అవినీతి నాయకుడిని ఎలా గద్దె దించాలో, ఎందుకు గద్దె దించాలో, ఆ శక్తి తన చేతుల్లో ఎంత ఉందో వోటరు గుర్తుపట్టాడు. తన అసంతృప్తినీ, ఆగ్రహాన్నీ, తనకు జరిగే అన్యాయాన్నీ, నయవంచననీ, నాయకుల బుకాయింపునీ నిర్దాక్షిణ్యంగా, క్రూరంగా ఎదుర్కొన్నాడు. నిర్ద్వంద్వంగా సమాధానం చెప్పాడు.

ఈ దేశంలో కనీవినీ ఎరగని అవినీతికి, ఆత్మవంచనకి, దోపిడీకి, స్వార్థపరత్వానికి ఆటపట్టయిన ప్రభుత్వాలను, పార్టీలను సోదిలోకి లేకుండా తుడిచిపెట్టాడు. దశాబ్దాలుగా బొర్రలు పెంచుకుని నీతివాక్యాలు చెప్తూ, కాలికింద గోతులు తవ్వే నాయకులకు నిలువనీడలేకుండా చేశాడు. అడ్రసులే గల్లంతు చేశాడు. రాష్ట్రాలలో ఆ పార్టీల ఉనికినే సమూలంగా తుడిచిపెట్టాడు. ఇది వోటరు విజ్ఞతకీ, కోపానికీ, నిస్సహాయతను ఆయుధంగా మలుచుకునే విచక్షణకీ నివాళి. ఇవాళ అవినీతిపరుడిని రోడ్డుమీద నిలిపే మాధ్యమాలు తోడు నిలిచాయి. వోటరు తన శక్తిని గ్రహించాడు. తన కోపాన్ని ప్రదర్శించాడు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

తనకి లంచం ఇచ్చిన పార్టీలనుంచి ఉదారంగా నొల్లుకుని –లంచం ఇచ్చినందుకే నిర్దాక్షిణ్యంగా వాళ్లని సాగనంపాడు. 67 ఏళ్ల భారతదేశం – దారి మళ్లే రోజులు వచ్చాయి. పదవి 'అవకాశం' కాదని, కాకూడదని, అయితే క్షమించేదిలేదని వోటరు హెచ్చరించే రోజులొచ్చాయి. గడుసుగా అవకాశాన్ని చూపి, ఆశలు కల్పించి వోట్లు నొల్లుకునే నాయకుల్ని వోటరు గమనిస్తున్నాడని నాయకులు గతుక్కుమనే రోజులు వచ్చాయి. ఇది భారతదేశానికి శుభసూచకం. బురదలోంచే పవిత్రమైన పుష్పం వికసిస్తుంది. 67 ఏళ్ల బురదలోంచి 'ఆశ' అనే పుష్పానికి భారతీయుడు ఎదురుచూస్తున్నాడు. పరిణతి, విచక్షణ, సామాన్య మానవుడి అవగాహన, ఎట్టి పరిస్థితులలోనూ సమాజ ధర్మానికి విడాకులివ్వని ప్రజాస్వామ్యపు మూలాల పరిరక్షణ ఈ దేశం గర్వంగా సాధించిన విజయం. 67వ మైలురాయి ఈ జాతి గర్వపడే భవితకు మార్గ నిర్దేశం చేస్తుందని ఆశిద్దాం.

***జైహింద్!***

(ఆగస్టు 18 ,   2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

## (August 25, 2014) Bharataratna Santarpana 'భారతరత్న' సంతర్పణ

ఈ మధ్య 'భారతరత్న' పురస్కారం మీద మనదేశంలో మోజు బాగా పెరిగింది. నిజానికి 'భారతరత్న' నిజమైన భారతరత్నలకు అందని సందర్భాలెన్నో ఉన్నాయి. మైనారిటీలను దువ్వడానికో, ఆయా పార్టీలను సంతోషపరచడానికో, వోట్ల బాంకులను కాపాడుకోడానికో, మరేవో రాజకీయ కారణాలకో 'భారతరత్న'లను పంచే రోజులు చాలాకాలం కిందటే వచ్చాయి. సుప్రీంకోర్టు కనీసం రెండుసార్లు ఈ 'భారతరత్న' వితరణను ఆపుజేసింది. ఈ దేశపు ప్రధానమంత్రి ఆయన స్వయం నిర్ణయం మీదే ఈ దేశంలో అత్యంత ఉన్నతమయిన పురస్కారం నిర్ణయించవలసి ఉండగా –ఇద్దరు ప్రధానులు –జవహర్లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీలు తమకు తామే భారతరత్నను ఇచ్చుకున్నారు. ఓ గొప్ప సంగీత విద్వాంసుడు –తన భారతరత్న కోసం చాలావిధాలుగా ప్రయత్నం చేసి సాధించారని ఆ రోజుల్లో చెప్పుకున్నారు.

ఏమయినా ఈ మధ్య 'భారతరత్న' మీద మోజు డొంకతిరుగుడు లేకుండా ఆయా పార్టీలు, నాయకులుతమ తమ నాయకులకు ఇచ్చితీరాలని కుండబద్ధలు కొట్టేశారు. కాన్షీరామ్‌కి ఇవ్వాలని మాయావతి బల్లగుద్దేశారు. రామ్ మనోహర్ లోహియాకు ఇవ్వాలని బీహార్ వర్గాలుంటున్నాయి. వీరసావర్కార్‌కి ఇవ్వాల్సిందేనని శివసేన డిమాండ్. ములాయం సింగ్ యాదవ్‌గారు మెట్రోమాన్ ఈ శ్రీధరన్‌కి ఇచ్చి తీరాలంటున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి ఇవ్వాల్సిందేనని తెలంగాణా వర్గాలంటున్నాయి. అతల్ బిహారీ వాజ్‌పేయీకి యివ్వాలని పాలక పార్టీ బీజేపీ అప్పుడే ఒక నిర్ణయానికి వచ్చేసింది. సుభాష్‌చంద్ర బోస్ 'భారతరత్న'కు రెండోసారి ప్రతిఘటన వినిపిస్తోంది. ఈ మధ్య విశాఖపట్నంలో కొందరు ముస్లిం సోదరులు ఒక సభ జరిపి ఇకముందు ఏటేటా కనీసం ఇద్దరు ముస్లింలకయినా భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎవరా ముస్లింలు? ఎట్టకేలకు ఒకరిని వెదికి పట్టుకున్నారు. అలీఘడ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి సయ్యద్ అహమ్మద్ ఖాన్. మరి రెండో పేరు? వారికే తెలీదు! ఎవరయినా పరవాలేదు. ఎవరన్నది వారి ప్రమేయంకాదు. ఇదిలా ఉండగా అస్సాం ముఖ్యమంత్రి తరుణ్ గోగోయ్ ఈసారి 'భారతరత్న'ను నరేంద్రమోడీ భార్య జశోదాబెన్‌కి ఇవ్వాల్సిందే –అన్నారు. ఆయన వెక్కిరింతగా అంటే ఆయన సందేశం ఈపాటికే ప్రభుత్వానికి అంది ఉండాలి. గమనించాలి –ఈ ఈ వ్యక్తుల గొప్పతనాన్ని శంకించడం ఎంతమాత్రం కాదు. వారి గొప్పతనానికి ఈ 'కిరీటం' పెట్టడాన్ని గురించే ఈ ప్రసక్తి.

ఈ దేశంలో –నిజానికి ఏ దేశంలోనయినా ఆ జాతి గర్వపడే మహామహులను గౌరవించుకోడానికి సంవత్సరానికి రెండు అవకాశాలు చాలవు. (సంవత్సరానికి ఇద్దరికే 'భారతరత్న' ఇవ్వాలని నిబంధన కనుక). ఎందరో మహానుభావులు ఈ దేశంలో ఉన్నారు. ఏ దేశంలోనయినా ఉంటారు. ఇద్దరిని గౌరవించుకోవడం కేవలం లాంఛనం. పోతన గొప్పకవి అని గౌరవిస్తే నన్నయ్యని అగౌరవ పరిచినట్టుకాదు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను గౌరవించుకుంటే పరమహంస యోగానందను గౌరవించనట్టు కాదు.

అయితే దేశం పట్టనన్ని 'భారతరత్న' డిమాండ్‌లు పెరుగుతున్నాయి కనుక –అవన్నీ రాజకీయ డిమాండ్‌లు కనుక –ఈ దేశం అనేక పార్టీల సమష్టి పాలనా వ్యవస్థగల దేశం కనుక– అందరికీ న్యాయం జరపడానికి కొన్ని సూచనలు.


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

'భారతరత్న'ను ఇకనుంచీ రాష్ట్రాలకు అప్పగించండి. ప్రతీ పార్టీకి ఇద్దరు భారతరత్నల్ని ఎంపికజేయండి. జిల్లాకి కనీసం ఒక భారతరత్నను ఇవ్వడం అద్భుతమైన వికేంద్రీకరణ కాగలదు. ఫలానా వెంకయ్య తూ.గో. భారతరత్న, ఫలానా మునిరత్నం పొ. శ్రీ. భారతరత్న అని చెప్పుకుని గర్వపడతాం. మనకి ఖేల్ రత్నలాగే గాన్ రత్న, నాచ్ రత్న, రైతురత్నలను గౌరవించుకోనివ్వండి. ఓడిపోయిన పార్టీలకు కూడా కనీసం ఒక 'రత్న'ని యివ్వండి. మనకి జైళ్లలో ఉన్న రత్నాలు కొన్ని ఉన్నాయి. కనుక ప్రతిజైలుకీ ఒక 'భారతరత్న'ను కేటాయించండి. అలాగే ప్రతి భాషకీ ప్రతి యేడూ రెండు భారతరత్నలు. చేతిపనుల రత్నాలు, జానపదరత్నాలు, మండల రత్నాలు –యిలా యీ పురస్కారాలను విస్తృతపరచండి.ముఖ్యంగా ఓడిపోయిన పార్టీ నాయకులకు తప్పనిసరిగా ఒక 'రత్న'ని ఇచ్చి సముదాయించవచ్చు. నేటి ఓడిన నాయకుడే రేపు పదవిలోకి వచ్చిన నాయకుడు కావడం మనం చాలా సార్లు చూశాం. ఈ వ్యవస్థలో పరిణామం ప్రతిభకు తూకపురాయి కాదని ఈ 'భారతరత్న'లు నిరూపిస్తారు.

సుప్రీం కోర్టు కొలీజియంలాగే –మనపద్మా అవార్డుల ఎన్నిక సంఘంలాగే –ఈ పురస్కారాల నిర్ణయానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఒక కమిటీని ఏర్పరచాలి. ఆ కమిటీకి మమతా బెనర్జీని అధ్యక్షులుగా ఉంచాలని నా సూచన. ఆమెకే నా వోటు.

మనం మన తండ్రిని గౌరవిస్తాం. ఆతని అర్హతల్ని చూసికాదు. డిగ్రీల్ని, సేవని పరిశీలించికాదు. కేవలం అతను తండ్రి కనుక. జాతి యావత్తూ కలిసి సమర్పించే నివాళిని మనం ప్రశ్నించడం ప్రారంభించగానే –దాని విలువ సగం చచ్చింది. అది కేవలం జాతి ఉదాత్తతకి గుర్తు. దాని బేరీజు అక్కడే ఆగాలి. "జనగణమణ" మన దేశభక్తి గేయం. అది ఒక సంకేతం. దాన్నే ఎందుకు పాడాలి? "నా దేశం బంగారు కొండ" అని ఎందుకు పాడకూడదు? అంటే ఇక దాని విలువ ఏముంది?

"బ్రిటిష్ రాణీ ఏ విధంగా తమ దేశానికి ప్రతీక?" అని ఒక్కసారి ఆ దేశం ప్రశ్నిస్తే ఒక గొప్ప సంప్రదాయానికి తెరపడిపోతుంది భారతరత్నను డిమాండ్ చేసేవారు తమ పార్టీ ప్రయోజనాలో, తమ ప్రాంతీయ ప్రాముఖ్యమో, తమ ప్రాబల్యమో దృష్టిలో పెట్టుకున్నవారయినా ఉండాలి లేదా ఆ సత్కారం ఉదాత్తతను అటకెక్కించినవారయినా ఉండాలి.

'భారతరత్న' ఈ జాతి పెద్ద మనస్సుతో యిద్దరు మహనీయులను సత్కరించుకునే సత్సంప్రదాయం. అందులో రాజకీయాలు జొరబడితే ఆ సంప్రదాయం భ్రష్టుపట్టినట్టే.

చివరగా 'భారతరత్న' రేషన్ కార్డ్ కాదు –ప్రతీ వ్యక్తీ తన హక్కును డిమాండ్ చెయ్యడానికి. చక్కెర, ఉల్లిపాయల కేటాయింపుకాదు.

ఆ స్థాయికి దాన్ని దిగజార్చడం మొదలెడితే సంప్రదాయపు గంభీర ఉదాత్తత మంటగలిసినట్టే. ఆ తర్వాత ఆ పురస్కారాన్ని పప్పు సోమయ్యకి ఇచ్చినా, ధనియాల వీర్రాజుకి ఇచ్చినా, పిల్లి పెసర శీనయ్యకి ఇచ్చినా ఒక్కటే. దేశానికి మకుటాయమైన గౌరవాన్ని సమకాలీన ప్రయోజనాలకు కుదిస్తే ఒక వ్యవస్థని కూలదోసినట్టే.

(ఆగస్టు 25 , 2014)




# (September 01, 2014) Aasleelam – Boothu ఆశ్లీలం – బూతు

సృష్టిలో చాలా అసహ్యకరమైన దృశ్యం –నగ్నత్వం. అందునా మిక్కిలి అసహ్యకరం –స్త్రీ నగ్నత్వం. కనుకనే ప్రపంచంలో కళాకారులు వారు శిల్పులయినా, చిత్రకారులయినా, ఫొటోగ్రాఫరులయినా స్త్రీ నగ్నత్వాన్ని దృశ్యరూపం చెయ్యడాన్ని ఛాలెంజ్‌గా తీసుకుంటారు. చూడడానికి హృద్యంగా, అశ్లీలమనిపించకుండా, సౌందర్యంలాగే స్ఫురించేలాగ కళను ప్రతిఫలించడం కళాకారుడి సవాలు. ప్రపంచంలో అతి అసహ్యకరమైన దృశ్యాన్ని అతి హృద్యంగా మలచడం పెద్ద గ్రాఫ్.గొప్ప ప్రతిభకు నిదర్శనం. వీనస్‌ని చూసినప్పుడో, నగ్నంగా కనపించే దేవకన్యల్ని చూసినప్పుడో ఆవేశం కలుగదు. అలౌకికమైన ఆనందం కలుగుతుంది. కారణం అది కళాకారుడి విజయానికి గుర్తు కనుక. దృశ్యంలో తప్పనిసరయిన అశ్లీలతకి అతి కష్టమయిన, క్లిష్టమయిన ముసుగు వేసి సభా, సమాజ మర్యాదను కల్పించడం ఉత్తమ కళ లక్ష్యం.

మరొక విధంగా చెప్పుకోవాలంటే ప్రపంచంలో అసభ్యకరమైన దృశ్యానికి సంస్కారమనే అద్భుతమైన అంగీని తొడిగేది కళ. నేను గమనించిన విచిత్రమైన విషయం ఏమిటంటే –ప్రపంచంలోని అన్ని దేశాలలో కళకి పరాకాష్టగా స్త్రీ నగ్నత్వాన్ని ప్రదర్శిస్తే –ఒక్క ఇటలీలో నిజానికి కళలకు కాణాచి అయిన ఇటలీలో తమ శిల్పాలలోగాని, చిత్రాలలోగాని, ఎక్కడా స్త్రీ నగ్నత్వాన్ని ప్రదర్శించరు. ఒక్క పురుషుని నగ్నత్వాన్ని మాత్రమే చూపుతారు. మైకెలాంజిలో ప్రపంచ ప్రఖ్యాత శిల్పం 'డేవిడ్' నగ్నంగానే కనిపిస్తాడు. దృష్టిని సంస్కారవంతం చేసేది కళ. దానికంటే పై స్థాయి మరొకటి ఉంది. దృష్టిని సంస్కారం స్థాయిని దాటించి ఆరాధించే స్థాయిలో నిలిపేది –ఆ జాతి సంస్కృతి. ఆ జాతి విశ్వాసం. ఆ జాతి దృక్పథం.

ఆ మధ్య ఒకాయన –ఆయన రచయిత –శ్రీవేంకటేశ్వరుని సుప్రభాతాన్ని వెలివేయాలని టీవీలో చెప్తున్నారు. ఎందుకని? స్వామిని "కాంతా కుచాంభురుహ కుట్మల లోల దృష్టే.."అంటున్నాం కనుక –చిన్నపిల్లలు దీని అర్థాన్ని వెదికి చెడిపోతారని. సాక్షాత్తూ అమ్మవారిని తలుచుకునేటప్పుడు మానవునికి కేవలం 'బూతు' మాత్రమే స్ఫురిస్తుందని మనవాళ మహర్షి గ్రహించకపోవడం చాలా దారుణం. ఎమ్.ఎఫ్ .హుస్సేన్‌కి మనం ఇచ్చినస్వాతంత్ర్యం మనవాళ మహర్షికి ఇవ్వలేని స్థాయికి వచ్చింది మన సంస్కారం.

పసివాడు తల్లిపాలు తాగుతున్నాడు. తల్లి స్థన్యం యిస్తోంది. పసివాడికి ఆ స్త్రీలో సెక్స్ స్ఫురిస్తుందా?తల్లి కనిపిస్తుందా? దృష్టిలో ఆర్ద్రత ఉంటుందా? కామం ఉంటుందా?

మళ్లీ ఎమ్.ఎఫ్.హుస్సేన్ సాహెబ్‌గారి ప్రసక్తి. భరతమాతకు బట్టలిప్పి, బట్టల్లేని సీతని బట్టల్లేని హనుమంతుడి చంకనెక్కించి తన తల్లికీ, చెల్లికీ మాత్రం బట్టలు తొడిగిన ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు ఎమ్.ఎఫ్.హుస్సేన్ గారిని ఈ దేశం అత్యంత ఉన్నతమయిన భారతరత్న తప్ప పద్మవిభూషణ్‌తో సహా అన్ని పురస్కారాలను ఇచ్చి నెత్తిన పెట్టుకుంది. ఆయన్ని ఈ దేశానికి రప్పించి మన పెద్దరికాన్ని చాటలేదని అపూర్వ కళాభిమానులు, మేధావులు, మతాతీత బురఖాలు వేసుకున్న పెద్దలు గింజుకున్నారు.

రెండు గొప్ప సంఘటనల్ని ఇక్కడ ఉదహరిస్తాను. 150 సంవత్సరాలు పైగా మనల్ని పాలించిన బ్రిటిష్ పాలకులు మన సభ్యత, సంస్కారం, మనోభావాలకు ఏ చిన్న విఘాతం కలిగినా క్షమించలేదు. ఇది 1923 నాటిమాట. ఆచంట జానకిరామ్ తన "నా స్మృతిపథంలో" అనే పుస్తకంలో పేర్కొన్నారు.




అప్పట్లో కౌతా శ్రీరామశాస్త్రిగారు నడిపే 'శారద' ప్రముఖ మాసపత్రిక ముఖ చిత్రాన్ని అప్పటి ప్రముఖ చిత్రకారుడు ప్రమోద్ కుమార్ చటర్జీ అద్భుతంగా సరస్వతీదేవి చిత్రాన్ని చిత్రించారు. మరిచిపోవద్దు. చిత్రంలో ఉన్నది ఈ జాతి పూజించే సరస్వతీదేవి. అయితే ఈ పత్రికల్ని బట్వాడా చెయ్యడానికి ఆనాటి తపాలాశాఖ తిరస్కరించింది. కారణం –ప్రాచీన సంప్రదాయాన్ని అనుసరించి దివ్య మాతృ స్వరూపిణి అయిన సరస్వతికి అంశుకోత్తరీయం లేదు. అంటే పైటలేదు. అందువల్ల ఈచిత్రం అసభ్యమన్నారు. అభ్యంతరకరమన్నారు. ఎవరు? బ్రిటిష్ పాలకులు? కాని స్వతంత్ర భారత దేశంలో మనం ఘనతవహించిన ఎమ్.ఎఫ్.హుస్సేన్‌గారి కళావైదగ్ధ్యాన్ని నెత్తిన ఉంచుకుంటోంది మన ప్రభుత్వం.

మరో సంఘటన. నిజానికి ఇది ఇప్పటికీ చరిత్ర. బ్రిటిష్ ప్రభుత్వ చరిత్రలో ఇది ఒకే ఒక అశ్లీలానికి సంబంధించిన కేసు. ప్రముఖ బ్రిటిష్ ఉద్యోగి సి.పి.బ్రౌన్ 17వ శతాబ్దంలో రాజాస్థానంలో రాజవేశ్యగావున్న ముద్దుపళని 'రాధికా సాంత్వనము' వ్రాతప్రతిని సేకరించి, పరిష్కరించి 1855లో దేశాన్ని వదిలిపోతూ ఓరియంటల్ లైబ్రరీకి ఇచ్చివెళ్లారు. 1889 లో వెంకటనరసు అనే ఆయన అనుచరుడు ఆ పుస్తకాన్ని ప్రచురించాడు. 1907 లో ఈ పుస్తకం పునర్ముద్రణ అయినప్పుడు ఇది నాటుగా, రెచ్చగొట్టే విధంగా, అసభ్యంగా, బూతుగా, నిస్సిగ్గుగా, అశ్లీలంగా ఉన్నదన్న విషయం బ్రిటిష్ ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఏం చెయ్యాలి? సమాజంలో సగటు మనిషి భావాలను ఇది దెబ్బతీస్తోందని గ్రహించారు. ఇంతవరకూ ఇలాంటి సమస్య బ్రిటిష్‌వారికి రాలేదు. దీన్ని బహిష్కరించాలని కోర్టులో దావా వచ్చింది. బ్రిటిష్ పాలకులు లండన్‌లో న్యాయ నిపుణులను సంప్రదించారు. ప్రజల విశ్వాసాలను దెబ్బతీసి, వారి సామాజిక శీలాన్ని భంగపరిచే హక్కు తమకు లేదని నిపుణులు భావించగా "రాధికా సాంత్వనము పుస్తకాన్ని బ్రిటిష్ ప్రభుత్వం బహిష్కరించింది. 1947లో టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ బహిష్కరణను తొలగించడం, వావిళ్ల రామస్వామి శాస్త్రులు –అదే వృత్తికి సంబంధించిన మరో గొప్ప గాయనీమణి, పండితురాలు బెంగుళూరు నాగరత్నమ్మ పరిష్కరించిన పుస్తకాన్ని ప్రచురించడం జరిగింది.

ఇంతకూ మనం గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే –భారతీయుల మనోభావాలను దెబ్బతీసే, వారి హుందా జీవితాన్ని భగ్నపరిచే ఏ అశ్లీలాన్నయినా, అసభ్యాన్నయినా –నిర్దుష్టంగా గుర్తుపట్టి దాన్ని దూరం చేసేందుకు భేషరతుగా విదేశీ పాలకులు ఆనాడు చర్యలు తీసుకున్నారు. భారతీయులు మనోభావాలు దెబ్బతినకుండా హుందాగా బట్టలు వేసుకోండమ్మా అని తల్లులకు, చెల్లెళ్లకూ విజ్ఞప్తి చేస్తున్నానని ఓ పెద్దమనిషి పార్లమెంటులో అంటే సభ్య మహిళలూ, చానల్స్ ఆయన్ని నిలదీసి –అది అశ్లీలమయిన మాట అని అతనిచేత క్షమాపణ చెప్పించారు. మగాడి పశుత్వాన్ని ప్రశ్నించక, ఆడదాని స్వేచ్ఛని ప్రశ్నిస్తారేం అని వీరి వాదన. పశుత్వం విచక్షణా రాహిత్యం. ఈ దేశంలో స్త్రీ సంయమనానికి, విచక్షణకీ పెట్టింది పేరు. కనుకనే ఓ పెద్దమనిషి మహిళలకు మర్యాదగా ఈ దేశపు అత్యున్నత శాసనసభ –పార్లమెంటులో విజ్ఞప్తిని చేయడం. విదేశీయులు అశ్లీలం మనల్ని బాధించకుండా చర్యలు తీసుకున్నారు. అశ్లీలం వద్దమ్మా అంటే స్వదేశీయులు క్షమాపణలు చెప్పించుకున్నారు.

దీనికో పేరుంది –మెజారిటీ విలువలు.
దీనికి మరో పేరుంది –అభివృద్ధి.
దీనికే మరో భయంకరమైన పేరుంది –అభ్యుదయం.

( సెప్టెంబర్ 01 , 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (September 08, 2014) Oka Charitraki Thera ఓ చరిత్రకి తెర

ఓ గొప్ప చరిత్రకి తెరపడింది. దాదాపు ఆరు దశాబ్దాలు చిరునవ్వుకీ, చిత్తశుద్ధికీ, రమ్యతకీ, నవ్యతకీ, తెలుగుదనానికీ, వెలుగుదనానికీ, భక్తికీ, రక్తికీ చిరునామాగా నిలిచిన ఇద్దరు జీనియస్‌లు –బాపూ, ముళ్లపూడి శకం ముగిసింది.



ఈ తరంలో బహుశా ఇంత విస్తృతంగా, ఇంత గొప్పగా తెలుగుదేశాన్ని ప్రభావితం చేసిన జంట మరొకటి లేదేమో!

విచిత్రమేమంటె ఇద్దరూ అంతర్ముఖులు. కాని వారి వృత్తి బాహిర ప్రపంచాన్ని ఆనందపరచడం. మరొక్క సందర్భమే గుర్తుకొస్తుంది. తన ప్రతిభతో, వ్యుత్పత్తితో చిత్రసీమలో అగ్రస్థానాన్ని నిలిచిన అమెరికన్ దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్‌కి పదిమంది మధ్యలో ఉండాలంటే బెరుకుగా ఉంటుందట. అందుకని హోటల్లో గదిలో కూర్చుని టీవీలో షాట్‌ని చూస్తూ మైక్ పట్టుకుని చిత్రానికి దర్శకత్వం వహిస్తారని ఎవరో చెప్పారు. ఇదెంత నిజమో తెలియదు.

54 సంవత్సరాల కిందట చిత్తూరులో ఆంధ్రప్రభ దినపత్రికలో పనిచేసేవాడిని. అప్పుడు నాకు 21 సంవత్సరాలు. ఇంకా పెళ్లికాలేదు. వారపత్రికని బుద్ధవరపు చిన కామరాజుగారు చూసేవారు. ఆనాటి ఆంధ్రప్రభ ప్రత్యేక ఆకర్షణ అందులో వచ్చేరచనల కంటే ఆ రచనలకు బాపూ బొమ్మలు. బాపూ నుంచి వచ్చే బంగీని కామరాజుగారు విప్పుతూంటే మేమంతా ఊపిరి బిగబట్టి ఎదురుచూసేవాళ్లం –ఆ బంగీలోంచి ఏ అపురూప దృశ్యాలు బయటపడతాయా అని. బాపూ 65 సంవత్సరాలపాటు ఇలాంటి అభిమానుల ఆసక్తిని ఏనాడూ భంగపరచలేదు. ఎప్పుడూ తనని తాను జయించుకుంటూ కొత్తదనాన్ని ఆవిష్కరించుకుంటూ ముందుకుసాగారు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఆనాటి కుర్ర రచయితల –ముఖ్యంగా నాకల నా కథకి బాపూచేత బొమ్మ వేయించుకోవాలని. కారణం బాపూ కేవలం కథకి బొమ్మవేయడు. బొమ్మతో కథని సమీక్షిస్తాడు. తన అభినివేశంతో కథని మరో మెట్టు పైని నిలబెడతాడు. బాపూ చిత్రాలు జీవితానికి అద్దం పట్టవు. జీవితాన్ని సమీక్షిస్తాయి. ఎప్పుడూ కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తాయి.

తరువాత నావి ఎన్ని రచనలు ఆ అదృష్టాన్ని నోచుకున్నాయో! నా నిదురపోయే సెలయేరు కథ బాపూ సెంటర్ స్ప్రెడ్ బొమ్మకి నోచుకున్న కారణానికే నా అభిమాన కథ. తరువాత నా నవలలు ఎన్నింటికో ముఖ చిత్రాలు వేశారు. కథల్ని పైమెట్లెక్కించారు. ఆ మధ్యనా ఆత్మకథకి ప్రత్యేకంగా రంగుల చిత్రం వేసి ఆశీర్వదించారు.

చిత్రలేఖనం కళ అయితే బాపూగారిది మరింత ఉన్నతమయిన కళ. కుంచెతో రేఖల్ని అతి పొదుపుగా ఉపయోగిస్తూ అతి సాంద్రమైన దృశ్యాన్ని కళ్లకు గట్టే అరుదయిన ప్రతిభ బాపూగారిది. ఇన్ని తక్కువ రేఖలతో ఇంత అద్భుతంగా రూపుదిద్దవచ్చా అని ఆశ్చర్యపోతూ, ఆనందించే పార్శ్వం ఆయన అభిమానులది.

మరొక గొప్ప ప్రతిభ. వ్రాసే వాక్యంలో వేసే బొమ్మలో ఆవ్యక్తి రూపమేకాక, ఆ వ్యక్తి మనోభావమూ, కులమూ ప్రతిఫలించడం మరో గొప్ప కోణం. ఇలాంటి పని చెయ్యగలవారు నాకు ముగ్గురే కనిపిస్తారు. గురజాడ అప్పారావు, శివాజీ గణేశన్, బాపూ. కన్యాశుల్కంలో బ్రాహ్మణ్యంలో వెలనాటి, నియోగి తారతమ్యాన్ని సంభాషణల్లో కళ్లకు కట్టినట్టుచూపిన ఘనత గురజాడది. శివాజీ గణేశన్ కల్లుపనివారి కులం. ఆయన శ్రీవైష్ణవుడి వేషాన్ని పరీక్షిక్కు నేరమాచ్చి సినీమాలో చూసి పులకించాను. సముద్రంలో స్నానం చేసి, తడి ఉత్తరీయాన్ని పిడిచి భుజం మీద వేసుకుని కెమెరా వేపు నడిచివచ్చే శ్రీవైష్ణవుడిని చూస్తూ ఆ మహా కళాకారునికి నివాళులర్పించాను. నా నవల సాయంకాలమైంది ముఖ చిత్రంలో అలతిరేఖల్లో శ్రీవైష్ణవానికి మూర్తి కట్టిన అపూర్వ ప్రతిభ బాపూది. ఇది కేవలం వారి ఆలోచనా నైశిత్యానికేకాక,చిత్ర రచనా కౌశలానికి కలికితురాయి.

మంచి రచన –బాపూని రెచ్చగొడుతుంది. దానికి తనదైన కొత్తదనాన్ని జతచేయడానికి ఆయన ప్రతిభ రెచ్చిపోతుంది. ముళ్లపూడి –బాపూ బాంధవ్యం తెలుగుదనం రుచి మరిగిన ఎవరికయినా విడదీయలేని జంట. రమణ ఆలోచనని బాపూ బొమ్మ ఉద్దీపన చేస్తుందో, బాపూ రేఖలకు రమణ ఆలోచన స్ఫూర్తినిస్తుందో ఒక జీవితకాలం పాటు ఎవరికీ అందకుండా పెనవేసుకుపోయిన జీనియస్ వారిద్దరిదీ. బాపూ ఫ్రేమ్స్ మాట్లాడుతాయి. ఆయన దృశ్యానికి నోరుంది. వినే చెవులుంటే ఆయన చిత్రాలు పలకరిస్తాయి. బాక్సాఫీసులో ఆయన చిత్రాలన్నీ డబ్బుల దబ్బాలు నింపకపోవచ్చు. కాని ఆయన చిత్రాలకు ఎదురుచూసి, తప్పక మురిసిపోయే అభిమానులు ప్రపంచమంతా ఉన్నారు.

బాపూ రమణలు శ్రీరామభక్తులు. రామాయణం అంతటినీ దృశ్యమానం చేసిన పుణ్యం ఒక్క బాపూకే దక్కుతుంది. ఆ మధ్య రమణగారు వెళ్లిపోయాక ఎవరో బాపూగారిని కెమెరాముందు కూర్చోపెట్టగలిగారు.

రమణగారి స్క్రీన్‌ప్లేలో గొప్పతనాన్ని చెప్తూ త్యాగయ్యలో ఒక సన్నివేశాన్ని వివరించారు ఆయన. శ్రీరాముడు, సీతమ్మ త్యాగయ్య ఇంటికి వచ్చారు. కిరీటాన్ని ధరించిన స్వామికి ఆ ఇంటి తలుపులు కురచ అయ్యాయి. కిరీటం గుమ్మానికి తగులుతుందేమో! స్వామి ఆగారు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

పొంగబోయారు స్వామి. త్యాగయ్య హెచ్చరికగా రారా హే రామచంద్రా అని కీర్తన ఎత్తుకున్నారు. ఈ దృశ్యం రమణగారి ఊహ. ఆ మాటని చెప్తూంటే బాపూగారి గొంతు గాద్గదికమయింది.

బాపూ భక్తి పారవశ్యానికి తార్కాణంగా మరొక చిత్రం ఎప్పుడూ నా మనస్సులో కదులుతూంటుంది. శ్రీరామచంద్రుడు అమ్మవారి పాదాన్ని వొళ్లో పెట్టుకుని కుంచెతో పారాణిని అలంకరిస్తున్నాడు –అనురాగపూర్వకంగా. స్వామి పాదాల దగ్గర పారాణి గిన్నెను పట్టుకుని ఒక అనుచరుడు సభక్తికంగా నిలబడి ఉన్నాడు. ఆ అనుచరుడు బాపూ. ఈ చిత్రాన్ని చూసినప్పుడూ, తలుచుకున్నప్పుడూ నాకు వొళ్లు పులకరిస్తుంది.

బాపూ రమణల్ని ఎప్పుడూ academic excellence ప్రత్యేంగా ఆకర్షిస్తుంది. ఏ గొప్పతనాన్ని ఏ రంగంలో చూసినా వారిద్దరూ పులకిస్తారు. తన్మయిలయి, పసిపిల్లలయి గంతులు వేస్తారు. బాపూ కుంచె ఉరకలు వేసి కొత్త పుంతలు తొక్కుతుంది. వారి అభిరుచులు, అభిమాన గాయకులు, కళాకారుల జాబితా అనంతరం –మెహదీ హస్సన్, గులాం ఆలీ, సత్యజిత్ రే, ఇంగ్మార్ బెర్గ్‌మన్, బడేగులాం –యిలా ఎన్నయినా. బాపూగారు నేలమీద కూర్చుని బొమ్మ వేస్తూంటే ఆగకుండా ఓ గొప్ప కళాకారుడి గాత్రం ఆయన్ని నిరంతరం పలకరిస్తూనే ఉంటుంది.

బాపూగారికి మొన్న పద్మశ్రీ ఇచ్చారుగాని, కనీసం పది సంవత్సరాల కిందట వారిని పద్మభూషణ్‌తో సత్కరించుకోలేని కళంకం ఆ పద్మభూషణ్ పురస్కారానికి శాశ్వతంగా మిగిలిపోతుంది.

మరో గొప్ప చరిత్ర –బహుశా ప్రపంచంలో ఏ చిత్రకారునికీ దక్కనిది –వారి చేతివ్రాత ఒక బ్రాండుగా, ఫాంట్‌గా తెలుగు భాషని అలంకరించడం. ఒక భాషని అలంకరించే గొప్ప అవకాశం, ప్రతిభ అందరికీ కలిసిరాదు.

ఈ తరం చేసుకున్న అదృష్టం పేరు బాపూ. ఈ తరం చిరునామా బాపూ. రాబోయే తరాలు –చిత్రకారుల, కళాకారుల ప్రతిభను గుర్తుపట్టి బేరీజు వేసుకునే తూకపురాయి బాపూ. కీర్తి శిఖరం –బాపూ. బాపూ మౌలిక కళా జగత్తులో అపురూపమయిన పరిమళం. తెలుగు భాష ఉన్నంతకాలం తెలుగుజాతిని అలా *సుసంపన్నం చేస్తూనే ఉంటుంది.*

(**సెప్టెంబర్** 08 , 2014)




# (September 15, 2014) (Six Years Completion)Mudduki Velam ముద్దుకి వేలం






ఈ మధ్య కెనడాలో 49 ఏళ్ల సినీతార ముద్దుని వేలం వేయగా 48 లక్షల రూపాయలు వచ్చింది. ఆ ముద్దుని ఎల్టన్ జాన్ ఎయిడ్స్ సంస్థ విరాళం కోసం వేలం వేశారు. ఇంగ్లండ్ మోడల్, నటీమణి ఎలిజబెత్ హర్లీ ఈ ముద్దుని పెట్టుబడి పెట్టింది. ప్రముఖ భారత కెనేడియన్ వ్యాపారవేత్త జూలియన్ భారతీ 48 లక్షలు చెల్లించి ముద్దుని కొనుక్కుని పదిమంది మధ్య ముఖ్యంగా భార్య సమక్షంలోనే ఎలిజబెత్ హర్లీని గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు. ఈ ముద్దుకి సామాజికమయిన ప్రయోజనం ఉంది కనుక –ఆయన బార్య అంతగా బాధ పడలేదట.

ఆ మధ్య ఓ హాలీవుడ్ సినీమా వచ్చింది. చాలా అనురాగంతో, ఆత్మీయంగా వున్న భార్యాభర్తలు. ఆర్ధికమయిన ఇబ్బందుల్లో వున్నారు. ఓ పార్టీలో ఓ ధనవంతుడితో మాటామాటా వచ్చింది. ఆ ధనవంతుడు –ఈయన భార్య తనతో ఓ రాత్రి గడిపితే కొన్ని లక్షలు ఇస్తానన్నాడు. ధనవంతుడి వికారమా?



అహంకారమా? వినోదమా? మానవ బలహీనతల మీద తిరుగుబాటా? అవసరానికీ వ్యక్తిగత విలువలకీ మధ్య అతి పల్చటి తెరలున్నాయని నిరూపించడానికా? ఏదయినా కానీ. ఒక రాత్రే కదా? భార్యభర్తలు తర్జనభర్జనలు పడ్డారు. అవసరం నిలదీస్తోంది. అవకాశం బులిపిస్తోంది. తేల్చుకోవలసిందల్లా తమ మధ్య మానసికమైన ఒప్పందం. అంతకన్న ఆ వ్యవస్థలో పెద్ద నిలదీసే అడ్డంకులు లేవు –వుంటే ఈ సినీమాయే ఉండేదికాదు కనుక. చివరికి ఇద్దరూ అంగీకరించారు. "ఈ సినీమా పేరు అసభ్యకరమైన బేరం". ఇంగ్లీషులో చెప్తే ముద్దుగా ఉంటుంది.The Indecent Proposal..!!

ఈ రెండు ఉదాహరణలూ మనకి విడ్డూరంగా, అసందర్భంగా, ఒక వికారంలాగా ఉంటాయి. ఆ ఆడవాళ్లు చేసిన రెండు పనులూ మనదేశంలో సామాజిక విలువలకూ, వ్యక్తిగత మర్యాదకూ సంబంధించినవి కనుక. అలా చేయడం ఊహించలేనంతగా చెలియలికట్టని దాటడం కనుక.

అయితే ఆ దేశాలకి ముఖ్యంగా ఎలిజబెత్ హర్లీకి పెద్ద ఇబ్బంది లేదు. ఆవిడ ఇప్పటికి కనీసం నాలుగుసార్లు పెళ్లి చేసుకుంది. మొదటి భర్త ఇంగ్లీషు నటుడు హ్యూగ్ గ్రాంట్. తీరా పెళ్లయిన చాలా ఏళ్లకి హ్యూగ్ గ్రాంట్ బ్రాడ్వేలో ఒక వ్యభిచారి సాంగత్యంలో పట్టుబడ్డాడు. అయినా ఎలిజెబెత్ హర్లీ ఆయన్ని అర్థం చేసుకుని క్షమించింది. మరో అయిదేళ్లకి ఇద్దరూ విడిపోయారు. మరో రెండేళ్లకి కొడుకుని కన్నది. ఆ కుర్రాడి తండ్రి నేను తండ్రిని కాదన్నాడు. మరికొన్ని నెలలలోనే ఇండియాలో ప్రముఖ బట్టల వ్యాపారి కొడుకు అరుణ్ నాయర్‌తో ప్రేమ వ్యవహారం నడిపింది. వారిద్దరికీ భారతీయ సంప్రదాయం ప్రకారం జోధ్‌పూర్‌లో పెళ్లి జరిగింది. ఆ పెళ్లికి ప్రపంచ ప్రఖ్యాత సంగీతకారుడు ఎల్‌టన్ జాన్ హాజరయాడు. మరో ఎనిమిదేళ్లకి ఆ భర్తతో విడిపోయి ప్రపంచ ప్రఖ్యాత క్రికెట్ ఆటగాడు షేన్‌వార్న్‌తో సఖ్యతని కలుపుకుంది. సరిగ్గా అయిదు నెలల తర్వాత వార్న్‌తో విడాకులు తీసుకుంది. కనుక 'నీతి' కాస్త 'విసులుబాటు'కి –అప్పటి ఇష్టాయిష్టాలకీ సంబంధించిన విషయం విదేశాలవారికి. తత్కారణంగా ప్రజాసంక్షేమానికి ముద్దుని ఫణంగా పెట్టడం పెద్ద ఆక్షేపణీయంకాదు. ఎల్టన్ జాన్ పేరిట ఏర్పరిచిన ఈ సంస్థకి తనకి చేతనయిన మార్గంలో ఉదారంగా విరాళాన్ని సేకరించిన పెద్ద మనసు ఎలిజబెత్ హర్లీది. లేదా కలిసివచ్చిన ఖరీదయిన ముద్దు ఎలిజబెత్ హర్లీది.

ఇక సినీమా. వ్యక్తి శీలాన్ని, ఆర్థికపరమయిన దైన్యాన్ని త్రాసులో ఉంచితే ఏది జయిస్తుంది? ఈ మధ్య హైదరాబాద్‌లో చిన్న చిన్న వేషాలు వేసే చిన్నకారు బెంగాలీ నటి వ్యభిచారం చేస్తూ పోలీసులకు పట్టుబడింది. సంసారంలో ఆర్థికపరమైన యిబ్బందులు, డబ్బు అవసరం దృష్ట్యా తాను ఈ పనిలో దిగవలసి వచ్చిందని స్పష్టంగా చెప్పుకుంది. ఈ కోణంలో ఆలోచిస్తే "ది ఇండీసెంట్ ప్రపోజల్" అనే సినీమా మరీ అంత 'ఇండీసెంట్' అనిపించదేమో!

చీకటి గదుల్లో ఏంజరిగినా ముద్దుల్నీ, శీలాన్నీ ఘరానాగా వేలం వేసే స్థాయికి యింకా మనదేశం అభివృద్ధిని సాధించలేదు.

బాగా బతికిన రోజుల్లో అంటే సిల్క్ స్మిత వైభవం, సెక్స్ ప్రదర్శన జోరుగా సాగే రోజుల్లో తమిళనాడులో ఒకానొక షూటింగ్‌లో ఒక భక్తుడు ఆమెకు ఏపిల్ పండుని ఇచ్చాడు. ఆ ఏపిల్‌ని ఆమె కసక్కున కొరికింది. కొరికిన ఎంగిలి ఏపిల్‌ని వేలం వేస్తే లక్షలు వచ్చాయి. ఎంగిలి ఏపిల్‌ని కొనుక్కున్న అభిమాని దాన్ని ఏం చేశాడో తెలీదు. ఒక మోజుకి, మైకానికి ధర కట్టిన సందర్భమిది.

సత్యజిత్‌రే 'అశని సంకేత్' సినిమా బెంగాలులో భయంకరమైన కరవుని గురించి. ఒక మహా కావ్యం. ఒకానొక సీనులో ఓ భద్రమహిళ తన ఇంట్లో పనిచేసే పనిమనిషి చాటుగా వ్యభిచారం చేసి కొంగులో చారెడు నూకలు తీసుకు వెళ్తూంటుంది. భద్రమహిళని చూసి కృంగిపోదు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

వెళ్తున్న పనిమనిషిని చూసి "సిగ్గులేదూ?" అంటుంది భద్ర మహిళ చీదరించుకుంటూ. పనిమనిషి ఆగి "ఉందమ్మా. కాని ఆకలి కూడా ఉంది" అని వెళ్లిపోతుంది.

వెయ్యి తుపాకుల తూటాలు సంధించిన వొణుకు నరాల్లో కదులుతుంది –ఆ మాట విన్నప్పుడు.

ఆకలికి నూకలు, అవసరానికి రూకలు, విరాళానికి ముద్దులూ, కుటుంబ పోషణకి పడక సుఖాలు –వేర్వేరు స్థాయిల్లో అవసరాల్ని మాత్రమేకాక, ఆ వ్యవస్థ విలువల్నీ సమీక్షిస్తాయి.

అన్నట్టు ఈ "ఇండీసెంట్ ప్రపోజల్"ని తెలుగులో ఎవరో కాపీ కొట్టారు. విశేషమేమంటే తీరా ప్రజలు చూశారు. ఏతావాతా అవినీతికి చిన్న ముసుగు, అవసరానికి చిన్న సాకు, బరితెగించడానికి 'సేవ' అనే లేబుల్ –యివాళ చెల్లిపోయే పెట్టుబడులు.

హైదరాబాద్‌లో దొరికిపోయిన బెంగాలీ చిన్నతారకి గడుసుదనం లేదుగాని, ఆ రాత్రి ఆదాయాన్ని ఆమె గర్వంగా కేన్సర్ నివారణ సంస్థకి విరాళంగా ప్రకటించి ఉంటే ఆమె త్యాగానికీ, ఎలిజబెత్ హర్లీ ఔదార్యానికి కాస్త దగ్గరతోవ కనిపించేదేమో!

ఏమయినా ఔదార్యం పేరిట 'అవినీతి' అనే ముసుగుని తొలగించిన వింత పెట్టుబడులు ఈనాటి సమాజపు పురోగతి. లేకపోతే మనం ముద్దు వేలం గురించి ఎప్పుడయినా విన్నామా?

( **సెప్టెంబర్** 15 , 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (September 22, 2014) Manchi Matam మంచి – మతం

సరిగ్గా ఏభై సంవత్సరాల క్రితం ఎన్టీ రామారావు గారి నట జీవితాన్ని పెద్ద మలుపు తిప్పిన "నిప్పులాంటి మనిషి" సినీమా రాశాను. క్లైమాక్స్‌లో పోలీసు ఇనస్పెక్టర్ (ప్రభాకరరెడ్డి) అంటాడు –ముగ్గురు వీరుల్ని –విజయ్ (ఎన్టీఆర్), షేర్ ఖాన్ (కైకాల), డిసౌజా (రేలంగి) –చూసి: "ఒకరు హిందువు, ఒకరు ముస్లిం, ఒకరు క్రిస్టియన్" అని.

హీరో సమాధానం: "మంచితనానికి మతం లేదు ఇనస్పెక్టర్. కన్నీరు ఎవరు కార్చినా అది కష్టానికి గుర్తే..." ఇది నా కిష్టమయిన, నేను రాసిన డైలాగ్.

ఇప్పుడు మూడు ఉదాహరణలు –ముగ్గురు 'మదరిండియా' లను గురించి.

సరిగ్గా 57 సంవత్సరాల కిందట చరిత్ర సృష్టించిన 'మదరిండియా' మెహబూబ్ ఖాన్‌ది. రాధ చదువూ సంధ్యాలేని ఒక గ్రామీణ మహిళ. ఇద్దరు కొడుకులు. చిన్నవాడు ఆవేశి. అవినీతి మీద తిరగబడే ఉద్రేకి. సమాజ ధర్మానికి ఎదురు తిరిగి నేరం చేయబోతే తల్లి తుపాకీతో కొడుకుని కాల్చి చంపింది. ఇదీ కథ.

ఇందులో మతానికి సంబంధించిన ఉపకథ –రాధ పాత్రని నటించిన మహానటి ముస్లిం నర్గీస్ . ఆమె కొడుకుగా నటించిన నటుడు సునీల్‌దత్ పంజాబీ. దేశ విభజనలో జరిగిన మారణ హోమంలో సునీల్ దత్ కుటుంబాన్ని యాకూబ్ అనే ముస్లిం తన ఇంట్లో ఉంచుకుని కాపాడాడు. ఇది మతాతీతమైన మానవతా చర్య. దరిమిలాను నర్గీస్ –సునీల్‌దత్‌లు భార్యాభర్తలయారు.

రెండో 'మదరిండియా' మొన్న మొన్నటి కథ. పశ్చిమ బెంగాలులో 24 పరగణాల జిల్లాలో ఓ బస్సు కండక్టరు –పేరు నజీర్. నలుగురు స్నేహితులతో తప్పతాగి, స్కూల్లో చదువుకుంటున్న 7 ఏళ్ల పిల్ల మూత్ర విసర్జనకి స్కూలు బయటికి రాగా –ఎత్తుకుపోయి సామూహికంగా మానభంగం చేశారు. స్పృహ తప్పిన ఆ పిల్లని తుప్పల్లో వదిలిపోయారు. తాగుడు మైకంలో తను చేసిన ఘనకార్యాన్ని తల్లిముందే వర్ణించాడు ఈ ప్రబుద్ధుడు. విన్న తల్లి –అయినూర్ బీబీ ముందు పరుగున వెళ్లి ఆ బిడ్డను ఆసుపత్రిలో చేర్చింది. సరాసరి డైమండ్ హార్బర్ పోలీసు స్టేషన్‌కి వెళ్లి తన కొడుకుమీద ఫిర్యాదు చేసి అరెస్టు చేయించింది. ఇది తాజా 'మదరిండియా'.

మూడో కథ –ఇంకా అపూర్వం. 54 సంవత్సరాల కిందట జరిగిన కథ. కేరళలో కోజీకోడ్‌లో ముక్కమ్ అనే పల్లె. అక్కడ ప్రారంభమయింది ఈ కథ. రెండు కుటుంబాలు –హిందూ, ముస్లిం –చాలా స్నేహంగా ఉంటున్నాయి. వారి పిల్లలు –కాంచన, మొయిద్దీన్. కలిసి పెరిగారు. కలిసి చదువుకున్నారు. మనసులూ కలిశాయి. కుటుంబాలు ఈ ప్రేమను వ్యతిరేకించాయి. స్నేహితులు శత్రువులయారు. మొయిద్దీన్ మరో పెళ్లికి అంగీకరించకపోవడంతో అతన్ని ఇంటినుంచి పంపేశారు. కాంచన కూడా మరోపెళ్లికి ఇష్టపడలేదు. ఈ ఇరవై సంవత్సరాలూ మొయిద్దీన్ ఏం చేశాడు? తాగి తందనాలాడి దేవదాసు కాలేదు. బట్టలు చింపుకుని దేశాలు పట్టుకుని తిరగలేదు. స్థానికంగా ఒక గ్రంథాలయాన్ని ఏర్పరిచాడు.




పేదల కోసం సహాయ కార్యక్రమాలను నిర్వహించాడు. మహిళల సాధికారత (అది లేని కారణంగానే కాంచన తనకి దక్కలేదు.) కోసం సంస్థని ప్రారంభించే కృషి చేశాడు.

నిర్వీర్యతలోంచి నిజమైన ఆటవిడుపు ఆరోగ్యకరమైన ఆలోచన ద్వారానే సాధ్యం.

ప్రపంచంలో కల్లా గొప్ప అందకత్తె, సంపన్నురాలు మార్లిన్ మన్రోకి జీవితం బోరుకొట్టింది. ఆత్మహత్య చేసుకుంది. బిర్లాలు, టాటాలు, అంబానీలు చేసే సేవా కార్యక్రమాలు సమాజం కంటే ముందు వారికి చాలా అవసరం –గొప్ప జీవితం గొప్పగా బోరుకొడుతుంది కనుక. టాటా స్థాపించిన ఎన్నో వైజ్ఞానిక సంస్థలు వారి ఉనికికి ఒక అర్థాన్నీ, జీవితానికి పరమార్థాన్నీ కల్పిస్తాయి. సమాజానికి స్ఫూర్తినిచ్చాయి. జీవితం విలువ తెలియని వారే ప్రేమ వైఫల్యం వంటి అసందర్భమైన సమస్యల్లోంచి తేరుకోలేక దేవదాసులవుతారు. మొయిద్దీన్ వైఫల్యంలోంచి స్ఫూర్తిని ఎంచుకున్నాడు. నిస్సహాయతలోంచి నిజమైన లక్ష్యాన్ని గుర్తుపట్టాడు. అలా రెండు దశాబ్దాలు గడిచిపోయాయి. 22 సంవత్సరాల తర్వాత – (అప్పటికి కాంచనకి 41, మొయిద్దీన్‌కి 44) ముక్కమ్‌కి ఆనుకుని ఉన్న నదిలో 1982లో వరదలు వచ్చి, ఒక పడవలో వెళ్తున్న మొయిద్దీన్ పడవ బోల్తాపడగా కన్నుమూశాడు. ఇది తెలిసిన కాంచన ఆరుసార్లు ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించింది. కొన్ని నెలలు ఆసుపత్రిలో ఉంది. అక్కడా చచ్చిపోడానికి ప్రయత్నాలు చేసింది. కాని చావు కలిసి రాలేదు. గ్రామం వారి కర్తవ్య దీక్షకు చలించిపోయింది. వారికి జరిగిన అన్యాయానికి కన్నీరు కార్చింది. వారిలో మొయిద్దీన్ తల్లి కూడా ఉంది. పాతికేళ్ల తర్వాత మొయిద్దీన్ తల్లి కాంచనను వెదుక్కుంటూ వచ్చి –"నా కొడుకు లేకపోయినా నువ్వు నా కోడలివే. నా యింటికి రా" అంటూ కాంచనను తీసుకువెళ్లింది. కాంచన మొయిద్దీన్ లేని అత్తవారింటికి చేరి తన ప్రియుడు తలపెట్టి, బతికున్న రోజుల్లో నిర్వహించే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. గ్రామమంతా కాంచనను నెత్తిమీద పెట్టుకుంది. ఆమెకిప్పుడు 67 సంవత్సరాలు. ముక్కమ్ గ్రామానికి ఆమె 'మదరిండియా'.

సమాజ ధర్మాన్ని ఉల్లంఘిస్తున్న తన కొడుకుని ఒక తల్లి కాల్చి చంపింది. పశువులాగ ప్రవర్తించిన ఒక కొడుకుని ఒక తల్లి జైలుకి పంపింది. పెద్ద మనస్సుతో పెళ్లికి అంగీకరించలేని ఒక తల్లి ఆలశ్యంగానయినా తన తప్పుని సవరించుకుంది. ఇక్కడ మంచితనమే ఉంది. మతం లేదు. మానవత్వమే ఉంది. మతం లేదు. నిర్దుష్టమైన బాధ్యతే ఉంది. రాజీకి ఆస్కారం లేదు. అంతకుమించి మతం లేదు. నిజానికి ఇదే ఏ మతమైనా చెప్పేది. దీనికో పేరుంది –విశ్వమానవ మతం. ప్రేమ సఫలం కావడం జీవితం కాదు. వైఫల్యాన్ని ఉద్యమం చేసుకోవడం, మమకారాన్ని బలహీనత స్థాయిలోనే నిలపకుండా సమాజ ధర్మాన్ని కాపాడడంలో గుండెను దిటవు చేసుకోవడం చరిత్ర.

అందుకు సమాజ చైతన్యంలో ఇంతకన్న అపురూపమైన ఉదాహరణలు దొరకవనుకుంటాను.

మరొక్కసారి నా 'నిప్పులాంటి మనిషి'లో నా కిష్టమయిన డైలాగ్:

"మంచితనానికి మతం లేదు. కన్నీరు ఎవరు కార్చినా అది కష్టానికి గుర్తే."

( సెప్టెంబర్ 22 , 2014 )



# ( September 29,2014) Oka Udyamam Astamayam ఒక ఉద్యమం అస్తమయం



29 సంవత్సరాల కిందట ఓ 16 ఏళ్ల కుర్రాడికి మిత్రులు రమణయ్య రాజాగారు రాజాలక్ష్మి ఫౌండేషన్ పురస్కారం యిస్తున్నప్పుడు నేను ఆడియన్స్‌లో ఉన్నాను. మాండలిన్ శ్రీనివాస్ గురించి అప్పటికి నేను వినలేదు. రాజాగారికి మతిపోయిందా అనుకున్నాను. ఈ కుర్రాడిని శ్రీశ్రీ, బాలమురళీకృష్ణ, వెంపటి చినసత్యం, బాపు, టంగుటూరి సూర్యకుమారి, బెజవాడ గోపాలరెడ్డి వంటి దిగ్గజాల స్థాయిలో ఈయన నిలుపుతున్నాడేమిటి? అని నా ఆశ్చర్యం. కాని వారందరికీ దీటుగా నిలిచే స్థాయిలో తన స్థానాన్ని అప్పటికే సుస్థిరం చేసుకున్నాడని తర్వాత్తరవాత ఎన్నోసార్లు ఆతని కచ్చేరీలు వింటూ ముగ్దుడినవుతూ పదే పదే అనుకుని లెంపలు వేసుకున్నాను. ఆ కుర్రాడు అప్పటికి పదకొండేళ్ల కిందటే తనకంటే పొడుగ్గా వున్న మాండలిన్‌ని మెడలో వేసుకు తిరిగేవాడు. మరో సంవత్సరానికి– అంటే ఆరేళ్లప్పుడు –సంగీతాన్ని నేర్చుకోవడం ప్రారంభించి 9వ యేట గుడివాడలో మొదటి కచ్చేరీ చేశాడు. ఆనాటి సభలో ఆయన కచ్చేరీ ప్రారంభించేటప్పుడు 15 మంది ఉన్నారు. పూర్తయేసరికి కేవలం 4 వేలమంది ఉన్నారట –ముక్కుమీద వేలేసుకుని దిగ్భ్రమతో ఆ కుర్రాడి ప్రతిభని చూస్తూ.

తమిళనాడులో తెలుగువాడి పాండిత్యం అంతగా చెల్లదు –అది తెలుగు పాండిత్యం కనుక. మద్రాసు సంగీతోత్సవాలలో ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ అనే తెలుగు సంస్థ ఈ తెలుగు కుర్రాడికి –కుర్రాడు కదా అనీ, తెలుగువాడనీ మధ్యాహ్నం ఒంటిగంటకి చాన్స్ యిచ్చారు. ఎవరూ సభలో ఉండని సమయమది. శ్రీనివాస్ కచ్చేరీ ప్రారంభించగానే సభలోకి ఆ సంస్థ అధ్యక్షులు ప్రముఖ వైణిక శిఖామణి ఎస్.బాలచందర్‌గారు వచ్చారు. ఆయన వెనుకనే పద్మభూషణ్ శేషగోపాలన్. ఆయన వెనుకనే సంగీత ప్రపంచమంతా గడగడలాడే విమర్శకుడు 'సుబ్బుడు' వచ్చారు. శ్రీనివాస్ వణికిపోయాడు. అయితే విశ్వాసం తన సంగీతం మీద. ఖరహరప్రియలో "చక్కని రాజమార్గము" వాయించాడు. కీర్తన అవుతూనే వేదిక మీదకి బాలచందర్ వచ్చి మైకు అందుకున్నారు. బాలచందర్ ముక్తసరి మనిషి. కాని ఆరోజు పొంగిపోతూ ప్రసంగించారు. శేషగోపాలన్ స్టేజిమీదకు వచ్చి తనచేతి ఉంగరం తొడిగారు కుర్రాడికి. మరునాడు 'సుబ్బుడు' అతని మీద ప్రత్యేక వ్యాసమే రాశారు.

అతని 15వ యేట కంచి పరమాచార్య సమక్షంలో కచ్చేరీ చేశారు. పరమాచార్య ఆశీర్వాదంతో కంచి పీఠం ఆస్థాన విద్వాంసుడయారు. 28వ యేట భారత ప్రభుత్వం ఆయనకి పద్మశ్రీ బిరుదాన్ని ఇచ్చి సత్కరించింది. బహుశా ఇంత చిన్న వయస్సులో ఆ సత్కారం పొందిన ఒకే ఒక్క

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

విద్వాంసుడు శ్రీనివాసేనేమో! 1985లో శ్రీకృష్ణ గానసభలో ఆయన కచ్చేరీకి పుంభావ సరస్వతి ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి వచ్చి పరవశించి, ఆయనకి 'సంగీత బాల భాస్కర' బిరుదాన్ని ఇచ్చి సత్కరించింది. ఇవి ఆయనకి దక్కిన పురస్కారాలలో నమూనాలు మాత్రం.

చిన్న వయస్సులోనే ప్రపంచమంతా స్వైర విహారం చేశారు శ్రీనివాస్. కచ్చేరీలో ఆయనచుట్టూ మురుగభూపతి, విక్కూ వినాయక్‌రాం వంటి దిగ్గజాలు కూర్చుండగా, ఆయన ప్రతిభకు ఉర్రూతలూగుతూ వారు పక్కవాద్యాలు వాయిస్తూండగా శ్రీనివాస్ కచ్చేరీ పద్మవ్యూహంలో అభిమన్యుడి విహారాన్ని తలపిస్తుంది.

190 సంవత్సరాల కిందట మన దేశంలోకి ఒక విదేశీ వాద్యం ప్రవేశించింది. దానిపేరు వయొలిన్. ఇవాళ వయొలిన్ లేని కచ్చేరీని మనం ఊహించలేము. కర్ణాటక, హిందుస్తానీ సంగీతంలో దాన్ని లొంగదీసుకుని అమృతధారల్ని కురిపించిన ఎందరో మహానుభావులు మన కళ్లముందు కదులుతారు. ద్వారం వెంకటస్వామి నాయుడు, భువనేశ్వర్ మిశ్రా, పరూర్ వెంకట్రామయ్య, మైసూరు చౌదయ్య, ఎమ్.ఎస్ .గోపాలకృష్ణన్, లాల్‌గుడి, ఎల్.సుబ్రహ్మణ్యం -యిలాగ. ఈ వాద్యాన్ని మన దేశానికి తీసుకువచ్చిన ఘనత ముత్తుస్వామి దీక్షితార్ సోదరులు బాలూసామి దీక్షితార్‌కి దక్కుతుంది. 39 సంవత్సరాల కిందట అలాంటి మరో సింహాన్ని -మాండలిన్‌ని -జూలుతో పట్టుకుని -కర్ణాటక సంగీతంలోని గమకాలు, రవ్వ సంగతులు పొల్లుపోకుండా లొంగదీసిన ఘనత శ్రీనివాస్‌ది.

శ్రీనివాస్ గొప్ప భక్తుడు. కంచి పరమాచార్య, సత్యసాయిబాబా, మదర్ థెరెస్సా, ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి- మొదలయిన వారి చిత్రాలు ఆయన డ్రాయింగు రూము గోడలనిండా పలకరిస్తాయి. శ్రీనివాస్ గొప్పతనం -తనకు సహకారం అందించే గొప్ప విద్వాంసుల ప్రతిభకు ఆనందిస్తూ అభినందిస్తాడు. తన వాద్యాన్ని తన్మయుడయి వాయిస్తాడు. అతని కళ్లు ఓ అలౌకికమైన ఆనందాన్ని పొందుతూంటాయి. ప్రపంచమంతటా జకీర్ హుస్సేన్, విక్కూ వినాయక్‌రాం, వి.శెల్వ గణ□ష్, హరిప్రసాద్ చౌరసియా, పండిత జస్‌రాజ్ వంటి దిగ్గజాలతో కచ్చేరీలు చేశారు. మైకేల్ బ్రూక్, ట్రే గన్, నిగెల్ కెన్నెడీ, మైకేల్ నైమాన్, జాన్‌మెక్‌లాఫిన్ వంటి పాశ్చాత్య సంగీత దిగ్గజాలతో కలిసి కచ్చేరీలు చేశారు. 1992 బార్సిలోనా ఒలింపిక్స్ ప్రారంభోత్సవ సభల్లో కచ్చేరీ చేశారు. ఒక వింత, గొప్ప సంఘటన. 2005లో లాస్ ఏంజిలిస్‌లో జాన్ మెక్‌లాఫిన్ బ్రదంతో కచ్చేరీ చేశాక, అభిమానులు క్యూలో నిలబడ్డారు ఆయన ఆటోగ్రాఫ్ కోసం. ఒక పొట్టి వ్యక్తి ఆయన సంతకం తీసుకుని వెళ్తూండగా శ్రీనివాస్ చూసి "ఆయన చిత్ర దర్శకులు స్టీవెన్ స్పీల్ బర్గ్‌లాగ ఉన్నారు కదూ?" అన్నారట పక్కాయనతో. ఆయన నవ్వి: "ఉండడం కాదు సార్. ఆయన స్పీల్ బర్గే!" అన్నారట. ఇజ్రాయిల్‌లో ముత్తుస్వామి దీక్షితార్ రాసిన కామాక్షి మీద కీర్తనని వాయించి కళకి కులం, మతం, భాషల ఎల్లలు లేవని నిరూపించారు.

నేనెప్పుడూ ఇలా స్మృతి వ్యాసం రాయలేదు. ఇలాంటి సందర్భాలలో సాధారణంగా నా అనుభవాలనే ఉటంకిస్తాను. కాని కేవలం వ్యక్తి అనుభవాలకు పరిమితంకాని వైభవం శ్రీనివాస్‌ది. ఒకసారి విశాఖ కళాభారతిలో కచ్చేరీ అయాక ఆత్మీయుడినై వేదిక మీదకి వెళ్లి మనసారా అభినందించాను. నా చెయ్యి పుచ్చుకుని "నేను మీ అభిమానిని సార్!" అన్నాడు కళ్లనిండా ఆనందాన్ని పూరించి. ఏనాడూ అభిరుచిని అటకెక్కించని కళాకారుడు. కచ్చేరీ ముందు ఎప్పుడు పలకరించినా నాకిష్టమయిన రాగం వాయించమని అడుగుతాను. నేను అడిగానని చెప్పి మరీ వాయిస్తారు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

టైమ్స్ ఆఫ్ ఇండియా మాసపత్రిక "సురభి" ఎడిటర్‌గా ఉన్న రోజుల్లో దేశ స్థాయిలో ప్రాముఖ్యాన్ని సాధించిన తెలుగు ప్రముఖుల ఇంటర్వ్యూలు చేశాను. ఆ సందర్భంలో దాదాపు రెండున్నర గంటలు నాతో ఆత్మీయంగా కూర్చుని పాదాభివందనం చేసి, తన రికార్డులు ఇచ్చి పంపారు. పద్మభూషణ్ శ్రీపాద పినాకపాణిగారు పోయినప్పుడు ఆయన ఇండియాలో లేరనుకుంటాను. వస్తూనే నాకు ఫోన్‌చేసి "నాకు వారి కుటుంబీకుల్ని తేలీదు. ఒక మహనీయుడు వెళ్లిపోయారు. మీ శ్రీమతికీ, వారి కుటుంబానికీ నా సానుభూతిని తెలపండి" అన్నారు.

ఈ సంవత్సరం మా శ్రీనివాస్ మెమోరియల్ ఫౌండేషన్ ఉత్సవానికి ఆయన కచ్చేరిని పెట్టాలనుకున్నాం. ఆరోజు వేరే ప్రోగ్రాం ఒప్పుకున్నందుకు చాలా బాధపడిపోయారు. నాతో క్షమాపణలు చెప్పారు. మా అబ్బాయితో : "మీ నాన్నగారంటే నాకు చాలా గౌరవం. వచ్చేయేడు తప్పక కచ్చేరీ చేస్తాను" అన్నారు. కాని ఆ యేటికి వేళమించిపోయింది. శ్రీపాద పినాకపాణి ఆయన విద్వత్తుని గురించి చెప్పిన మాటలు వేదాక్షరాలు."ద్వారం వెంకటస్వామి నాయుడు తర్వాత –అంతర్ముఖుడై వాద్యాన్ని పలికించే మాంత్రికుడు శ్రీనివాస్" అన్నారు. గొప్ప వినయ సంపద, సంగీతం జీవలక్షణాన్ని పట్టుకునే ఆర్ద్రత, పెరిగినకొద్దీ వొంగే ఇంగితం గల గొప్ప సంస్కారి శ్రీనివాస్. సంగీతంలో కొత్త వాద్యాన్ని లొంగదీసుకోవడం, సంప్రదాయవాదుల్ని, ముఖ్యంగా తమిళనాడు పండితుల్నీ, సామాజికుల్నీ వొప్పించడం సామాన్యమైన విషయం కాదు. అయిదేళ్ల బాలమేధావి జీవితం 45 ఏళ్లకే ముగియడం సంగీత ప్రపంచానికి దురదృష్టం. మాండలిన్‌కి మారుపేరుగా నిలిచిన శ్రీనివాస్ సంగీత ప్రపంచంలో గొప్ప అధ్యాయం. గొప్ప ఉద్యమం. ఆయన మృతి గొప్ప ప్రతిభకు క్రూరమయిన ముగింపు.

( **సెప్టెంబర్** 29 , 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# ( October 06,2014) Antarikshamlo Adbhutam అంతరిక్షంలో అద్భుతం

నా జీవితంలో భారతీయుడిగా ఆనందంతో, గర్వంతో కళ్ళనీళ్ళు తిరిగిన అరుదయిన సందర్భమిది. భారతదేశం మొదటి ప్రయత్నంలోనే ఒక హాలీవుడ్ సినీమాకయే ఖర్చులో పదోశాతం బడ్జెట్ తో అంగారక గ్రహం కక్ష్యలోకి అడుగుపెట్టింది. ఇది సామాన్యమయిన విషయంకాదు. ఇంతకు ముందు ఇలాంటి ప్రయత్నాలు 51సార్లు జరిగాయి. 21 సార్లు మాత్రమే విజయాన్ని సాధించాయి. ఇంతవరకూ అమెరికా, రష్యా, యూరోపు యూనియన్ల సమిష్టి ప్రయత్నాలు సఫలమయాయి. ఆ వరసలో భారతదేశం నాలుగోస్థానంలో నిలిచినా, మొదటి ప్రయత్నంలోనే అతి తక్కువ బడ్జెట్ తో, స్వదేశీ నైపుణ్యంతో విజయాన్ని సాధించిన మొదటి దేశం మనది.

మనకంటే కేవలం 48 గంటల ముందు అమెరికా ఉపగ్రహం అక్కడికి చేరింది. అయితే వారి వారి ఉద్దేశాల వెనుక ఆయా సంస్కృతుల ప్రాధమిక విలువల్ని గుర్తుపట్టాలనిపిస్తుంది. (నాకెప్పుడూ ఇలాంటి విషయాలే ఎక్కువగా ఆకర్షిస్తాయి.) అమెరికా ప్రయోగించిన ఉపగ్రహం పేరు "క్యూరియాసిటీ" (ఆసక్తి). భారతదేశం ప్రయోగించిన ఉపగ్రహం పేరు "అమ్మ". ఇది బొత్తిగా రంధ్రాన్వేషణలాగ కొందరికయినా అనిపించవచ్చుకానీ – ఎదుటి వ్యక్తికి చెయ్యెత్తి సెల్యూట్ చెయ్యడంలో, శిరస్సు వంచి నమస్కారం చెయ్యడంలో ఆ సంస్కృతీ మూలాలు ప్రతిఫలిస్తాయని నేను నమ్ముతాను – మనం గుర్తుపట్టినా, గుర్తుపట్టకపోయినా. అంతరిక్షంలోకి ఉపగ్రహాన్ని పంపి కనీ వినీ ఎరగని విజయాన్ని సాధించిన ఇస్రో డైరెక్టరు రాధాకృష్ణన్ ప్రతీసారీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకు రావడం నా దృష్టిని దాటిపోదు. అక్కడున్న చాలామంది శాస్త్రజ్ఞుల నుదుటిమీద కుంకుమ బొట్లు ఉన్నాయి – చెరిపినా చెరగనంత దిట్టంగా.

ఇక ఈ 'మామ్ ' అనే అంగారక గ్రహయాత్ర 5 నవంబరు, 2013లో అంతరిక్షంలోకి పంపిన ఈ ఉపగ్రహం 323 రోజులు 65 కోట్ల కిలోమీటర్లు ప్రయాణంచేసి 24న అంగారకుడి కక్ష్యకు చేరింది. దీనికి ఏదయినా సంకేతం ఇవ్వాలంటే – ఎన్నిరోజుల ముందు, ఎంత నిర్దుష్టమయిన సమయానికి, ఎలా ఇస్తే – అంతరిక్షంలో అంత వేగంగా, అన్ని కోట్ల దూరంలో ఉన్న ఉపగ్రహానికి అందుతుంది? ఇస్రో శాస్త్రజ్ఞులు దాన్ని నిర్ధారించారు. బొగ్గుని 214 కంపెనీలు దొంగతనం చెయ్యడం మనకు 20 సంవత్సరాలు తెలియలేదు – వినోద్ రాయ్ చెప్పి, సుప్రీం కోర్టు సమర్ధిస్తే తప్ప. మహాశూన్యంలో మన ఆలోచనల ప్రయాణం చెయ్యడానికి మార్గాల్ని నేటి శాస్త్రజ్ఞులు కనిపెట్టారు.

సరే. నాకేమో అంతరిక్షాన్ని తల్చుకున్నప్పుడల్లా నేనొక పిపీలికలాగ, క్రిమిలాగ, కీటకంలాగ, బొత్తిగా ఉనికికే అర్ధంలేని ప్రాణిలాగ తోస్తుంది. ఈ భూమిమీద మానవుని జీవనపరిణామం 60 సంవత్సరాలనుకుంటే – అసలు ఈ భూమి దక్షిణ ధృవం నుంచి భౌగోళికమైన వత్తిడులకు విడివడి వేర్వేరు ముక్కలు కావడానికి ఇప్పటికి 1800 లక్షల సంవత్సరాలు పట్టింది. ఇప్పటికీ ఈ ముక్కల్ని మనం ముక్కలనే పిలుచుకుంటున్నాం – ఆఫ్రికా ఖండము, ఆసియా ఖండము – ఇలాగ. ఈ హాస్యాస్పదమయిన జీవితమనే అతి చిన్న వ్యవధిలో మన విజయాలు, మన పదవులు, మన ఆదాయాలు, మన కీర్తిప్రతిష్టలు, మన సాధనలు – విలువలు ఎంత? తలుచుకున్న కొద్దీ సిగ్గుతో కుంచించుకుపోతాం.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

అంతరిక్షంలో ఎన్నో సూర్యగోళాలున్నాయి. మనం చూసేది ఒక్క సూర్యుడినే. మన ఊహకి అందని ఎన్నో ఉపగ్రహాలున్నాయి. మనకి తెలిసింది – తొమ్మిదే. ఈ మధ్యనే మరో కొత్తగ్రహాన్ని గుర్తుపట్టారు. అయితే ఈ తొమ్మిది గ్రహాల సంచారాల్ని, వైలక్షణ్యాల్ని శతాబ్దాలుగా సెకన్లు తేడాలేకుండా ఇప్పటికీ మన వాళ్ళు గుర్తుపడుతున్నారు! ప్రతి సూర్యోదయాన్ని, అస్తమయాన్ని, గ్రహణాల్నీ – మరెన్నింటినో మన పంచాంగాలు చెపుతున్నాయి. ఆర్యభట్టు ఎప్పటివాడు!

కాంతి సెకనుకు లక్షా ఎనభై ఆరువేల మైళ్ళు ప్రయాణం చేస్తుంది. ఆ లెక్కన మనం ఆకాశంలో చూస్తే నక్షత్రం వెలుగు మనకు చేరడానికి కనీసం నాలుగు సంవత్సరాలు పడుతుంది. అంటే – మనం కళ్ళతో ఇప్పుడు చూస్తున్న నక్షత్రం – నాలుగేళ్ళ కిందట అక్కడ ఉన్నదన్నమాట! ఇప్పుడు ఉందా? ఏమో! ఇప్పుడు ప్రయాణం ప్రారంభిస్తే మరో నాలుగేళ్ళకు కానీ తెలియదు.

జ్ఞానం మన అవగాహన పరిధిని పెంచి, మన అహంకారాన్ని ఛిన్నాభిన్నం చేస్తుంది. మనకేం తెలుసు? ఎంత తెలుసు? అన్నిటికన్నా ముఖ్యం మనకి ఎన్నో తెలియవని మనకి తెలుసా?

**జీవితమ్మెల్ల బహుశాస్త్ర సేవలందు గడిపితిని**

**రహస్యములు చాల గ్రాహ్యమయ్యె**

**ఇప్పుడు వివేక నేత్రమ్ము విప్పిజూడ**

**తెలిసికొంటి నాకేమి తెలియదంచు – అన్నాడు దువ్వూరి రామిరెడ్డి.**

మనకి దేవుడు పెద్ద అన్వేషణ. మతం చిన్నగొడుగు. అంతరిక్షం ఇంకా ఆవిష్కృతం కావాల్సిన పెనుచీకటి. ఆలోచన విస్తరించినకొద్దీ, అవగాహన పెరిగిన కొద్దీ జ్ఞానం మన మనసుల్ని ఆర్ద్రం చేస్తుంది. చెయ్యాలి. తలవొంచుతుంది. వొంచాలి. మనిషి తాత్విక ధోరణిలో పడతాడు. పడాలి. అదృష్టవంతుడయితే మనకు తెలియని మరేదో శక్తి ఉన్నదని నమ్ముతాడు. ఇంకా అదృష్టవంతుడయితే ఆ శక్తి 'దేవుడు ' అని గుర్తుపడతాడు. విశ్వాసం చేతికర్ర. చిన్న ఊతం.

**"లోకంబులు లోకేశులు లోకస్థులు తెగిన తుది నలోకంబు పెంజీకటి కవ్వల.."**అన్నాడు పోతన.

ఆయన ఇస్రో శాస్త్రజ్ఞుడు కాదు. కానీ సహేతుకమైన చర్చతో సరైన సమాధానాలను పట్టుకున్న ఎందరో మహనీయుల వారసత్వం మనది. మనకి గతం మీదా, సంస్కృతీ మూలాలమీదా నమ్మకం లేకపోయినా – వాటిని చూసి గర్వపడవచ్చు.

గొప్ప జ్ఞానం – ఇంకా అవగాహనకు లొంగని ప్రశ్నల్ని సంధిస్తుంది. అదే వేదాంతం, గొప్ప శాస్త్రజ్ఞుడు – అతని అన్వేషణ – అతనిలో సరైన స్పందనని కలిగిస్తే గొప్ప యోగి కావాలి తప్పదు. మరో మార్గం లేదు. నేను అలాంటి యోగిని కళ్ళారా చూశాను.




నేను ఆనర్స్ చదువుకునే రోజుల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అణుశాస్త్ర విభాగాన్ని ప్రారంభించారు. దాని ఆచార్యుడిగా ఆయన్ని ఆహ్వానించారు. ఆయన పేరు స్వామి జ్ఞానానంద. సన్యాసం స్వీకరించకముందు ఆయన లౌకిక నామం భూపతిరాజు లక్ష్మీ నరసింహరాజు. ఆయన సన్యసించి హిమాలయాల్లో పదేళ్ళు గడిపి, తపస్సు చేసుకుని – 1936లో అణుశాస్త్రంలో పరిశోధనలు జరిపి, జర్మనీలో పనిచేసి, మిచిగన్ విశ్వవిద్యాలయంలో పనిచేసి భారతదేశానికి వచ్చారు. 1947లో ఢిల్లీలో జాతీయ భౌతిక శాస్త్ర పరిశోధనాలయంలో చేరారు. 1954లో భీమవరంలో ఒక ఏక్సిడెంటులో గాయపడి విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో చేరారు. అప్పటి వైస్ ఛాన్సలర్ వి.ఎస్.కృష్ణ వారిని కలిసి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అణుశాస్త్ర విభాగాన్ని ప్రారంభించడానికి ఆహ్వానించారు. ఆ సంవత్సరమే నేను ఆనర్స్ లో చేరాను. ఒక యోగి ఏమిటి, అణుశాస్త్రం ఏమిటి అని కుర్రాళ్ళం మేము విస్తుపోయేవాళ్ళం. చదువు నాకు సరిగా అబ్బలేదుగాని నా చదువు మాథమేటికల్ ఫిజిక్స్. ప్రయత్నిస్తే ఆ రోజుల్లో అర్ధమైయేదేమో!

**విజ్ఞానం శక్తి. విజ్ఞానం కనువిప్పు. విజ్ఞానం చీకట్లో దివ్వె. విజ్ఞానం విముక్తి. విజ్ఞానం ముక్తి.**

( **అక్టోబర్** 06 , 2014 )

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# ( October 13,2014) Vignanam Viswasam విజ్ఞానం – విశ్వాసం

ఒక విచిత్రమైన, అనూహ్యమైన విషయాన్ని ఈ మధ్య మిత్రులు, మల్లాది గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లాది సచ్చిదానంద మూర్తిగారు నాకు తెలిపారు. ఆయన ఛాందసుడుకాదు. బొత్తిగా చదువుకోని వాడుకాదు. సహేతుకమైన ఇంజనీరింగు పట్టా పుచ్చుకున్నవారు.

తులసీదాసు రచించిన 'హనుమన్ చాలీసా ' తెలియని, చదవని, వినని భారతీయుడు ఉండడు. ఇది పుక్కిట పురాణమనీ, మతఛాందసమనీ భావించే భారతీయులూ చాలామంది ఉంటారు. ఒకచోట "యుగ సహస్ర యోజన పరభానూ, లీల్యోతాహి మధుర ఫల జానూ" అన్నాడు తలసీదాసు. పసితనంలో హనుమంతుడు సూర్యుడిని చూసి ఫలమనుకుని ఆ లోకానికి ఎగిరాడట. ఇంతవరకూ ఇది పుక్కిట పురాణమని ఒప్పుకుందాం. ఒక కోతి ఏమిటి? సూర్యుడి దగ్గరికి ఎగరడమేమిటి? అనిపించడం సహజం. సరే. ఎంతదూరం ఎగిరాడు? యుగ సహస్ర యోజన పరబానూ" ఇది తులసీదాసు కలిపించినదికాదు. శాస్త్రీయమైన తూకం. లెక్క చూదాం.

యుగము – 12,000 సంవత్సరాలు

సహస్రము – 1000

ఒక యోజనము – 8 మైళ్ళు

ఇప్పుడు – యుగ X సహస్ర X యోజన + 1200X1000X8 మైళ్ళు + 96000000 మైళ్ళు. (96 కోట్ల మైళ్ళు)

ఒక మైలు – 1.6 కిలోమీటర్లు

అంటే 96000000 X 1.6 + 1536000000 కిలోమీటర్లు (1536 కోట్ల కిలోమీటర్లు)

అమెరికాలో అంతరిక్ష పరిశోధక సంస్థ – భూమికి సూర్యునికీ సరిగ్గా ఇంతే దూరం ఉన్నదని నిర్ధారించింది. దీనిని అంతర్జాతీయ ఖగోళ సంస్థ బలపరచింది. ఈసారి మీ అబ్బాయి ఉత్సుకతతో 'భూనికీ సూర్యునికీ మధ్య దూరమెంత నాన్నా? ' అంటే ధైర్యంగా 'హనుమాన్ చాలీసా చదువుకోబాబూ ' అని మీరు రికమెండు చేయవచ్చు.

ఇందులో మనం గ్రహించవలసిన విషయం ఒకటుంది. ఆ రోజుల్లో పెద్దలు మనకి కొన్ని పడికట్టురాళ్ళని ఏర్పరిచినా, కేవలం కాకమ్మ కథలు చెప్పలేదు. తరతరాల విజ్ఞాన్ని కాచివడబోసి దాన్ని మనకు అందేటట్టు 'కాకమ్మకథ ' అంత సరళం చేశారు. మనం అబ్బురపడేంత




శక్తిసామర్థ్యాలు హనుమంతునికి ఉన్నాయని మనకి చెప్పబోయారు. ఇంత లెక్క తులసీదాసు మనస్సులో ఉంది, అతను చెప్పిన స్తోత్రంలో ఉంది. దానికి అంతర్జాతీయ సంస్థ మద్దతు ఉంది.

మరో సరదా అయిన కథ. నేను సినీమా నటుడిని అయే కొత్త రోజుల్లో నా నుదుటి మీదకి చుండ్రు పాకేది. రచయిత నుదుటి మీద చుండ్రు వల్ల నష్టం లేదుకానీ నటుడినయే తొలి రోజులుకదా? కనుక సత్వర చర్య అవసరమని దేశంలో కల్లా గొప్ప చర్మవ్యాధి నిపుణుడి దగ్గరికి వెళ్ళాను. ఆయన పేరు ఏ. తంబయ్య. చెన్నైలో పూనమల్లి హైరోడ్డులో ఆయన క్లినిక్. ఈయన దేశ స్థాయిలో డాక్టర్ బి.సి.రాయ్ అవార్డుని పుచ్చుకున్న ఘనుడు. చాలా పేరున్నవాడు. నా సమస్యని చూసి – తీరా వెళ్ళాను కనుక, డబ్బు ఇచ్చాను కనుక ఏదో ట్యూబు రాసి – అన్నిటికన్నా ముఖ్యం – పొద్దున్నే సూర్యుని ఎండలో తలకి నువ్వుల నూనె రాసుకుని పది నిముషాలు నిలబడమన్నాడు. ఇదేమిటి? చిన్నప్పుడు మా అమ్మమ్మ – నువ్వుల నూనె రాసుకుని పొద్దున్నే ఎండలో నిలబడితే సూర్యభగవానుడి ధర్మమా అని ఎలాంటి చర్మ వ్యాధులయినా పోతాయంది కదా? ఆవిడ మా అమ్మమ్మ. ఈయన డాక్టర్ తంబయ్య. ప్రత్యేక నైపుణ్యంగల ప్రముఖ వైద్యుడు. సరే. ఈ పదినిముషాలూ ఏం చెయ్యాలి? "కావాలంటే హిందూ పేపరు చదువుకో, లేదా పాటలు పాడుకో." అన్నాడు. సరిగ్గా మా అమ్మమ్మ అదే చెప్పింది. పదినిముషాలు 'ఆదిత్య హృదయం' చదువుకోమని.

ఆదిత్య హృదయం పుణ్యం సర్వశత్రు వినాశనం

జయావహం జపేన్నిత్య మక్షయం పరమం శివమ్

ఈ శ్లోకాలు చెపితే "సూర్యుడు దేవుడేంటి, కాళ్ళులేని అనూరుడు అతనికి సారధి ఏంటి? ఏడురధాలేంటి? పోవమ్మా, మా తంబయ్యగారు చెప్పిందే వైద్యం" – అని 21 వ శతాబ్దపు చదువుకున్న కుర్రాడు ఎగతాళి చెయ్యవచ్చు.

విజ్ఞానాన్ని విశ్వాసంగా మలిచిన అద్భుతమైన కాలమది. ఇవాళ అంతర్జాతీయ ఖగోళ సంస్థ, 'నాసా ' సంస్థ తులసీదాసుని సమర్థిస్తే తప్ప ఇవి పుక్కిట పురాణాలని అవతలికి తోసేసే తెలివైన రోజులు. మరి ఈ ఆదిత్య హృదయంలో ఈ పుక్కిట పురాణం ఏమిటి? దానికీ ఓ పరమార్థం ఉంది. డాక్టరు తంబయ్య చెప్పాడు కనుక పదినిముషాలు ఎండలో నిలబడి హిందూ పేపరు చదువుకోవడం కన్నా – "నా రుగ్మతని పోగొట్టు స్వామీ!" అనుకుంటూ – మన అనారోగ్యం మీదా, మనల్ని బాగుచేసే ఆ ప్రక్రియమీదా ఆ పదినిముషాలూ ధ్యానాన్ని ఉంచితే ఇంకా గొప్పదికదా?

అయితే ఆ హిందూ పేపరులో ఒబామా కథ మనకి అర్థమవుతుంది. తులసీదాసు చెప్పిన హనుమాన్ చాలీసా మనకు అసందర్భంగా కనిపిస్తుంది. అవసరమైన ప్రక్రియని మనల్ని అబ్బురపరిచి, ఆశ్చర్య పరిచే అతి ప్రాధికమైన 'విశ్వాసం'గా మలిచి తరతరాలు మన మనస్సుల్లో, సంప్రదాయంలో నిలిపిన పెద్దలు ఎంత ముందు చూపు కలవారు?

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

విజ్ఞానానికి ఎల్ల ఉంది. విశ్వాసానికి విస్తృతి ఉంది. విజ్ఞానం నిర్ధారిస్తుంది. విశ్వాసం మనసుని ఆయుత్తం చేస్తుంది. విజ్ఞానం మానవ మేధకు సంబంధించినది. విశ్వాసం ఒక జాతి వికాసానికి సంబంధించినది. విశ్వాసం మత ఛాందసుడి గుడ్డితనం కాదు, సంప్రదాయవాది బలహీనత కాదు, ఆర్ష విజ్ఞానం సిద్ధం చేసుకున్న ముసుగుకాదు, అన్నిటికీ మించి ఆలోచనకి తావివ్వని జబ్బుకాదు. ఏ కాలానికయినా, ఏ పనికయినా, ఏ విజయానికయినా ఉండవల్సిన ప్రాధమికమైన అర్హత. ఈ తరం చదువుకున్న మనిషి మా మిత్రుడు, ఫామిలీ డాక్టరు – ఎప్పుడూ ఒక మాట చెప్తాడు. ఏ రోగానికయినా వైద్యం ఫలించడానికి నాలుగు 'డీ 'లు అవసరమని. అవి – డయాగ్నోసిస్, డ్రగ్, డిలిజన్స్, డెడికేషన్. అనగా రోగం నిర్ధారణ, మందు, శ్రద్ధ – నాలుగోది – కాని అతి ముఖ్యమైనది – ఈ వైద్యం ఫలిస్తుందనే విశ్వాసం.

చిన్నప్పుడు తేలు కుడితే మా నాన్నగారు నన్ను విశాఖపట్నంలో మంగళగిరి సీతారామయ్యగారింటికి తీసుకువెళ్ళడం గుర్తుంది. ఆయన నా ముందు కూర్చుని పెదాలు కదుపుతూ ఏదో వర్ణించేవాడు. నాకు భయంకరమైన బాధ. తర్వాత నన్ను నోరు తెరవమని నోట్లో ఏదో వేసాడు. విచిత్రం మరో పదినిముషాలకు బాధ తగ్గడం ప్రారంభించేది. ఇప్పుడాలోచిస్తే సీతారామయ్యగారు రెండు స్థాయిలలో వైద్యం చేశాడు. 'మంత్రాలకు చింతకాయలు రాలుతాయి ' అనే విశ్వాసాన్ని పునరుద్దరించాడు. నొప్పికి అసలు మందు ఏదో ఇచ్చాడు. మందు వల్ల నొప్పి పోయింది. మంత్రం వల్ల విశ్వాసం బతికింది. ఇది అపూర్వమైన చికిత్స.

నాసాని, అంతర్జాతీయ ఖగోళ విజ్ఞాన్ని మాత్రమే నమ్మే ఈనాటి విజ్ఞత ఒక గొప్ప స్థాయిలో శాశ్వతంగా మన సంప్రదాయంలో ఇన్సులేట్ చేసిన మరో విలువైన చికిత్సని వదులుకొంటోంది. ఇందుకు తులసీదాసు, డాక్టర్ తంబయ్య, మంగళగిరి సీతారామయ్యలే ఉదాహరణలు.


(**అక్టోబర్** 13 ,   2014)



# ( October 20,2014) Hud..Hud..hurray! హుద్..హుద్..హుర్రే..!

34 సంవత్సరాల క్రితం దివిసీమలో ఓ అర్ధరాత్రి ఉప్పెన కెరటాలు ఉవ్వెత్తున లేచాయి. లేస్తాయని ఎవరికీ తెలీదు. లేస్తే ఏం చెయ్యాలో తెలీదు. ఎటుపోవాలో తెలీదు. అందరూ నిద్రలో ఉన్నారు. బెంబేలెత్తి పరుగులు తీశారు. ఎటు పరుగెత్తాలో తెలీదు. ఆస్తి నష్టం సరే. శవాలు గుట్టలయాయి. ఒకాయన మర్నాడు పట్టాల మీద నడుస్తూ గుంటూరు బయలుదేరాడు. రైలు పట్టాలకు రెండు పక్కలా శవాలు. తెగిన చెట్లు. ప్రకృతి చేసిన బీభత్సం. "మారుతీరావుగారూ! ఆ రాత్రి గాలి చప్పుడులో మృత్యుఘోష వినిపించింది" అన్నారు. రేడియోలో ఆయన్ని నేను ఇంటర్వ్యూ చేశాను.

మొన్న ఒకాయన పేపర్లో రాశాడు. అంగారక గ్రహానికి ఇంత ఖర్చుపెట్టి ఉపగ్రహాన్ని పంపడం అవసరమా? ఆ డబ్బుని పేదల భోజనానికి, వసతులకి ఖర్చుపెట్టవచ్చుకదా? అని. ఈయనెవరో ఇంకా రాతియుగంలో ఉన్నారు. ఆశ్చర్యం. ఇలాంటి అర్ధంలేని చవకబారు, సెన్షేషనల్ తెలివితేటల్ని ఓ పత్రిక ప్రకటించింది. ఇది గేలరీలకు అందే నినాదం. ఈ ఉత్తరం రాసిన లాంటి మనుషులు దైనందిన అవసరాల వేపే చూస్తారు. కానీ వ్యవస్థ  జాతి దీర్ఘకాలిక ప్రయోజనాల వేపు దృష్టిని సారిస్తుంది. సారించాలి. పర్యావరణాన్ని, భూకంపాలను, ప్రకృతి విలయాలను ఎప్పటికప్పుడు గురుతుపట్టే ఉపగ్రహాలను ఇప్పటికి 36 దేశాల తరపున మనదేశం అంతరిక్షానికి పంపింది. అదీ ఆధునిక మానవుడి అప్రమత్తత. అంగారకుడి దగ్గరగా వెళ్ళిన ఉపగ్రహం వల్ల ఏం మేలు జరుగుతుందో ఇప్పుడిప్పుడే మన ఆలోచనకి అందకపోవచ్చు. పిచ్చి కుక్క కాటుకి – రాబీ వ్యాధికి అంతవరకూ లేని చికిత్సను కనిపెట్టిన లూయీ పాశ్చర్ ఆనాడు తొమ్మిదేళ్ళ పసివాడిమీద ప్రయోగాన్ని చేసే ధైర్యం లేకపోతే ఇవాళ మానవాళికి ఈ ఉపకారం జరిగేదికాదు.



మొదట 'హుద్ హుద్' అంటే ఏమిటి? అది ఇజ్రేల్ జాతీయ విహంగం పేరు. చాలా అందమయిన పక్ష్మి ఇంత భయంకరమైన తుఫాన్‌కి ఇంత అందమయిన పక్ష్మి పేరేమిటి? దూసుకు వచ్చే విపత్తు మనల్ని రెచ్చగొట్టేదో, భయపెట్టేదో కానక్కరలేదని భావించారేమో! 'భూలోకరాక్షసి ', 'ప్రజాహంతకి ' – ఇలా పిలిస్తే ఇంకా భయపడి పోయేవాళ్ళమేమో! హిరణ్య కశిపుడనే రాక్షసుడి తలవొంచే శక్తి అతి సరళమైనదీ, సర్వామోదయోగ్యమయినదీ. పేరు – ప్రహ్లాదుడు.

94 సంవత్సరాల తర్వాత వచ్చిన ఈ భయంకరమైన ఉప్పెన – ఏ క్షణంలో, ఏ వేగంతో, ఏ స్థలాన్ని తాకగలదో ప్రతీ చిన్న సమాచారాన్ని మన శాస్త్ర పరిజ్ఞానం మనకి చెప్పి మనల్ని అప్రమత్తం చేసింది. గంటకి 200 కిలోమీటర్ల వేగంతో తాకే గాలి, వాన ఉధృతి ఆనాడు దివిసీమ బాధితుడు చెప్పిన మృత్యువు తాకిడిని గుర్తు చేసింది. కొన్ని లక్షలచెట్లు




కూలిపోయాయి. కొన్నివేల ఎలక్ట్రిక్ స్తంభాలు పూచిక పుల్లల్లా ఎగిరిపోయాయి. కాని ముగ్గురు, కేవలం ముగ్గురే ఈ గాలివాన తాకిడికి కాక, పర్యవసానం తాకిడికి బలి అయారు.

ముందురోజు తెల్లవారు ఝామున మూడున్నర గంటలకి పెద్ద శబ్దమయితే లేచాను. అయిదో అంతస్థులో ఉన్న నా పుస్తకాల గది తలుపు తెరుచుకుపోయి – కుండపోతగా వర్షం, భయంకరమైన గాలితో ఇంట్లోకి వస్తోంది. అది మృత్యువు. తలుపు మూయాలని నేనూ, మా ఆవిడా ప్రయత్నించాం. అరగంట ప్రయత్నించినా తలుపు మూయలేకపోయాం. కాస్త అడుగు తడబడితే గాలికి ఇద్దరం కొట్టుకుపోతామని అర్ధమౌతోంది. ప్రయత్నం మానుకున్నాం. తలుపు వదిలేశాం. మరుక్షణంలో పెళపెళమంటూ అద్దాలు బద్దలయిపోయాయి. గదిలోకి నీటి వరద. మరికాస్సేపటిలో మరిన్ని అద్దాలు పగిలాయి. ఇది చిన్న ఉదాహరణ. కొన్నివేల అద్దాలు, కొన్ని వందల భవనాల్లో తునాతునకలయాయి. కొబ్బరిచెట్లు అపజయానికి తలవొంచిన వీరుల్లాగా – పీలికలై, వికవికలాడాయి. అదొక ప్రళయం.

ప్రకృతి విలయతాండవాన్ని ఎవరూ ఆపలేరు. కానీ ముందుగా తెలిస్తే తప్పించుకోగలరు. వీలయినంత ప్రభావాన్ని తగ్గించగలరు. ఈ విపత్తు పగలు రావడం మరో గొప్ప అదృష్టం. జనం కళ్ళు తెరిచి అప్రమత్తంగా ఉన్నారు. "ఇలాంటి మరో విపత్తుకి మనం ఉండమేమో. ఏఏ చర్యలవల్ల ఈ విపత్తుని ఈమాత్రమయినా ఎదుర్కోగలిగామో ఒక 'బ్లూ బుక్ ' తయారు చేసి ముందు తరాలకి అందించాలి" అన్నారు ఈ విపత్తుని చూసిన నరేంద్రమోడీ.

చావు దెబ్బతిని ప్రజలు కకావికలు కాలేదు. చావు తప్పినందుకు ఆ మేరకు ఊపిరి పీల్చుకున్నారు. అతలాకుతలమయిన ఓ నగరం అవసరాలు వెంటనే తీరవు. కానీ సత్వరంగా తీర్చే ప్రయత్నం యంత్రాంగం చేస్తోంది. ఆ ఫలితాలు క్రమంగా ప్రజలకు చేరుతున్నాయి.

సముద్రతీరాన్నే మా మిత్రుడి హోటల్ ఉంది. మధ్యాహ్నం పన్నెండు గంటల సమయంలో 200 కిలోమీటర్ల వేగంతో దూసుకువచ్చే వాయుగుండం కైలాసగిరిని ఢీకొట్టడం స్వయంగా చూసి వణికిపోయాడు. వాయుగుండం ఎటు కదలాలో తెలీక అరగంటసేపు అక్కడే గిజగిజలాడిందట. తర్వాత వాయుగుండం భీమిలీ వేపు తిరిగింది. పొరపాటున నగరం వేపు తిరిగివుంటే ఎమ్.వి.పి కాలనీ, మద్దిలపాలెం, రేసవానిపాలెం, యూనివర్సిటీ, సిరిపురం ఇవన్నీ నేలమట్టం అయిపోయేవి. ఇప్పటికే అక్కడి విధ్వంసం అనూహ్యం. ఏమయినా వాయుగుండం విశాఖని తాకింది. విశాఖ – భీమిలి మధ్య తీరాన్ని దాటింది.

కనీవినీ ఎరగని మరోదృశ్యం – ముఖ్యమంత్రి స్వయంగా పెట్రోలు బంకులో నిలబడి పెట్రోలు అమ్మకాన్ని పర్యవేక్షించడం, గాజువాక ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్‌లో కూర్చుని ఉద్యోగులని కార్యోన్ముఖుల్ని చేయడం. కొన్ని వందల బలగాలు ఏలూరు, గుంటూరు, మైదుకూరు మొదలైన ప్రాంతాలనుంచి వచ్చాయి. సైనిక సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది అంతా ఏకమయి సహాయక చర్యలు చేపట్టారు. ఒక అపూర్వమైన సామూహిక చర్య. 24 గంటల్లో కొన్ని ప్రాంతాలలో దీపాలు వెలిగాయి. సబ్సిడీ ధరలకు కూరగాయలు అందాయి. ఉచితంగా బియ్యం అందింది. కానీ మానవ స్వభావంలోని నీచత్వానికీ ఇదే అదను. పెట్రోలు ధరని 200కి పెంచి వ్యాపారులు లాభం చేసుకున్నారు. నీటి లారీలనుంచి నీరు



పట్టుకుని – మూడు బకెట్లు నింపిన ఓ పెద్దమనిషి వీధి చివర బకెట్ పది రూపాయలకు అమ్మకం సాగిస్తున్నాడు. గ్లాసు అద్దాలు పగిలిన షోరూములలో అంత తుఫానులోనూ దోపిడీలు చేశారు.

అంతరిక్ష పరిశోధన ఉపయోగం ఏమిటని అడిగిన పాఠకునికి సమాధానం – ఆరోజంతా అమెరికాలో హ్యూస్టన్ నుంచి నాకు ఫోన్ కాల్స్ వస్తున్నాయి – విశాఖపట్నంలో మా ఇంటి బయట, సముద్ర తీరంలో ఏం జరుగుతోందో ఎప్పటికప్పుడు చెపుతున్నారు. సిడ్నీనుంచి ఒక మిత్రుడు ఇంకెంత సేపట్లో వాయుగుండం తీరాన్ని తాకబోతోందో మమ్మల్ని హెచ్చరిస్తున్నాడు. చెన్నై నుంచి మా అబ్బాయి చెపుతున్నాడు – వాయుగుండం ఇప్పుడే విశాఖని తాకిందన్నాడు. రామకృష్ణా బీచ్ రోడ్డు మీదకి సముద్ర కెరటాలు వచ్చాయన్నాడు. మరో 40 నిముషాలకు కాస్త విరామం. "మీరిప్పుడు వాయుగుండం కేంద్రంలో ఉన్నారు" అన్నాడు. మరో అరగంటకి వాయుగుండం దిశమారింది. "ఈసారి మరీ తీవ్రంగా తాకబోతోంద"ని హెచ్చరించాడు.

***పరిశోధన మానవ కళ్యాణానికి దీర్ఘగాలిక ప్రణాళికల్ని రచిస్తుంది. ఓ జాతికి ఉపకారం చేస్తుంది.*** ఒకనాడు మశూచి మహమ్మారి. మానవుడు జయించాడు. 34 ఏళ్ళ క్రితం ఉప్పెన మృత్యువాత. 2014 నాటికి మానవుడు ఎదిరించడానికి ఆయుత్తమవుతున్నాడు.

నిన్న సముద్రతీరంలో హోటల్‌కి వెళ్ళాం. ఎదురుగ్గా ప్రశాంతంగా పరుచుకున్న సముద్రం. మానవుడు – తన మేధస్సుతో, ప్రతిభతో, అత్యాశతో, అహంకారంతో నిర్మించుకున్న ఎన్నో విజయాల్ని కేవలం గంటలో సర్వనాశనం చేయగల ప్రాథమిక శక్తులు – నీరు, గాలి – అని హెచ్చరించిన సముద్రం మళ్ళీ నంగనాచిలాగ చెలియలికట్టకి లోబడి కెరటాల్ని తనలోకి తాను లాగుకుంటోంది.

ఈ ఉప్పెన భీభత్సాన్ని నా పెంట్‌హౌస్‌ని వదిలి – పక్క ఇంట్లో ఉన్న మా తమ్ముడి ఇంట్లో గడిపాను. ఉదయమే మేడమీదకు వచ్చాను. వేలాది పుస్తకాలు నా కళ్ళముందు నీళ్ళల్లో పడవల్లాగ తేలుతున్నాయి. గుండె పగిలిపోయింది. నిర్వీర్యుడినయి చదికిలబడిపోయాను.

తలుపు చప్పుడయింది. కింద ఫ్లాటులో ఉండే అయిదేళ్ళ ముస్లిం అమ్మాయి వచ్చింది. ఒక గ్లాసుతో మంచినీళ్ళు నాకు అందించింది. ఎందుకు? నేను అడగలేదే! కానీ అవసరమని ఆ పసి మనస్సుకు అనిపించినట్టుంది ఆ పిల్ల నోరెత్తలేదు. కేవలం instinctతో చేసిన పని.

ఆ పసిపాప అందించిన మంచినీళ్ళ గ్లాసు – నా జీవితాంతం ఈ భయంకరమైన ఉప్పెనకి ఉపశమనంగా నా మనస్సులో నిలిచిపోయే జ్ఞాపకం.

**(అక్టోబర్** 20 ,  2014)




## ( October 23,2014) Anusarana Anukarana! అనుసరణ అనుకరణ..!(సాక్షిపత్రికనుంచి)

(పాఠకులకు గమనికః ఈ కాలమ్ ఈ వారం నుంచి ప్రతి గురువారం సాక్షిదినపత్రికలో వస్తుంది. ఆడియో వెర్షన్ తో కలిపి కౌముదిలో అదే రోజు వస్తుంది)

ఈ రెండు మాటలూ వినడానికి దగ్గరగానే కని పించవచ్చును కాని అర్థం లో ఒకదానికొకటి చాలా దూరం. ఈ రెండు మాట లకీ రామాయణపరంగా అర్థాన్ని వెదుకుదాం.సీతమ్మ వనవాసం లో శ్రీరాముడిని అనుస రించింది. మారీచుడు మాయలేడిగా శ్రీరాముడిని అనుకరించాడు. ఎంత తేడా! మరో గొప్ప ఉదాహరణని చూద్దాం. కన్యాశు ల్కంలో గిరీశం దేనినయినా తన పబ్బంగడుపుకో డానికి అనుకరించగలడు. ఇది పాత్ర. మధురవాణి ఇంట్లో పందిరి పట్టె మంచం కింద కనిపించిన రామ ప్పంతుల్ని పూటకూళ్లమ్మ చీపురు దెబ్బలకి వాడు కున్నాడు. అది ఆ పాత్ర ధోరణి.

ఆ రోజుల్లోనే గొప్ప కవితలు రాసిన ఇంగ్లిషు రచయిత్రి ఒకావిడ ఉన్నారు-ఆన్ టైలర్. ఆమె మొదటి సంకలనాన్ని తన సోదరి జేన్ టైలర్ రచనలతో కలిపి ప్రచురించారు. ఆన్ టైలర్ పేరు చాలా మందికి వెంటనే గుర్తురాదు. కాని పిల్లలకి ఇంగ్లిష్ చదువులు గర్వంగా చెప్పించే తల్లిదండ్రుల దగ్గర్నుం చి, చదువుకొనే పిల్లల వరకూ ఈ పద్యాన్ని ఆనం దంతో కితకితలు పెట్టినట్టు గుర్తుపడతారు.

''ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్
హౌ ఐ వండర్ వాట్ యూ ఆర్...''

ఆన్ టైలర్ రాసిన 'మై మదర్' అనే కవితను చూడండి.

Who fed me from her gentle breast

And hushed me in her arms to rest

And on my cheeks sweet kisses prest

My mother.

దీన్ని ప్రతిభావంతుడూ, మేధావీ అయిన గిరీశం (గురజాడ అందామా?) మక్కీకి మక్కీ 'కన్యాశుల్కం 'లో ఎలా అనుకరించారో చూడండి.

She leaves her bed at AM four

And sweeps the dust from off the Floor

And heaps it all behind the door

The widow.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఇది అచ్చమైన అనుకరణ.

మిత్రులు వెల్చేరు సుబ్రహ్మణ్యంగారిని పలకరించినప్పుడల్లా కొత్త ఆలోచనవేపు చెయ్యిసారిస్తూంటారు.

గురజాడ వారిదే మరో ఉదాహరణ. మన జానపద సాహిత్యంలో దూసుకుసాగే మాత్రాచ్ఛంద స్సుతో నడిచిన పాటని చూడండి.

గుమ్మాడేడే ముద్దూ గుమ్మా
గుమ్మాడేడే కన్నా తల్లీ
గుమ్మాడేడే గోపీ కృష్ణా
గుమ్మాడేడమ్మా.

మొదటి మూడు లైన్లూ 14 మాత్రలు. ఆఖరి లైను 7 మాత్రలు. దాన్ని అపురూపమైన ముత్యాల సరాన్ని చేశారు మహాకవి.

మెచ్చనంటావీవు
నీవిక మెచ్చకుంటే మించి పోయెను
కొయ్యబొమ్మలు మెచ్చు కళ్లకు
కోమలుల సౌరెక్కునా

కొత్త మాత్రా చందస్సుని తెలుగు సాహిత్యానికి అందించిన ఘనత గురజాడది.

దీనికి అనుసరణ – పుంభావ సరస్వతి, తెలుగు సాహితీ ప్రపంచంలో తన ఉద్ధతితో 'దిషణాహంకారం ' తన సొత్తని నిరూపించుకున్న విశ్వనాథ తొలినాటి రచన – 'కోకిలమ్మ పెళ్ళి'.

చిలుకతల్లి మహాన్వయంబున
నిలిచినవి సాంస్కృతిక వాక్కులు
కోకిలమ్మ తెలుగు పలుకూ
కూడబెట్టిందీ.

'తెలుగు పలుకు కూడబెట్టడం' ఈ కవిసామ్రా ట్టుకే చెల్లు. ఇది అచ్చమయిన అనుసరణ. మరొక ఆధునిక వైతాళికుడు శ్రీశ్రీ కవితల్లో ఎన్ని దజన్ల కవుల, విదేశీ రచయితల జీనియస్ తొంగిచూసిందో చెప్పడం కష్టం. మయకోవస్కీ, స్విన్‌బర్న్, ఎడ్గార్ ఎలెన్ పో.. ఈ జాబితా అనం తం. శ్రీశ్రీ




పాదరసం. నేను రేడియోలో పనిచేసే రోజుల్లో ఒకసారి యాదృచ్ఛికంగా ఆల్బర్ట్ కామూ 'రైనాసిరస్' నాటకాన్ని గురించి చెప్పాను. మర్నాటికే – మరొక్కసారి – మర్నాటికే "మట్టిరాక్షసుడు" అనే కవితని రాసి రేడియో స్టేషన్‌కి తీసుకువచ్చారు. తెలుగు సాహిత్యం మలుపులో కొత్త ఆలోచననీ, కొత్త ఊపిరినీ తెలుగు కవితకి మప్పిన కవి శ్రీశ్రీ.

ఇక, ఎన్నో చారిత్రక మైన కథలని తన బాణీకి మలుచుకుని అనుసరించిన అద్భుతమైన నాటక రచయిత షేక్స్‌పియర్.

*గొప్ప ప్రతిభావంతుడి వెనుక – ఆ ఆలోచనని నమ్మే ఎందరో నడుస్తారు. అనుసరిస్తారు. గొప్ప ప్రతిభ కొన్ని గొప్ప ఆలోచనల్ని తన సొంతం చేసుకుంటుంది. అనుసరణ మూలాన్ని గౌరవిస్తూ, గుర్తిస్తూ, గుర్తుపెడుతూ దాని వెనుక వినయంగా అడుగులు వేయడం. అనుకరణ మూలంలో ప్రక్రియని, విలువల్ని సొంతం చేసుకుని కొత్త రూపాన్ని సంతరించడం. రెండూ రెండు రకాలయిన జీనియస్‌లు.*

వాల్మీకి రామాయణాన్ని తమ భాషలో చెప్పి, అనువదించిన మహాకవులెందరో ఉన్నారు. రామాయణాన్ని తన నరాల్లోకి ఎక్కించుకుని, ధమనుల్లో పూరించుకుని తన వేదనతో మేళవించి కొత్తగా ఆవి ష్కరించిన వారూ మరెందరో ఉన్నారు. ఒక్క ఉద హరణ – మళ్లీ విశ్వనాథ.

జాగ్రత్తగా పరిశీలిస్తే–షెల్లీని దేవులపల్లి రచనల్లో గుర్తుపట్టవచ్చు. కాని

'ఎవరని ఈ రేయి నిద ర హృదయమదర
వేయి చేయి ఛాయలాడ పెనుచీకటి సైగలతో
నా కన్నుల రక్త మురల లాగి కొందురు...' అన్నప్పుడు ఒక్క కృష్ణశాస్త్రే కనిపిస్తాడు.

ఈ కాలాన్ని ఇంతవరకూ రాసి మిత్రులు పేరి రవికుమార్‌గారికి చదివి వినిపించాను. ఆయన మరో రెండు సందర్భాల్ని గుర్తుచేశారు – పూర్వకవులూ ఈ సత్సంప్రదాయంలో భాగస్వాములే – అంటూ.

శ్రీనాధుడు 'శృంగారనైషదం 'లో "ఓ మహికాంసువంశ! కలశోధ కౌస్తుభరథ ..' అని పద్యం మొదలు పెట్టాడు. పెద్దన్నగారు ఆ స్ఫూర్తితో 'మనుచరిత్ర 'లో సిద్ధుడు ప్రవరాఖ్యునితో అన్న పద్యాన్ని : 'ఓ చతురాస్యవంశ! కలశోధధి పూర్ణ శశాంక..' అని మొదలుపెట్టారు.

మరో గొప్ప అనుసరణ:

నన్నయ్య భారతంలో అర్జునుడు ద్రుపదుని బంధించి గురువు ద్రోణా చార్యునికి కానుకగా ఇచ్చినప్పుడు, ఒకప్పుడు తన సహాధ్యాయి, తనని అవమానించిన మహారాజుని చూసి ద్రోణుడు ఎకసెక్కంగా అంటాడుః 'వీరెవ రయ్యా! ద్రుపద మహరాజులె'!! అని.

పోతన పరమ భక్తుడు. సాధువు. భాగవతంలో యశోద! శ్రీకృష్ణుడిని తన అక్కున చేర్చుకుని ముద్దు లాడుతూ ''వీరెవరయ్యా! శ్రీకృష్ణుడు కారె!'' అం టుంది. ఇవి సుప్రసిద్ధమయిన అనుసరణలు. మూలానికి వన్నె తెచ్చేవి కూడా.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

*ఆలోచన సూర్యరశ్మి లాంటిది.*

*ప్రతీ ఉదయం దర్శనమిస్తుంది.*

*కాని దానిలో భేదమల్లా ఆ వెలుగు ఆ ఉదయానికే ప్రత్యేకం.*

*అంతే.*

(**అక్టోబర్** 23 , 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# ( October 30,2014) Maro Gandhi Giri! మరో గాంధీగిరి..!(సాక్షిపత్రికనుంచి)

(పాఠకులకు గమనికః క్రింది వ్యాసంలో కొంతభాగం మాత్రమే సాక్షిదినపత్రిక , అక్టోబర్ ౩౦ తేదీ సంచికలో వచ్చింది)

కన్యాశుల్కంలో అగ్నిహోత్రావధాన్లు భార్య వెంకమ్మ సెలవులకి తన కొడుకుతో వచ్చిన గిరీశాన్ని "మీరిద్దరూ ఇంగ్లీషులో మాట్లాడుకోండిబాబూ!" అని అడుగుతుంది. వారి మాటల్లో ఓ ఆంగ్ల కవిత – రెండు లైన్లు, దొర్లాయి:

A boy stood on the burning deck

whence all but he had fled

ఈ కవిత వయస్సు 188 సంవత్సరాలు. బ్రిటిష్ కవయిత్రి ఫెరీసియా దరోతియా హేమర్స్ రాశారు. ఇది కాస్బియాంకా అనే కుర్రాడి కథ. ఈ రెండు శతాబ్దాల్లో ఈ కవితని చదవని ఇంగ్లీషు కుర్రాడు లేడు. 1798లో నైలు యుద్ధంలో వాస్తవం గా జరిగిన సంఘటన ఈ కవితకి మూలం. యుద్ధంలో వాళ్ల నాన్న ఓ షిప్పుకి కమాండర్‌గా ఉన్నాడు. యుద్ధం జరుగుతోంది. ఈ కుర్రాడిని తండ్రి తను వచ్చేదాకా షిప్పుపై డెక్ మీద నిలబడ మని చెప్పి వెళ్లాడు. షిప్పుకి నిప్పంటుకుంది. ముని గిపోతోంది. మంటలు లేచాయి. తండ్రి చచ్చిపో యాడు. సిబ్బంది అంతా నీటిలోకి దూకేశారు. కాని పదేళ్ల కుర్రాడు తండ్రి చెప్పిన మాటకు కట్టుబడి డెక్కు మీదే నిలబడ్డాడు. మంటల్లో కాలిపోయాడు.

ఈ కవిత ఇన్ని శతాబ్దాలు పిల్లలకి పాఠ్య గ్రంథం ఎందుకయింది? ఒక విలువ కోసం పదేళ్ల కుర్రాడు తన ప్రాణాన్నే వదులుకున్నాడు కనుక. *చావు భయంకరమైన మూల్యం. కాని ఒక విలువకి పట్టాభిషేకం.* అందుకే ఒక జాతికి 188 సంవత్సరాలు తలమానికంగా నిలిచింది, 'కాస్బియాంకా ఆన్ ది బర్నింగ్ డెక్'.

దురదృష్టం ఏమిటంటే– కొన్ని రూపాయల లాభం కోసం విలువల్ని తాకట్టు పెట్టిన కథల్ని – మొన్న హుద్‌హుద్ తుపానులో నేను చూశాను. తుపాను మర్నాడు నిస్సహాయంగా లేచిన వినిమయదారులకు పెట్రోలు లీటరు 200కి అమ్మి కొందరు సొమ్ము చేసుకున్నారు. ఉచితంగా పాల పాకెట్లను జోడుగుళ్లపాలెంలో లారీ నుంచి పంచుతూండగా అట్టపెట్టెలతో పాలపాకెట్లను దోచుకున్న వారిని స్వయంగా చూశాను.

జపాన్‌లో డిపార్టుమెంటు స్టోరులో నిప్పంటుకుంటే లోపలవున్నవారు – ఒకరి తర్వాత ఒకరుగా బయటికి నడుస్తారు. పరుగులు పెట్టరు. కేకలు వెయ్యరు. వొళ్ళు కాలితే? మనిషే కాలితే? కాలవచ్చు. కానీ పరుగులు తీయడంవల్ల మొన్ననే పాట్నాలో దసరా ఉత్సవాలలో 32 మంది నిస్సహాయంగా చచ్చిపోవడాన్ని చూశాం. ఇలాంటిది ఏనాడూ జపాన్‌లో జరగదట. ఎంత దయనీయమైన స్థితిలోనయినా ఏ ఒక్కరూ తమకి అవసరమయిన ఒక్క పాల పేకెట్‌నే తీసుకుంటారు. ఇది అపురూపమైన సామాజిక నీతి. *విపత్తుకి లాజిక్ లేదు. కానీ విపత్తుని ఎదుర్కొనే మనస్తత్వానికి లాజిక్ ఉంది. సాధించగలిగితే అద్భుతమయిన ఫలితం ఉంది.*

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

హుద్ హుద్ గురించి నేను చెప్పిన ఈ అవినీతిని చదివిన ఓ మిత్రుడు నాగేంద్రరావు టోక్యో నుంచి నాకో ఈమెయిల్ పంపారు. విషయం ఇది: తుపాన్ పరిస్థితులు చక్కబడ్డాక వినిమయదారులందరూ కలసి 200కి లీటరు పెట్రోలు అమ్మిన వ్యాపారిని ఎందుకు నిలదీయరు? ఎందుకు వెలివేయరు? ''ఇతను నేరస్థుడు. మన అవసరాలతో వ్యాపారం చేసి మనల్ని దోచుకున్నాడు'' అని ఆ పెట్రోలు బంకు ముందు ఓ పోస్టరు పెట్టండి. అతని దగ్గర సరుకు కొనకండి. ''నువ్వు దొంగ'' అని వేలెత్తి చూపండి. అందరికి తెలిసేలాగ చేయండి. *ఏనాడయినా కొన్ని వేలమంది వినియోగదారుల శక్తి ముందు పదిమంది వ్యాపారుల అవినీతి వీగిపోతుంది. వ్యాపారి తలవొంచకమానడు.*

చక్కబడిన పరిస్థితులలో దొంగని ఎండగడితే అతను మారకపోవచ్చు. కానీ మిగతావారికి అది తప్పక గుణపాఠం అవుతుంది. ఏనాడయినా ***"సమాజం తిరగబడడం గొప్ప శకునం".*** ఇదే 150 సంవత్సరాల కిందట ఒకాయన చేసి చూపించాడు. ఆయన పేరు గాంధీ. బ్రిటిష్ ప్రభుత్వాన్ని భారత ప్రజలు గద్దెదించారు. అది చరిత్ర.

కాని ఎవరు పూనుకుంటారు? మధ్య తరగతి మనిషి అవినీతితో ప్రతిరోజూ రాజీ పడుతున్నాడు. శక్తి లేక కాదు. గతి లేక. వ్యవధి లేక. ఓపిక లేక. 'నాకెందుకులే!' అని నెగిటివ్ ఆలోచనతో. అన్నిటికీ మించి సామాజిక స్పృహ లేక. అవకాశం ఉన్నా నిలబడే మనస్తత్వం, ధైర్యం లేక. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అనే లాయరు ఆ రోజు అర్ధరాత్రి దక్షిణాఫ్రికాలో మారిస్ పీటర్స్‌బర్గ్ స్టేషన్‌లో తెల్ల నౌఖరు రైలులోంచి బయటికి గెంటాక ప్లాట్ ఫారం మీద లేచి ఒళ్ళు దులుపుకుని మూడో క్లాసు టిక్కెట్టు కొనుక్కుని ప్రయాణం సాగించి ఉంటే అద్భుతమైన లాయరుగా దక్షిణాఫ్రికాలో జీవనం సాగించేవాడు. మహాత్ముడయేవాడు కాదు. *అవినీతికి తలవొంచే మనిషే వ్యాపారికి అవకాశం. వ్యక్తి గతమయిన ప్రయోజనం బలహీనత. వ్యవస్థాగతమైన ప్రయోజనం ఉద్యమం. 'వ్యక్తికి బహు వచనం శక్తి' అన్నాడు శ్రీశ్రీ.* పెట్రోలు ఖరీదు చేసిన వ్యక్తి బలహీనుడు కావచ్చు. కాని నలుగురూ కలిస్తే ఉద్యమం అవుతుంది. వ్యాపారికి హెచ్చరిక అవు తుంది. మా మిత్రుడు చెప్పింది – దేశ స్వాతంత్ర్య ఉద్యమం కాదు. మీ పేటలో, మీ వాడలో– మీ అవసరాన్ని అవకాశం చేసుకున్న వ్యాపారి పట్ల నిరసన. ఒక్కసారి– ఒక్కరు– ఒక్కచోట చేస్తే ఇది కార్చిచ్చు అవుతుంది. దేశంలో దావానలంలాగా వ్యాపిస్తుంది.

*ఈ ప్రయత్నానికి వ్యక్తిగతమయిన నిజాయితీ పెట్టుబడి. వ్యక్తి కోపాన్ని సామూహికంగా ప్రదర్శించడం ఆయుధం. ఆ సామూహిక శక్తి అణ్వస్త్రం.* దీన్ని ఆచరణలో సాధించిన ఓ పదేళ్ల కుర్రాడి పేరు కాస్బియాంకా. ఓ పెద్ద ప్రజాస్వామ్యం పేరు– భారతదేశం. ఈ 67 సంవత్సరాలలో మనకేమయింది? వ్యవస్థని తాకట్టు పెట్టే పాల పాకెట్ అయింది మన జీవితం. ఎవరికి దక్కింది వారు దోచుకునే కుక్కలు చింపిన విస్తరి అయింది మన దేశం. అన్యాయంగా నీకు దొరికిన – లేదా దక్కించుకున్న పాల పాకెట్ ఏనాడయినా నీ అవసరానికి, నీ ప్రయోజనానికి బాసటగా నిలిచే, నిలవగల వ్యవస్థ ఔదార్యాన్ని ఫణంగా పెడుతోంది. ఇది నేలబారు మనిషికి తెలియాలి. అతని రక్తంలోకి ఎక్కాలి. ఆ పని ఓ చిన్న దేశం – జపాన్ – చేసి అణ్వస్త్ర దాడితో విశీర్ణమైన దేశాన్ని పునర్నిర్మించుకుని ప్రపంచాన్ని శాసిస్తోంది.

ఇది వ్యక్తి శీలాన్ని మలిచిన ఒక వ్యవస్థకి కిరీటం.

(**అక్టోబర్** 30 ,  2014 )









## ( November 06,2014) Chattaniki Chakkani Kallu చట్టనికి చక్కని కళ్ళు..!(సాక్షిపత్రికనుంచి)

( క్రింది వ్యాసం సాక్షిదినపత్రిక , నవంబర్ 06 తేదీ సంచికలో వచ్చింది ఆడియో – కౌముది ప్రత్యేక సమర్పణ)

# చట్టానికి చక్కని కళ్లు

నేరంపట్ల కర్కశంగా ఉన్నా, నేరస్తునిపట్ల 'దయ'కూడా 'న్యాయం'లో భాగమే. న్యాయంకంటే గొప్పది ఉదాత్తత. నిష్కర్ష కంటే గొప్పది దయ. అవినీతిని శిక్షించడమంటే నేరస్తుడిని దండించడమే కానక్కరలేదు. ఆ నేరానికి కారణమైన వ్యవస్థని నిలదీయడమూ శిక్షే. వ్యక్తి వ్యవస్థలో ఒక భాగం. వ్యక్తి పట్ల వ్యవస్థ నిర్దాక్షిణ్యం కూడా భయంకరమైన అవినీతే.



గొల్లపూడి మారుతీరావు

సరిగ్గా 57 సంవత్సరాల కిందట 'మాయాబజార్' సినీమాలో పింగళి నాగేంద్రరావుగారు ఓ డైలాగ్ రాశారు. "శాస్త్రం ఏం చెప్పినా నిష్కర్షగానూ, కర్కశంగానూ చెప్తుతుంది. మనం సౌమ్యంగా, సారాంశమే తీసుకోవాలె!" ఈ మాటని హాస్య పాత్ర వంగర చెప్పినా, అందులోని సత్యం మాత్రం తెగేసి చెప్పిందే.

రెండు ఉదాహరణలు చూద్దాం. మద్రాసు హైకోర్టు ఆవరణలో ఇప్పటికీ ఓ విగ్రహం ఉంది. అది మనునీతి చోళన్‌ది. 'మనునీతి' చోళన్ ఇంటి పేరు కాదు. నీతికి నిలబడిన లేదా నీతిని నిలబెట్టిన రాజు కథ. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునే పాలకుడు రాజు. అంతేకాదు. తన రాజ్యంలో ఎవరికయినా, ఎప్పుడయినా, ఏ కారణానికయినా తనని సంప్రదించి న్యాయ పరిష్కారాన్ని పొందవచ్చునని కోట ప్రాంగణంలో ఒక గంటని ఏర్పాటు చేయించాడు. ఎవరయినా న్యాయాన్ని కోరుకున్నవారు– లేదా అన్యాయానికి లోనయినవారు ఆ గంటని మోగించవచ్చు. ఎన్ని సంవత్సరాలైనా ఏ ఒక్కరూ ఆ గంటని ఆశ్రయించలేదు. కారణం ఎవరికీ అన్యాయం జరగని పాలనని సాగిస్తున్నాడు రాజు.

ఒకరోజు రాజు కొడుకు నగరంలో వాహ్యాళికి బయలుదేరాడు తన రథంలో. యువరాజుని చూసి ప్రజలు ఆనందంతో భేరీలు మోగించారు. జయ జయ ధ్వానాలు చేశారు. డప్పులు వాయించారు. ఆ చప్పుళ్లకి ఓ ఆవుదూడ బెదిరి, అటూ ఇటూ పరుగులు తీసి యువరాజు రథ చక్రాల కింద పడి చచ్చిపోయింది. ఆ దృశ్యాన్ని చూసిన తల్లి ఆవు గొల్లుమంది. కోట ప్రాంగణానికి వచ్చి తనకి జరిగిన అన్యాయానికి పరిష్కారం చూపమంటూ ఆవు గంటని మోగించింది (అదీ హైకోర్టులో విగ్రహం). జరిగిన అన్యాయం రాజుకు తెలిసింది. చాలాసేపు గుంజాటన పడ్డాడు. చివరికి తీర్పు చెప్పాడు. ఆవుదూడ ఎలా చచ్చిపోయిందో తన కొడుకునీ అలాగే అతని మీద నుంచి రథాన్ని నడిపి చంపించాడు. ఆవు లోనయిన పుత్రశోకాన్ని తనూ పంచుకున్నాడు.





### జీవన కాలమ్

ఇది శాస్త్రం నిష్కర్షగా, కర్కశంగా ప్రవర్తించిన కథ.

ఇండోనేసియాలో ఒకాయనకి కర్రపెండలం తోటలున్నాయి. ఓ ముసలావిడ– రెండు కర్ర పెండలం దుంపల్ని దొంగతనం చేసింది, యజమాని కేసు పెట్టాడు. కేసు విచారణకు ఓ మహిళా న్యాయమూర్తి దగ్గరకి వచ్చింది (ఆ న్యాయమూర్తి పేరు మార్జుకీ). "ఏమ్మా, దొంగతనం చేశావా?" అనడిగింది న్యాయమూర్తి. ముసలావిడ కంటతడి పెట్టుకుంటూ నేరాన్ని ఒప్పుకుంది.

"ఎందుకు చేశావు?"

ఆమె పేదరాలు. కొడుకు జబ్బుపడ్డాడు. మనవడు ఆకలితో ఏడుస్తున్నాడు.

చూడలేక–రెండు దుంపలు తీసుకుంది. "ఆమె మీద దయతలచండి!" అన్నది న్యాయమూర్తి, ఫిర్యాదితో. యజమాని ఒప్పుకోలేదు. శిక్ష వెయ్యాల్సిందేనని పట్టుబట్టాడు. న్యాయమూర్తి కాగితాలు చూసింది. నిస్సహాయంగా ముద్దాయితో అంది: "నువ్వు చేసింది నేరం. నేనేం చెయ్యలేను. నీకు శిక్ష వెయ్యాల్సిందే" అంటూ లక్ష రుపియాలు జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష. ముసలావిడ ఏడ్చింది. తన దగ్గర డబ్బు లేదంది.

న్యాయమూర్తి కోర్టులో అందరినీ ఉద్దేశించి అంది: "ఈ నగరంలో నివసిస్తున్న సాటి పౌరులుగా ఒక పసివాడు ఆకలితో అలమటిస్తూ ముసలి అవ్వ దొంగతనం చేయాల్సిన పరిస్థితి రావడానికి మనందరి పాత్రా ఉంది. అందుకని ఈ కోర్టు హాలులో ఉన్న ప్రతీ వ్యక్తికి 50 వేల రుపియాల జరిమానా విధిస్తున్నాను" అంటూ తన టోపీ తీసి, అందులో తన పర్సులోంచి 50 వేలు తీసి వేసి, కోర్టు రిజిస్ట్రార్‌ను డబ్బు వసూలు చేయమంది.

కర్రపెండలం యజమాని కూడా 50 వేల రుపియాలు చెల్లించాడు. మూడున్నర లక్షల రుపియాలు వసూలయినాయి. కోర్టుకి జరిమానా చెల్లించగా మిగతా సొమ్ముని ముసలావిడకిచ్చారు. ఇది వాస్తవంగా జరిగిన సంఘటన.

పింగళివారు చెప్పిన–శాస్త్రాన్ని సౌమ్యంగా, సారాంశాన్ని గ్రహించిన అద్భుతమైన సందర్భమిది.

నేరం పట్ల కర్కశంగా ఉన్నా, నేరస్తుని పట్ల 'దయ' కూడా 'న్యాయం'లో భాగమే. న్యాయం కంటే గొప్పది ఉదాత్తత. నిష్కర్ష కంటే గొప్పది దయ. అవినీతిని శిక్షించడమంటే నేరస్తుడిని దండించడమే కానక్కరలేదు.

ఆ నేరానికి కారణమైన వ్యవస్థని నిలదీయడమూ శిక్షే. వ్యక్తి వ్యవస్థలో ఒక భాగం. వ్యక్తి పట్ల వ్యవస్థ నిర్దాక్షిణ్యం కూడా భయంకరమైన అవినీతే.

*(వ్యాసకర్త సుప్రసిద్ధ రచయిత, నటుడు)*

(**నవంబర్** 06 , 2014)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






## ( November 13,2014) Omgina Aakasam ఒంగిన ఆకాశం..!(సాక్షిపత్రికనుంచి)

( క్రింది వ్యాసం సాక్షిదినపత్రిక , నవంబర్ 13 తేదీ సంచికలో వచ్చింది ఆడియో – కౌముది ప్రత్యేక సమర్పణ)


# ఒంగిన ఆకాశం

ఒక నాయకుడు– అందునా ముఖ్యమంత్రి ఏ ప్రయోజనాన్ని ఆశించకుండా, కేవలం ఓ పసిపిల్ల ఉత్సాహానికి ఊతం ఇవ్వడానికి తన కార్యక్రమాన్ని సడలించుకుని ఇంటర్వ్యూ ఇవ్వడం ఈ దేశంలో చర్మం ముదిరిన నాయకులు చేయడం మనం వినలేదు.



గొల్లపూడి మారుతీరావు


ఓ పదకొండేళ్ల అమ్మాయి మొన్న మహారాష్ట్రలో ముఖ్య మంత్రి పదవీ స్వీకారాన్ని చూసింది. ఆ సంఘటన ఆ అమ్మాయిని ఆకర్షించింది. ఎందుకు? మహారాష్ట్ర చరిత్రలో జరగని విధంగా కేవలం ఉద్ధతి, నిజాయితీ, సేవాతత్పరత పెట్టుబడులుగా 44 ఏళ్ల వ్యక్తి – మొదటిసారిగా మహారాష్ట్ర చరిత్రలో, భారతీయ జనతా పార్టీ నాయకుడు పదవీ స్వీకారం చేయడాన్ని చూసింది. ఇవన్నీ నా మాటలు. బహుశా ఆ అమ్మాయికి ఇన్ని తెలియక పోవచ్చు. 27వ యేట ఈ కుర్రాడు నాగపూర్ మేయరు కావడం కూడా ఆమెకి తెలియకపోవచ్చు. రాజకీయ రంగంలో పదవుల్లోకి రావడమే లక్ష్యంగా నాయకుల సాముగరిడీలు ఆ పిల్ల దృష్టికి వచ్చి ఉండవచ్చు. ఈ సంఘటన– ముఖ్యంగా 'అనుభవం తప్ప పదవికి ఏ పెట్టుబడీలేని' ఒక నాయకుడి చిరునవ్వు ఆమెను ఆకర్షించి ఉండవచ్చు. మళ్లీ ఇవన్నీ నా మాటలు. ముఖ్యమంత్రిని ఇంటర్వ్యూ చేయాలని అనిపించిందా అమ్మాయికి. 44 ఏళ్ల వ్యక్తి మొదటిసారిగా ముఖ్యమంత్రి అవడం సాధ్యమయితే, తాను ఇంటర్వ్యూ చేయగలగడం ఎందుకు సాధ్యం కాదు? అరమరికలు లేని స్వచ్ఛమైన మనస్సే ఇంత సూటిగా ఆలోచించగలదు. మొన్న ఆదివారం దృష్టి హార్‌చంద్‌రాయ్ అనే ఈ పిల్ల ముఖ్యమంత్రి ఇంటికి – సహ్యాద్రికి– వచ్చేసింది, తన పిన్నమ్మను వెంటబెట్టుకుని. వాచ్‌మన్‌లు లోనికి రానివ్వ లేదు. న్యాయంగా అక్కడితో కథ ముగియవచ్చు. కాని ఈ పిల్ల ముఖ్యమంత్రికి ఓ ఉత్తరం పంపింది– గేటు దగ్గర నుంచి. న్యాయంగా వాచ్‌మెన్‌లు ఆ ఉత్తరాన్ని బుట్టదాఖలు చెయ్యవచ్చు. కాని వాళ్లు ముఖ్యమంత్రికి ఈ ఉత్తరాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆ ఉత్తరాన్ని చూశారు. ఆయన నాగపూర్ వెళ్లే హడావుడిలో ఉన్నారు. ఇంకా తన ప్రభుత్వానికి రాజకీయమైన గండం గడవలేదు. ఆయన ఆ కాగితాన్ని బుట్టలో పారేస్తే న్యాయంగా ఈ కథ ఇక్కడా ముగియవచ్చు. కానీ ఫడ్నవీస్ ప్రయాణాన్ని కాస్త నిలుపుకుని ఆ అమ్మాయిని లోపలికి పిలిపించారు. 20 నిమిషాలు ఇంటర్వ్యూ ఇచ్చారు. చివరి ప్రశ్న ముఖ్యమంత్రిది. "చదువయ్యాక జర్నలిస్టువి అవుతావా?" అన్నారు పదకొండేళ్ల వయసులోనే ముఖ్యమంత్రి ఇంటర్వ్యూ సాధించిన అమ్మాయిని. దృష్టి నవ్వి, "నేను డాక్టర్ని అవుతాను" అంది.



జీవన కాలమ్

ఒక నాయకుడు– అందునా ముఖ్యమంత్రి ఏ ప్రయోజనాన్ని ఆశించకుండా, కేవలం ఓ పసిపిల్ల ఉత్సాహానికి ఊతం ఇవ్వడానికి తన కార్యక్రమాన్ని సడలించుకుని ఇంటర్వ్యూ ఇవ్వడం ఈ దేశంలో చర్మం ముదిరిన నాయకులు చేయడం మనం వినలేదు. అందుకూ ఈ వార్త నేలబారు హృదయాన్ని తాకే గెశ్చర్ (సంకేతం).

మరో సంఘటన. చాలాయేళ్ల కిందటిమాట. తిరువనంతపురంలో తుంబా అంతరిక్ష పరిశోధన కేంద్రంలో ఓ సైంటిస్ట్ పనిచేస్తున్నాడు. తెల్లవారి లేస్తే చీకటి పడే దాకా ప్రయోగశాలలో ఊపిరాడని పని. ఏ రాత్రికో ఇంటికి వచ్చేవాడు. ఒక రోజు భార్య చెప్పలేక చెప్పలేక భర్తకి చెప్పింది. "పిల్లలు ఎన్నాళ్లుగానో సినిమాకి తీసుకెళ్లమని అడుగుతున్నారు" అని. సైంటిస్ట్ బాధపడిపోయాడు. మర్నాడు పిల్లల్ని సాయంకాలం సిద్ధంగా ఉంచమన్నాడు– సినిమాకి. ఆఫీసుకి వస్తూనే బాస్‌తో చెప్పాడు– పిల్లలు సినిమాకి వెళ్లాలంటున్నారు, ఆ సాయంకాలం కాస్త త్వరగా ఇంటికి వెళ్తానని. బాస్ తప్పనిసరిగా వెళ్లమన్నాడు. తీరా పనిలో పడి ఒక దశలో వాచీ చూసుకుంటే రాత్రి ఎనిమిదిన్నర అయింది. పిల్లలు జ్ఞాపకం వచ్చారు. బాధపడిపోయాడు. సిగ్గుపడుతూ భార్యకీ, పిల్లలకీ సంజాయిషీ చెప్పడానికి సిద్ధపడుతూ ఇంటికి వచ్చాడు. భార్య ఆనందంగా ఎదురొచ్చింది. పిల్లలు కనిపించలేదు. "పిల్లలేరీ?" అనడిగాడు. "మీ బాస్‌అట. ఆయన వచ్చి పిల్లల్ని సినిమాకి తీసుకెళ్లారు" అంది భార్య. సైంటిస్ట్ బిత్తరపోయాడు.



Dear Chief Minister,
Devendra Fadanvis
The security isn't allowing me in, if and when you get my letter please call on my cell no, 98212 38257 or send someone to the address below to ~~the~~ tell that you are OFFICALY calling me in. (I need an interview for school)

Bay View Bldg South wing 4th Floor flat no. 22 Malabar Hill, Mumbai-400006. (it's right here) ☺ ☺

Thanks, Drushti Harchandrai
♡ ♡ BJP
(Student of JB Petit High School)

ఆ బాస్ పేరు అబ్దుల్ కలామ్. ఈ దేశంలో మొదటి అణ్వస్త్ర పరీక్ష జరిపించిన శాస్త్రవేత్త. ఈ దేశానికి రాష్ట్రపతి. అంతేకాదు– భారతరత్న. అన్నిటికన్నా గుర్తుంచుకోవలసిన మరో విషయం ఉంది. అతి సామాన్యమైన మత్స్యకారుల కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి.

ఔదార్యం, ఉదాత్తత ఏదైనా ఆకాశంలో ఉండదు. నేలని ఆకాశం ఎత్తుకి నిలుపుతుంది. హృదయంలో 'చెమ్మ' ఉన్న వ్యక్తి దృష్టి ఆకాశంలో ఉండదు. నేల మీద నిలబడే వ్యక్తిలో ఉంటుంది. అతను ఆకాశంలోంచి దిగడు. మన మధ్య నుంచే వస్తాడు.

ఇవాళ టీ అమ్ముకునే మనిషి దేశంలో కల్లా పెద్ద కుర్చీలో కూర్చోవడానికి, మొన్న దుబాయ్‌లో వెల్డర్‌గా పని చేసిన ఒకాయన మంత్రి కావడానికి, 44 ఏళ్ల నాయకుడు పదకొండేళ్ల అమ్మాయి మనసును ఆకట్టుకోవడానికి మూలాధారాలు వెదికితే కనిపిస్తాయి. వాటిని ఓ పదకొండేళ్ల అమ్మాయి ఈ దేశంలో గుర్తుపట్టడం ఈ దేశానికి శుభసూచకం.

(వ్యాసకర్త సుప్రసిద్ధ రచయిత, నటుడు)

(**నవంబర్** 13 , 2014)








## ( November 20,2014) Pidikedu Bhayam పిడికెడు భయం..!(సాక్షిపత్రికనుంచి)

( క్రింది వ్యాసం సాక్షిదినపత్రిక , నవంబర్ 20 తేదీ సంచికలో వచ్చింది ఆడియో – కౌముది ప్రత్యేక సమర్పణ)

# పిడికెడు 'భయం'

'శిక్ష' అనే భయం నెత్తి మీద కత్తిలాగ నిలవకపోతే నేరస్థుడి గ్లామరు ఎంతటి విశ్వరూపం దాలుస్తుందో అర్థశతాబ్ది కిందనే నిరూపించిన అందమైన, అపురూపమైన హంతకుని కథ ఇది.


గొల్లపూడి మారుతీరావు


భయం చాలా ముచ్చటైన జబ్బు. మరో విధంగా భయం చాలా అవసరమైన ఔషధం. అక్రమాన్ని చేసేవాడికి శిక్ష హెచ్చరిక. శిక్ష సమాజం సాధికారికంగా నేరస్థుడికి లోను చేసే హింస. 'శిక్ష'ని ఏనాడయినా మనం ఈ దృష్టితో ఆలోచించామా? దీనికి న్యాయస్థానం మద్దతు ఉంది. విచిత్రం కదూ!

నేరస్థుడి మీద శిక్షని ఏమీ సానుభూతి చూపకుండా విధించాలని మొన్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎమ్.వై. ఇక్బాల్ అన్నారు. విధించకపోతే? నేరస్థుడి చేతుల్లో నష్టపోయినవారికి నేరస్థుడి పట్ల వ్యక్తిగతమయిన ప్రతీకార వాంఛ పెరుగుతుందన్నారు. కానీ నేను న్యాయమూర్తిగారితో పూర్తిగా ఏకీభవించలేకపోతున్నాను. కారణం– మరొకటి కూడా పెరుగుతుంది. నేరం పట్ల గ్లామరు. ఇది ఫిర్యాది ప్రతీకార వాంఛ కన్నా మిక్కిలి అనర్థమయినది.

నేరం మెరుపు. ఆకర్షిస్తుంది. ఆశ్చర్యపరుస్తుంది. అదాటుగా ఉంటే ఆనందపరుస్తుంది. నిజానికి నేటి వినోదానికి దొంగ పేరు 'హింస'.

నేను ఓ దినపత్రికలో పనిచేసే తొలిరోజుల్లో (1960) ఓ గొప్ప నేరస్థుడు, హంతకుడు, మానభంగాలు చేసిన దుర్మార్గుడు పట్టుబడ్డాడు. అతనికి ఆ రోజుల్లో వచ్చినంత పాపులారిటీ ప్రపంచంలో ఏ మైకేల్ జాక్సన్‌కో, ఏ మహమ్మదాలీకో వచ్చి ఉంటుంది. అతని పేరు – కారిల్ చెస్‌మెన్. నేరానికి ఆ 'రుచి' ఉంది.

కాలిఫోర్నియా చట్టం ప్రకారం అతనికి వేసిన ఉరిశిక్ష చెల్లదని మీమాంస లేచింది. అయితే మేరి ఆలిస్ మెజా అనే 17 ఏళ్ల అమ్మాయిని చెస్‌మెన్ ఆమె



చెస్‌మెన్ ముఖచిత్రంతో వెలువడిన 'టైమ్'

## జీవన కాలమ్

కారు నుంచి తన కారుకి 20 గజాలు ఈడ్చుకెళ్లాడు. 20 గజాలు ఈడ్చుకెళ్లిన నేరం 'ఎత్తుకెళ్లిన నేరం' కింద పరిగణించి అతనికి మరణశిక్ష విధించారు. అతను 12 ఏళ్లు జైల్లో మరణ శిక్ష అమలుకు ఎదురు చూస్తూ ఉన్నాడు. అతను పట్టుబడే నాటికి 27 ఏళ్లు. మరణశిక్ష అమలు జరిగే నాటికి 39. అతని కథ ప్రపంచంలో పెద్ద సంచలనం.

ఒక దశలో ప్రపంచంలో ఎందరో మేధావులు, రచయితలు, మత గురువులు అతన్ని క్షమించాలని విజ్ఞప్తులు చేశారు. అలా పంపినవారిలో ఆల్డస్ హక్స్లీ, రాబర్ట్ ఫ్రాస్ట్, నార్మన్ మైలర్, మతగురువు బిల్లీ గ్రాహం, అమెరికా అధ్యక్షుడు ఎఫ్.డి. రూజ్‌వెల్ట్ భార్య ఎలినార్ రూజ్‌వెల్ట్ ఉన్నారు.

కాలిఫోర్నియా గవర్నర్ పాట్ బ్రౌన్ ఎన్నో సార్లు అతని మరణ శిక్ష వాయిదా వేశారు. చట్టం ప్రకారం ఇక వాయిదా వేసే దశలన్నీ దాటాక 1961 నవంబర్ 2న ఆయన్ని గ్యాస్‌చాంబర్‌లో కూర్చోబెట్టి విషవాయువు (హైడ్రోజన్ మోనాక్సైడ్)ను వదిలారు. ఈలోగా న్యాయమూర్తి మళ్లీ శిక్ష వాయిదా వేసినట్టు ఆయన కార్యదర్శి హడావుడిగా జైలుకి ఫోన్ చేసింది. కాని అప్పటికే విషవాయువు నేరస్థుడి గదిలో వ్యాపిస్తున్నది. ఇక ఆపడం సాధ్యం కాదన్నాడు జైలర్. జరిగిందేమిటంటే శిక్ష ఆపాలన్న వార్త చెప్పాలన్న ఆతృతలో కార్యదర్శి మొదటి కాల్ తప్పుగా చేసింది. ఆ ఆలస్యం కారణంగా వేళ మించి పోయింది. చెస్‌మెన్ మరణించాడు.

ఈ 12 ఏళ్లలో చెస్‌మెన్ జైల్లో కూర్చుని 4 పుస్తకాలు రాశాడు. 'సెల్ 2455, మరణ శిక్ష' అనే ఆత్మకథ లక్ష కాపీలు అమ్ముడుపోయింది (అజ్మల్ కసబ్ ఆత్మకథ రాసివుంటే సచిన్ తెండూల్కర్ పుస్తకానికి దీటుగా అమ్ముడుపోయేది). కొలంబియా పిక్చర్స్ 1955లో ఆ సినిమాను తీసింది. అప్పటికింకా చెస్‌మెన్ బతికే ఉన్నాడు. సినిమా పెద్ద హిట్. 1957లో 'ది ఫేస్ ఆఫ్ జస్టిస్' అనే నవల, 'ది కిడ్ వాజ్ కిల్లర్' అనే నవల కూడా రాశాడు. 1977లో ఎన్‌బీసీ టెలివిజన్ అతని జీవితాన్ని సీరియల్ చేసింది. అది గొప్ప విజయాన్ని సాధించింది. 'ది బాలెడ్ ఆఫ్ చెస్‌మెన్' పేరిట ప్రముఖ గాయకుడు రోనీ హాకిన్స్ 'లెట్ హిం లివ్, లెట్ హిం లివ్, లెట్ హిం లివ్' (అతన్ని బతకనివ్వండి) అనే పాట రాశాడు. నేరాలు చెయ్యడానికి చెస్‌మెన్ వాడిన ఫ్లాష్‌లైట్, ఎర్ర ముసుగు బ్రెజిల్‌లో పిచ్చిగా పాపులర్ అయ్యాయి.

అన్నిటికన్నా ఈ నేరస్థుడి పాపులారిటీకి కలికితురాయి ఏమిటంటే అమెరికా 'టైమ్' మాగజైన్ అతని ముఖచిత్రంతో ఒక సంచికను విడుదల చేసింది. ఈ గౌరవాన్ని లోగడ పంచుకున్న నలుగురు మహానుభావుల పేర్లు – మహాత్మాగాంధీ, మదర్ థెరిస్సా, నెల్సన్ మండేలా, సచిన్ తెండూల్కర్. ఆయా దేశాలలో విలువలకీ మోజుకీ పొంతన లేదు.

'శిక్ష' అనే భయం నెత్తి మీద కత్తిలాగ నిలవకపోతే నేరస్థుడి గ్లామరు ఎంతటి విశ్వరూపం దాలుస్తుందో అర్థ శతాబ్ది కిందనే నిరూపించిన అందమైన, అపురూపమైన హంతకుని కథ ఇది. కనుక న్యాయమూర్తి ఇక్బాల్ గారి మాట చాలా నబబైనది.

(వ్యాసకర్త సుప్రసిద్ధ రచయిత, నటుడు)

( **నవంబర్** 20 , 2014)



## ( November 27,2014) Kappala Takkeda కప్పల తక్కెడ.!(సాక్షిపత్రికనుంచి)

( ఈ కాలమ్ నవంబర్ 27, 2014 సాక్షిదినపత్రికలో వచ్చింది. ఆడియో వెర్షన్ కౌముది ప్రత్యేక సమర్పణ)

బొత్తిగా బూజుపట్టిన ఆలోచనలున్న ఒక పాఠ కుడు – ఒకానొక ఆంగ్ల దినపత్రికలో మొన్న ఒక సంపాదక లేఖ రాశాడు. ఈ దేశంలో సంస్కృత భాషని పెంపొందించుకోవాలని అంటూ, ఆ భాష మతానికే కాక వైద్యం, రసాయనిక శాస్త్రం, ఖగోళ శాస్త్రం, జ్యోతిషశాస్త్రం, గణితశాస్త్రం, ధనుశ్శాస్త్రం, అణుశాస్త్రం వంటి విభాగాలలో ఎంతో పురోగతిని సాధించిందని గర్వ పడ్డాడు. ఇలాంటి మైనారిటీ ఆలోచనలున్న వ్యక్తులింకా ఈ దేశంలో ఉండటం ఆశ్చర్యకరం.

చాలా కాలం కిందట ఓ విదేశీ దౌత్య ఉద్యోగి మన భారతీయ ఉద్యోగిని అడిగారట:

'ఏమండీ! మీ దేశంలో ప్రపంచానికి దీటుగా నిలువగల, అత్యంత పురాతనమయిన సంస్కృత భాష ఉందికదా, దాని వికాసానికి మీ ప్రభుత్వం పూనుకోదేం?'' అని.

భారత దౌత్య ఉద్యోగి ఆ ప్రశ్నకే కంగారు పడి పోయి ''బాబూ, మా దేశంలో సంస్కృతానికీ మతానికీ లంకె. అందుకని ఆ భాషని మేం ముట్టుకోము'' అన్నారట. మన దేశంలో చాలా దున్నలు ఈనుతూ ఉంటాయి. వాటి దూడల్ని మనం అనునిత్యం పశు వుల కొట్టాల్లో కట్టేస్తూంటాం.

మన గొప్పతనం పొరుగువాడు చెప్తే మనకు రుచిస్తుంది. అమెరికా అంతరిక్ష పరిశోధక సంస్థలో సైంటిస్టు రిక్ బ్రిగ్ మాటలివి. 'సంస్కృతం గణితం, శాస్త్ర పరిశోధనకేకాక ఉచ్చారణను అభివృద్ధి చేయ డానికి ఉపయోగపడుతుంది. ఏకాగ్రతను పెంచుతుంది. ఆ భాషలోని అక్షరాలు సశాస్త్రీయమైనవి. వాటిని సరిగ్గా ఉచ్చరిస్తే మాటలో స్వచ్ఛత, ధాటీ పెరుగుతుంది. ఆలోచనాశక్తి పదునుదేరి, జ్ఞాపకశక్తి, ధారణ పెరుగుతుంది.' విచిత్రంగా ప్రపంచ భాషల న్నింటిలో నేటి కంప్యూటర్‌కి చక్కగా అతికినట్టు సరిపోయే భాష సంస్కృతం (ట). Sanskrit and computer are perfect fit.

ఐర్లాండులో ఒక స్కూలులో సంస్కృతం నేర్పుతారు. ఇలాంటి స్కూళ్లు ప్రపంచంలో ఆరే ఉన్నాయి. ఓ జర్మన్ తండ్రి రడ్గర్ కోర్టెన్‌హోర్స్ట్ తన కొడుక్కి ఎందుకు సంస్కృతం నేర్పిస్తున్నాడో ఒక వ్యాసం రాశా డు. ఆయన మాటలు: శబ్ద సౌందర్యం, ఉచ్చారణలో తూకం, భాషా శిల్పంలో నిర్దుష్టత ఏ భాషలోనూ ఇంతగా లేదు. మిగతా భాషల్లాగ సైద్ధాంతికంగా ఈ భాషలో ఎట్టి మార్పూ రాదు. మానవాళి ఆర్జించుకున్న అతి పరిణతిగల భాషగా సంస్కృతానికి ఎలాంటి మార్పూ అవసరం లేదు. అందుకే సంస్కృ తం లిపిని 'అక్షరం', అంటే నశించనిది, అన్నారు. ఇదీ ఆయన వివరణ.




కొందరికి, కొన్నింటికి – వాటి ద్వారా కలిగే ప్రభావాన్ని బట్టి కొన్ని అపప్రథలు మిగులుతాయి. సంస్కృతం 'మతవాది' అన్నది కూడా అలాంటిదే. ఈ రోజుల్లో ప్రతి రచనా కాలధర్మాన్ని బట్టి ఎలా పీడిత ప్రజాభ్యుదయం లక్ష్యంగా పురోగమిస్తోందో, ఆ రోజుల్లో సంస్కృతమూ ధర్మమూ, దైవమూ ప్రాతిపదికగా రచనల్ని సాగించింది.

ఊహించని స్థాయిలో మేధా సంపత్తిని, భక్తి తత్పరతని ప్రదర్శించినప్పుడు తన్మయులమవుతాం. ఆ ప్రతిభ అవధులు దాటితే చెప్పడానికి మాటలు చాలవు. అప్పుడేమంటాం? మాటలకం దని 'దేవుడు' అంటాం. ఇంకా పై దశ – సాక్షాత్తూ దేవుని అవతారమే అంటాం. వర్తమానంలో అలాం టి ఉదాహరణ ఒకటుంది. సచిన్ తెందూల్కర్‌ని మనం 'దేవుడు' అనే అంటున్నాం. ఈ యీ అపూర్వమైన మౌలిక రచనల మీద మతం 'మరక'కి అర్థం అదే.

కాగా, మనది ప్రజాస్వామిక వ్యవస్థ. పాపం, మన ప్రభుత్వం ఆగస్టు 7–15 వరకు సంస్కృత వారోత్సవాలు జరపాలని సెకెండరీ విద్యా కేంద్ర సంస్థ ఒక ఆదేశాన్ని జారీ చేసింది. తమిళనాడులో వైకోగారి ఎం.డి.ఎం.కె.; రామదాసుగారి పి.ఎం.కె. పార్టీలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. వెంటనే ఈ ఆదేశాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

డి.ఎం.కె. ఇలంగోవన్ ఒకమాట అన్నారు: 'మా తమిళం సంస్కృతం కంటే ఏ మాత్రం తీసి పోదు' – అని. వర్తమాన పరిభాషలో 'వెంకయ్య మహానుభావుడు' అంటే 'వీరయ్య శుంఠ' అని అర్థం.

హిందీ భాష పట్ల ఇలాంటి ఉద్యమాన్నే ద్రవిడ మున్నేత్ర కజగం జరిపి–హిందీని వ్యతిరేకించిన కారణంగానే ప్రజామోదాన్ని సంపాదించి 45 సంవత్సరాలుగా ఆ రాష్ట్రాన్ని పరిపాలిస్తోంది.

భారతదేశం ప్రపంచంలో మొట్టమొదటి సారిగా 'సున్నా'ను కనిపెట్టింది. గణితశాస్త్రంలో అదొక పెద్ద మలుపు. ఆర్యభట్టు, వరాహమిహి రుడు, చరకుడు, శుశ్రుతుడు, పాణిని, లీలావతి వంటివారెందరో సంస్కృతంలో ఎన్నో విభాగాల వికాసానికి బాటలు వేశారు.

అయినా ఈనాటి భాషా వికాసం ఆయా విష యాల మీద బొత్తిగా అవగాహన లేని రాజకీయ పార్టీలు, నాయకుల పరిధిలో ఇరుక్కోవడం – ఈనాటి అభివృద్ధికి నిదర్శనం. మరొక్కసారి – సంస్కృతంలో మతం వాటా కేవలం పది శాతం.

**( నవంబర్ 27 , 2014 )**

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

## ( December 04,2014) Repu Theepi రేపుతీపి.!(సాక్షిపత్రికనుంచి)

( ఈ కాలమ్ డిసెంబర్ 04, 2014 సాక్షిదినపత్రికలో వచ్చింది. ఆడియో వెర్షన్ కౌముది ప్రత్యేక సమర్పణ)

# రేపు తీపి

'ఇతను ఇంతకంటే వృద్ధిలోకి వస్తాడు. రాజకీయాలలోకి వెళ్తాడు' అన్నారు. హీరో నవ్వారు. శర్మగారు ఇప్పుడు లేరు. ఆయన మాటలు అక్షరాలా నిజమయ్యాయి. మానవ స్వభావానికి విశ్వాసం దగ్గర తోవ. అది మతాలకు అతీతంగా మనకు తెలియని రేపు వైపు దృష్టి సారిస్తుంది. అదే దాని రుచి. జిజ్ఞాస దాని పెట్టుబడి.



గొల్లపూడి మారుతీరావు

ఈ మధ్య మానవవనరుల మంత్రి స్మృతీ ఇరానీ భర్తతో కలసి నాథూలాల్ అనే జ్యోతిష్కుడితో జాతకాన్ని చూపించుకున్నారు. ఆవిడ మంత్రి అవుతారని లోగడ నాథూలాల్ చెప్పారట. ఇప్పుడు రాష్ట్రపతి అవుతారని జోస్యం చెప్పారు. ఇది బొత్తిగా మత ఛాందసమని పత్రికలవారు ఆమెను నిలదీశారు. 'అది నా వ్యక్తిగత వ్యవహారం' అన్నారు స్మృతీ ఇరానీ. 'నాకూ జ్యోతిషం మీదా ఖగోళశాస్త్రం మీదా నమ్మకాలున్నాయి' అంటూ మంత్రిని వెనకేసుకొచ్చారు నజ్మా హెప్తుల్లా.

'ఆవిడ మానవ వనరుల మంత్రి. శాస్త్రీయమైన విశ్వాసాలనే ప్రోత్సహించాలి' అన్నారు కాంగ్రెస్ నాయకులు మణిశంకర్ అయ్యర్‌గారు. వారికి గుర్తులేని విషయమేమిటంటే జ్యోతిషం ఒక శాస్త్రంగా అంబేద్కర్ విశ్వవిద్యాలయం వంటి ఎన్నో విశ్వవిద్యాలయాలలో పాఠ్యాంశం. కాగా, అయ్యరుగారూ! వంద అనుభవాల పెట్టుబడి– విశ్వాసం. వంద సంవత్సరాల విశ్వాసాల పరిణతి –శాస్త్రం.

మన దేశంలో చిలకలనీ, పావురాలనీ నమ్ముకొని వాటి పేరిట కలల్ని అమ్ముకుని పొట్టపోసుకునే పేవ్‌మెంట్ జ్యోతిష్కుల మధ్య, శాస్త్రీయమైన అన్వయమూ, ప్రతిభా కల ఒక్క ప్రముఖుడిని గుర్తుపట్టడం కష్టం. మిగతా తొమ్మిది మంది శాస్త్రాన్ని గబ్బు పట్టిస్తారు. దేశంలో తెలియని రేపుని బులిపించి డబ్బు చేసుకొనేవారెందరో. వీరంతా శాస్త్రం పేరు చెప్పి కాయలమ్ముకునే అవకాశవాదులు. రేపు గురించి ఎవరికెంత తెలుసో, ఆ రేపు వచ్చేవరకూ తెలియదు. కాని వారికి లోనయ్యే లేదా నమ్మేవారి విశ్వాసం కల్మషం లేనిది. నమ్మించడంలోనే అవినీతి ఉంది. నమ్మడంలో అకుంఠితమైన విశ్వాసం మూలాలు ఉన్నాయి.



కామేశ్వరశర్మ

**జీవన కాలమ్**

భవిష్యత్తు గురించి తు.చ. తప్పకుండా చెప్పగల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, ఫ్రెంచ్ జ్ఞాని నోస్ట్రడామస్‌ల 'కాలజ్ఞానం' ఇప్పటికీ ప్రపంచాన్నంతటినీ ఆశ్చర్యపరుస్తోంది. పిడపర్తి దక్షిణామూర్తిగారి జీవితచరిత్ర అద్భుత సంఘటనల మణిహారం. మిత్రుడు భమిడిపాటి రాధాకృష్ణ తన మృత్యువుకి ముహూర్తాన్ని తనే నిర్ణయించుకున్నాడు. ముత్తుస్వామి దీక్షితార్ తన అవసానాన్ని గుర్తుపట్టి, శిష్యులను పిలిచి 'మీన లోచన పాశమోచని కదంబ వనవాసిని' (మీనాక్షి మేముదం దేహి' కీర్తన – పూర్వీ కల్యాణి) అనే చరణాన్ని నెరవల్ చెయ్యమంటూ తనువు చాలించారు. ఇది చరిత్ర. గ్రహధర్మాన్ని ఎరిగిన వారికి భవిష్యత్తు కరతలామలకం.

ఇందుకు నేనెన్నయినా ఉదాహరణలు చెప్పగలను. పాతికేళ్ల కిందట మా నాన్నగారు విశాఖ కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో చావుబతుకుల్లో ఉన్నారు– హార్ట్ అటాక్ వచ్చి, క్షయతో రెండు ఊపిరితిత్తులూ చెడి, కోమాలో. ఈ స్థితిలో మా తమ్ముడు మా కుటుంబ జ్యోతిష్కులు వేదుల కామేశ్వరశర్మగారిని కలుద్దామన్నాడు. నాన్నగారు వెళ్లిపోతున్నారనడానికి జ్యోతిష్కుని ప్రమేయం అవసరం లేదు. అయినా ఆశపోదు. వెళ్లాం. కామేశ్వరశర్మ గారు మా నాన్నగారి మిత్రులు. ఆయనకు కష్టం. విషయం తెలిసీ ఆయనా నివ్వెరపోయారు. దాదాపు గంటసేపు లెక్కలు వేశారు. అవతల ఆసుపత్రిలో చావుబతుకుల్లో నాన్నగారు. ఇక్కడ కాగితం మీద లెక్కలు వేస్తున్న జ్యోతిష్కుడు. ఆ క్షణంలో జ్యోతిషం మీదా, మా తమ్ముడి మీదా, ఆయన మీదా కలిగిన కోపం, అసహ్యం వర్ణనాతీతం. ఆఖరికి లెక్కలు పూర్తి చేసి తేలికగా, 'మరేం పరవాలేదయ్యా! గండం గడిచిపోతుంది' అన్నారు. నాకు కొట్టాలన్నంత ఆవేశం వచ్చింది. లేచి వచ్చేశాను. ఆ తర్వాత నాన్నగారు కోలుకుని, 14 ఏళ్లు జీవించి, నిద్రలో వెళ్లిపోయారు.

నేను సినీనటుడినయ్యాక ఇదే విషయాన్ని ఓ ప్రముఖ హీరోకి, హీరోయిన్‌కి చెప్పాను. వారిద్దరూ తమ జాతకాలు ఇచ్చారు. వారి పేర్లు చెప్పకుండా కామేశ్వరశర్మగారికిచ్చాను. ఆయన పరిశీలించి రెండు రోజుల తర్వాత చెప్పారు, 'ఈ అమ్మాయి చాలా పాపులర్. త్వరలో పెళ్లవుతుంది' అని. ఆ మాట విని హీరోయిన్ నవ్వేసింది– వేళాకోళంగా. కొన్ని నెలలలోనే ఆవిడ అమ్మ పైదేశానికి వెళ్లినప్పుడు అర్ధాంతరంగా పెళ్లి చేసేసుకుంది. ఆ పెళ్లి చాలాకాలం నిలవలేదు. అది వేరే కథ.

ఇక హీరో గురించి. 'ఇతను ఇంతకంటే వృద్ధిలోకి వస్తాడు. రాజకీయాలలోకి వెళ్తాడు' అన్నారు. హీరో నవ్వారు. శర్మగారు ఇప్పుడు లేరు. ఆయన మాటలు అక్షరాలా నిజమయ్యాయి.

మానవ స్వభావానికి విశ్వాసం దగ్గర తోవ. అది మతాలకు అతీతంగా మనకు తెలియని రేపు వైపు దృష్టిని సారిస్తుంది. అదే దాని రుచి. జిజ్ఞాస దాని పెట్టుబడి. విశ్వాసం ఇంధనం. అన్నిటికీ మించి 'బంగారు భవిష్యత్తు' దాని పదును.

**(డిసెంబర్ 04 , 2014)**

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!





gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

## ( December 11,2014) Mrutyu Hela మృత్యు హేల.!(సాక్షిపత్రికనుంచి)

( ఈ కాలమ్ డిసెంబర్ 11, 2014 సాక్షిదినపత్రికలో వచ్చింది. ఆడియో వెర్షన్ కౌముది ప్రత్యేక సమర్పణ)

# మృత్యుహేల

**ఫాస్ట్ బౌలర్ 150 కి.మీ వేగంతో విసిరే బంతి సెకనులోపే 22 గజాలు ప్రయాణం చేస్తుంది. బంతి వేగానికి, మనిషి నిశిత దృష్టికి మధ్య క్షణంలో ఏర్పడిన తేడాయే హ్యూస్‌ని ఆటకూ, జీవితానికీ దూరం చేసింది.**



గొల్లపూడి మారుతీరావు

మృత్యువు ఆట. లేదా ఆటలో మృత్యువు. దాదాపు 300 ఏళ్ల కిందట ప్రముఖ బ్రిటిష్ రచయిత డేనియల్ డెఫో "మాన్ ఫ్రైడే" అనే నవల రాశాడు. సరిగ్గా 254 సంవత్సరాల తర్వాత అడ్రియన్ మిచల్ అనే నాటక రచయిత దీన్ని నాటకంగా రాశాడు. 39 ఏళ్ల కిందట ఇది సినిమా అయింది. ఒక ద్వీపంలో నౌక ఇరుక్కుని ఏళ్ల తరబడి ఏకాకిగా ఉండిపోయిన నావికుడు రాబిన్సన్ క్రూసో. అతని దగ్గర బంగారం, డబ్బు, తుపాకులు ఉన్నాయి. కాని లేనిది–సాంగత్యం. ఎట్టకేలకు ఓ నల్లనివాడు– ఆ ద్వీపానికి కొట్టుకువచ్చాడు ఒక డింగీలో. అతను శుక్రవారం దొరికాడు కనుక అతనికి "మాన్ ఫ్రైడే" అని నామకరణం చేశాడు క్రూసో. గొప్ప నవల. గొప్ప నాటకం. గొప్ప సినిమా.

అందులో ఫ్రైడే నావికుడిని అడుగుతాడు– "క్రీడ అంటే ఏమిటి?" అని.

తలగోక్కుని "ఎదుటివాడి వినోదానికి ఒకరినొకరు హింసించుకోవడం" అంటాడు క్రూసో.

ఆ హింస పరాకాష్ఠ మొన్న ఆస్ట్రేలియాలో జరిగిన అతి హృదయ విదారకమైన సంఘటన. ఇటీవల అక్కడ జరిగిన లీగ్ క్రికెట్ ఆటలో న్యూ సౌత్‌వేల్స్ బౌలర్ షాన్ అబోట్ వేసిన బంతి ఫిలిప్ హ్యూస్ అనే బ్యాట్స్‌మన్ చెవి వెనకభాగంలో తగిలి, మెదడుకు రక్తప్రసారాన్ని అందించే రక్తనాళం తెగి, రెండు రోజులు కోమాలో ఉండి మరణించాడు. అతనికి కేవలం 25 ఏళ్లు. ఆ విపత్తుకి క్రికెట్ ప్రపంచం యావత్తూ దిగ్భ్రాంతి చెందింది. తోటి ఆటగాళ్లు శోక సముద్రంలో మునిగిపోయారు. అందరూ మరో కుర్రాడిని మరిచిపోయారు. కేవలం ఆటలో భాగంగానే తాను విసిరిన బంతి కారణంగా ప్రాణాలు కోల్పోయిన సాటి ఆటగాడు – అబోట్ దుఃఖంతో కరిగి నీరయ్యాడు.



జీవన కాలమ్

ఆట స్వరూపం గత 10 సంవత్సరాల్లో బొత్తిగా మారిపోయింది. 1971–87 మధ్య 16 ఏళ్లు క్రికెట్ ఆడిన సునీల్ గావస్కర్ రోజుల్లో ఈ ఉక్కు శిరస్త్రాణాలు లేవు. గావస్కర్ ఏనాడూ తలకి ఉక్కు టోపీ పెట్టుకుని ఆడలేదు. అయినా ఒక్కసారీ గాయపడలేదు. ప్రపంచ ప్రఖ్యాత ఆటగాడు డాన్ బ్రాడ్‌మన్ ఇంగ్లండులో కసిగా జరిగిన డగ్లస్ జార్డిన్ 'బాడీలైన్' సిరీస్‌లో ఆడారు. అయినా గాయపడలేదు.

ఫాస్ట్ బౌలర్ 150 కిలోమీటర్ల వేగంతో విసిరే బంతి 22 గజాలు– దాదాపు ఒక సెకను కంటే తక్కువ వ్యవధిలో ప్రయాణం చేస్తుంది. ఈ వ్యవధిలో ఆటగాడు తను ఎదుర్కొనే బంతి ఆడే పద్ధతినీ, తన శరీరాన్ని తాకకుండా తప్పించుకునే ఒడుపునీ నిర్ణయించుకోవాలి. బౌలర్ చేతి నుంచి బంతి విడుదలయ్యాక దక్షిణాఫ్రికా ఆటగాడు బారీ రిచర్డ్స్ బ్యాట్‌కి తాకే సెకను కన్న తక్కువ వ్యవధిలో ఆ బంతిని కొట్టడానికి కనీసం అయిదు వ్యూహాలను అతని మెదడు సిద్ధం చేస్తుందట! అదీ గొప్ప ఆటగాడి reflexes.

ఓసారి బ్రిటిష్ ఆటగాడు జెఫ్ బోయ్‌కాట్ మరో గొప్ప బ్యాట్స్‌మన్ లెన్ హట్టన్‌ని అడిగాడట. రే విండ్‌వాల్ గానీ కీత్‌మిల్లర్ గానీ వేసే బంతిని ఎప్పుడైనా గాలిలో 'హుక్' చేశావా? అని. సమాధానం– "ఓవల్ గ్రౌండ్‌లో ఆడుతున్నప్పుడు చెయ్యాలని పించింది కాని, బంతి బయలుదేరిన క్షణంలో కంటి కొనలో అనుపత్రి దృశ్యం కనిపించి మానుకున్నాను" అన్నాడట.

సచిన్ తెండూల్కర్ తన ఆత్మకథలో రాసిన ఒక సంఘటన అత్యంత ఆశ్చర్యకరం. ఆటగాళ్లు ప్రాక్టీసు చేస్తున్నప్పుడు ఒకసారి ఇండియా కోచ్ గారీ కిర్‌స్టన్ తెండూల్కర్‌కి బంతి వేస్తున్నాడట. ఆరు బంతులు ఆడాక తెండూల్కర్ అడిగాడట– "నేనేం చేశానో గమనించారా?" అని. లేదన్నాడు కిర్‌స్టన్. బంతి కిర్‌స్టన్ చేతి నుంచి విడుదలయ్యాక– అతని బంతి నెట్ మీద వేలేసి పట్టుకున్నాడా, ఎర్ర తోలువేపు పట్టుకున్నాడా అన్నది గుర్తించాక– బంతి వదిలిన క్షణంలో తెండూల్కర్ కళ్లు మూసుకుని బంతిని కొట్టాడట. ఆ తర్వాత బంతి ఎటు, ఎలా, ఎంత వేగంతో వస్తుందో అతని అనుభవం నేర్పిన నైపుణ్యం. నిర్ఘాంతపోయాడట కిర్‌స్టన్.

ఏతావాతా, ఫిలిప్ హ్యూస్ మరణం అత్యంత విషాదకరం. క్రీడల్లో ఇలాంటి దుర్మరణాలు పదిసార్లు జరిగాయి. బాగా గుర్తున్న సంఘటనలు– 1998 ఢాకాలో క్రికెట్ ఆటగాడు రమణ్ లంబా– ఆనాటి ఆట కేవలం మూడు బంతుల్లో ముగియబోతోంది కదా అని అలసత్వంతో ఉక్కు టోపీ లేకుండా షార్ట్ లెగ్ దగ్గర నిలబడ్డాడు. బంతి కణతకి కొట్టుకుంది. మూడు రోజుల తరువాత కన్నుమూశాడు. 2008లో వికెట్ కీపర్ సయ్యద్ కిర్మానీ అల్లుడు సయ్యద్ అబిద్ అలీ (34) బ్యాటింగ్ చేస్తూ అలసిపోయి తనకు రన్నర్ కావాలన్నాడు. ఆ వెంటనే మైదానంలో కుప్పకూలి 15 నిమిషాలలో గుండెపోటుతో మరణించాడు.

ఆట నిరంతరం సాగేది. ఆపద అరుదుగా జరిగినా హృదయాన్ని పట్టుకుని పీడించేది. ఫిలిప్ హ్యూస్ ఆత్మ శాంతించాలని, క్రికెట్ ఆట హింసా రహితంగా సాగాలని ఆశిద్దాం.!

**(డిసెంబర్ 11 , 2014)**


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






## ( December 18,2014) Naadamuni నాదయోగి జ్ఞాపకాలు (సాక్షిపత్రికనుంచి)

( ఈ కాలమ్ డిసెంబర్ 18, 2014 సాక్షిదినపత్రికలో వచ్చింది. ఆడియో వెర్షన్ కౌముది ప్రత్యేక సమర్పణ)

# నాదయోగి జ్ఞాపకాలు

''రేవతిరాగంలో 'నానాటి బతుకు నాటకము' కీర్తన బాణీని కూర్చిన ఒక్క అద్భుతానికే మీకు సంగీత కళానిధి ఇవ్వాల''ని మురిసిపోతూ ఆయన దగ్గర ఆ పాట నేర్చుకున్నారు విదుషీమణి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి.



గొల్లపూడి మారుతీరావు

కొందరు గొప్పతనాన్ని భుజకీర్తుల్లాగ అలంకరించుకుని ఊరేగుతుంటారు. మరికొందరు మంచి నీళ్ల సెలలాగ వ్యాపించి, పలకరించిన వారికి దప్పిక తీరుస్తూ, హృదయంలో 'చెమ్మ'ని ఆర్ద్రంగా పంచుతూ ప్రయాణం చేస్తూంటారు. అలాంటి రెండో కోవకు చెందిన మనుషుల్లో మొదటిస్థానంలో నిలిచేవారు నేదునూరి కృష్ణ మూర్తిగారు.

ఆయన శ్రీపాద పినాకపాణిగారి వద్ద శిష్యరికం చేసేనాటికి (1951) నేను శ్రీపాద వారి అల్లుణ్ణి కాలేదు. పినాకపాణి గారి దగ్గర ఆయన 11 సంవత్సరాలు గురుకులవాసం చేశారు. నిజానికి పినాకపాణి గారి ఇంట్లో, జీవితంలో ఆయన ఒక భాగమై పోయారు. ఇద్దరూ పాట పాడుకుంటూ విశాఖలో సైకిలు రిక్షా మీద బయలుదేరి, బాలాం బగారు (పినాకపాణిగారి సతీమణి) చెప్పిన ఆరు పనుల్లో తేలికగా రెండు మరచిపోయేవారట. ఏ 'బెహాగో', 'కల్యాణో' వారి జ్ఞాపకాలకు అడ్డు పడేది. పాణిగారు ఆయనకి కారు డ్రైవింగు కూడా నేర్పారు. పాణి కర్నూలులో పనిచేసే రోజుల్లో రాత్రి వేళల్లో ఇద్దరూ రెండు మంచాల మీద పడుకుని రాగాలలో రవ్వ సంగతులు, కొత్త మలుపులు, సంచారాలు చర్చించుకుంటూంటే టైము తెలిసేది కాదు. రైలు కట్ట దగ్గర పాణిగారి ఇల్లు. తెల్లవారు జామున 3 గంటలకి హైదరాబాదు-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ తుంగభద్ర వంతెన మీద వెళ్తూ పెద్ద శబ్దం చేస్తే ఇద్దరూ తుళ్లిపడేవారు. ''అబ్బో! మూడయిపోయిందండీ!'' అనుకుని నిద్రలోకి జారేవారు.

పాణిగారికి క్రికెట్ అంటే ఇష్టం. 1958లో ఇండియా-వెస్ట్ ఇండీస్ క్రికెట్ మ్యాచ్‌కి కారులో హైదరాబాదు వెళ్తూ ''ఈ ఐదు రోజులూ కర్నూలులో ఏం చేస్తారు? మాతో రండి!'' అంటూ నేదునూరిగారినీ కారెక్కించుకున్నారు (స్టాండర్డ్ 555. ఆ కారు ఇప్పటికీ కర్నూలులో పిల్లల దగ్గర ఉంది). దారి పొడుగునా హైదరాబాదు వరకు సంగీత సాధన. క్రికెట్ గ్రౌండ్‌లో ఒక పక్క క్రికెట్ ఆట. మరొక పక్క క్రికెట్ స్టాండులోనే సంగీత సాధన. పాణిగారి జీవితంలో నేదునూరిగారు ఒక భాగం. నేదునూరి గారి జీవితమే పినాకపాణిగారు. ఆయన పెద్దబ్బాయికి గురువుగారి పేరే పెట్టుకున్నారు. గురువు గారిని తలుచుకుంటే ఆయనకి పరవశం.



జీవన కాలమ్

మనోధర్మానికి పెద్ద పీట వేసి, సంప్రదాయాన్ని అటూ ఇటూ బెసగనివ్వక అచ్చమయిన మేలిమి బంగారంగా నిలిపిన గొప్పతరం సైనికుడు నేదునూరి. సేనాధిపతి పినాకపాణిగారు. అయితే నేదునూరి ప్రత్యేకత ఏమిటంటే ఆయన 'నాది గొప్ప సంప్రదాయం' అనరు. 'గొప్ప సంప్రదాయం అంటే ఇలా ఉండాలి' అనిపిస్తారు.

నేనంటే ఆయనకి అమితమైన గౌరవం, అభిమానం. రాజాలక్ష్మీ ఫౌండేషన్ ప్రత్యేక పురస్కారాన్ని వారితో పాటే ఆ సంవత్సరం పుచ్చుకున్నాను. గీతం విశ్వవిద్యాలయం ఆయనకి డాక్టరేట్ ఇచ్చి గౌరవించినప్పుడు కృతజ్ఞతాపూర్వక ప్రసంగం కోసం నా దగ్గరకి వచ్చారు. ఆలోచనలో, అభిప్రాయంలో, నిర్దుష్టమైన నిర్ణయంలో ఆయన ఎంత నిక్కచ్చి మనిషో ఆనాడు చూశాను. వాక్యంలో ఏ అందమైన మాటకీ లొంగరు - అది తన అభిప్రాయమైతే తప్ప. భాష తనదికాని ఆలోచనని అలంకరించకూడదు. ఈ ధోరణి ఆయన సంగీతానికీ వర్తిస్తుంది.

''రేవతిరాగంలో 'నానాటి బతుకు నాటకము' కీర్తన బాణీని కూర్చిన ఒక్క అద్భుతానికే మీకు సంగీత కళానిధి ఇవ్వాల''ని మురిసిపోతూ ఆయన దగ్గర ఆ పాట నేర్చుకున్నారు విదుషీమణి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి.

55 సంవత్సరాలు వరస తప్పకుండా చెన్నైలో జరిగే డిసెంబరు సంగీతోత్సవాలలో మ్యూజిక్ అకాడమీ పిలుపున కచ్చేరీలు చేసి తమిళ రసికులను మెప్పించడం ఒక రికార్డు.

ఆరోగ్యం బాగులేదని తెలిసి ఈ మధ్య వెళ్తే - అంత అనారోగ్యంలోనూ నన్ను గుమ్మందాకా వచ్చి సాగనంపారు, వద్దంటున్నా. నెల రోజుల కిందట వెళ్లినప్పుడు మరీ డీలాపడ్డారు. మాట సరిగా రావడం లేదు. నెమ్మదిగా మంచం మీద కూర్చుంటూ. ''బాధపడుతూ బతకకూడదండీ!'' అంటూ మంచం మీద వాలారు. నేను చూస్తుండగానే చిన్న నిద్ర పట్టింది. శరీరం ఆయన సంస్కారాన్ని లొంగదీసుకుంటున్న అరుదైన క్షణాలవి.

మామూలు కుటుంబంలో పుట్టి, ఏమీ భేషజం లేని అపూర్వమైన విద్వత్తును ఆపోశన పట్టి, ఒక తరానికి మకుటాయమానంగా నిలిచి, సంగీతానికి తనదైన విలాసాన్నీ నిండుదనాన్నీ కల్తీలేని పవిత్రతనూ మప్పిన పెద్ద కన్సర్వేటివ్ నేదునూరి.

**ఆయన జీవన్ముక్తుడు.**

**(డిసెంబర్** 18 , 2014)






gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

# ( December 25,2014) Rahul Navvali రాహుల్ నవ్వాలి (సాక్షిపత్రికనుంచి)

( ఈ కాలమ్ డిసెంబర్ 25, 2014 సాక్షిదినపత్రికలో వచ్చింది. ఆడియో వెర్షన్ కౌముది ప్రత్యేక సమర్పణ – అతి త్వరలో)

## రాహుల్ నవ్వాలి

పాపులారిటీ పెరగాలంటే రాహుల్ గాంధీ ఏం చెయ్యాలి? సంజయ్ నిరుపమ్‌గారయితే కొద్దిగా 'దేశీ' ధోరణిలో కనిపించాలన్నారు. వారు ప్రస్తుతం 'విదేశీ' ధోరణిలో, ఇటలీ ధోరణిలో కనిపిస్తున్నారని ఆయనకి అనిపించి ఉండవచ్చు.



గొల్లపూడి మారుతీరావు

జీవన కాలమ్

ఈ మధ్య రాహుల్‌గాంధీ బొత్తిగా నవ్వకుండా బుంగ మూతి పెట్టుకు కనిపిస్తున్నారు. ఎక్కడ మాట్లాడినా నుదురు ముడతలు పడుతూ ఆవేశంగా మాట్లాడుతున్నారు. ఇవన్నీ ఆయన పాపులారిటీ తగ్గడానికి కారణాలని ఆయన సన్నిహితులూ, కాంగ్రెస్ నాయకులూ కొందరు గ్రహించారు. వారిలో పవన్‌కుమార్ బన్సల్, చిరంజీవి, సంజయ్ నిరుపమ్ వంటి ముఖ్యులు ఉన్నారు. వీరు ఈ మధ్య రాహుల్‌గాంధీ గారితో ఏకాంతంగా సమావేశమయ్యారని వార్త.

పాపులారిటీ పెరగాలంటే రాహుల్‌గాంధీ ఏం చెయ్యాలి? మరికాస్త విశాలంగా, హాయిగా నవ్వుతూ కనిపించాలి. సంజయ్ నిరుపమ్‌గారయితే కొద్దిగా 'దేశీ' ధోరణిలో కనిపించాలన్నారు. వారు ప్రస్తుతం 'విదేశీ' ధోరణిలో, ఇటలీ ధోరణిలో కనిపిస్తున్నారని ఆయనకి అనిపించి ఉండవచ్చు.

చిరంజీవి అనే మెగాస్టార్, సినీ రంగంలో లబ్ధ ప్రతిష్టులు. వారికి గొప్ప రహస్యాన్ని ఉద్బోధించారు. ''బాబూ! రాజకీయాలు కూడా ఒక విధంగా నటించడమే!'' అనే బ్రహ్మసూత్రాన్ని ప్రబోధించారు. ప్రస్తుతం చాలామంది రాజకీయ నాయకులు రాజకీయాల్లో 'నటిస్తున్న' కారణంగానే వారి రేటింగ్ పెరుగుతున్నదని చిరంజీవిగారు స్వానుభవంతో గ్రహించి ఉండవచ్చు.

అందరి ఉమ్మడి అభిప్రాయం ఏమిటంటే– రాహుల్ గాంధీగారు ఇప్పటికన్నా పాత్రికేయులతో మరింత స్నేహపూర్వకంగా ఉండాలి. అంటే? ఒక కాంగ్రెస్ నాయ కులు అన్నారు: 'అప్పుడప్పుడు వాళ్ల భుజాల మీద చేతులు వెయ్యాలి' అని.

మోదీగారి సభల్లో వేదిక మీద ఎప్పుడూ 40 మంది ఉంటారు. వాళ్ల మధ్య ఆయన చుక్కల్లో చంద్రుడిలాగ



వెలిగిపోతూంటారు. కాని రాహుల్ గారి సభల్లో నల్ల కళ్లద్దాలు పెట్టుకుని దిక్కులు చూస్తున్న, బొత్తిగా చిరునవ్వు మరచిపోయిన కమాండోలు ఉంటారు. ఇవి ఆత్మీయులయిన, అనుభవం గల సన్నిహితులు చెప్పే గొప్ప సూచనలని నేను నమ్ముతాను. కాకపోతే నావి మరికొన్ని సూచనలున్నాయి.

రాహుల్ గాంధీగారు పత్రికా సమావేశాల్లో జొరబడి ఆర్డినెన్స్ కాగితాలు చించెయ్యడం, పార్లమెంటులో నిద్రపోవడం వంటి కుర్ర చేష్టలు తరుచూ చేస్తుంటారు కనుక– చూడగానే పెద్దమనిషిలాగ మర్యాదగా కనిపించడానికి చిరంజీవిగారి సహాయంతో జుత్తుకి తెల్లరంగు వేయడమో, కాస్త తెల్లబడిన జుత్తున్న విగ్గు పెట్టడమో చేయాలి. నుదురు కాస్త ముడుతలు పడినట్టు కనిపించడానికి రకరకాల మేకప్ పరికరాలున్నాయి.

ముఖ్యంగా ఆయన ప్రతిరోజూ గెడ్డం గీసుకోవాలి. ఎప్పుడూ దిక్కుమాలిన కుర్తా కాక తరుచుగా అత్తాకోడలంచు పంచె, పొందూరు ఖద్దరు కండువా వేసుకోవాలి. ''రాజకీయాలు నటన వంటివే'' అన్న సత్యాన్ని రాహుల్‌గాంధీ గారు గీతావాక్యం లాగ గోడకు తగిలించుకుని ఓ మూల చిరంజీవి బొమ్మని ఉంచుకోవాలి.

ఇక– పాత్రికేయులతో భుజం మీద చెయ్యి వేయడం చాలదని నా అభిప్రాయం. అప్పుడప్పుడు పెద్దగా నవ్వుతూ వీపు మీద తట్టడం, మధ్య మధ్య చిలిపిగా కడుపులో పొడవడం వంటి సరదా పనులు చెయ్యాలి.

అప్పుడప్పుడు సభల్లో దేశవాళీ అలవాట్లను మెచ్చుకుంటూ – దారి పక్కన నిలబడ్డ కుర్రాడి చేతిలో మొక్కజొన్న కండె, దూరంగా నిలబడిన అమ్మాయి చేతిలో పకోడీ పొట్లం లాక్కొని చటుక్కున నోట్లో వేసుకోవాలి. సగం సగం బట్టలున్న పేదపిల్లని హఠాత్తుగా ఎత్తుకుని కెమెరాకి కనిపించేటట్టు బుగ్గలు నిమరాలి. ఇవన్నీ తప్పనిసరిగా రాహుల్ గాంధీ ఇమేజ్‌ని ప్రజల్లో పెంచుతాయి. సందేహం లేదు.

అయితే ముఖ్యమయిన పని మరొకటుంది. రాహుల్‌గాంధీ గారు కేవలం నవ్వడమే కాక అప్పుడప్పుడు కాస్త ఏడవడం కూడా అలవాటు చేసుకోవాలి. వాళ్ల అమ్మ హయాంలో జరిగిన దిక్కుమాలిన అవినీతులు– బొగ్గు కుంభకోణం, 2జీ కుంభకోణం, కామన్వెల్త్ గేమ్స్ కుంభకోణం, తెల్గీ కుంభకోణం, ఆదర్శ్ కుంభకోణం, ప్రజా శ్రేయస్సుని కాక పార్టీ ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని రెండు రాష్ట్రాలకూ ఉపకారం జరగని రీతిలో పార్లమెంటులో దీపాలార్పి రాష్ట్రాన్ని చీల్చిన కుంభకోణం– వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారనీ, అసహ్యించుకుని తమ అసహ్యాన్ని ఓట్ల ద్వారా నిర్దాక్షిణ్యంగా, కుండబద్దలు కొట్టినట్టు తెలియచేశారనీ గుర్తుంచుకుంటే – చేసిన తప్పిదాలను – ఎలాగూ ముఖం చెల్లనిస్థితి వచ్చింది కనుక– కనీసం ఒప్పుకోవడం, పశ్చాత్తాపాన్ని ప్రకటించడం– రాజకీయ నాయకులలో అరుదయిన 'నిజాయితీ'కి అద్దం పడతాయి. ఏమయినా రాహుల్ గారు ముందు ముందు ఇంకా విశాలంగా, ఇంకా నిండుగా, ఇంకా మెండుగా నవ్వుతారు. అది మన అదృష్టం.

(డిసెంబర్ 25 ,   2014)

